'రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు కళకళలాడాలి. పాడిపంటలతో పులకించిపోవాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 8.00   సంపుటి: 18   సంచిక: 304

SUNDAY Special   ఆదివారం 25-1-2026

యువ భారత్ 'హ్యాట్రిక్'

అండర్-19 ప్రపంచకప్‌లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 7 వికెట్ల తేడాతో భారత జట్టు విజయం. మంగళవారం 'సూపర్‌సిక్స్'లో జింబాబ్వేతో పోరు.

- వివరాలు 14లో

బంగ్లాదేశ్‌పై వేటు

భారత్‌లో టి20 ప్రపంచ కప్ మ్యాచ్‌లు ఆడేందుకు నిరాకరించిన బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తప్పించిన ఐసీసీ. బంగ్లాదేశ్ స్థానంలో ఆడేందుకు స్కాట్లాండ్ జట్టు ఎంపిక.

- వివరాలు 14లో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

GOVERNMENT OF INDIA

125 రోజులు
గ్రామీణ ఉపాధి హామీ

వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (Gramin) : VB - G RAM G
(వికసిత్ భారత్-జి రామ్ జి) చట్టం, 2025

గ్రామస్తులే స్వయంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికను రూపొందిస్తారు.

వికసిత్ గ్రామ పంచాయతీలు వికసిత్ భారత్ కోసం బాటలు వేస్తున్నాయి

CBC 35101/13/0086/2526

న్యూస్‌రీల్

ఆదిత్యుని సన్నిధిలో ఘనంగా రథసప్తమి

శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లి సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో రథ సప్తమి ఉత్సవాల సందర్భంగా క్షీరాభిషేక సేవ వైభవంగా మొదలైంది. ఆదిత్యుని మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేక సేవలను నిర్వహించారు.

వివరాలు 5లో ▸

ట్రావెల్స్ బస్సు బీభత్సం

మార్కాపురం జిల్లా పెదారికట్ల–చినారికట్ల మధ్య ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చి రోడ్డు పక్కన ఆగి ఉన్న ఓ బొలేరో వాహన్ని ఢీకొట్టింది. ఆ వెంటనే ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును సైతం ఢీకొంది... ఒకరు మృతి చెందగా, మరో 20 మంది గాయపడ్డారు.

వివరాలు 15లో ▸

9 మంది మావోయిస్టుల లొంగుబాటు

మావోయిస్టు దళ సభ్యులు, మిలీషియా మెంబర్స్ 9 మంది తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. అలాగే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మీసాల సలోమాన్, ఆయన భార్య సన్ బట్టిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు.

వివరాలు 10లో ▸

ఎక్కడ ఉంటున్నారు.. ఏం తింటున్నారు?

జనగణనకు కేంద్రం సన్నద్ధమవుతోంది. కుటుంబవివరాలతో పాటు నివాసం, జీవన స్థితిగతుల వంటి సమగ్ర వివరాలు సేకరించనున్నారు. 2027లో ప్రారంభం కానున్న జనాభా లెక్కల్లో ఎన్యూమరేటర్ సేకరించాల్సిన 33 అంశాలను కేంద్రం తాజాగా విడుదల చేసింది.

వివరాలు 16లో ▸

గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹72	లైవ్ బర్డ్	150 కిలో	స్కిన్‌తో	257 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	177 కిలో	స్కిన్ లెస్	292 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇంకా చూడాలి



లోకేశ్ హితులకు ఎకరా 99 పైసలు.. లోకేశ్ తోడల్లుడివి కాబట్టి నీకు ఫ్రీగా ఇచ్చేస్తున్నా!

కౌలు రైతు కకావికలు

'అన్నదాత సుఖీభవ' కోసం 19 నెలలుగా ఎదురు చూపులు

చంద్రబాబు ప్రభుత్వంలో ఏ సాయమూ అందక విలవిల

రైతులకు పెట్టుబడి సాయం మొదటి ఏడాది రూ.20 వేలు పూర్తిగా ఎగవేత.. రెండో ఏడాది రూ. 10 వేలుతో సరిపుచ్చిన వైనం.. మొత్తంగా రూ. 30 వేలు ఎగవేత

కౌలు రైతుల విషయంలో ఆ రూ.10 వేలు కూడా ఇవ్వకుండా మొండిచేయి

పంట నష్ట పరిహారం, పంటల బీమా పరిహారం హుళక్కే.. మద్దతు ధర దక్కక తీవ్రంగా నష్టపోతున్న వైనం

సీసీఆర్సీ కార్డుల ఊసేలేదు..

బ్యాంకు రుణాలకు కూడా నోచుకోక ఉక్కిరిబిక్కిరి

2 లో

- వ్యాపారుల వద్ద అధిక వడ్డీతో అప్పులు చేయక తప్పని పరిస్థితి.. ఎరువులు, పురుగు మందులు దొరక్క సతమతం
- ఏ రీతినా సాయం అందక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి
- 19 నెలల బాబు పాలనలో ఆత్మహత్య చేసుకున్న 300 మంది రైతుల్లో 90 శాతం కౌలు రైతులే
- గత వైఎస్సార్‌సీపీ పాలన స్వర్ణ యుగమని గుర్తు చేసుకుంటున్న రైతులు
- భూ యజమానుల హక్కులకు భంగం కలగని రీతిలో సీసీఆర్సీ చట్టం
- ఏటా సీసీఆర్సీ మేళాలు నిర్వహించి లక్ష్యం మేరకు కార్డుల జారీ
- భూ యజమానులను ఒప్పించి మరీ కౌలుదారులకు గుర్తింపు కార్డులు
- ఏటా అర్హులైన కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డుల జారీ
- వీటి ఆధారంగా పంట రుణాలు, రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ, ఉచిత పంటల బీమా, పంట నష్ట పరిహారం
- పంట ఉత్పత్తులను కళ్లాల నుంచే మద్దతు ధరకు తక్కువ కాకుండా కొనుగోలు

'గీతం'కు ప్రభుత్వ భూమి ఇవ్వడం

చట్ట విరుద్ధం

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ



- ఏ నిబంధన ప్రకారం ఆక్రమించుకున్న భూమి క్రమబద్ధీకరణకు అనుమతిస్తున్నారు?
- ఆ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలి
- ప్రభుత్వాలు జమీందారీ సంస్థలు కావు.. ప్రజాస్వామ్య విధానాలు, చట్టాలకు లోబడి ప్రభుత్వాలు పని చేయాలి
- ఈ వ్యవహారంలో అధికారులు, రాజకీయ నాయకుల ప్రమేయం ఉంది
- బొగ్గు కుంభకోణం, 2జీ స్పెక్ట్రం తీర్పుల ప్రకారం బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నారు
- ఈ కేసులోనూ అధికారులు, రాజకీయ నేతలపై చర్యలు తీసుకునే అవకాశం
- కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి
- ప్రభుత్వానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ లేఖ
- కేంద్ర దర్యాప్తు సంస్థలకూ లేఖ పంపనున్నట్లు వెల్లడి

3 లో

విశాఖలో ఇదో అతి పెద్ద స్కామ్

చంద్రబాబుకు అధికారమిస్తే బినామీ కంపెనీలకు భూముల కేటాయింపు

54.79 ఎకరాలను గీతం వర్సిటీకి అప్పగించేందుకు ఫైల్ సిద్ధం

కబ్జా కింద టీడీపీ ఎంపీ భరత్‌పై ఎప్పుడో కేసు పెట్టాలి: మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

3 లో

'రష్యా సుంకం' రద్దు?

6 లో

భారత్‌పై టారిఫ్‌లు 25% తగ్గింపు!.. అమెరికా సంకేతాలు

- అమెరికా విధించిన భారీ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు సగానికి సగం ఊరట లభించే అవకాశం కన్పిస్తోంది. 'రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ కొద్ది నెలలుగా భారీగా తగ్గించుకుంది. కనుక 25% సుంకాలను రద్దు చేసే అంశాన్ని మా ప్రభుత్వం పరిశీలించే అవకాశముంది' అని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు.

రోడ్లపై గుంతలన్నీ పూడ్చేశాం..



- సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం
- 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం
- గతంలో సీఎంగా ఉన్నప్పటికంటే ఈ 18 నెలల్లోనే ఎంతో అభివృద్ధి చేశా: నగరి స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

3లో

పెద్దలు పెరిగిపోతున్నారు



- ఏపీలో పని చేసే వయసు వారి జనాభా కూడా తగ్గుదల
- 2036 నాటికి దేశంలో సగం కంటే ఎక్కువ రాష్ట్రాలు వృద్ధాప్యంలోకి..
- ఇప్పటికే వృద్ధాప్య రాష్ట్రాలుగా తమిళనాడు, కేరళ వర్గీకరణ
- యువ జనాభాతో బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హరియాణ రాష్ట్రాలు
- వివరాలు వెల్లడించిన ఆర్‌బీఐ నివేదిక

16 లో

మన గుంటూరు వేదికగా
ఇక అత్యుత్తమ వైద్య సంరక్షణ.

ఎందుకంటే - మీ ఆరోగ్యమే మాకు ప్రధానం!

"ప్రధాన్ హాస్పిటల్స్ కోసం, అత్యుత్తమ వైద్య సేవలు మరియు ఆధునిక సాంకేతికతను, అనుభవజ్ఞులైన వైద్యులు మరియు ఆరోగ్య నిపుణుల బృందంతో కలిసి అందిస్తున్నాం. గుంటూరు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే మా సంకల్పం. జనరల్ మెడిసిన్, గైనకాలజీ మరియు పీడియాట్రిక్స్ ప్రధానంగా, రోగ నివారణ సూచనలు నుంచి శస్త్ర చికిత్సలు, ఎమర్జెన్సీ, ఐ సి యూ సేవల వరకు సంపూర్ణ ఆరోగ్య సేవలు ఇక్కడ పొందవచ్చు

ఈరోజు, మీ అందరి శ్రేయస్సు కోసం మేము మా ద్వారాలు తెరుస్తున్నాం. కేవలం చికిత్స మాత్రమే కాదు, మీ ఆరోగ్యానికి అంకితమైన సంరక్షణను హామీ ఇస్తున్నాం."

పులివర్తి శేషగిరి రావు
వెంకటేష్ కన్‌స్ట్రక్షన్స్

ప్రధాన్ హాస్పిటల్స్

సదా మీ ఆరోగ్యమే మాకు ప్రధానం

4వ లైన్, లక్ష్మీపురం,
LVR క్లబ్ ఎదురు రోడ్డు, గుంటూరు .

వైద్య సేవలు జనవరి 26 నుండి ప్రారంభం.

మరిన్ని వివరాలు, నియామకాలు కోసం:
+91 9000926369 | info@pradhanhospitals.in
www.pradhanhospitals.in

SV ADS @ 9848503336

క్లుప్తంగా...

నేటి నుంచి బైబిల్ మిషన్ మహోత్సవాలు

జాతీయ రహదారి పక్కనే ఏర్పాటు చేసిన బైబిల్‌మిషన్ మహోత్సవాల ద్వారం

పెదకాకాని: బైబిల్ మిషన్ 88వ మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఆది, సోమ, మంగళవారాలు మూడు రోజులపాటు జరిగే బైబిల్ మిషన్ మహోత్సవాలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె.శామ్యూల్ కిరణ్ శనివారం తెలిపారు. దైవవాక్య వర్తమానం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందన్నారు. 100 ఎకరాల విస్తీర్ణంలో వేసిన పందిళ్లలో భక్తులందరూ ఐక్యంగా ప్రార్థనలో ఏకీభవిస్తారని చెప్పారు. మూడు రోజులపాటు ఉచిత బస, నివాస, తాగునీరు వంటి వసతులు కల్పించినట్టు తెలిపారు. మహోత్సవాల ప్రాంగణానికి శనివారం నుంచి దూర ప్రాంతాల భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా శనివారం ప్రత్యేక ప్రార్థన సమావేశం జరిగింది.

వచ్చే నెల 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

సాక్షి, అమరావతి: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటలు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు రెండు సెషన్స్‌లో ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. విద్యార్థుల హాల్‌టికెట్లు బోర్డు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి రంజిత్‌బాషా తెలిపారు. https://bie.ap.gov.inతో పాటు మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009కు ''హాయ్'' అని సందేశం పంపి, ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఎంచుకుని కూడా హాల్‌టికెట్ పొందవచ్చని వివరించారు. అలాగే కాలేజీ ప్రిన్సిపల్ లాగిన్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపల్ సంతకం, కాలేజీ స్టాంప్ అవసరం లేదన్నారు. విద్యార్థులు ఫీజు చెల్లించలేదన్న కారణంతో హాల్‌టికెట్లు ఇవ్వకుండా వేధిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఆలోచనతో కూడిన కార్యాచరణే నిజమైన కరుణ

నోబెల్ పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి

సాక్షి, హైదరాబాద్: సమస్యలను ఆలోచనతో కూడిన కార్యాచరణతో పరిష్కరించడమే నిజమైన కరుణ అని నోబెల్ పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి అన్నారు. హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌లో తాను రచించిన 'కరుణ– ది పవర్ ఆఫ్ కంపాషన్' పుస్తకావిష్కరణ అనంతరం అక్కడ చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చర్చలో కైలాష్ సత్యార్థితో పాటు ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ శాంతా సిన్హా పాల్గొన్నారు. 'కరుణ' పుస్తకాన్ని ప్రస్తావిస్తూ పుస్తకం రాసేందుకు ప్రేరణ, నేపథ్యం, ఇతర అంశాలపై ఆమె పలు ప్రశ్నలు అడిగారు. వీటికి కైలాష్ సత్యార్థి సమాధానమిస్తూ ఈ విధంగా స్పందించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల హక్కులు, విద్యా హక్కు, బానిసత్వం తదితర అంశాలపై దాదాపు నాలుగున్నర దశాబ్దాల పోరాటంలోని అనుభవాలను ఈ పుస్తకంలో ప్రస్తావించినట్లు వివరించారు. నోబెల్ పురస్కారం అందుకునే సమయంలో తనతో ఓ విదేశీ జర్నలిస్టు మాట్లాడుతూ భారత్‌లో ఎన్నో సమస్యలున్నాయని విమర్శించారని, దీనికి తాను బదులిస్తూ భారత్‌లో ఎన్నో సమస్యలున్నప్పటికీ... వాటికి పరిష్కార మార్గాలు కూడా ఉన్నాయని బదులిచ్చినట్లు చెప్పుకొచ్చారు. బాల కార్మికుల జీవితాలను దగ్గర నుంచి చూసిన అనుభవం తనకుందని, వాటి పరిష్కారానికి కేవలం భావోద్వేగ స్పందనలు సరిపోవన్నారు. ప్రపంచ మార్కెట్లు, ఆర్థిక వ్యవస్థలు, డేటా వరకే పరిమితమైందని, ఇకపై కరుణను కూడా ప్రపంచీకరించాల్సిన అవసరం ఉందన్నారు.

చిన్నారుల అశ్లీల వీడియోలు చూశారంటూ బెదిరింపులు

సాక్షి, హైదరాబాద్: 'చిన్నారుల అశ్లీల వీడియోలు చూశారు.. మీపైన ఫిర్యాదు వచ్చింది. మీ ఫోన్ నంబర్, ఐపీ అడ్రస్‌లు మా వద్ద ఉన్నాయి. మేము చెప్పినట్టుగా డబ్బులు పంపకపోతే మీపై కేసులు నమోదు చేస్తాం' అని బెదిరింపు ఈ–మెయిల్స్‌తో కూడిన లేఖలను సైబర్ నేరగాళ్లు పంపుతున్నారు. కేంద్ర హోం శాఖకు చెందిన ఐ4సీ (ఇండియన్ సైబర్ క్రైం కో–ఆర్డినేషన్ సెంటర్) పేరిట దేశవ్యాప్తంగా వేలాది మందికి ఈ–మెయిల్స్ వస్తున్నాయని తెలిసింది. ఈ తరహా మెయిల్స్‌లో అధికారుల పేర్లు, వారి హోదాలు చట్టంలోని సెక్షన్లను కూడా జత చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఐ4సీ, ఇంటెలిజెన్స్ బ్యూరో, కస్టమ్స్‌తో పాటు ఇతర దర్యాప్తు సంస్థల పేరిట వచ్చే ఈ తరహా ఈ–మెయిల్స్ నమ్మి మోసపోవద్దని అధికారులు హెచ్చరించారు.

ఇలాగైతే వ్యవసాయం మానేయాల్సిందే..

ఇతని పేరు గుప్తాల సూర్యనారాయణ. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ పోలవరం స్వగ్రామం. ఇతనికి సొంతంగా సెంటు భూమి కూడా లేదు. ఎనిమిది ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఖరీఫ్‌లో బొండాలు (స్వర్ణ రకం వరి) వేశాడు. తుపాను దెబ్బకు ఎకరాకు 15 బస్తాలు కూడా దిగుబడి రాలేదు. తేమ శాతం అధికంగా ఉండడంతో మద్దతు ధర కూడా దక్కలేదు. కనీసం పెట్టుబడి మేర కూడా చేతికందలేదు. ఇప్పుడు సీసీఆర్సీ కార్డు ఇవ్వలేదు. దీంతో పంట రుణమూ ఇవ్వడం లేదు. పంట దెబ్బతిన్నా పైసా పరిహారం అంద లేదు. 19 నెలలైనా పైసా పెట్టుబడి సాయం అందలేదని కన్నీటి పర్యంతమవుతున్నాడు. బ్యాంకులో రుణం ఇవ్వక పోవడంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీతో అప్పు తెచ్చుకుని పంట సాగు చేశాడు. ఉచిత పంటల బీమా ఎత్తివేయడంతో బీమా పరిహారం అందకుండా పోయింది. తనలాగే ఎంతో మంది కౌలు రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, ఇలాగైతే వ్యవసాయం మానేయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశాడు.

కౌలు రైతు కకావికలు

'అన్నదాత సుఖీభవ' కోసం 19 నెలలుగా ఎదురు చూపులు
చంద్రబాబు ప్రభుత్వంలో ఏ సాయమూ అందక విలవిల
పంట నష్ట పరిహారం, పంటల బీమా పరిహారం హుళక్కే

సాక్షి, అమరావతి : కౌలు రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. అధికారంలోకి వచ్చి 19 నెలలు దాటినా ఏ ఒక్క కౌలు రైతునూ ఆదుకున్న పాపాన పోలేదు. కనీసం గుర్తింపు కార్డులు లేవు. పంటల బీమా లేదు. నష్టపరిహారం అసలే లేదు. ఉచిత బీమాకు మంగళం పాడారు. పంట రుణాల నుంచి పెట్టుబడి సాయం వరకు ఏదీ అందక సాగు వేళ వారు పడరాని పాట్లు పడుతున్నారు. చివరికి వారు పండించిన పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనే వారూ లేక తీవ్రంగా నష్టపోతున్నారు. పంట కోసం చేసిన అప్పులు తీర్చే దారిలేక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారు. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలుదారులున్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో వారికి ఏ ఒక్క సంక్షేమ ఫలాలు అందడం లేదు. కనీసం గుర్తింపు కార్డులకు కూడా నోచుకోని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీలో సైతం కౌలు రైతులకు చోటు లేకుండా పోయింది.

2019-24 మధ్య కౌలు రైతులకు చేకూరిన లబ్ధి

పథకం	లబ్ధిదారులు (లక్షల్లో)	లబ్ధి (రూ.కోట్లలో)
పంట రుణాలు	14.75	9,492.28
వైఎస్సార్ రైతు భరోసా	9.58	1,293
వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం	3.55	731.08
పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ)	3.68	424.09

ఇటీవల 'పీపుల్స్ పల్స్' సంస్థతో కలిసి కౌలు రైతు సంఘాలు నిర్వహించిన ఓ సర్వే ఫలితాలు.. చంద్రబాబు ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత కౌలు రైతులు పడుతున్న కష్టాలకు అద్దం పట్టాయి. 87.7 శాతం మంది కౌలు రైతులు గుర్తింపు కార్డులకు నోచుకోలేదని వెల్లడైంది. 92.7 శాతం మందికి పంట రుణాలు, 91.4 శాతం మందికి మద్దతు ధర లభించడం లేదని సర్వేలో తేలింది. కనీసం 14 శాతం మంది కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ పంట ఉత్పత్తులను అమ్ముకోలేక పోయారని స్పష్టమైంది. పైగా ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేయడం వల్ల నూరు శాతం కౌలు రైతులకు రక్షణ లేకుండా పోయిందని సర్వేలో వెల్లడైంది. ఈ రెండేళ్లలో ఎరువులు.. ప్రధానంగా యూరియా కొరత, పురుగు మందుల కొరత వేధించిందని తేటతెల్లమైంది. యూరియా కోసమైతే రైతులు ఊరూరా ఆందోళనకు దిగారని స్పష్టమైంది.

పెట్టుబడి సాయం రూపాయి కూడా లేదు

భూ యజమానుల ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు జారీ చేసేలా తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కొత్త కౌలు చట్టాన్ని తెస్తామని నమ్మబలికి.. కౌలు రైతుల ఓట్లు దండుకున్న చంద్రబాబు.. గద్దెనెక్కిన తర్వాత కొత్త చట్టం కోసం కొద్దిరోజులు హంగామా చేశారు. ఆ తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదు. ఉన్న సీసీఆర్సీ (క్రాప్ కల్టివేటెడ్ రైట్స్ కార్డ్) చట్టానికి తూట్లు పొడుస్తూ.. వారికి ఏ ఒక్క సంక్షేమ పథకం అందకుండా మోకాలొడ్డారు. భూ యజమానులతో పాటే ప్రతి కౌలు రైతుకు రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామంటూ సూపర్ సిక్స్‌లో హామీ ఇచ్చారు. తొలి ఏడాదిలో దీన్ని పూర్తిగా అటకెక్కించిన ప్రభుత్వం.. రెండో ఏడాది రూ.10 వేలతో సరిపెడుతూ.. రూ.30 వేలు ఎగ్గొట్టింది. కౌలు రైతుల విషయానికి వస్తే ఆ రూ.10 వేలు కూడా ఇవ్వకుండా సాంకేతిక కారణాలంటూ మొండి చేయి చూపుతోంది. ఇప్పటి దాకా రెండేళ్లకు సంబంధించి ఏ ఒక్క కౌలు రైతుకు కూడా రూపాయి పెట్టుబడి సాయం అందించలేదు.

పంట రుణాల కోసం ఎదురు చూపు

చంద్రబాబు ప్రభుత్వం 2024–25, 2025–26 సీజన్‌లలో కౌలు రైతులకు కనీసం సీసీఆర్సీ కార్డులు కూడా ఇవ్వడం లేదు. 2024–25లో 30 లక్షల మంది కౌలు రైతుల్లో కనీసం 2.58 లక్షల మందికి వ్యక్తిగతంగా రూ.4 వేల కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నా ఇచ్చింది కేవలం 41,205 మందికి మాత్రమే. 2025–26 సీజన్‌లో కనీసం 5 లక్షల మంది కౌలు రైతులకు రూ.8 వేల కోట్ల పంట రుణాలిస్తామని ఆర్భాటంగా ప్రకటించినా, ఆ దిశగా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. లక్ష్యం మేరకు కౌలు రైతులకు రుణాలు ఇవ్వలేక పోయామని ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీసీఎల్‌సీ సమావేశంలో బ్యాంకర్లే అధికారికంగా ప్రకటించారు. దీంతో రుణాల కోసం కౌలు రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. అధిక వడ్డీలు కట్టలేక, ప్రభుత్వ ఆసరా లేకపోవడంతో కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గత 19 నెలల్లో 300 మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు ఒడిగట్టగా, వారిలో 90 శాతానికి పైగా కౌలు రైతులే ఉన్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది.

భూ యజమానుల హక్కులకు భంగం కలగని రీతిలో కౌలుదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2019లో సీసీఆర్సీ చట్టాన్ని తీసుకొచ్చింది. ఏటా ఏప్రిల్, మే నెలల్లో గ్రామ స్థాయిలో సీసీఆర్సీ మేళాలు నిర్వహించి, నిర్ధేశించిన లక్ష్యం మేరకు కార్డులు జారీ చేసేవారు. పైగా భూ యజమానులను ఒప్పించి మరీ కౌలుదారులకు గుర్తింపు కార్డులిచ్చేవారు. ఇలా ఏటా సగటున 5.20 లక్షల మంది చొప్పున ఐదేళ్లలో 25.98 లక్షల మంది కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు జారీ చేశారు. వీటి ప్రామాణికంగా సకాలంలో పంట రుణాలు, వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ, ఉచిత పంటల బీమా, పంట నష్ట పరిహారం వంటి సంక్షేమ ఫలాలు నేరుగా అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు జమ చేసేవారు. పైగా వారు పండించిన పంట ఉత్పత్తులను కల్లాల నుంచే కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా కొనుగోలు చేసి అండగా నిలిచారు. కాగా, చంద్రబాబు ప్రభుత్వంలో ఏ సాయం అందలేదని.. గత వైఎస్ జగన్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుందని.. తమ పాలిట అది స్వర్ణయుగమని కౌలు రైతులు గుర్తు చేసుకుంటున్నారు.

ఆ ఐదేళ్లూ అన్నదాతలకు అన్ని విధాలా భరోసా

పెట్టుబడి సాయం పైసా అందలేదు

మాకు వ్యవసాయమే జీవనాధారం. సొంత భూమి లేదు. రెండెకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నా. ఖరీఫ్‌లో 1061 రకం వరి సాగు చేశాను. తుపాను, అధిక వర్షాల వల్ల 75 సెంట్లల్లో పంట పూర్తిగా నేలవాలింది. మిగిలిన 1.25 ఎకరాల్లో పంట నిలబడినప్పటికీ ఎకరాకు 26 బస్తాలకు మించి దిగుబడి రాలేదు. వ్యాపారులకు క్వింటా రూ.1,600 చొప్పున అమ్ముకోవాల్సి వచ్చింది. దెబ్బతిన్న పంటకు పైసా పరిహారం రాలేదు. 19 నెలల్లో ఒక్క రూపాయి కూడా పెట్టుబడి సాయం ఇవ్వలేదు. కౌలు కార్డులున్న వాళ్లకు సైతం బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడం లేదు. ఉచిత పంటల బీమా ఎత్తివేయడంతో ఆర్థిక భారం తట్టుకోలేక బీమా కూడా చేయించుకోలేక పోతున్నాం. ఈ ప్రభుత్వంలో కౌలు రైతులు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు.

– వెంట్రప్రగడ మరియదాసు, గొడవర్రు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా

సర్కారు సాయం కాగితాలకే పరిమితం

నా సొంత భూమి 20 సెంట్లతో పాటు మరో 12 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నా. షావుకార్ల దగ్గర రూ.3 వడ్డీకి అప్పు చేసి, ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి పెట్టి.. ఖరీఫ్‌లో 1061 రకం వరి సాగు చేశా. తుపాను దెబ్బకు పూత పూర్తిగా రాలిపోయి పంట పాలిపోయింది. అధికారులు వచ్చినప్పుడు పంట నష్టం వివరాలు నమోదు చేయాలని ఎంతగా బతిమిలాడినా వినిపించుకోలేదు. ఎకరాకు 30 బస్తాలకు పైగా దిగుబడి వస్తాదని ఆశిస్తే, కేవలం 18 బస్తాలే వచ్చింది. 16 బస్తాలు కౌలు కింద ఇచ్చేశా. కనీసం పెట్టుబడి కూడ మిగల్లేదు. ఈ 19 నెలల్లో పెట్టుబడి సాయం కాదు కదా.. పంట నష్ట పరిహారం కూడా పైసా అందలేదు. బ్యాంకులకు వెళ్తే రుణాలు ఇచ్చే వారు కూడా లేరు. వ్యవసాయం చాలా కష్టంగా ఉంది. సాయం చేస్తామన్న ప్రభుత్వం మాటలు కాగితాలకే పరిమితమయ్యాయి.

– బద్దా రమేష్, పాండువ గ్రామం, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

పంట రుణాలివ్వడంలో విఫలం

ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా కొత్త కౌలు చట్టం కార్యరూపం దాల్చలేదు. భూ యజమానులతో పాటు కౌలు రైతులకు ఇస్తామన్న అన్నదాత సుఖీభవ సాయం కూడా లేదు. కౌలుదారులకు పంట రుణాల మంజూరు కాగితాలకే పరిమితమైంది. 2025–26 సీజన్‌లో 8 వేల కోట్ల పంట రుణాలిస్తామని ప్రకటించారు. కానీ డిసెంబర్ నాటికి రూ.1,490 కోట్లు మాత్రమే ఇచ్చారు. కౌలు రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో ఇంతకంటే వేరే చెప్పనవసరం లేదు. ష్యూరిటీతో సంబంధం లేకుండా ప్రతీ కౌలు రైతుకు రూ.2 లక్షల వరకు పంట రుణాలివ్వాలి. ఉచిత పంటల బీమాను అటకెక్కించడంతో పూర్తిగా నష్టపోతున్నది కౌలు రైతులే.

– పీ.జమలయ్య, ప్రధాన కార్యదర్శి, ఏపీ కౌలురైతు సంఘం

నాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం

- అగ్ని కీలల్లో ఐదుగురు
- సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తోనే ప్రమాదం?
- పాత సామాన్లు ఉండటంతో ఎగిసిపడిన మంటలు
- దట్టమైన పొగతో ఊపిరాడని పరిస్థితి
- సురక్షితంగా బయటపడిన ఓ వ్యక్తి.. దొరకని మరో ఐదుగురి ఆచూకీ

సాక్షి, హైదరాబాద్/అబిడ్స్: హైదరాబాద్‌లోని నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఓ ఫర్నిచర్ షాపులో శనివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మొత్తం ఇద్దరు పిల్లలతో సహా ఆరుగురు వ్యక్తులు అగ్నికీలల్లో చిక్కుకున్నారు. వీరిలో ఒకరు తప్పించుకుని బయటపడగా..మిగతా ఐదుగురి ఆచూకీ అర్ధరాత్రి 12 గంటల వరకు కూడా లభించలేదు. అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హిందీ ప్రచార సభ పక్కన ఉన్న ఐదంతస్తుల సాయి విశ్వాస్ చాంబర్‌లో బచాస్ ఫర్నిచర్ క్యాస్టిల్ పేరుతో వివిధ రకాల ఫర్నిచర్ వ్యాపారాలను సతీష్ అనే వ్యాపారి నిర్వహిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో అకస్మాత్తుగా ఈ భవనంలో మంటలు ఎగసిపడ్డాయి. దీనిపై వెంటనే యజమాని సతీష్ అబిడ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ భవనంలో మంటలు, దట్టమైన పొగలు వస్తున్నాయని పోలీసులకు తెలపడంతో అబిడ్స్ ఏసీపీ ప్రవీణ్‌కుమార్ కొద్ది నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకుని ముందుగా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు. నాంపల్లి స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అన్ని రహదారులను మూసివేశారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి దాదాపు 20 ఫైరింజన్లను రప్పించి మంటలను ఆర్పించారు. అగ్నికీలలు, దట్టమైన పొగ క్షణ క్షణానికి పెరుగుతుండడంతో రాత్రి వరకు అందులో ఉన్న వారిని బయటకు తీసుకురాలేక పోయారు. కాగా, ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం అయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

ప్రమాదంలో చిక్కుకున్న ఐదుగురు వ్యక్తులు

ఫర్నిచర్ దుకాణం భవనంలో ఐదుగురు వ్యక్తులు చిక్కుకున్నారు. సెల్లార్ వాచ్‌మెన్ యాదయ్య, లక్ష్మి దంపతుల పిల్లలు ప్రణీత్, అఖిల్‌తో పాటు ఆటో డ్రైవర్ హబీబ్, ఇంతియాజ్, స్వీపర్ బీబీలు చిక్కుకున్నవారిలో ఉన్నారు. అయితే అఖిల్ (7), ప్రణీత్ (11)గన్‌ఫౌండ్రీలోని ప్రభుత్వ ఆలియా పాఠశాలలో చదువుతున్నారు. శనివారం పాఠశాలకు

ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు

వెళ్లకపోవడంతో ఇద్దరు పిల్లలను సెల్లార్‌లోని ఇంట్లోనే ఉంచి తల్లిదండ్రులు ఇద్దరు బయట ఉన్నారు. అదే సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.ఆ ఇద్దరు పిల్లలను తీసుకువచ్చేందుకు ఫర్నిచర్ షాపులో పనిచేసే ఇద్దరు వ్యక్తులు సెల్లార్‌లోకి వెళ్లారు. ఈ ఇద్దరితోపాటు అందులో పని చేసే మరో ఇద్దరు సెల్లార్‌లో చిక్కుకున్నట్లు తోటి వర్కర్లు వెల్లడించారు. వీరిలో ఒకరు తప్పించుకొని బయటపడ్డాడు. ఎన్‌డీఆర్‌ఎఫ్‌తో పాటు ఫైర్ పోలీసు, ఇతర శాఖల అధికారులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. సెల్లార్‌లో ఫైర్ ఇంజిన్ల ద్వారా మంటలు, దట్టమైన పొగలు ఆర్పడంతో సెల్లార్ మొత్తం నీటితో నిండిపోయింది. ఐదుగురు వ్యక్తులను బయటకు తీసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

నిమిషం వ్యవధిలో తప్పించుకున్నాడు

నాంపల్లి అగ్నిప్రమాదం నుంచి నిమిషం వ్యవధిలో తప్పించుకున్నాడు సంతోష్ అనే వ్యక్తి. ప్రమాదం జరిగిన సమయంలో సంతోష్ బిల్డింగ్‌లోని నాలుగో అంతస్తులో ఉన్నాడు. సెల్లార్‌లో మంటలు చెలరేగిన నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తం వ్యాపించాయి. అయితే ఒక్కసారిగా దట్టమైన పొగలు రావడంతో వెంటనే అప్రమత్తమైన సంతోష్ నిమిషాలలో మెట్లపై నుంచి వేగంగా బయటికి వచ్చేశాడు. క్షణం ఆలస్యమైనా మంటల్లో చిక్కుకునేవాడనని సంతోష్ పేర్కొన్నారు.

రూ.వంద కోట్ల భూమిపై పచ్చ 'దుప్పటి'

కదిరిలో ముస్లింల భూమిపై కన్నేసిన నియోజకవర్గ ముఖ్యప్రజాప్రతినిధి!

కదిరి (అనంతపురం ఎడ్యుకేషన్): దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కదిరి పట్టణంలోని ఆ భూమి ముస్లిం మైనార్టీలది. ప్రభుత్వ రికార్డులూ అవే చెబుతున్నాయి. ఆ భూమిలో ఉన్న ముస్లింల సమాధులే ఇందుకు సాక్ష్యం. అయితే అప్పట్లోనే భూ యజమానులైన ముస్లింలు దేశం వీడి పాకిస్తాన్ వెళ్లిపోయారనే ప్రచారం ఉంది. ఆ తర్వాత భూమిపై సంబంధం లేని వారు హక్కుదారులమంటూ రికార్డుల్లోకి ఎక్కించుకున్నారు. వారి పేర్లయితే రికార్డులకు ఎక్కాయికానీ... వారికి ఎలా సంక్రమించిందనే దానిపై ఆధారాలు లేవు. ఒకప్పుడు ఊరి చివరన ఉన్న ఈ భూమి ఇప్పుడు పట్టణం నడిబొడ్డుగా మారింది. ప్రస్తుతం అక్కడ సెంటు భూమి ధర రూ.25 లక్షల వరకు పలుకుతోంది. అక్షరాలా ఈ భూమి విలువ రూ.వందకోట్ల పైమాటే. ఇంతటి విలువైన భూమిపై తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కదిరి నియోజకవర్గ ముఖ్య ప్రజాప్రతినిధి కన్నుపడింది. అప్పటికే పాసుబుక్కులు పొంది వివాదం నడుస్తున్న కుటుంబ సభ్యులను పిలిపించి దుప్పటి పంచాయితీ చేశారు. స్వయంగా ఆయన అనుచరులు రంగంలోకి దిగి లేఅవుట్ వేసేందుకు పనులు చక్కబెడుతున్నారు. ఇదే సమయంలో కొందరు ముస్లింలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ భూమి ముస్లింలదేనని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ముస్లింల అవసరాలకు వినియోగించాలంటూ వారు పిల్ వేయడం చర్చనీయాంశంగా మారింది

అసలు కథ ఇదీ..!

కదిరి రెవెన్యూ పొలం 640–1 సర్వే నంబరులో 2.79 ఎకరాలు, 640–2 సర్వే నంబరులో 3.20 ఎకరాలు రెండు షెడ్యూళ్లు కలిపి మొత్తం 5.99 ఎకరాల భూమి (ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కన) పూర్వం 1923లో ఆర్‌ఎస్‌ఆర్ (రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్)లో ఫకృద్దిన్‌ఖాన్ పేరుపై ఉంది. 1933–55 ప్రాంతంలో ఆర్‌హెచ్ (రిజిస్టర్ ఆఫ్ హోల్డింగ్స్)లో నూరుల్లాఖాన్ పేరు ఉంది. ఈయన

ఫకృద్దీన్‌ఖాన్ వారసుడని ముస్లిం పెద్దలు చెబుతున్నారు. 1958లో కామోజి ధర్మాబాయమ్మ అనే మహిళ కామోజి బాలాజీ ప్రసాద్‌కు ఈ భూమిని దానవిక్రయం చేసినట్లు ఈసీలో కనిపిస్తోంది. అయితే వీరికి ఫకృద్దీన్‌ఖాన్, నూరుల్లాఖాన్ నుంచి భూమి ఎలా సంక్రమించిందనే వివరాలు అధికారికంగా లేవు. అదే ఏడాది కామోజి బాలాజీప్రసాద్ రెండో షెడ్యూల్ 640–2 సర్వే నంబరులో 0.1.1/4 సెంట్లు రాకెట్ల వెంకటప్పకు, మరో 0.1.1/4 సెంట్లు పోలంకి మునిరామ శంకర్‌రావుకు విక్రయించాడు.

ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి ఎలా వచ్చాడో...

1960లో మొదటి షెడ్యూల్ 640–1 సర్వే నంబరులో 1.17 ఎకరాలు ఏమాత్రం సంబంధం లేని ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి సోమగట్టు పాపులమ్మ పేరిట రిజిస్టర్ చేయించాడు. రెండు షెడ్యూళ్ల ఆస్తి 5.99 ఎకరాలను 1958లో కామోజి ధర్మాబాయమ్మ నుంచి దాన విక్రయం పొందిన కామోజి బాలాజీ ప్రసాద్ కాకుండా ఎద్దుల ఈశ్వర్‌రెడ్డికి ఎలా ఈ భూమి వచ్చిందో అంతుచిక్కని ప్రశ్న. 640–2 సర్వే నంబరులో రాకెట్ల వెంకటప్ప, పోలంకి మునిరామ శంకరరావు కొనుగోలు చేసిన 2.5 సెంట్లు భూమిని ఆ ఇద్దరి నుంచి 1969లో బుడిగి సుబ్రమణ్యం కొనుగోలు చేశాడు.

3.20 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేయించిన సుబ్రమణ్యం

2.5 సెంట్లు కొనుగోలు చేసిన బుడిగి సుబ్రమణ్యం 1983లో 640/2 సర్వే నంబరులో ఏకంగా 3.20 ఎకరాల భూమిని కామోజి కుటుంబానికి చెందిన కామోజి లక్ష్మీప్రసాద్‌కు రిజిస్టర్ చేయడం కొసమెరుపు. కామోజీ ధర్మబాయమ్మ ఈ భూమిని తన వారసత్వానికి దాన విక్రయం చేస్తే...తిరిగి ఆ భూమిని సుబ్రమణ్యం అనే వ్యక్తిద్వారా కామోజి కుటుంబ సభ్యులు కొనడం గమనార్హం. కొన్నేళ్లుగా కామోజీ కుటుంబ సభ్యుల మధ్య నడుస్తున్న ఈ భూవివాదం నేపథ్యంలో కొందరు పాసు బుక్కులు తెచ్చుకున్నారు. ఇదిలాఉండగా కామోజీ కుటుంబ సభ్యులు పూర్వం ఈ ప్రాంతంలో కరణాలుగా పని చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఎలాంటి ఆధారాలు లేకపోయినా ఈ భూమిని తమ కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించుకున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇదే అదనుగా ముఖ్యప్రజాప్రతినిధి రంగంలోకి దిగారు. దుప్పటి పంచాయితీ చేసి భూమిని తన స్వాధీనం చేసుకున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే తన అనుచరులతో చదును చేయించారు. ఈక్రమంలో ముస్లింల సమాధులనూ ధ్వంసం చేసేశారు. ఎలాంటి కన్వర్షన్ లేదు, అధికారిక అనుమతులు లేవు లేఅవుట్ మాత్రం సిద్ధం చేసేస్తున్నారు.

హైకోర్టులో పిల్ వేసిన ఇద్దరు ముస్లింలు

5.99 ఎకరాల భూమి పూర్వం ముస్లింలదేనంటూ షేక్ ఇమాంసాబ్, కోలార్ బాబాఫకృద్దీన్ అనే వ్యక్తులు 2025 డిసెంబరులో హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) వేశారు. ప్రభుత్వం ఈ భూమిని స్వాధీనం చేసుకుని పేద ముస్లింల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించిన ధర్మాసనం.. ఈ భూమి అసలైన హక్కుదారులు ఎవరు, ప్రస్తుతం ఉన్నవారికి ఎలా సంక్రమించిది అనేది తేల్చి ఫిబ్రవరి 28లోపు నివేదిక ఇవ్వాలంటూ శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్, కదిరి తహసీల్దారును ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899

క్లుప్తంగా...

రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలి

మాట్లాడుతున్న ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య

కృష్ణలంక(విజయవాడతూర్పు): రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని, జీవో 27 ప్రకారం ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ధోబీ పోస్టులు భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. విజయవాడలో ఏపీ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం రజకుల సమస్యలు–ప్రభుత్వ విధానాలు అనే అంశంపై శనివారం చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ.. రాబోయే బడ్జెట్‌లో రజకుల సంక్షేమానికి రూ.1,000 కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని, చెరువులు, గుంటలపై రజకులకే హక్కు కల్పించాలని కోరారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సావిత్రి మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన తరగతులకు, మహిళలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 5 నుంచి 15వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయి ఆందోళనకు సిద్ధం కావాలని చర్చా వేదికలో తీర్మానించారు.

అంతరిక్ష రంగంలో అపార అవకాశాలు

ఏఐఎంఎస్‌సీఎస్ డైరెక్టర్ డా.వెంకటరామన్

చేబ్రోలు: అంతరిక్ష రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్‌లోని ఏఐఎంఎస్‌సీఎస్ (అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్) డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటరామన్ అన్నారు. గుంటూరు జిల్లా వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ,హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్తంగా నిర్వహించిన ''ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్–2026'' శనివారం ఘనంగా ముగిసింది. సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎస్. వెంకటరామన్ మాట్లాడుతూ ఉపగ్రహాల కోసం పోస్ట్–క్వాంటం ప్రోగ్రామింగ్ ఆల్గారిథమ్‌లను అభివృద్ధి చేసి ఉపగ్రహాల నుంచి భూమికి వచ్చే డేటా అత్యంత భద్రతతో ప్రసారం అయ్యే విధంగా వ్యవస్థలను రూపొందించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ వర్సిటీతో ఏఐఎంఎస్‌సీఎస్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.కార్యక్రమంలో ఏపీ క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీపీ శ్రీధర్, ఐబీఎం క్వాంటమ్ ఇనిటేయేటివ్స్ లీడ్ ఎల్. వెంకట సుబ్రహ్మణ్యం, ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ ఎం. రవికుమార్, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, చాన్సలర్ పావులూరి సుబ్బారావు, వైస్ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

కళ్యాణి డ్యామ్‌కు హంద్రీ–నీవా నీరు

పనులకు టెండర్లు పిలిచిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: హంద్రీ–నీవా సుజల స్రవంతి పథకం నుంచి కృష్ణా జలాలను తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రంగంపేట వద్ద ఉన్న కళ్యాణి డ్యాంకు తరలించే పనులకు ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. కాంట్రాక్టు విలువను రూ.103.79 కోట్లుగా నిర్ణయించింది. పనుల పూర్తికి రెండేళ్లు గడువు పెట్టింది. ఈ టెండర్లలో బిడ్‌లు దాఖలు చేయడానికి తుది గడువు ఫిబ్రవరి 4వ తేదీ. అదే రోజున టెక్నికల్ బిడ్.. ఆ మరుసటి రోజున ఆర్థిక బిడ్ తెరిసి.. టెండర్లు ఖరారు చేయనున్నారు.

బంగారు కొండ.. భారత్

జీడీపీని దాటేసిన భారతీయుల బంగారం

దేశ జీడీపీ రూ.387 లక్షల కోట్లుగా ఐఎంఎఫ్ అంచనా

భారతీయుల వద్ద బంగారం నిల్వలు 34,600 టన్నులు

దాని విలువ రూ.450 లక్షల కోట్లకు పైనే ఉంటుందని మోర్గాన్ స్టాన్లీ నివేదిక

ఇది కాకుండా ఆర్బీఐ వద్ద 880 టన్నుల బంగారం నిల్వలు

సాక్షి, అమరావతి: బంగారం... భారతీయుల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేసింది. అంతర్జాతీయంగా పరుగులు తీస్తున్న బంగారం ధరలతో భారతీయుల సంపద కూడా అంతే వేగంతో పెరుగుతోంది. ప్రస్తుతం భారతీయుల వద్ద ఉన్న బంగారం విలువ దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)ని అధిగమించేసిందంటే ఏ స్థాయిలో ప్రజల వద్ద బంగారం ఉందో అర్థం చేసుకోవచ్చు. భారతీయుల వద్ద ఉన్న బంగారం విలువ తొలిసారిగా 5 ట్రిలియన్ డాలర్ల (రూ.450 లక్షల కోట్ల) మార్కును దాటేసింది. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం... ప్రస్తుతం భారతదేశ జీడీపీ 4.1 ట్రిలియన్ డాలర్ల (రూ.387 లక్షల కోట్లు) వద్దే ఉంది. 2025లో బంగారం 65 శాతం పెరిగి పది గ్రాముల బంగారం ధర రూ.1.40 లక్షలకు చేరినప్పుడు.. భారతీయుల బంగారం విలువ 5 ట్రిలియన్ డాలర్లను దాటినట్లు మోర్గాన్‌స్టాన్లీ నివేదిక వెల్లడించింది. ఇప్పుడు 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1.55 లక్షలు దాటడంతో ఈ విలువ మరింత పెరిగింది. భారతీయుల వద్ద ఆభరణాలు, తదితరాల రూపంలో 34,600 టన్నుల బంగారం ఉందని.. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 4,500 డాలర్లు అధిగమించడం ద్వారా భారతీయుల బంగారం విలువ దేశ జీడీపీని అధిగమించిందని మోర్గాన్‌స్టాన్లీ పేర్కొంది. ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 4,987 డాలర్లు అధిగమించింది. ఇది కాకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) వద్ద 880 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. గత రెండేళ్లలో ఆర్బీఐ 75 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. మొత్తం విదేశీ మారక నిల్వల్లో ఆర్‌బీఐ బంగారం వాటా సుమారు 14 శాతానికి సమానమట. అయితే మొత్తం 34,600 టన్నుల బంగారంలో 80 శాతం ఆభరణాల రూపంలోనే ఉందని నివేదిక వెల్లడించింది. ఇప్పుడిప్పుడే బంగారాన్ని ఒక పెట్టుబడి సాధనంగా భారతీయులు భావించడం మొదలు పెట్టారని తాజా గణాంకాలు తెలియజేస్తున్నాయి. గడిచిన ఐదేళ్లలో బంగారం కడ్డీలు, నాణేల కొనుగోళ్లలో 24 శాతం పైన వృద్ధి నమోదవ్వడమే ఇందుకు సంకేతం.

'గీతం'కు ప్రభుత్వ భూమి ఇవ్వడం చట్ట విరుద్ధం

ప్రభుత్వానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ లేఖ

సాక్షి, అమరావతి: విశాఖపట్నం రూరల్ మండలం రుషికొండ, ఎండాడ గ్రామాల్లో అత్యంత విలువైన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని గీతం యూనివర్సిటీకి ఉదారంగా సమర్పించడం చట్ట విరుద్ధమని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, కేంద్ర ప్రభుత్వ పూర్వ కార్యదర్శి ఈఏఎస్ శర్మ స్పష్టంచేశారు. ఇది సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని తెలిపారు. ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, బాధ్యులైన అధికారులు, నాయకులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జయలక్ష్మికి వేర్వేరుగా లేఖలు రాశారు.

పేదల గుడిసెలు తొలగించి.. పెద్దలు ఆక్రమించిన భూములు క్రమబద్ధీకరిస్తారా?

అదే అధికారులు విశాఖ నగరానికి జీవనోపాధి కోసం వలస వచ్చి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారిని, వీధి వ్యాపారుల బళ్లను పోలీసు బలగాల సహాయంతో పొక్లెయిన్లు తీసుకువచ్చి నిర్దాక్షిణ్యంగా తొలగించారని ఈఏఎస్ శర్మ పేర్కొన్నారు. దీన్నిబట్టి రాష్ట్రంలో పెద్దలకు ఒక న్యాయం, నిస్సహాయులకు మరొక న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు. గీతం యూనివర్సిటీ ఆక్రమించిన భూమిని ఈ నెల 30న జరిగే గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో క్రమబద్ధీకరణ చేయడానికి చూస్తున్నారని పత్రికల్లో వార్తలు చూశానని తెలిపారు. ఈ విషయంలో విశాఖ రూరల్ మండలం తహసీల్దారు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోందన్నారు. రెవెన్యూ అధికారులు ఏ నియమం కింద ఇటువంటి క్రమబద్ధీకరణకు అనుమతి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ నిబంధనల్లో బీఎస్‌వో (బోర్డ్ స్టాండింగ్ ఆర్డర్)24 కింద గానీ, రెవెన్యూ శాఖ 2012 సెప్టెంబర్ 14న జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 571 కింద గానీ ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు ఇవ్వకూడదని వివరించారు.

ఇది సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించడమే..

స్థానిక సంస్థల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు కేటాయించకూడదని సుప్రీంకోర్టు జగపాల్ సింగ్ (కేస్ నంబర్ 1132/2011) కేసులో 2011 జనవరి 28న అన్ని రాష్ట్రాలను ఆదేశించినట్లు ఈఏఎస్ శర్మ ఆ లేఖలో స్పష్టంచేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ అధికారులు సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే కోర్టు ఆదేశాలను ధిక్కరించినట్లేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖ భూముల ధరల ప్రకారమే రుషికొండ, ఎండాడ ప్రాంతంలో ఎకరం రూ.22 కోట్లు ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. అంత విలువైన భూమిని లాభాలు గడించే ప్రైవేటు సంస్థకు కేటాయిస్తే, సుప్రీంకోర్టు 2జీ స్పెక్ట్రం, బొగ్గు కుంభకోణం కేసుల్లో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఆ నిర్ణయాలకు సహకరించిన అధికారులు, రాజకీయ నాయకుల మీద 1988 ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.

అసైన్డ్ భూములను గీతం కొనుగోలు చేసింది

గతంలో గీతం సంస్థ రుషికొండ, ఎండాడ గ్రామాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమించడమే కాకుండా పేదలకు కేటాయించిన డీ పట్టా భూములను కూడా చట్టాన్ని ఉల్లంఘించి కొనుగోలు చేసిందని శర్మ తెలిపారు. దీనిపై విచారణ చేపట్టి ఆ ప్రైవేటు సంస్థల మీద చర్యలు తీసుకుని ఆ కొనుగోళ్లను రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమిందారీ సంస్థలు కావని అవి ప్రజాస్వామ్య విధానాలు, చట్టాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. తాను సూచించిన అంశాలపై దర్యాప్తు అవసరమని, రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపై రాజకీయ ఒత్తిడి ఉండే అవకాశం ఉన్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించాలన్నారు. అందుకే ఈ లేఖను కేంద్ర దర్యాప్తు సంస్థలకు కూడా పంపుతున్నట్లు ఆయన తెలిపారు.

విశాఖలో ఇదో అతి పెద్ద స్కామ్

- చంద్రబాబుకు అధికారమిస్తే బినామీ కంపెనీలకు భూముల కేటాయింపు
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

సాక్షి, విశాఖపట్నం: ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన చంద్రబాబు ఇష్టారాజ్యంగా తన బినామీ కంపెనీలకు వాటిని కట్టబెడుతూ అతిపెద్ద స్కామ్‌కు పాల్పడుతున్నారని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. శనివారం మద్దిలపాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. విశాఖలో విలువైన ప్రభుత్వ భూములను అత్యంత కారుచౌకగా బినామీ కంపెనీలకు లోకేశ్, చంద్రబాబు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. లులు మాల్‌కు రూ.3 వేల కోట్ల విలువైన 13.74 ఎకరాలను 99 ఏళ్లకు, ఉర్సా, సత్వా లాంటి అనామక కంపెనీలకు వేలం లేకుండానే రూ.కోట్ల విలువైన భూములు కారుచౌకగా కేటాయించారన్నారు. ఇప్పుడు బాలయ్య అల్లుడు, లోకేశ్ తోడల్లుడు, టీడీపీ ఎంపీ భరత్‌కు రూ.5 వేల కోట్ల విలువైన 54.79 ఎకరాల భూములను ధారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

విశాఖ రుషికొండలో గీతం యూనివర్సిటీ ఆక్రమించిన భూములను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ఆనాడు చంద్రబాబు గోల గోల చేశారని, ఇప్పుడు తానే అధికారంలోకి రావడంతో గీతంకు ఆ 54.79 ఎకరాల భూమిని అప్పగించేందుకు ఫైల్ సిద్ధం చేశారన్నారు. అసలు 54.79 ఎకరాల భూమి తన దగ్గర ఉందన్నప్పుడే ఎంపీ భరత్‌పై భూ కబ్జా కేసు నమోదు చేయాలన్నారు. తక్షణమే ఎంపీ భరత్ ఆధీనంలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'మా ప్రభుత్వంలో రుషికొండపై అద్భుతమైన భవనాలు నిర్మిస్తే చంద్రబాబు రాద్ధాంతం చేశారు. నేడు అదే రుషికొండకు ఎదురుగా 54.79 ఎకరాల భూమిని కబ్జా చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఉందా, చంద్రబాబు, లోకేశ్ కుటుంబ సభ్యుల కోసం ఉందా?' అని ప్రశ్నించారు. గీతం భూ కబ్జాపై వైఎస్సార్‌సీపీ త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖలో రూ.30 వేల కోట్ల విలువైన భూములను ధారాదత్తం చేసిందని మండిపడ్డారు. ఈ నెల 30న జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో గీతం ఆక్రమించుకున్న భూములకు ఆమోదముద్ర వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని, దాన్ని వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు అడ్డుకుని తీరతారని చెప్పారు.

పబ్లిసిటీ పీక్.. పెట్టుబడులు వీక్

చంద్రబాబు దావోస్ పర్యటన పబ్లిసిటీలో పీక్.. పెట్టుబడులను ఆహ్వానించడంలో వీక్ అని అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు తన రాజకీయ అవసరాలతో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామినే వాడుకున్నారని ధ్వజమెత్తారు. తాజాగా అన్నవరం ప్రసాదంపై ఎలుకలు తిరుగుతుంటే చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలన్నీ పూడ్చేశాం

నగరిలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

సాక్షి ప్రతినిధి, తిరుపతి: తాను సీఎం అయ్యే నాటికి రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతలుగా ఉండేవని.. కానీ, ఈ 18 నెలల కాలంలో వాటన్నింటినీ పూడ్చివేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. సంక్షేమాన్ని, సూపర్ సిక్స్‌ను సూపర్‌హిట్ చేశామన్నారు. అభివృద్ధిని కూడా పరిగెత్తిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. తాను గతంలో సీఎంగా పనిచేసిన సమయంలో కంటే ఈ 18 నెలల కాలంలో ఎంతో అభివృద్ధి చేశానని.. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చానన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ..

'గత ఐదేళ్లలో రాక్షస పాలనవల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ఇప్పుడు ప్రెస్‌మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక భూ సమస్యలు పరిష్కరించాం. గత ప్రభుత్వంలో రూ.32 వేల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపారు. భవిష్యత్తులో కరెంటు చార్జీలు పెంచమని హామీ ఇస్తున్నా. ఉద్యోగులకు పెట్టిన బకాయిలను కూటమి రాగానే విడతల వారీగా చెల్లించాం. కృష్ణా జలాలను జూన్‌కల్లా చిత్తూరుకు తీసుకొస్తాం. అలాగే, నగరికి కూడా తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటున్నాను' అని అన్నారు.

ఇంట్లో చెత్తనంతా ఊడ్చి రోడ్లపై వేస్తున్నారు..

'ప్రతి ఒక్కరి ఆలోచన, ఆచరణ విధానాల్లో మార్పు రావాలి. ఇంట్లోని చెత్తనంతా ఊడ్చి రోడ్లపై వేస్తున్నారు. అది అంటురోగాల్ని తిరిగి ఇంట్లోకి పంపిస్తోంది. మార్చి 31 నాటికి అన్ని కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, పంచాయతీల్లో చెత్తనంతా తొలగిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.6.7 కోట్లు మంజూరు చేశాం. 1.12 లక్షల టన్నుల చెత్తని పూర్తిగా తొలగించే బాధ్యత తీసుకుంటాం. విశాఖపట్నం, గుంటూరులో చెత్త నుంచి కరెంటు తయారుచేసే నాలుగు ప్రాజెక్టులు ఇప్పటికే వచ్చాయి. కర్నూలు, రాజమండ్రి, కడప, నెల్లూరులో మరో నాలుగు ప్లాంట్లు పెడుతున్నాం. ఇవికాక.. తిరుపతి, విజయవాడలో ఇంకొక రెండు ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉంది. మార్చికి 660 స్వచ్ఛ రథాలు వస్తాయి. పుత్తూరు, నగరి మున్సిపాలిటీలను పరిశుభ్రమైన పట్టణాలుగా తయారుచేసే బాధ్యత తీసుకుంటున్నా' అని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రసంగం తనను పొగుడుకోవడం, వైఎస్సార్‌సీపీని విమర్శించడమే లక్ష్యంగా సాగింది. దీంతో ముఖ్యమంత్రి మాట్లాడుతుండగానే సమావేశం నుంచి జనం లేచివెళ్లిపోయారు.

కేంద్ర మంత్రి అర్జున్ రామ్‌తో సీఎం భేటీ

రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం గన్నవరం విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్‌లో కేంద్ర మంత్రితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీలో బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు తట్టుకోలేక

స్టాఫ్‌నర్సు ఆత్మహత్యాయత్నం

పనిభారం, అధికారుల ఒత్తిడితో తీవ్ర మనస్తాపం

చికిత్స పొందుతున్న స్టాఫ్‌నర్సు అనిత

చల్లపల్లి (అవనిగడ్డ): చంద్రబాబు ప్రభుత్వంలో పనిభారం, అధికారుల ఒత్తిడి పెరగడంతో మనస్తాపానికి గురైన స్టాఫ్‌నర్సు కాజ అనిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పనిచేయడం కంటే చావడమే మేలనుకుని నిద్రమాత్రలు మింగింది. ఈ ఘటన కృష్ణా జిల్లా, ఘంటసాల మండలం, శ్రీకాకుళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగింది. అనిత తల్లి నాగమణి, అత్త పద్మావతి తెలిపిన వివరాల ప్రకారం.. కాజ అనిత (34) నాలుగేళ్లుగా శ్రీకాకుళం పీహెచ్‌సీలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్నారు. ఆమెకు భర్త శ్రీకాంత్, కుమారుడు ఆనంద్‌కుమార్, కుమార్తె బేబీ సున్నైన ఉన్నారు. భర్త శ్రీకాంత్, కొడుకు ఆనంద్‌కుమార్‌కు అనారోగ్య సమస్యలున్నాయి. భర్త, కుమారుడిని చూసుకునేందుకు ఎవరూ లేకపోవడంతో గుడివాడలో ఉన్న అత్తమామల వద్దే ఉంటూ అక్కడి నుంచే రోజూ విధులకు హాజరవుతోంది. ఈ క్రమంలో కొంత కాలంగా పనిభారం ఎక్కువైంది. రాత్రి, పగలూ విరామం లేకుండా వెంటవెంటనే డ్యూటీలు వేస్తున్నారు. భర్త, కొడుకుని ఆస్పత్రికి తీసుకెళ్లి చూపించేందుకు అనితకు ఒక్క రోజు కూడా సెలవు ఇవ్వడం లేదు. నాలుగు నెలల క్రితం వచ్చిన వైద్యురాలు మరింత వేధింపులకు గురి చేస్తూ మెమోలు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఒక వైపు జిల్లా అధికారుల చుట్టూ తిప్పుతూ, మరోవైపు అదనపు పనిభారం మోపడంతో తీవ్ర మనస్తాపానికి గురైన అనిత శుక్రవారం రాత్రి డ్యూటీలో ఉండగా నిద్రమాత్రలు మింగి అపస్మారక స్థితికి చేరుకుంది. తోటి సిబ్బంది వెంటనే చల్లపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి విధి నిర్వహణలో ఉండగా ఈ ఘటన జరిగితే శనివారం సాయంత్రం వరకూ ఏ ఒక్క అధికారీ వచ్చి పలకరించలేదని అనిత కుటుంబ సభ్యులు వాపోయారు. అనితకు ఈ పరిస్థితి కల్పించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

రెండేళ్లుగా పెరిగిన పనిభారం

రెండేళ్ల నుంచి పనిభారం విపరీతంగా పెరిగిపోయిందని, ప్రాణం మీదకు వచ్చినా ఒక్కరోజు సెలవు కూడా ఇవ్వడం లేదని అనితను చూసేందుకు చల్లపల్లి ఆస్పత్రికి వచ్చిన శ్రీకాకుళం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వాపోయారు. తాము అనారోగ్యానికి గురైతే చేతికి సెలైన్ సీసాలు కట్టుకుని ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నామని, తమ కష్టం ఎవరికీ రాకూడదని వేడుకొంటున్నారు. స్టాఫ్‌నర్సుల పరిస్థితే ఆత్మహత్య చేసుకునేలా ఉందంటే కింది స్థాయి సిబ్బంది ఇంకెంత దయనీయస్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవాలని పలువురు సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేశారు.

మాదిగలమీద దాడులకు పాల్పడినవారిపై

చర్యలు తీసుకోవాలి

- సీఐ, ఎస్ఐలను విధుల నుంచి తొలగించాలి
- మందా సాల్మన్ పిల్లలకు ప్రభుత్వోద్యోగం ఇవ్వాలి
- ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు డిమాండ్

మందా సాల్మన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న దాసరి సువర్ణరాజు

పిడుగురాళ్ల రూరల్: డప్పు కొట్టి పెద్ద మాదిగ అని చెప్పుకునే చంద్రబాబునాయుడు మాదిగలపై జరుగుతున్న దమనకాండలను నిలువరించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో టీడీపీ శ్రేణుల చేతిలో హత్యకు గురైన మందా సాల్మన్ కుటుంబాన్ని సువర్ణరాజు శనివారం పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మందా సాల్మన్ కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని.. ఆయన కొడుకులకు, కుమార్తెలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో లోకేశ్ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుపుతున్నారన్నారు. ఎక్కడైనా చనిపోయిన వారిపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. మందా సాల్మన్, ఆయన తమ్ముడు అనోజీరావుపై తప్పుడు కేసులు పెట్టిన సీఐ, ఎస్ఐలను విధుల నుంచి తొలగించాలని సువర్ణరాజు డిమాండ్ చేశారు. అలాగే, హోంమంత్రి సాల్మన్ కుటుంబాన్ని పరామర్శించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడంతో పాటు.. ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ దాడుల వెనుక ఉన్న వ్యక్తులతోపాటు శక్తులను కూడా బయటపెట్టి వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సాల్మన్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. సాల్మన్ కుటుంబాన్ని కాపాడేందుకు ఎస్సీ, ఎస్టీలు ఏకం కాబోతున్నారని సువర్ణరాజు స్పష్టం చేశారు.

ప్రతి మనుష్యుడూ వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపగించుకొనుటకు నెమ్మదించువాడును అయి ఉండవలెను.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, **తిథి:** శు.సప్తమి రా.9.11 వరకు, తదుపరి అష్టమి, **నక్షత్రం:** రేవతి ప.12.15 వరకు, తదుపరి అశ్విని, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** సా.4.16 నుండి 5.03 వరకు, **అమృత ఘడియలు:** ఉ.9.57 నుండి 11.30 వరకు, తదుపరి తె.4.09 నుండి 5.40 వరకు (తెల్లవారితే సోమవారం), **రథసప్తమి**.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం : 5.47
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

సునీల్ మిత్తల్ (వ్యాపార కుబేరుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

దావోస్ నుండి తిరిగి వచ్చేస్తుంటే దారి మధ్యలో ట్రంప్ నా మనసులోకి వచ్చారు! నిజానికి ఆయన ఎవరి మనసులోనికైనా కొత్తగా రావటం ఉండదు. వచ్చేసి, ఇక వెళ్లకపోవటమే ఉంటుంది.

ఏం మనిషి!!

ప్రపంచాన్ని పిచ్చిగా షేక్ చేస్తున్నారు ఆయన. షేక్ చేయటం అంటే, కదిపేయటం మాత్రమేనా, 'కలిపేయటం' కూడా! ట్రంప్ పిచ్చికి ఒక పద్ధతి ఉన్నట్లుగా నాకు తోస్తోంది.

పెద ఉప్పెన ఒకటేదైనా వచ్చిపడాలి... మనుషులంతా ఒకరిలోకి ఒకరు మునగదీసుకోవటానికి! దేశాలైనా అంతే, ఉపద్రవం వచ్చిపడితే హద్దులు చెరిపేసుకొని భూభాగాలన్నీ ఒకచోట చేరిపోవలసిందే. మనుషులకన్నా ఏం గొప్పవని ఈ దేశాలు!

ట్రంప్ ఇప్పుడొక ఉప్పెన. ఒక ఉపద్రవం.

నాకనిపిస్తోందీ... యూరప్ చాలా కాలంగా సెలవుల్లో ఉన్నట్లుగా ఉండటం వల్ల ట్రంప్‌ను తమాయించుకోలేక పోతున్నదని! సెలవుల నుంచి తిరిగొచ్చాక, ఇంట్లో పని ఉంటుంది ; ఒంట్లో బద్ధకంగా ఉంటుంది. ట్రంప్ ఆ బద్ధకాన్ని వదిలించి, మూలన ఉన్న చీపురును చేతికి అందుకునేలా చేశారు.

"గ్రీన్‌ల్యాండ్‌ను కలిపేసుకుంటాం" అని ఆయన ఒక్కమాట అనగానే ఐరోపా దేశాలన్నీ మెలకువలోకి వచ్చేశాయి! ఆయన ఒక్కసారిగా టారిఫ్‌లు పెంచేయగానే

ఇండియా వంటి దేశాలతో ట్రేడ్ డీల్స్ కోసం పరుగులు పెడుతున్నాయి.

ఈయూ లీడర్లు ప్రస్తుతం ఇండియాలోనే ఉన్నారు. 'యూరోపియన్ కమిషన్' ప్రెసిడెంట్ మిస్ ఉర్సులా వాండర్, 'యూరోపియన్ కౌన్సిల్' ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా... రేపు జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ప్రత్యేక అతిథులు. ఆ మర్నాడే 'ఇండియా–ఈయూ' సదస్సు.

బహుశా, సెలవుల నుంచి ఎలా తేరుకొని ఎలా పనిలో పడిపోవాలో తెలుసుకునేందుకు ఇండియాతో ఆ సదస్సులో యూరప్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవచ్చు. ఇండియాకు వర్క్ తప్ప వెకేషన్ అలవాటు లేదు కనుక ప్రతిఫలంగా యూరప్ నుంచి వర్క్ తీసుకోవచ్చు.

ట్రంప్ విషయంలో ఇండియా "ఇలా ఉండాల్సింది", "అలా ఉండాల్సింది" అని ఇండియాలోనే కొందరు విమర్శిస్తున్నారు! 'ఉండాల్సింది' అనే మాటను ఎప్పుడైనా సరే, భుజాల మీద బరువు లేని తేలికపాటి మనుషులు మాత్రమే అనగలరు.

నేను బిజినెస్‌మేన్‌నే కావచ్చు. కానీ నేను జియోపాలిటిక్స్ స్టూడెంట్‌ని కూడా! ట్రంప్ టారిఫ్‌ల శబ్దానికి ప్రతీకారంగా ఇండియా మౌనం వహించటమే దీటైన జవాబు అని నేను నమ్ముతాను. శబ్దానికి శబ్దంతో సవాలు విసిరితే అది తగాదా అవుతుంది. మౌనాన్ని అస్త్రంగా సంధిస్తే అవతలి వాళ్ల శబ్దాలు తాటాకు చప్పుళ్లుగా మాత్రమే మిగులుతాయి! ఇది కదా ప్రత్యర్థి ప్రకోపాన్ని శక్తిహీనం చెయ్యటం!

గాజాను గొప్ప రియల్ ఎస్టేట్‌గా మారుస్తానని ట్రంప్ దావోస్ ఎకనమిక్ ఫోరమ్‌లో అన్నారు! ఒక పిచ్చివాడు అనలేని మాట అది. పచ్చి వ్యాపారి మాత్రమే అలా అనగలడు. చందమామ కోసం గెడకర్రతో ఆకాశాన్ని కదిలిస్తే కనీసం చుక్కలైనా రాలకపోతాయా అని ఆలోచిస్తారు ట్రంప్.

ట్రంప్ అనే అధ్యక్షుడిలో ట్రంప్ అనే అనేకమంది వ్యాపారులు ఉన్నారు. లేకుంటే ఆయన గాజాను, గ్రీన్‌ల్యాండ్‌ను పునర్నిర్మించాల్సిన నివాస ప్రాంతాలుగా కాకుండా, కట్టబోయే కమర్షియల్ కాంప్లెక్సులుగా ఎందుకు చూస్తారు?

ఎకనమిక్ ఫోరమ్‌లో ట్రంప్ 72 నిమిషాల పాటు మాట్లాడారు. ఆయన ప్రతి మాటలోనూ 'అమెరికా ఫస్ట్' అనే క్లాసిక్ నినాదం చాలా కఠినంగా ధ్వనించింది!

ఫస్ట్ అన్నప్పుడు పరుగెత్తి ఫస్ట్ రావాలి. కానీ ట్రంప్, అమెరికాను ఉన్నచోటనే ఉంచి, అమెరికా ఫస్ట్ అనిపించేలా ప్రపంచం ఉన్న ఆర్డర్‌ని మార్చాలని చూస్తున్నారు!

ఆశ్చర్యం ఏముంది?! ఫక్తు వ్యాపారి అలాగే కదా చూస్తాడు, అలాగే కదా చేస్తాడు!

కాంగ్రెస్ రంగు మారిందా?

జనతంత్రం

వర్ధెల్లి మురళి

సింగరేణిపై ఏ గద్దలనూ, ఏ పెద్దలనూ వాలనీయబోనని భట్టి విక్రమార్క ఘంటాపథంగా చెబుతున్నారు. 'ఆంధ్రజ్యోతి' రాధాకృష్ణ తన మీద చేసిన ఆరోపణలపై ఈ శనివారం కూడా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ అంశంపై ఇదేవారంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన రెండో మీడియా సమావేశం ఇది. రాబందుల ప్రయోజనాలను కాపాడటానికే రాధాకృష్ణ తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని భట్టి విమర్శించారు. 'పెట్టుబడికీ కట్టుకథకూ పుట్టిన విషపుత్రిక'గా ఆ పత్రికను అభివర్ణిస్తూ 'ఎవరి కళ్లలో ఆనందం చూడటానికి నాపై తప్పుడు వార్తలు రాస్తున్నావ'ని రాధాకృష్ణను ఆయన ప్రశ్నించారు.

సింగరేణి యాజమాన్యం కింద ఉన్న నైనీ బ్లాక్ బొగ్గు తవ్వకాల కాంట్రాక్టును ఎన్టీవీ యజమాని బంధువుకు ఇప్పించడం కోసమే ఎక్కడా లేని 'సైట్ విజిట్' నిబంధనను భట్టి విక్రమార్క తీసుకొచ్చారని ఆ వ్యాసంలో రాధాకృష్ణ ఆరోపించారు. అదే కాంట్రాక్టు మీద కన్నేసిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డుతగలడంతో ఆయన మీద ఎన్టీవీలో ఒక అభ్యంతరకరమైన కథనం ప్రసారమైందని రాధాకృష్ణ ఆరోపించారు. 'సైట్ విజిట్' నిబంధనను తను తీసుకొని వచ్చానన్న ఆరోపణ శుద్ధ అబద్ధమని తెలుస్తూ శనివారం నాడు భట్టి డాక్యుమెంటరీ సాక్ష్యాలను విడుదల చేశారు.

నలభయ్యేళ్లుగా రాజకీయ నిబద్ధతతో నిర్మించుకున్న తన వ్యక్తిత్వాన్ని హననం చేయడం పట్ల భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి శిష్యుడిగా రాజకీయాల్లో ఎదిగినందుకే తనను రాధాకృష్ణ టార్గెట్ చేశారని కూడా మొదటి సమావేశంలో ఆయన ఆరోపించారు. నిజంగానే భట్టిది నిబద్ధతతో కూడిన రాజకీయ జీవితమే! దళిత కుటుంబం నుంచి ఎదిగిన విద్యాధికుడు. హైదరాబాద్ యూనివర్సిటీలో ఎం.ఏ. చదివారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కొంతకాలం ఎమ్మెల్సీగా పని చేసి, తర్వాత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం నుంచి వరసగా నాలుగుసార్లు అసెంబ్లీకి ఎన్నికై కమ్యూనిస్టు నేత బోడేపూడి వెంకటేశ్వరరావు రికార్డును బద్దలు కొట్టారు. గడచిన అసెంబ్లీలో తన సహచర పార్టీ ఎమ్మెల్యేలు వరుసకట్టి పార్టీ ఫిరాయిస్తున్నా చలించకుండా పార్టీకే కట్టుబడిన వ్యక్తి. అనంతరం పార్టీ గెలుపు కోసం సుదీర్ఘ పాదయాత్ర చేసి కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రి అయ్యే అవకాశమున్న వారిలో ముఖ్యమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. అటువంటి తన కెరీర్‌పై మీడియాలో బురద చల్లడం పట్ల సహజంగానే ఆయనకు ఆవేదన కలిగి ఉంటుంది.

భట్టితో పాటు అదే వ్యాసం మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కూడా బజారున పెట్టింది. మంత్రి పదవిలో ఉండి సొంత పనికోసం తన పలుకుబడిని ఉపయోగించుకున్నారనే మరకను ఆయనకు అంటించారు. పేర్లు ప్రస్తావించకుండా మంత్రి మీద, మహిళా అధికారుల మీద ఎన్టీవీ ప్రసారం చేసిన 'ఆఫ్ ది రికార్డు' కథనం అభ్యంతరకరమైనదే! కాకపోతే మాజీ గవర్నర్, వయోవృద్ధుడైన ఎన్.డి. తివారీ మీద రాసలీలల పేరుతో కథనాలు వండివార్చిన 'ఆంధ్రజ్యోతి' పత్రిక మరో మీడియా ఛానల్‌ను ఎత్తిచూపడమే వింతగొలుపుతున్నది. మీడియాలో అభ్యంతరకరమైన వార్తలు వచ్చినప్పుడు ఆ మీడియా సంస్థ ముఖ్యబాధ్యులకు నోటీసులివ్వడం, పరువు నష్టం కేసులు, సివిల్ కేసులు వేయడం ఒక సంప్రదాయం. కానీ ఎకాయెకిన క్రిమినల్ కేసులు పెట్టి, ఎంపిక చేసుకున్న ముగ్గురు బీసీ, ఎస్సీ జర్నలిస్టులను (దొంతు రమేశ్, పరిపూర్ణాచారి, సురేశ్) అరెస్టు చేశారు.

గత కొంతకాలంగా పాత కాంగ్రెస్ నేతల మీద రకరకాల లీకులు, ఆరోపణలు అటు యెల్లో మీడియాలో, ఇటు సోషల్ మీడియాలో వరసగా కనిపిస్తున్నాయి. దీని వెనుకనున్న అదృశ్య హస్తం ఎవరిదనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతున్నది. కాంగ్రెసులోనే పుట్టి పెరిగిన బీసీ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడైన మంత్రి మీద కూడా సోషల్ మీడియాలో విపరీతంగా వ్యతిరేక ప్రచారం జరిగింది. నాలుగు దశాబ్దాలుగా జగిత్యాల ప్రాంత కాంగ్రెసుకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సీనియర్ నేత, నిబద్ధత గల నాయకుడిగా పేరున్న జీవన్‌రెడ్డికి పార్టీలోనే పొగబెట్టడం కార్యకర్తలను విస్మయానికి గురిచేసింది. గాంధీ భవన్‌లో జరిగిన తమ పార్టీ ప్రాంతీయ సమావేశంనుంచి కూడా ఆయన వాకౌట్ చేసి బయటకు రావలసిన దుఃస్థితి పాత కాంగ్రెస్ నేతల పరిస్థితికి ఇప్పుడు అద్దం పడుతున్నది.

కాంగ్రెస్ వ్యవహారాల్లో ఈ లీకులు, ఆరోపణలు, యెల్లో మీడియా ద్వారా వెలువరిస్తున్న కథనాలు, కుంభకోణాలు వగైరాలన్నీ ఉపకథలు మాత్రమే. అసలు కథ అంతర్లీనంగా జరుగుతున్న రాజకీయ మార్పు. కొద్ది రోజుల కిందట ఖమ్మంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన రాజకీయ ప్రసంగం తెలంగాణ సమాజంలో తీవ్ర సంచలనాన్ని సృష్టించింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని లేకుండా చేసిన బీఆర్ఎస్ పార్టీని ఎన్టీఆర్ అభిమానులూ, చంద్రబాబు అనుయాయులూ కలిసి బొందపెట్టాలని, బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెలను కూల్చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు ఎన్డీఏ కూటమిలో ముఖ్య భాగస్వామి. రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి. కాంగ్రెస్ పార్టీ ప్రధాన శత్రువు బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి. మరి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌ను ఓడించడానికి ఎన్డీఏ అభిమానులను ఆహ్వానించడమేమిటి? రాష్ట్ర కాంగ్రెస్‌లో కాంగ్రెస్ రక్తమే ఉన్నదా? లేక 'క్రమశిక్షణ కలిగిన రక్తకణాలు' ఏవైనా బయట నుంచి ప్రవేశించాయా?

'మా రక్తాన్ని ఎక్కించుకుంటే చిరంజీవి ఎన్నికల్లో గెలిచేవాడ'ని వెనుకటికి ఒక 'కులోత్తుంగ' చోళుడు నుడివిన పలుకులు ఎవరూ మరిచిపోయేవి కావు. తెలంగాణా కాంగ్రెస్ పార్టీలో ఏదో ఒక మార్పయితే జరుగుతున్నదనే అభిప్రాయం కార్యకర్తల్లో ఈమధ్య బాగా వినిపిస్తున్నది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బొందపెట్టిందెవరు? బీఆర్ఎస్సా? ఎంత మాత్రం కాదు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'తెలుగుదేశం'ను భూస్థాపితం చేసింది. 'మహాకూటమి'ని ఏర్పాటు చేసుకున్నా కూడా 2009లో అది లేవలేకపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో మోదీతో, పవన్‌తో జోడీ కట్టి అలవికాని హామీలిచ్చి టీడీపీ పునరుజ్జీవం పొందగలిగింది. కానీ తెలంగాణలో రెండు దశాబ్దాలు దాటినా ఇంకా అది సమాధి స్థితిలోనే ఉన్నది.

కేసీఆర్ హయాంలో జరిగిందేమిటంటే, 'ఓటుకు నోటు' బాగోతంలో దొరికిపోయినందువల్ల 'పదేళ్ల రాజధాని' హైదరాబాద్‌ను వదిలేసుకుని చంద్రబాబు సర్కార్ పలాయనం చిత్తగించింది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బొందపెట్టింది మాత్రం 2004లో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలే! ముఖ్యమంత్రి సందేశాన్ని అందుకొని తెలుగుదేశం అభిమానులు పగ సాధించవలసింది ఎవరిపైన? కాంగ్రెస్‌పైనే కదా! నాటి కాంగ్రెస్ – నేటి కాంగ్రెస్ అని విభజించి యాక్షన్ ప్లాన్ అమలుచేయాలా? ఏమిటిప్పుడు తెలుగుదేశం అభిమానుల తక్షణ కర్తవ్యం?

'ఎవరి కళ్లలో ఆనందం చూడటం కోసం నా మీద అసత్య వార్తలు రాస్తున్నావు రాధాకృష్ణా?' అని భట్టి ప్రశ్నిస్తున్నారు. ఆ కళ్లు ఎవరివై ఉంటాయి? ఏ రాబందుల ప్రయోజనాల కోసం ఇలా చేస్తున్నావని ప్రశ్నిస్తున్నారు. ఆ రాబందులు ఎక్కడివై ఉంటాయి? భట్టి మీద, ఆయనతో సహా పాత తరం కాంగ్రెస్ నేతల మీద ఆ కళ్లు ఎందుకని నిప్పులు పోసుకుంటున్నాయి? జీవన్‌రెడ్డి వంటి నీతిమంతులైన నేతలను ఎందుకని మానసిక క్షోభకు గురిచేస్తున్నాయి? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి 'ఆంధ్రజ్యోతి' రాధాకృష్ణను కలిసిరావడం కాంగ్రెస్ శ్రేణుల్లో కింది నుంచి పైస్థాయి వరకు చాలామందికి మింగుడుపడడం లేదు. బీఆర్ఎస్‌ను తరిమికొట్టే పేరుతో

తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బొందపెట్టిందెవరు? బీఆర్ఎస్సా? ఎంతమాత్రం కాదు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'తెలుగుదేశం'ను భూస్థాపితం చేసింది. 'మహాకూటమి'ని ఏర్పాటు చేసుకున్నా కూడా 2009లో అది లేవలేకపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో మోదీతో, పవన్‌తో జోడీ కట్టి అలవికాని హామీలిచ్చి టీడీపీ పునరుజ్జీవం పొందగలిగింది. కానీ తెలంగాణలో రెండు దశాబ్దాలు దాటినా ఇంకా అది సమాధి స్థితిలోనే ఉన్నది. కేసీఆర్ హయాంలో జరిగిందేమిటంటే, 'ఓటుకు నోటు' బాగోతంలో దొరికిపోయినందువల్ల 'పదేళ్ల రాజధాని' హైదరాబాద్‌ను వదిలేసుకుని చంద్రబాబు సర్కార్ పలాయనం చిత్తగించింది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బొందపెట్టింది మాత్రం 2004లో కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలే! తెలంగాణ ముఖ్యమంత్రి సందేశాన్ని అందుకొని తెలుగుదేశం అభిమానులు పగ సాధించవలసింది ఎవరిపైన? కాంగ్రెస్ పైనే కదా!

తెలుగుదేశం అభిమానులకు స్నేహహస్తం చాచడం కూడా పార్టీ కార్యకర్తలు జీర్ణం చేసుకోలేకపోతున్నారు. ఇరవై రెండేళ్ల కింద తామే స్వయంగా సమాధి చేసిన పార్టీ ఆత్మను ఇప్పుడు ఆవాహన చేయవలసిన అవసరమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో నిట్టనిలువునా ఒక సైద్ధాంతిక విభజనైతే ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నది. తెలంగాణ, ఏపీ కాంగ్రెస్ శ్రేణుల దౌర్భాగ్యం ఏమిటంటే స్వయానా ఆ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీకి చంద్రబాబుతో అంతుచిక్కని చెలిమి ఏదో ఏర్పడి ఉండటం! ఫలితంగా ఇక్కడ జరుగుతున్న పరిణామాల పట్ల జాతీయ పార్టీకి నియంత్రణ లేకుండా పోయింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందువల్ల, బీజేపీ మీద బలమైన సైద్ధాంతిక పోరాటం ఆ పార్టీ చేయాలని కాంగ్రెస్ నాయకులు గానీ, లౌకికవాదులు గానీ ఆశిస్తారు. కానీ ఇక్కడ ఎన్డీఏ ముఖ్య భాగస్వామి కనుసన్నల్లో జరుగుతున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉంటున్నాయి.

వ్యూహాత్మకంగానే రెండు రాజకీయ పరిణామాలు తెలంగాణలో నిశ్శబ్దంగా జరిగిపోతున్నాయనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఒకటి – కాంగ్రెస్ పార్టీలో పాత కాంగ్రెస్ లేదా సైద్ధాంతిక కాంగ్రెస్‌వాదులు పూర్తిగా పట్టు కోల్పోయేలా చేయడం! రెండు – రాష్ట్రంలో ప్రతిపక్షంగా బీజేపీ బలపడాలంటే బీఆర్ఎస్ నిర్వీర్యం కావాలి... అందుకు అవసరమైన భూమికను తయారుచేయడం! గత కొంత కాలంగా తెలంగాణలో జరుగుతున్న రాజకీయ వ్యవహారాలు, విచారణలు వగైరాలన్నీ ఈ కోణంలోంచి చూసినప్పుడే అర్థం చేసుకోగలుగుతాము. ఫోన్ ట్యాపింగ్ పేరుతో జరుగుతున్న దర్యాప్తులో వేగం పెంచాలని బీజేపీ నేతలు ఒత్తిడి చేయడం, 'ఫార్ములా–ఇ' రేసు కేసులో ఈడీ రంగప్రవేశం, ఆగమేఘాల మీద బొగ్గు వ్యవహారంపై కేంద్ర కమిటీ దర్యాప్తు ప్రారంభించడం వగైరాలన్నీ తెలంగాణలో తెర వెనుక జరుగుతున్న విచిత్ర రాజకీయ మైత్రీబంధాల సంకేతాలుగానే భావించాలి.

vardhelli1959@gmail.com

దేశాన్ని కట్టిపడేసిన దృశ్యకావ్యం

ఆదివారం ఉదయం... అప్పట్లో కేవలం ఒక సెలవు దినం కాదు. వీధులన్నీ నిర్మానుష్యంగా మారి, దేశమంతా ఒకే నిశ్శబ్దంలో మునిగిపోయే సమయం. సరిగ్గా ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ప్రజలు పనులన్నీ పక్కనపెట్టి టీవీల ముందు చేరేవారు. ఇళ్లలో ఒక రకమైన భక్తి వాతావరణం నెలకొనేది. దేశవ్యాప్తంగా ఈ స్తబ్ధతకు, ఐక్యతకు కారణం రామానంద సాగర్ సృష్టించిన 'రామాయణ్' టీవీ సీరియల్. 1987 జనవరి 25న ప్రారంభమైన ఈ ధారా వాహిక కేవలం ఒక వినోద కార్యక్రమంగా కాకుండా భారతీయ సాంస్కృతిక చరిత్రలో ఒక అపురూప ఘట్టంగా నిలిచిపోయింది.

ప్రస్తుతం ఈ దృశ్యకావ్యం నలభయ్యో వసంతంలోకి అడుగు పెట్టింది. గత నాలుగు దశాబ్దాలలో మీడియా స్వరూపం పూర్తిగా మారిపోయింది. చేతిలో మొబైల్, ఓటీటీలు, వందలాది ఛానెళ్లు అందుబాటులోకి వచ్చాయి. అయినా, 'రామాయణ్' సాధించిన ఐక్యత, అది నేర్పిన విలువలు నేటికీ ప్రత్యేకమే. భారతీయ జనజీవనాన్ని అంతలా ప్రభావితం చేసిన మరో కార్యక్రమం లేదంటే అతిశయోక్తి కాదు.

'రామాయణ్' టీవీ సీరియల్‌లో ఒక దృశ్యం

దూరదర్శన్ వేదికగా తొలిసారి ఒక మహా కావ్యాన్ని ధారావాహికగా మలిచిన ఘనత రామానంద సాగర్‌కు దక్కుతుంది. సుమారు 300 మంది నటీనటులతో సాగర్ ఈ దృశ్య కావ్యాన్ని తెరకెక్కించారు. ప్రధానంగా గోస్వామి తులసీదాస్ 'రామచరిత్ మానస్'ను ప్రాతిపదికగా తీసుకున్నప్పటికీ, వాల్మీకి రామాయణంతో పాటు ప్రాంతీయ భాషల్లోని కంబన్, భావార్థ, కృతివాస్, రంగనాథ రామాయణాలలోని విశేషాలను పొందుపరిచారు. సీనియర్ నటుడు అశోక్ కుమార్ వ్యాఖ్యానం ఈ సీరియల్‌కు జాతీయ సమగ్రతా చిహ్నంగా గౌరవాన్ని తెచ్చిపెట్టింది. మొదట 52 ఎపిసోడ్లుగా ప్లాన్ చేసినా, ప్రేక్షకుల అపూర్వ స్పందన దృష్ట్యా దీనిని 78 ఎపిసోడ్లకు పెంచాల్సి వచ్చింది. ఆ తర్వాత వచ్చిన 'లవకుశ' సీక్వెల్ కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

వ్యాపారపరంగానూ 'రామాయణ్' సరికొత్త చరిత్ర సృష్టించింది. అప్పట్లో ప్రజాదరణ పొందిన 'బునియాద్', 'చిత్రహార్' వంటి టీవీ కార్యక్రమాలను వెనక్కి నెట్టి ప్రకటనల ఆదాయంలో అగ్రస్థానానికి చేరుకుంది. ప్రారంభంలో ఒక్కో ఎపిసోడ్‌కు 15గా ఉన్న ప్రకటనలు, కొద్ది నెలల్లోనే 40కి పెరిగాయి. దూరదర్శన్ ఆదాయంలో ఎనిమిదో వంతు కేవలం ఈ ఒక్క సీరియల్ నుంచే వచ్చేదంటే దీని క్రేజ్ అర్థం చేసుకోవచ్చు. అప్పట్లో 10 సెకన్ల ప్రకటన కోసం రూ. 40 వేలు చెల్లించేందుకు 135 సంస్థలు క్యూ కట్టేవి. వారానికి సుమారు రూ. 28 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జించి పెట్టిన ఘనత దీని సొంతం.

అప్పట్లో దూరదర్శన్ వీక్షకుల సంఖ్య 6 నుంచి 8 కోట్ల మధ్య ఉండగా, రామాయణంలోని కీలక ఎపిసోడ్లను సుమారు 10 కోట్ల మంది చూశారు. ఇది అప్పటి దేశ జనాభాలో దాదాపు ఎనిమిది శాతం. ఈ సీరియల్ ప్రసార సమయంలో వీధులు కర్ఫ్యూను తలపించేవి. జనం అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకునే వారు. ఫ్యాక్టరీల్లో కార్మికులు దొరకని పరిస్థితి ఉండేది. సినిమా హాళ్లలో ఉదయం షోలు రద్దయ్యేవి. గ్రామాల్లో ఒకటి, రెండు టీవీలు మాత్రమే ఉన్న ఆ రోజుల్లో, జనం కమ్యూనిటీ హాళ్ల వద్ద సామూహికంగా కూర్చుని రామాయణాన్ని వీక్షించేవారు.

చాలా ఇళ్లలో 'రామాయణ్' వీక్షణ ఒక మత పరమైన ఆచారంగా మారింది. టీవీ సెట్లను శుభ్రం చేసి, పూలమాలలు వేసి, పసుపు కుంకుమలతో అలంకరించి, ధూపదీపాలతో పూజలు చేసేవారు. శంఖం ఊది మరీ సీరియల్ ప్రారంభించేవారు. 1988 జూలై 31న ప్రసారమైన చివరి ఎపిసోడ్ రోజున ప్రజలు దీపాలు వెలిగించి ముందస్తు దీపావళిలా పండుగ చేసుకున్నారు. ఇందులో రాముడు, సీత పాత్రలు పోషించిన అరుణ్ గోవిల్, దీపికా చిఖిలియాలను ప్రజలు నిజమైన దైవస్వరూపాలుగా కొలిచారు.

'రామాయణ్' విజయంతో భారతీయ బుల్లితెరపై పురాణ గాథల పరంపర మొదలైంది. 'మహాభారత్', 'శ్రీకృష్ణ', 'విష్ణు పురాణ్' వంటి ఎన్నో సీరియళ్లకు ఇది మార్గదర్శిగా నిలిచింది. కరోనా లాక్డౌన్ సమయంలో ప్రజలు భయాందోళనల్లో ఉన్నప్పుడు, దూరదర్శన్ మళ్లీ ఈ సీరియల్‌ను ప్రసారం చేసింది. ఆ అనిశ్చిత సమయంలో 'రామాయణ్' ప్రజలకు గొప్ప మానసిక ధైర్యాన్ని ఇచ్చింది. భారతీయ సంస్కృతికి, ఆత్మకు రామాయణం ఒక ప్రతిబింబం. తులసీదాస్ చెప్పినట్లు రాముడు అనంతుడు, ఆయన కథ కూడా అపారమైనది. నిన్నటి కథగా కాకుండా, నేటి తరం జీవన విలువల మార్గదర్శిగా ఈ దృశ్యకావ్యం నిలిచిపోతుంది.

– డా॥ అజేయ్ శివర్ల । ఆంగ్ల అధ్యాపకుడు
(నేటితో నలభయ్యో పడిలో దూరదర్శన్ 'రామాయణ్' సీరియల్)

భిన్నత్వంలో ఏకత్వం

1956 నుంచి ప్రసారమవుతూ వస్తున్న ఆకాశవాణి 'సర్వ భాషా కవి సమ్మేళనం'కు 70 ఏళ్ళు. దేశ రాజ్యాంగ స్ఫూర్తికి అద్దం పట్టేలా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఈ సమ్మేళనం నిలుస్తుంది. కాల గమనంలో సంస్థ నిర్వహణలో పలు మార్పులు వచ్చినా, సర్వ భాషా కవి సమ్మేళనం మాత్రం ఒడుదొడుకులు లేకుండా 70 ఏళ్ళుగా కొనసాగటం విశేషమే. 23 భాషల్లో 23 మంది కవుల కవితలను ఎంపిక చేసి, వాటిని అన్ని భాషల్లోకి అనువదించి జనవరి 25 రాత్రి పది గంటలకు దేశంలోని అన్ని కేంద్రాలు ప్రసారం చేయటం ఆనవాయితీ. మరుసటి రోజు దేశ గణతంత్ర దినోత్సవం రోజున ఆ యా కేంద్రాలు వారి వీలును బట్టి మరోసారి ప్రసారం చేస్తాయి.

ఈ ఏడాది తెలుగు భాష నుంచి నందిని సిధారెడ్డికి 'మెర్సీ వాల్' కవితతో పాల్గొనే అవకాశం దక్కింది. ఫుట్‌పాత్ వస్తువుగా రాసిన కవితకు దేశం లోని ఇతర భాషా కవుల నుంచి మంచి ప్రశంసలు లభించాయి. 70వ వేడుకను ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు.

నిజానికి, 'ఆకాశవాణి' నిధుల లేమితో పాటు పలు సంస్థాగత మార్పులకు లోనవుతూ, అంతర్గతంగా సమస్యలను ఎదుర్కొంటూ ఉన్న స్థితి. గతానికి భిన్నంగా లాభ నష్టాలు బేరీజుగా ప్రసారభారతి మార్గదర్శనంలో ఆకాశవాణి పనిచేస్తున్న సందర్భం. అయినా 'బహుజన హితాయ బహుజన సుఖాయ' అంటూ గంభీరంగా తన వారసత్వ ఉనికి కోసం శ్రమిస్తున్న కాలమిది. ఈ కాలపరీక్షను తట్టుకుంటూ హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం సర్వ భాషా కవి సమ్మేళనం కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహిస్తూ రావటం విశేషం.

– వలేటి గోపీచంద్ । ఆకాశవాణి విశ్రాంత కార్యక్రమ నిర్వాహకులు

రాజ్యాంగ ఆదర్శాల వైరుధ్యాలు

రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చేలా పునరంకితం కావడానికి గణతంత్ర దినోత్సవం భావిపౌరుల్లో స్ఫూర్తి నింపాలి. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల మేధామథనం తర్వాత రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం దేశాన్ని సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ప్రజలందరికీ అందించడమే దీని పరమార్థం. ఆదేశిక సూత్రాల్లో విద్య, ఆరోగ్యంతో పాటు సంపద పంపిణీ గురించి పెద్దలు స్పష్టంగా పేర్కొన్నారు.

అయితే ఆచరణలో రాజ్యాంగ స్ఫూర్తి లోపిస్తోంది. 78 ఏళ్ల స్వతంత్ర భారత ప్రయాణాన్ని విశ్లేషిస్తే... ఆదర్శాలకు, భౌతిక వాస్తవికతకు మధ్య అగాథం కనిపిస్తోంది. శ్రేయోరాజ్య స్థాపన లక్ష్యం నేటికీ నెరవేరలేదు. చట్టబద్ధంగానే పౌర రాజకీయ హక్కులను కాలరాస్తున్న ఉదంతాలు నిత్యకృత్యమయ్యాయి. ఆర్టికల్ 21 వ్యక్తి స్వేచ్ఛకు, ప్రాణానికి రక్షణ కల్పిస్తున్నా... ఆచరణలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. స్టాన్ స్వామి, సాయిబాబా, ఉమర్ ఖాలీద్ వంటి వారి ఉదంతాలు చట్టం ముందు అందరూ సమానం కాదనే విషయాన్ని పరోక్షంగా రుజువు చేస్తున్నాయి. ఒకవైపు 'ఆపరేషన్ కగార్' పేరిట గిరిజనుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంటే, మరోవైపు ఘోర నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్న సందర్భాలు అనేకం.

రాష్ట్రాల్లో శాంతిభద్రతల సాకుతో ఆర్టికల్ 355 కింద కేంద్రం చలాయించే అధికారాలు కశ్మీర్, మణిపూర్ వంటి ప్రాంతాల్లో ప్రజల హక్కులను ఎలా హరిస్తున్నాయో బహిరంగ రహస్యం. 1975 నాటి ఎమర్జెన్సీ కాలం నుంచి రాజ్యాంగబద్ధంగానే ప్రజల గొంతు నొక్కడం సాగుతోంది. రాజ్యాంగం ఒకవైపు హక్కులకు హామీ ఇస్తూనే, మరోవైపు వాటిని పరిమితం చేసే వెసులుబాట్లు కల్పించడం ఒక మౌలిక వైరుధ్యం. మొదట్లో ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించి ఆర్థిక దోపిడీకి దారి చూపారు. తర్వాతి కాలంలో 44వ సవరణ ద్వారా దాన్ని కేవలం చట్టబద్ధమైన హక్కుగా మార్చాల్సి వచ్చింది. పీఠికలో సామ్యవాదం, లౌకికవాదం అని చెప్పుకొంటున్నా... వాస్తవంలో అసమానతలు పెచ్చరిల్లుతున్నాయి.

'కేశవానంద భారతి' వంటి కేసుల్లో రాజ్యాంగ మౌలిక స్వరూపం మార్చకూడదని అత్యున్నత న్యాయస్థానం తీర్పులిచ్చింది. కానీ, ఇటీవల గవర్నర్ల బిల్లుల నిలుపుదల విషయంలో న్యాయస్థానాల వైఖరి 'కర్ర విరగకుండా, పాము చావకుండా' అన్నట్లు ఉంది. ఇది కేవలం పాలనా వ్యవస్థల మధ్య ఒక రాజీలా కనిపిస్తోంది. చట్టంలోని లొసుగుల్లో ఏనుగులు కూడా దూరిపోతాయన్న చందంగా, డేరా బాబా వంటి నేరస్థులకు జైలు గెస్ట్‌హౌస్‌లా మారుతోంది. అదే సమయంలో ఉమర్ ఖాలీద్ వంటి హక్కుల కార్యకర్తలు కనీసం విచారణకు కూడా నోచుకోకుండా ఏళ్ల తరబడి జైల్లో మగ్గిపోతున్నారు. 1950 జనవరి 26న మనం వైరుధ్యాల ప్రపంచంలోకి అడుగుపెడుతున్నామని బాబా సాహెబ్ స్పష్టంగా చెప్పారు. రాజకీయ రంగంలో సమానత్వం, ఓటు హక్కు ఉన్నప్పటికీ... సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానతలు కొనసాగుతుండటం ప్రమాదకరం. ఈ వైరుధ్యాన్ని త్వరగా రూపుమాపకపోతే, అసమానతలతో బాధపడే ప్రజలే ఈ ప్రజాస్వామ్య సౌధాన్ని బద్దలు కొడతారని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పక్కన పెట్టి మనుస్మృతిని అమలు చేయాలనే ఆలోచనలు సాగుతున్న వేళ, ప్రజలు చైతన్యవంతులై రాజ్యాంగ పరిరక్షణకు సిద్ధం కావాలి.

– షేక్ కరీముల్లా । కవి, విశ్లేషకుడు (రేపు గణతంత్ర దినోత్సవం)

శ్రీవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జీలు

తిరుమల: శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హారి, మాజీ న్యాయమూర్తి జస్టిస్ కృపా సాగర్, జస్టిస్ జ్యోతిర్మయి ప్రతాప, త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్ శనివారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగ నాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

ఆలయం వెలుపల హైకోర్టు జడ్జి జస్టిస్ రవినాథ్ తిల్హారి

మాజీ న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

స్వామివారి చిత్రపటం అందుకుంటున్న జస్టిస్ గోపాలకృష్ణారావు, జస్టిస్ శ్రీనివాస్

కృష్ణాజిల్లా మోపిదేవిలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ వి.గోపాల కృష్ణారావు, జస్టిస్ వి.శ్రీనివాస్, జస్టిస్ కిరణ్మయి మండవ వేర్వేరుగా దర్శించుకున్నారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన న్యాయమూర్తులు పుట్టలో పాలుపోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలను న్యాయమూర్తులకు అందజేశారు. – మోపిదేవి (అవనిగడ్డ)

జస్టిస్ కిరణ్మయి మండవ

ఉమామహేశ్వరుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి కె.శ్రీనివాస రెడ్డి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. శివపార్వతులకు అభిషేకం, అర్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జస్టిస్ శ్రీనివాసరెడ్డిని పూలమాల, శాలువాతో సన్మానించి, స్వామి వారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. – బనగానపల్లె రూరల్

● శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (పెద్దాస్పత్రి)లో ఎంసీహెచ్ బ్లాక్‌లోని ఆపరేషన్ థియేటర్ వద్ద స్టెరిలైజేషన్ కోసం ఏర్పాటు చేసిన రూ.లక్షలు విలువ చేసే ఆటోగ్లోవ్ మెషీన్ పేలిపోయింది. ఘటన మూడు రోజుల క్రితం జరగ్గా, ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. భారీ శబ్దంతో పేలడంతో మెషీన్‌తోపాటు తలుపులు, కిటికీలు, కుర్చీలు, ఫ్యాన్లు ధ్వంసమయ్యాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. సర్జరీకి ముందు రోగికి ఇన్‌ఫెక్షన్ రాకుండా ఉండేందుకు వైద్యులు ధరించే గ్లోవ్స్‌ను ఈ ఆటోగ్లోవ్ మెషీన్ ప్యాక్ చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వ రంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
ప్రధాన కార్యాలయం : గుంటూరు
పబ్లిక్ నోటీసు
[illegible] KYC [illegible] (Zero Balance) ఖాతాలు 31.12.2025 [illegible] KYC [illegible]
1. PMJDY (BSBDA / BSBDS) [illegible] 2. [illegible]
3. [illegible] 4. DEA [illegible]
5. [illegible] 6. [illegible]
[illegible] KYC [illegible]
చైర్మన్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ప్రధాన కార్యాలయం, గుంటూరు.

ఆదిత్యుని సన్నిధిలో ఘనంగా రథసప్తమి

ఆదిత్యునికి క్షీరాభిషేకం (ఫైల్)

శ్రీకాకుళం/అరసవల్లి: శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లి సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో రథ సప్తమి ఉత్సవాల సందర్భంగా శనివారం అర్ధరాత్రి క్షీరాభిషేక సేవ వైభవంగా మొదలైంది. అర్ధరాత్రి నుంచి ఆదిత్యుని మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేక సేవలను నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ తొలి అభిషేకం చేసిన అనంతరం భక్తులను సర్వదర్శనాలకు అనుమతించారు. రాష్ట్ర పండుగగా ఈ రథసప్తమి ఉత్సవాలను ఏడు రోజుల పాటు నిర్వహించనున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు దంపతులు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు.

న్యాయ వ్యవస్థ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్
ఘనంగా అవనిగడ్డ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు 115 ఏళ్ల ఉత్సవాలు

అవనిగడ్డ: దేశ న్యాయవ్యవస్థ ఔన్నత్యాన్ని ప్రపంచ స్థాయిలో నిలపాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ సూచించారు. కృష్ణాజిల్లా అవనిగడ్డలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పడి 115 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పడి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను అవనిగడ్డ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ.. బ్రిటిష్ కాలంలో ఏర్పడ్డ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు శతాబ్ది ఉత్సవాలు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. పేరుకుపోతున్న కేసుల పరిష్కారానికి సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్ ద్వారా ఎంతో ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. ఇందుకు రాజీమార్గం ప్రధానమని, దీనికోసం మధ్యవర్తులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. నేటి లాయర్లు న్యాయవ్యవస్థ సంప్రదాయాలను పాటించాలన్నారు. న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ.. శతాబ్ది ఉత్సవాలు బార్ అసోసియేషన్ ద్వారా కాకుండా, ప్రభుత్వం, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తే బాగుండేదన్నారు. దివిసీమ ఉప్పెన సమయంలో మండలి వెంకట కృష్ణారావు సేవానిరతి, దేవుడు మంత్రిగా పేరొందిన సింహాద్రి సత్యనారాయణ నీతి నిజాయితీ అందరికీ ఆదర్శనీయం కావాలన్నారు. సింహాద్రి సత్యనారాయణ తనయుడు క్యాన్సర్ వైద్యులుగా ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్న సేవలను దేవానంద్ కొనియాడారు. అంతకుముందు హైకోర్టు న్యాయమూర్తులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సబ్ కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెండు వాటర్ ప్లాంట్లను న్యాయమూర్తులు జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ బట్టు దేవానంద్ ప్రారంభించగా, 100 ఏళ్ల మేజిస్ట్రేట్ కోర్టు భవనం, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనం శిలాఫలకాలను మిగిలిన న్యాయమూర్తులు ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సనక రఘురాం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.శ్రీనివాస్, జస్టిస్ వి.గోపాలకృష్ణ జస్టిస్ కిరణ్మయి మండవ, కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపీ పాల్గొన్నారు. న్యాయమూర్తులను అవనిగడ్డ, విజయవాడ, మచిలీపట్నం బార్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు.

మాట్లాడుతున్న జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్

జస్టిస్ బట్టు దేవానంద్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు

భారత ఎన్నికల సంఘం
మరియు
ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్
చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు
V.O.T.E
16వ జాతీయ ఓటర్ల దినోత్సవం
25 జనవరి, 2026
ఓటర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు
My India My Vote
मैं भारत हूँ
Indian Citizen at the Heart of Indian Democracy
ముఖ్య అతిథి
శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్
గవర్నర్, ఆంధ్రప్రదేశ్
గౌరవ అతిథులు
శ్రీ కె. విజయానంద్, ఐ.ఎ.ఎస్.
చీఫ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్
శ్రీమతి నీలం సాహ్నీ, ఐ.ఎ.ఎస్. (Retd.)
రాష్ట్ర ఎన్నికల కమిషనర్
వేదిక & సమయం
తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడ
ఉ॥ 11:30 గంటల నుండి
ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్యంలో ఓటరు ప్రతిజ్ఞతో భాగస్వాములవ్వండి
QR కోడ్ స్కాన్ చేసి ఓటరు ప్రతిజ్ఞ చేయండి
వేడుకలు
నా భారతదేశం
నా ఓటు
For Details: Voters.eci.gov.in / or Call 1950 or Download Voter Helpline App

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

भारतीय रिज़र्व बैंक द्वारा विनियमित संस्थाओं, के विरुद्ध शिकायतों का निवारण

रिज़र्व बैंक – एकीकृत ओम्बड्समैन योजना (आरबी–आईओएस)

- रिज़र्व बैंक ने अपनी सभी विनियमित संस्थाओं को उनके ग्राहकों से प्राप्त शिकायतों का समाधान करने हेतु अपने स्तर पर एक व्यवस्था बनाए रखने का आदेश दिया है, जिसे विनियमित संस्थाओं का आंतरिक शिकायत निवारण तंत्र माना जाता है।
- रिज़र्व बैंक ने, रिज़र्व बैंक – एकीकृत ओम्बड्समैन योजना, 2021 (आरबी–आईओएस) के माध्यम से अपनी विनियमित संस्थाओं द्वारा प्रदान की गई सेवाओं में कमियों से संबंधित ग्राहक शिकायतों के समाधान के लिए एक त्वरित और निःशुल्क वैकल्पिक शिकायत निवारण तंत्र भी स्थापित किया है।
- बैंकों, गैर–बैंकिंग वित्तीय कंपनियों (एनबीएफसी), भुगतान प्रणाली प्रतिभागियों (पीएसपी) और साख सूचना कंपनियों (सीआईसी) को शिकायत निवारण तंत्र के तहत विनियमित संस्थाओं के रूप में माना जाता है।
- किसी भी विनियमित संस्था के विरुद्ध सभी शिकायतों के लिए आरबी–आईओएस ''एक राष्ट्र एक ओम्बड्समैन'' दृष्टिकोण अपनाता है। अतः शिकायतकर्ता के लिए अब यह जानना आवश्यक नहीं है कि उसे किस ओम्बड्समैन योजना/कार्यालय के तहत ओम्बड्समैन के पास शिकायत दर्ज करानी चाहिए।
- आरबी–आईओएस के अंतर्गत नहीं आने वाली विनियमित संस्थाओं के विरुद्ध शिकायतों का समाधान भारतीय रिज़र्व बैंक के उपभोक्ता शिक्षण और संरक्षण कक्षों (सीईपीसी) द्वारा किया जाता है।
- आरबी–आईओएस और सीईपीसी के दायरे में आने वाली संस्थाओं की सूची https://cms.rbi.org.in पर देखी जा सकती है।

अगर आपको शिकायत हो तो क्या करें?

आप विनियमित संस्थाओं के विरुद्ध उसकी शाखा में या शिकायत निवारण पोर्टल पर ऑनलाइन या उसकी वेबसाइट पर बताए गए किसी अन्य तरीके से शिकायत दर्ज करा सकते हैं। शिकायत की पावती प्राप्त करें या संदर्भ संख्या सुरक्षित रखें।

आरबीआई ओम्बड्समैन से संपर्क कब करें?

आप निम्नलिखित मामलों में आरबीआई ओम्बड्समैन से संपर्क कर सकते हैं :
- **विनियमित संस्थाओं से 30 दिन के भीतर कोई उत्तर प्राप्त नहीं होने पर –** विनियमित संस्थाओं को की गई आपकी शिकायत की तारीख से एक वर्ष और 30 दिन के भीतर कभी भी।
- **विनियमित संस्थाओं से प्राप्त उत्तर असंतोषजनक है –** संबंधित विनियमित संस्थाओं से उत्तर प्राप्त होने के एक वर्ष के भीतर कभी भी।

ध्यान दें:
- आरबी–आईओएस में निर्दिष्ट शिकायत फार्म के अनुसार सभी अपेक्षित विवरण/जानकारी शिकायत में शामिल होनी चाहिए।
- शिकायत किसी अन्य मंच (जैसे न्यायालय) में निपटाई गई/लंबित नहीं होनी चाहिए या आरबीआई ओम्बड्समैन द्वारा पहले निपटाई नहीं गई हो।
- **विनियमित संस्था से संपर्क किए बिना आरबीआई ओम्बड्समैन के पास सीधे शिकायत दर्ज कराने पर उसे अस्वीकार किया जा सकता है।**

आरबीआई के पास शिकायत कैसे दर्ज करें?

विनियमित संस्थाओं के विरुद्ध कोई भी शिकायत निम्न किसी भी माध्यम द्वारा दर्ज की जा सकती है:
- आरबीआई के शिकायत प्रबंध प्रणाली (सीएमएस) पोर्टल https://cms.rbi.org.in के माध्यम से ऑनलाइन।
- आरबी–आईओएस के अनुबंध में निर्दिष्ट फॉर्म में भौतिक शिकायत (पत्र/डाक) ''केंद्रीकृत प्राप्ति और प्रसंस्करण केंद्र, चौथी मंजिल, भारतीय रिज़र्व बैंक, सेक्टर–17, सेंट्रल विस्टा, चंडीगढ़ – 160017'' को प्रेषित की जा सकती है।

आरबीआई के पास शिकायत दर्ज करने के बारे में अधिक जानकारी कैसे प्राप्त करें?

अधिक जानकारी के लिए आप आरबीआई संपर्क केंद्र के टोल–फ्री नंबर 14448 पर संपर्क कर सकते हैं। इंटरएक्टिव वॉयस रिस्पांस सिस्टम (आईवीआरएस) युक्त संपर्क केंद्र 24X7 उपलब्ध है, जबकि संपर्क केंद्र कर्मियों से अंग्रेजी, हिंदी और दस क्षेत्रीय भाषाओं (असमिया, बंगाली, गुजराती, कन्नड़, मलयालम, मराठी, ओडिया, पंजाबी, तेलुगु और तमिल) में बात करने की सुविधा राष्ट्रीय अवकाशों को छोड़कर सोमवार से शनिवार सुबह 8:00 बजे से रात 10:00 बजे के बीच उपलब्ध है।

अधिक जानकारी के लिए

कृपया देखें:
भारतीय रिज़र्व बैंक – एकीकृत ओम्बड्समैन योजना, 2021 पर अक्सर पूछे जाने वाले प्रश्न – https://www.rbi.org.in/hindi/Scripts/Faqs.aspx?did=56
या
सीएमएस पोर्टल– https://cms.rbi.org.in

(निक्षेप बीमा और प्रत्यय गारंटी निगम के विरुद्ध शिकायतों के लिए कोई भी व्यक्ति निम्नलिखित पते/ईमेल आईडी पर शिकायत दर्ज कर सकता है)
महाप्रबंधक
शिकायत निवारण कक्ष,
निक्षेप बीमा और प्रत्यय गारंटी निगम
भारतीय रिज़र्व बैंक भवन, दूसरी मंजिल, मुंबई सेंट्रल रेलवे स्टेशन के सामने,
भायखला, मुंबई–400 008,
ई–मेल: dicgc.complaints@rbi.org.in, टेलीफोन नं.: 022–2301 9645

జమిలి ఎన్నికలతో సమర్థ పాలన

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్

కర్నూలు (సెంట్రల్): జమిలి ఎన్నికలతో సమర్థమంతమైన పాలన ప్రజలకు అందుబాటులోకి వస్తుందని, ఎన్నికల వ్యయం తగ్గి, ప్రజాభివృద్ధికి వినియోగించడానికి వీలవుతుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అభిప్రాయపడ్డారు. శనివారం కర్నూలులోని రాయలసీమ వర్సిటీలో బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఒకే దేశం–ఒకే ఎన్నికలు అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా ప్రసంగించారు. దేశమంతటా ఒకేసారి ఎన్నికల నిర్వహణలోని సాధక బాధకాలు, చట్టపరమైన అంశాలను సోదాహరణంగా వివరించారు. ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగంలో 18 సవరణలు చేయాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ మొత్తం ఎన్నికల ప్రక్రియ 100 రోజుల్లో ముగించాలని జమిలి నిర్వహణపై అధ్యయనం చేసేందుకు నియమించిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ సూచించిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య వి.వెంకట బసవరావు, ఏపీ ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజనీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి, సుప్రీంకోర్టు న్యాయవాది పురుషోత్తంరెడ్డి, ఆర్‌యూ రిజిస్ట్రార్ బి.విజయకుమార్ నాయుడు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్

లోకేశ్ బర్త్‌డే.. అధికారుల హడావుడి

- ప్రైవేట్ కార్యక్రమాన్ని అధికారిక కార్యక్రమంగా మార్చారంటూ కలెక్టర్‌పై పెద్ద ఎత్తున విమర్శలు
- మడకశిర టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆదేశంతో అధికారులే దగ్గరుండి కార్యక్రమాన్ని నడిపించిన వైనం

అనంతపురం టౌన్: చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ఇది మరింత శ్రుతి మించుతోంది. తాజాగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ కేంద్రంలోని జూనియర్ కళాశాలలో టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ ప్రైవేట్ కార్యక్రమానికి ఏకంగా జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఆర్‌డీఓ ఆనంద్‌కుమార్, మడకశిర తహసీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం ప్రభుత్వ అధికారులే దగ్గరుండి నడిపించడం గమనార్హం. ఏ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి అయినా.. పుట్టిన రోజు వంటి కార్యక్రమాలు నిర్వహించడం అనేది పూర్తిగా ప్రైవేటు కార్యక్రమం కిందే లెక్క. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అలాంటి కార్యక్రమాలకు అధికారిక హోదాలో అధికారులెవరూ హాజరు కాకూడదు. మడకశిరలో నిర్వహించిన అనధికారిక కార్యక్రమానికి నిబంధనలకు విరుద్ధంగా కలెక్టర్, ఆర్‌డీఓ, తహసీల్దార్ తదితరులు హాజరవడమే కాకుండా.. దానిని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశారు. కొందరికి ఇంటి పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఇది చూసి అధికార వర్గాలు, రాజకీయ పార్టీల నేతలు, స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. అధికారులు వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లోకేశ్ పుట్టిన రోజు వేడుకల్లో కలెక్టర్ పాల్గొని ఎమ్మెల్యే, ఎంపీతో కలిసి మహిళకు ఇంటి పొజిషన్ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న దృశ్యం

రెడ్‌బుక్ రాజ్యాంగానికి దాసోహమై..

'అధికారం మాదే.. అది అధికారిక కార్యక్రమమైనా, ప్రైవేటు ప్రోగ్రామ్ అయినా అధికారులు రావాల్సిందే' అంటూ టీడీపీ నేతలు హుకుం జారీ చేస్తున్నారు. దీంతో అధికారులు కూడా వారికి తగినట్లుగా నడుచుకుంటున్నారు. చివరకు టీడీపీ నేతల పుట్టినరోజు వేడుకలకు కూడా అధికారులు, ఉన్నత హోదాలో ఉన్నవారు సైతం హాజరవుతుండటం విమర్శలకు తావిస్తోంది. వీరు రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వర్తిస్తున్నారా? లేక రెడ్‌బుక్ రాజ్యాంగానికి బద్ధులై పనిచేస్తున్నారా? అన్న సందేహం ప్రజల్లో కలుగుతోంది. ఎమ్మెల్యే ఆదేశాలిస్తే కలెక్టర్ వంటి ఉన్నతాధికారులు సైతం హాజరై పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయడం విమర్శలకు తావిచ్చింది. ఇదే కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, సినీనటుడు శివబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే సాల్మన్ హత్య

పిన్నెల్లిలో సాల్మన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంద కృష్ణమాదిగ

పిడుగురాళ్ల రూరల్: వైఎస్సార్‌సీపీ కార్యకర్త మందా సాల్మన్ హత్య కేవలం రెండు దళిత కుటుంబాల మధ్య గొడవ వల్ల జరిగింది కాదని... ఇది రాజకీయ కక్షలో భాగంగా చేసిన హత్య అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చెప్పారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో ఇటీవల టీడీపీ మూకల దాడిలో మృతిచెందిన వైఎస్సార్‌సీపీ దళిత కార్యకర్త మంద సాల్మన్ కుటుంబాన్ని మంద కృష్ణమాదిగ శనివారం పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏ ఒక్క పార్టీ ఎల్లకాలం అధికారంలో ఉండదన్నారు. అధికార పార్టీకి పోలీస్ యంత్రాంగం కొమ్ముకాయడం వల్లే ఇలాంటి దారుణ హత్యలు జరుగుతున్నాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, కలెక్టర్ స్పందించి తక్షణమే సాల్మన్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, ఎస్పీ కలిసి పిన్నెల్లి గ్రామంలో పర్యటించి అన్ని పార్టీల నాయకులు, ప్రజలతో చర్చించి స్థానికంగా శాంతి నెలకొనేలా చూడాలని సూచించారు.



సాల్మన్ భార్య, పిల్లలను పరామర్శిస్తున్న మంద కృష్ణమాదిగ

భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

భారతీయ రిజర్వు బ్యాంకు (RBI) నియంత్రిత సంస్థలపై చేయబడే ఫిర్యాదుల యొక్క పరిష్కారం

రిజర్వు బ్యాంకు - ఏకీకృత అంబుడ్స్‌మన్ పథకం

- రిజర్వు బ్యాంక్ తమ కస్టమర్ల నుండి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం ఒక అంతర్గత యంత్రాంగాన్ని ఉంచాలని తమ అన్ని నియంత్రిత సంస్థలను ఆదేశించింది, ఇది నియంత్రిత సంస్థల యొక్క అంతర్గత ఫిర్యాదుల పరిష్కార విధానంగా పరిగణించబడుతుంది.
- రిజర్వు బ్యాంక్ - ఏకీకృత అంబుడ్స్‌మన్ పథకం, 2021 (RB-IOS) ద్వారా తమ నియంత్రిత సంస్థలు అందించిన సేవలలో లోపాలకు సంబంధించిన వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసం రిజర్వ్ బ్యాంక్ వేగవంతమైన మరియు ఖర్చు లేని ప్రత్యామ్నాయ ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేసింది.
- ఫిర్యాదుల పరిష్కార విధానం క్రింద బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (NBFCs), చెల్లింపు వ్యవస్థ సేవాప్రదాతలు (PSPs) మరియు రుణ సమాచార సంస్థలు (CICs) నియంత్రిత సంస్థలుగా పరిగణించబడతాయి.
- RB-IOS ఏదైనా నియంత్రిత సంస్థకి విరుద్ధంగా వచ్చిన అన్ని ఫిర్యాదుల కోసం "ఒక దేశం-ఒక అంబుడ్స్‌మన్" విధానాన్ని అవలంబిస్తుంది. అందువల్ల ఫిర్యాదుదారుడు ఆ ఫిర్యాదు ఏ అంబుడ్స్‌మన్ పథకం/కార్యాలయం పరిధిలోకి వస్తుందో గుర్తించి, అతను/ఆమె ఆ అంబుడ్స్‌మన్ కు ఫిర్యాదు చేయవలసిన అవసరం ఇక ఉండదు.
- RB-IOS పరిధిలోకి రాని నియంత్రిత సంస్థకి విరుద్ధంగా స్వీకరింపబడిన ఫిర్యాదులు వినియోగదారుల శిక్షణ మరియు సంరక్షణ కక్ష (CEPCs)ల ద్వారా పరిష్కరించబడతాయి.
- RB-IOS మరియు CEPCల పరిధిలోకి వచ్చే నియంత్రిత సంస్థల కొరకు, దయచేసి https://cms.rbi.org.inని సందర్శించగలరు.

మీకు ఫిర్యాదు ఉంటే ఏమి చేయాలి?

మీరు నియంత్రిత సంస్థపై దాని శాఖలో లేదా ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌లో లేదా ఆ సంస్థ వెబ్‌సైట్‌లో పేర్కొన్న విధంగా ఏదైనా ఇతర పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. రసీదు పొందండి లేదా ఫిర్యాదు యొక్క సంఖ్యను భద్రపరచండి.

RBI అంబుడ్స్‌మన్‌ను ఎప్పుడు సంప్రదించాలి?

క్రింది సందర్భాలలో మీరు RBI అంబుడ్స్‌మన్ని సంప్రదించవచ్చు:
- **నియంత్రిత సంస్థ నుండి 30 రోజులలోపు ఎటువంటి ప్రత్యుత్తరం రాకపోతే** - మీ ఫిర్యాదు చేసిన తేదీ నుండి ఒక సంవత్సరం మరియు ఒక నెలలోపు ఎప్పుడైనా.
- **నియంత్రిత సంస్థ నుండి వచ్చిన ప్రత్యుత్తరం సంతృప్తికరంగా లేనిచో** - సంబంధిత నియంత్రిత సంస్థ నుండి ప్రత్యుత్తరం అందిన ఒక సంవత్సరంలోపు ఎప్పుడైనా.

గమనిక:
- RB-IOSలో పేర్కొన్న ఫిర్యాదు ఫారమ్ ప్రకారం అవసరమైన అన్ని వివరాలు/సమాచారాన్ని తప్పనిసరిగా ఫిర్యాదులో కలిగి ఉండాలి.
- సమస్య మరే ఇతర ఫోరమ్‌లో తీర్పు ఇవ్వబడి / పెండింగ్‌లో ఉండకూడదు (ఉదా. కోర్టు) లేదా RBI అంబుడ్స్‌మన్ ద్వారా గతంలో తీర్పు ఇవ్వబడి ఉండకూడదు.
- **నియంత్రిత సంస్థని సంప్రదించకుండా నేరుగా RBI అంబుడ్స్‌మన్కి ఫిర్యాదు చేసినచో అది తిరస్కరణకు దారితీయవచ్చు.**

ఫిర్యాదు ఎలా చేయాలి?

నియంత్రిత సంస్థల (RE) పై ఏదైనా ఫిర్యాదు, క్రింది పద్ధతులలో ఏదైనా ఒకదాని ద్వారా దాఖలు చేయవచ్చును:
- RBI యొక్క ఆన్‌లైన్ ఫిర్యాదు నిర్వహణ పోర్టల్ (CMS) https://cms.rbi.org.in-File a complaint ద్వారా.
- అంబుడ్స్‌మన్ కు ఫిర్యాదు చేయడం కోసం RB-IOS, అనుబంధం నమూనా పత్రంలో సూచించిన విధంగా వ్రాతపూర్వక రూపంలో ఉన్న ఫిర్యాదులను, "కేంద్రీకృత రసీదు మరియు విశ్లేషణ కేంద్రం (CRPC)", 4వ అంతస్తు, భారతీయ రిజర్వు బ్యాంకు, సెక్టార్ -17, సెంట్రల్ విస్టా, చండీగఢ్-160017కు లెటర్/తపాలా ద్వారా సంప్రదించవచ్చు.

RBIకి ఫిర్యాదు చేయడం గురించి మరింత సమాచారం తెలుసుకోవడం ఎలా?

మరింత సమాచారం కోసం, మీరు RBI కాంటాక్ట్ సెంటర్ టోల్ ఫ్రీ సంఖ్య - 14448ను సంప్రదించవచ్చు. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (IVRS)తో సంప్రదింపు కేంద్రం 24x7 అందుబాటులో ఉంటుంది, కాగా కాంటాక్ట్ సెంటర్ సిబ్బందిని సంప్రదించే సదుపాయం సోమవారం నుండి శనివారం వరకు జాతీయ సెలవులు మినహా ఉదయం 8:00 నుండి రాత్రి 10:00 వరకు ఇంగ్లీష్, హిందీ మరియు పది ప్రాంతీయ భాషలలో (అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తెలుగు మరియు తమిళం) అందుబాటులో ఉంటుంది.

మరింత సమాచారం కోసం

దయచేసి సందర్శించండి:
RB- IOS, 2021 పై తరచుగా అడిగే ప్రశ్నలు - https://www.rbi.org.in/scripts/FS_FAQs.aspx?fn=2745
లేదా
CMS Portal - https://cms.rbi.org.in/

డిపాజిట్ ఇన్సూరెన్స్ మరియు క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (DICGC)

(డిపాజిట్ ఇన్సూరెన్స్ మరియు క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ పై చేయబడే ఫిర్యాదుల కోసం, ప్రజలు క్రింది చిరునామా/ఇ-మెయిల్ లో ఫిర్యాదు దాఖలు చేయవచ్చు)
జనరల్ మేనేజర్
ఫిర్యాదు పరిష్కార కక్ష
డిపాజిట్ ఇన్సూరెన్స్ మరియు క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (DICGC)
భారతీయ రిజర్వు బ్యాంకు, 2వ అంతస్తు, ముంబై సెంట్రల్ రైల్వే స్టేషన్ ఎదురుగా
బైకుల్లా, ముంబై - 400 008
ఈ-మెయిల్ : dicgc.complaints@rbi.org.in, టెలిఫోన్ సంఖ్య : . 022- 2301 9645

‘రష్యా సుంకం’ రద్దు?



భారత్‌పై టారిఫ్‌లు 25 శాతం తగ్గింపు!
- అమెరికా సంకేతాలు
- పరిశీలిస్తున్నాం: బెసెంట్

వాషింగ్టన్: అమెరికా విధించిన భారీ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు సగానికి సగం ఊరట లభించే అవకాశం కన్పిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకుంటున్నందుకు విధించిన 25 శాతం టారిఫ్‌లను రద్దు చేసే అవకాశమున్నట్టు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. ‘‘రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ కొద్ది నెలలుగా భారీగా తగ్గించుకుంది. కనుక 25 శాతం సుంకాలను రద్దు చేసే అంశాన్ని మా ప్రభుత్వం పరిశీలించే అవకాశముంది’’అని ఆయన చెప్పారు. శుక్రవారం అమెరికా వార్తా సంస్థ పొలిటికో ఇంటర్వ్యూలో ఈ మేరకు వెల్లడించారు. ‘‘భారత్‌పై మేం విధించిన 25 శాతం చమురు టారిఫ్ బ్రహ్మాండంగా పని చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు దాదాపుగా ఆగిపోయాయి. కనుక వాటిని వెనక్కు తీసుకునే ప్రక్రియ మొదలవుతుందనే భావిస్తున్నా’’ అని వివరించారు. టారిఫ్‌ల వల్లే రష్యా నుంచి భారత చమురు కొనుగోళ్లు భారీగా తగ్గాయని ఇటీవల దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు సందర్భంగా కూడా బెసెంట్ చెప్పుకొచ్చారు. తాజా పరిణామాల నేపథ్యంలో భారత్, అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చల్లో ముందడుగు పడుతుందని భావిస్తున్నారు. అయితే, భారత్ నుంచి శుద్ధి చేసిన చమురు తదితరాలను యూరప్ కొనుగోలు చేయడంపై బెసెంట్ తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చారు. ‘‘యూరప్‌ది నిజంగా మూర్ఖపు చర్యే. భారత్‌తో భారీ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని యూరప్ అంగలారుస్తోంది. అందుకే రష్యా నుంచి చమురు కొంటున్నందుకు ఆ దేశంపై అధిక సుంకాలు విధించలేదు’’అంటూ నిందించారు.

ఆగస్టు నుంచీ రగడ

భారీ వాణిజ్య అసమతుల్యతను సరిచేసే పేరిట భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత ఆగస్టులో తొలుత 25 శాతం టారిఫ్ విధించడం తెలిసిందే. రష్యా చమురు దిగుమతులను సాకుగా చూపుతూ కొంతకాలానికే మరో 25 శాతం మేరకు బాదారు. అంతేగాక, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే, దాన్ని తిరిగి విక్రయించే దేశాలపై ఏకంగా 500 శాతం టారిఫ్ విధించేందుకు ఉద్దేశించిన బిల్లును రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం ఇటీవల అమెరికా సెనేట్‌లో ప్రవేశపెట్టారు కూడా! రష్యా తన చమురు కొనుగోళ్ల నిధులను ఉక్రెయిన్‌పై యుద్ధానికి వెచ్చిస్తోందని అమెరికా ఆరోపిస్తుండటం తెలిసిందే.

చైనాతో ఒప్పందం చేసుకుంటే...
100 శాతం టారిఫ్‌లు

కెనడాకు ట్రంప్ హెచ్చరికలు
- కార్నీ తీరుపై తీవ్ర విమర్శలు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహాగ్ని తాజాగా కెనడా వైపు మళ్లింది. చైనాతో వాణిజ్య ఒప్పందం విషయంలో మొండిగా ముందుకెళ్తే కెనడాపై ఏకంగా 100 శాతం టారిఫ్‌లు విధిస్తామని శనివారం ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వాటి మధ్య ఒప్పందం కుదిరితే ఆ మరుక్షణమే సుంకాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్‌సోషల్‌లో ఈ మేరకు పోస్టు పెట్టారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనా వస్తువులు, ఉత్పత్తులను అమెరికాలో గుమ్మరించేందుకు ఆయన కెనడాను వేదికగా మార్చజూస్తున్నారని ఆరోపించారు. ‘‘కార్నీ ఉద్దేశం అదే అయితే గనక ఆయన చాలా పొరబడుతున్నారు. అలా జరిగేందుకు నేనెప్పటికీ అనుమతించబోను’’అని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై కెనడా ప్రధాని కార్యాలయం అధికారికంగా స్పందించలేదు. ట్రంప్ తన పోస్టులో కార్నీని ‘గవర్నర్’గా సంబోధించడం విశేషం. అమెరికాలో కెనడా 51వ రాష్ట్రంగా విలీనం కావాలని ఆయన పలుమార్లు సూచించడం తెలిసిందే. ఈ సంబోధన తాలూకు ఉద్దేశం కూడా అదేనంటున్నారు. ట్రంప్, కార్నీ నడుమ కొంతకాలంగా మాటల యుద్ధం సాగుతోంది. ట్రంప్‌వి ఏకపక్ష పోకడలంటూ ఇటీవల కార్నీ దుయ్యబట్టారు. దాంతో చిర్రెత్తుకొచ్చిన ట్రంప్, అసలు కెనడా బతుకుతున్నదే అమెరికా దయాదాక్షిణ్యాల మీద అంటూ దావోస్ వేదికగా ఎద్దేవా చేశారు. దీనిపై కార్నీ స్పందిస్తూ, నియంతృత్వ పోకడలకు తల వంచకుండా ప్రపంచానికి కెనడా ఒక ఉదాహరణగా నిలుస్తుందంటూ బదులిచ్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో గాజా పునర్నిర్మాణానికి తలపెట్టిన శాంతిమండలిలో చేరేందుకు కెనడాకు పంపిన ఆహ్వానాన్ని వెనక్కు తీసుకుంటున్నట్టు ట్రంప్ ప్రకటించారు. చైనా తన విద్యుత్ వాహనాలపై టారిఫ్‌లను తగ్గించేలా కెనడాతో కొంతకాలంగా బేరసారాలాడుతోంది. ప్రతిగా కెనడా వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల తగ్గింపుకు సంసిద్ధత వెలిబుచ్చింది. ఈ మేరకు ఒప్పందం దిశగా వాటి మధ్య ముమ్మరంగా చర్చలు జరుగుతున్నాయి. దీన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఈ ఒప్పందం కుదుర్చుకుంటే కెనడాను ఆర్థికంగా, సామాజికంగా చైనా పూర్తిగా కబళించేస్తుందని ఇటీవలే ఆయన హెచ్చరించారు. అమెరికా ప్రతిపాదిత గోల్డెన్‌డోమ్ రక్షణ ఛత్రంలోకి వచ్చేందుకు కెనడా నిరాకరించడంపై కూడా ట్రంప్ తీవ్ర అసహనం వెలిబుచ్చారు.

ఇమిగ్రేషన్ అధికారుల కాల్పుల్లో
మరొకరు మృతి

మినియాపోలిస్: అక్రమ వలసలపై అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్న వేళ ఫెడరల్ ఇమిగ్రేషన్ అధికారులు శనివారం మినియాపోలిస్‌లో మరొకరిని కాల్చి చంపారు. 37 ఏళ్ల వయస్సున్న ఆ వ్యక్తి పేరు, ఇతర వివరాలు వెల్లడి కానప్పటికీ ఈ విషయాన్ని మిన్నెసోటా గవర్నర్ టిమ్ వాల్జ్ ధ్రువీకరించారు. దీనిపై వైట్‌హౌస్ అధికారులతో మాట్లాడినట్లు సోషల్ మీడియాలో తెలిపారు. తమ రాష్ట్రంలో వలసదారులపై కఠిన చర్యలను మానుకోవాలని అధ్యక్షుడు ట్రంప్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. హింసాపూరిత వైఖరి కలిగిన, శిక్షణ లేని వందలాది మంది వలస విభాగం అధికారులను మిన్నెసోటా నుంచి ఉపసంహరించుకోవాలని కోరారు. అయితే, నిర్బంధంలోకి తీసుకున్న వ్యక్తి వద్ద ఒక తుపాకీ, రెండు బుల్లెట్లు ఉన్నాయని, పరిస్థితి అదుపు తప్పడంతోనే అధికారులు కాల్పులు జరిపారని హోం ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతినిధి తెలిపారు. కాగా, ఘటన జరిగిన ప్రాంతంలో అధికారులపై అక్కడ గుమికూడిన జనం ‘పరికిపిందలు’ అంటూ దుమ్మెత్తి పోస్తున్నట్లుగా సోషల్ మీడియాలో పోస్టులు ప్రత్యక్షమయ్యాయి. ఈ నెల 7వ తేదీన ఇమిగ్రేషన్ అధికారులు రెనీ గూడ్ అనే మహిళను కాల్చి చంపినప్పటి నుంచి నగరంలో నిరసనలు నిత్యకృత్యంగా మారాయి.

వాణిజ్య ఒప్పందాలతో
యువతకు నూతన అవకాశాలు

దేశ విదేశాల్లో విస్తృతంగా ఉద్యోగాలు, ఉపాధి
- యువత అభివృద్ధి, సంక్షేమం కోసం శ్రమిస్తున్నాం
- ఉద్యోగ జీవితంలో ప్రజాసేవే పరమావధిగా భావించాలి
- రోజ్‌గార్ మేళాలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- 61 వేల మందికి నియామక పత్రాలు

సాక్షి, న్యూఢిల్లీ: మన యువతకు దేశ విదేశాల్లో నూతన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా వేర్వేరు దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. యువత అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలూ శ్రమిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో అత్యధిక యువ జనాభా మన దేశంలోనే ఉందని గుర్తుశారు. వారికి కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తే దేశం ప్రగతి మరింత వేగవంతమవుతుందని స్పష్టంచేశారు. ప్రధాని మోదీ శనివారం 18వ రోజ్‌గార్ మేళాలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు పొందిన 61 వేలమందికిపైగా యువతీ యువకులకు వర్చువల్‌గా నియామక పత్రాలు అందజేశారు. దేశ యువతకు 2026 సంవత్సరం సరికొత్త ఆశలు ఆనందాలతో మొదలైందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఈ నియామక పత్రం కేవలం ప్రభుత్వ ఉద్యోగంలో చేరడానికి అనుమతి మాత్రమే కాదని.. ఇది దేశ నిర్మాణానికి అందిన ఆహ్వానం అని అభివర్ణించారు. ‘అభివృద్ధి చెందిన భారత్’నిర్మాణానికి కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేయాలని కోరారు.

నాగరిక్ దేవో భవ

‘‘ప్రభుత్వ కార్యాలయాల్లో గతంలో ఎదురైన అనుభవాలు గుర్తుచేసుకోవాలి. అలాంటి ఇబ్బందులు ప్రజలకు ఎదురు కాకుండా మనం వారికి సేవ చేయాలి. ఉద్యోగ జీవితంలో ప్రజాసేవే పరమార్థంగా భావించాలి. నాగరిక్ దేవో భవ అనే సూక్తిని పాటించాలి. విధి నిర్వహణలో ఉన్నప్పుడు పౌరుడిని దేవుడిగా పరిగణించాలి. యువత ఉపాధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు ఖర్చు చేస్తోంది. దీనివల్ల నిర్మాణ సంబంధిత రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయి. మన దేశంలో స్టార్టప్‌ల సంఖ్య శరవేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం 2 లక్షల రిజిస్టర్డ్ స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. 21 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తున్నాయి. ‘డిజిటల్ ఇండియాతో’నూతన ఆర్థిక వ్యవస్థ రూపుదిద్దుకుంటోంది. యానిమేషన్, డిజిటల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లో ఇండియా గ్లోబల్ హబ్‌గా మారుతుండడం హర్షణీయం. యువత కృషి వల్లే ఈ ఘనత సాధ్యమవుతోంది.

సంస్కరణలతో మేలు

నేడు దేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లో పయనిస్తోంది. సంస్కరణలతో ప్రజల జీవితాలు, వ్యాపార–వాణిజ్యాలను మరింత సులభతరంగా మార్చాలని నిర్ణయించాం. వస్తు సేవల పన్ను(జీఎస్టీ)లో తదుపరి తరం సంస్కరణలతో యువ పారిశ్రామిక వేత్తలకు, ఎంఎస్ఎంఈలకు మేలు జరుగుతోంది. చరిత్రాత్మక కార్మిక సంస్కరణల(లేబర్ కోడ్)తో కార్మికులు, ఉద్యోగుల సామాజిక భద్రత బలోపేతమైంది. వ్యాపారవేత్తలకు సైతం లబ్ధి చేకూరుతోంది. గడిచిన పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ అద్భుత ప్రగతి సాధించింది. దశాబ్ద కాలంలో దేశ జీడీపీ రెట్టింపైంది. 2014 ముందు నాటి పరిస్థితులతో పోలిస్తే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2.5 రెట్లు పెరిగాయి. పెట్టుబడులు పెరగడమంటే యువతకు ఉపాధి అవకాశాలు పెరగడమే. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం 2014 నుంచి ఆరు రెట్లు వృద్ధి చెంది రూ.11 లక్షల కోట్లకు చేరుకుంది. ఎగుమతులు రూ.4 లక్షల కోట్లు దాటాయి’’అని ప్రధానమంత్రి వివరించారు.

మహిళా సాధికారతకు బాటలు

దేశంలో రోజ్‌గార్ మేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 11 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. శనివారం నియామక పత్రాలు అందుకున్నవారిలో 8 వేల మందికి పైగా యువతులు ఉన్నారు. గత 11 ఏళ్లలో దేశ వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్యం దాదాపు రెట్టింపు అయ్యిందని ప్రధాని మోదీ తెలిపారు. ముద్ర యోజన, స్టార్టప్ ఇండియా వంటి పథకాలు మహిళా సాధికారతకు బాటలు వేశాయని, మహిళా స్వయం ఉపాధి 15 శాతం మేర పెరిగిందని గణాంకాలతో సహా వివరించారు. అంతేకాకుండా మహిళల కొనుగోలు శక్తి పెరగడంతో 2025లో ద్విచక్ర వాహనాల విక్రయాలు 2 కోట్ల మార్కును దాటాయని ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగుల శిక్షణ కోసం రూపొందించిన ‘ఐగాట్’ప్లాట్‌ఫామ్‌లో ఇప్పటికే 1.5 కోట్ల మంది ఉద్యోగులు చేరారని, కొత్త ఉద్యోగులు కూడా దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

28 నుంచి బడ్జెట్ సెషన్
27న అఖిలపక్ష భేటీ

న్యూఢిల్లీ: జనవరి 28వ తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కావాల్సి ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఒక రోజు ముందుగా 27వ తేదీన అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశంలో ఎజెండాతోపాటు ఇతర అంశాలు చర్చకు రానున్నాయి. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లోని కమిటీ మెయిన్ రూంలో 27వ తేదీ ఉదయం 11 గంటలకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం జరుగనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. యూపీఏ హయాంలో తీసుకువచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థాయిలో కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన వీబీ– గ్రామీణ్ చట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కాంగ్రెస్ ఒక వైపు దేశ వ్యాప్త ఆందోళనలు కొనసాగిస్తుండగా, మరో వైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు కుదేలైన వేళ పార్లమెంట్ సెషన్ మొదలవుతుండటం గమనార్హం. ఈ నెల 28వ తేదీన ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో సెషన్ ప్రారంభం కానుంది. పార్లమెంట్ చరిత్రలోనే అత్యంత అరుదుగా ఫిబ్రవరి ఒకటో తేదీ, ఆదివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండటం తెల్సిందే.

ప్రపంచాన్ని కదిలిస్తున్న వీడియో
...పెంగ్విన్ ఒంటరి నడక

అది అంతులేని మంచు ఎడారి. ఎటు చూసినా గడ్డకట్టే చలి.. ప్రాణవాయువు కూడా భారమయ్యే శూన్యం. అక్కడ వందలాది పెంగ్విన్లు గుంపులు గుంపులుగా ఆహారం కోసం సముద్రం వైపు పరుగులు తీస్తున్నాయి. కానీ, ఒక్క పెంగ్విన్ మాత్రం వెనక్కి తిరిగింది. అందరూ వెళ్తున్న బాటను వదిలేసింది. చావు ఎదురొస్తుందని తెలిసినా.. మంచు కొండల వైపు ఒంటరిగా అడుగులు వేస్తోంది.

అది ‘మృత్యుయాత్ర’

ప్రఖ్యాత దర్శకుడు వెర్నర్ హెర్జోగ్ 2007 అంటార్కిటికాలో తన డాక్యుమెంటరీ కోసం చిత్రీకరించిన ఈ దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో కన్నీళ్లు పెట్టిస్తోంది. సముద్రం వైపు వెళ్తేనే దానికి ఆహారం దొరుకుతుంది, ప్రాణం నిలుస్తుంది. కానీ, ఆ పెంగ్విన్ తన గమ్యాన్ని మార్చుకుంది. ఎవరూ లేని, ఏమీ దొరకని నిర్జన పర్వతాల వైపు అది సాగిస్తున్న ప్రయాణాన్ని దర్శకుడు ‘మృత్యుయాత్ర’అని పిలిచాడు. ఎందుకంటే, ఆ దారిలో దానికి ఎదురయ్యేది కేవలం మరణం మాత్రమే.

ఏమిటీ ‘నిహిలిస్ట్ పెంగ్విన్’ మిస్టరీ?

ఇటీవల టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియో ప్రత్యక్షమవ్వగానే.. నెటిజన్లు దీనికి ‘నిహిలిస్ట్ పెంగ్విన్’అని పేరు పెట్టారు. ‘నిహిలిజం’అంటే ‘ఈ ప్రపంచంలో దేనికీ అర్థం లేదు, ఏ విలువలకు ప్రాధాన్యం లేదు’అనే ఒక తాత్విక చింతన. ‘నేను ఎక్కడికి వెళ్లినా చివరికి మిగిలేది శూన్యమే కదా’.. అనే భావనలో ఉన్నవారు, ఆ పెంగ్విన్ ప్రయాణంలో తమను దర్శించుకుంటున్నారు. ‘నేను కూడా ఈ పెంగ్విన్ లాగే ఉన్నాను.. అందరిలా పరుగెత్తలేక ఎటో తెలియని ప్రయాణం చేస్తున్నాను’.. అంటూ లక్షలాది మంది నెటిజన్లు తమ భావోద్వేగాలను దీనికి ముడిపెడుతున్నారు.

గుండె బరువెక్కుతోంది

జనవరి 16న ఒక టిక్‌టాక్ యూజర్ ఈ వీడియోను ఎడిట్ చేసి ‘లామోర్ టూజూర్’అనే పాటను జత చేయడంతో అది విశ్వవ్యాప్తంగా కదిలిస్తోంది. ఇది ఒక ఫ్రెంచ్ పేరు. తెలుగులో దీని అర్థం ‘శాశ్వతమైన ప్రేమ’లేదా ‘ఎప్పటికీ నిలిచి ఉండే ప్రేమ’. ఆ గంభీరమైన సంగీతం, పెంగ్విన్ వేస్తున్న ఆ నిశ్శబ్ద అడుగులు చూస్తుంటే గుండె బరువెక్కక మానదు. చివరికి ఆ పెంగ్విన్ ఏమౌతుందో అందరికీ తెలుసు. అది తిరిగి రాదు. కానీ, ఆ ప్రయాణం మనిషికి ఒక నిశ్శబ్ద సత్యాన్ని బోధిస్తోంది. బతుకు పోరాటంలో అలిసిపోయిన ఆత్మలకు ఆ పెంగ్విన్ ఒక మూగ సాక్ష్యం. ఇది కేవలం ఒక పక్షి నడక కాదు.. ప్రతి మనిషి లోపల దాగి ఉన్న ఒక నిశ్శబ్ద ఆవేదన.

- సాక్షి, నేషనల్ డెస్క్

అమెరికా గజగజ

వణికిస్తున్న మంచు తుఫాన్
- జనజీవనం అతలాకుతలం
- 20 కోట్ల మంది ప్రభావితం
- 18కి పైగా రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ!
- 10 వేలకు పైగా విమానాలు రద్దు
- నేడు, రేపు మరింత తీవ్రంగా తుఫాన్

డాలస్: అతి భారీ మంచు తుఫాన్ అమెరికాను వణికిస్తోంది. దేశంలో అధిక ప్రాంతాలు భారీ హిమపాతం, వర్షం, అతి శీతల పరిస్థితులతో అతలాకుతలమవుతున్నాయి. ఆరుబయట ఎటు చూసినా అడుగుల లోతున మంచు పేరుకునిపోయి కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 20 కోట్ల మందికి పైగా ఈ భీకర తుఫాన్‌తో ప్రభావితులయ్యారు. 18 రాష్ట్రాల్లో జనజీవితం స్తంభించిపోయింది. దాంతో ఆయా రాష్ట్రాల్లో వింటర్ ఎమర్జెన్సీ ప్రకటించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావొద్దంటూ హెచ్చరికలు జారీ అయ్యాయి. చాలా రాష్ట్రాల్లో విమాన తదితర రవాణా సేవలు స్తంభించిపోయాయి. తీవ్ర ప్రతికూల వాతావరణం కారణంగా శని, ఆదివారాల్లో కలిపి ఏకంగా 10 వేలకు పైగా విమాన సర్వీసులను ముందుజాగ్రత్త చర్యగా రద్దు చేశారు. చాలా రాష్ట్రాల్లో స్కూళ్లు, ఇతర విద్యాసంస్థలకు సోమవారం కూడా సెలవు ప్రకటించారు. ఫెర్న్‌గా పేర్కొంటున్న ఈ తుఫాన్‌కు ఆర్కిటిక్ బ్లాస్ట్ వల్ల ఉత్తర ధ్రువం నుంచి వీస్తున్న అతి శీతల గాలులే కారణమని వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే రెండు మూడు రోజుల్లో దాని తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరించింది. ‘‘ఈ సీజన్‌లోకెల్లా అతి తీవ్రమైన తుఫాన్ ఇదే. బహుశా ఈ దశాబ్దంలోకెల్లా దారుణమైన తుఫాన్‌గా నిలిచినా ఆశ్చర్యం లేదు’’అని పేర్కొంది. నిత్యావసరాల కోసం జనం ఎగబడటంతో చాలా నగరాల్లో దుకాణాలు ఖాళీ అయిపోయాయి. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అప్రమత్తమైంది.

మైనస్‌లో ఉష్ణోగ్రతలు

నార్త్ డకోటా మొదలుకుని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ 20 నుంచి ఏకంగా మైనస్ 40 దాకా పడిపోతున్నాయి. దాంతో వాహనాలు కూడా మొరాయిస్తున్నాయి. ఫలితంగా అత్యవసర సేవలకు అంతరాయం కలుగుతోంది. టెక్సాస్, ఓక్లహామా, కాన్సాస్ తదితర రాష్ట్రాలు అతలాకుతలం అవుతున్నాయి. ఓక్లహామా నుంచి బోస్టన్ దాకా 1,500 మైళ్ల మేరకు తీవ్రంగా ప్రభావితమవుతోంది. టెక్సాస్ నుంచి వర్జీనియా దాకా హిమపాతం వణికిస్తోంది. రాజధాని వాషింగ్టన్ డీసీ మొదలుకుని న్యూయార్క్ తదితర మహా నగరాలు మంచు దుప్పట్లో కూరుకుపోయాయి. శనివారం 3,200, ఆదివారం 4,800 దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయినట్టు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌అవేర్ తొలుత పేర్కొంది. ఒక్క ఆదివారమే 7,600కు పైగా సర్వీసులు రద్దవుతున్నట్టు అనంతరం వెల్లడించింది.

కరెంటు కోతలు

అతి శీతల గాలుల ధాటికి అమెరికావ్యాప్తంగా చాలాచోట్ల చెట్లు, కరెంటు స్తంభాలు నేలకొరుగుతున్నాయి. దాంతో విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలిగింది. దాంతో చలికి తట్టుకోలేక జనం అల్లాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఒక్క శుక్రవారమే ఏకంగా 95 వేలకు పైగా కరెంటు కోత ఉదంతాలు నమోదయ్యాయి! వీటిలో 37 వేలకు పైగా టెక్సాస్‌లోనే కావడం గమనార్హం. ఈ సమస్య కనీసం కొద్ది రోజుల పాటు కొనసాగవచ్చని అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. టెక్సాస్‌లో ఐదేళ్ల క్రితం ఇలాంటి తుఫాన్ సమయంలో భారీ కరెంటు కోతల వల్ల వందలాది మంది దుర్మరణం పాలవడం తెలిసిందే. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు గవర్నర్ గ్రెగ్ అబట్ తెలిపారు.

టెన్నెసీ రాష్ట్రంలోని నాష్‌విల్లేలో పూర్తిగా మంచుమయంగా మారిన హైవే

ఎయిరిండియా సర్వీసులు రద్దు

శని, ఆదివారాల్లో భారత్ నుంచి అమెరికా తూర్పు తీరంలోని న్యూయార్క్, నెవార్క్ నగరాలకు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు ఎయిరిండియా ప్రకటించింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. న్యూఢిల్లీ, ముంబైల నుంచి ఆ నగరాలకు ఎయిరిండియా రెగ్యులర్‌గా విమాన సర్వీసులు నడుపుతోంది.

14.9 కోట్ల అకౌంట్ల
డేటా లీక్

న్యూఢిల్లీ: జీమెయిల్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్, నెట్‌ఫ్లిక్స్‌లకు చెందిన 14.9 కోట్ల అకౌంట్ల యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌లు సహా పూర్తి వివరాలు లీకైనట్లు ఓ నివేదిక వెల్లడించింది. జెరెమియా ఫౌలర్ అనే సైబర్ సెక్యూరిటీ సంస్థ ఈ విషయం తెలిపినట్లు ఎక్స్‌ప్రెస్ వీపీఎన్ పేర్కొంది. డేటా బయటకు పొక్కిన వాటిలో 4.8 కోట్ల జీమెయిల్ అకౌంట్లు, యాహూకు చెందిన 40 లక్షలు, 1.7 కోట్ల ఫేస్‌బుక్ అక్కౌంట్లు, 65 లక్షల ఇన్‌స్టా, 34 లక్షల నెట్‌ఫ్లిక్స్, 15 లక్షల ఔట్‌లుక్ తదితర అక్కౌంట్లు ఉన్నట్లు వివరించింది. మొత్తం 96 గిగాబైట్ల డేటా ఇందులో ఉన్నట్లు తెలిపింది. వివిధ దేశాలకు చెందిన ‘.gov’ అనే డొమైన్లతో ఉండే క్రెడెన్షియల్స్ లీక్ కావడం ప్రధానంగా ఆందోళన కలిగించే అంశమని వెల్లడించింది.

సివిల్ సర్వీస్ క్యాడర్‌కు...
ఇకపై నాలుగు జోన్లు

ఐదు నుంచి తగ్గించిన కేంద్రం

న్యూఢిల్లీ: ఆలిండియా సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఫారెస్ట్ సర్వీస్ ఉద్యోగుల కేడర్ కేటాయింపులు తదితర నియమ నిబంధనల్లో కేంద్రం కీలక మార్పులు చేసింది. ఇందుకోసం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఇప్పటిదాకా ఐదు జోన్లుగా విభజించగా ఇప్పుడు ఆ సంఖ్యను నాలుగుకు తగ్గించింది. కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఒక ప్రకటనలో ఈ మేరకు పేర్కొంది. గ్రూప్ 1లో అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, కేంద్రపాలిత ప్రాంతాలు, ఏపీ, అస్సాం–మేఘాలయ, బిహార్, ఛత్తీస్‌గఢ్; గ్రూప్ 2లో గుజరాత్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్; గ్రూప్ 3లో మహారాష్ట్ర, మణిపూర్, నాగాలాండ్, ఒరిస్సా, పంజాబ్, రాజస్తాన్, సిక్కిం, తమిళనాడు; గ్రూప్ 4లో తెలంగాణ, త్రిపుర, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌ను అక్షరక్రమంలో చేర్చారు. ప్రతి రాష్ట్రం తన పరిధిలో ఈ సర్వీసుల తాలూకు ఖాళీలను ఏటా జనవరి 31 నాటికి కేంద్రానికి విధిగా నివేదించాల్సి ఉంటుంది. వాటి ఆధారంగా ఆ ఏడాది భర్తీ చేయబోయే మొత్తం ఖాళీల సంఖ్యను కేంద్రం నిర్ధారిస్తుంది. అలాగే అధికారులకు హోం కేడర్ కేటాయింపు తదితర నిబంధనల్లో కూడా స్వల్ప మార్పుచేర్పులు చేశారు.

గవర్నర్లను కీలుబొమ్మలుగా మార్చారు

కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే ఆగ్రహం

హుబ్బళ్లి: కాంగ్రెస్ పాలిత, బీజేపీయేతర పార్టీల పాలన ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లను కేంద్ర ప్రభుత్వ కీలుబొమ్మలుగా మార్చేసిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను వేధించడానికి గవర్నర్లను ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర హోంశాఖ కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం గవర్నర్లకు ఆదేశాలు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రులు సిద్ధంచేసిన ప్రసంగాన్ని అసెంబ్లీలో చదవొద్దని చెబుతోందని పేర్కొన్నారు. కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకున్నాయని వెల్లడించారు. బీజేపీయేతర పార్టీల పాలిత రాష్ట్రాల్లో గవర్నర్లు ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలియజేయకుండా వెనక్కి పంపిస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో పై స్థాయి నుంచి ఆదేశాలు అందుతున్నాయంటూ గవర్నర్లు కూడా ప్రైవేట్ సంభాషణల్లో చెబుతున్నారని తెలిపారు. రాబోయే అన్ని ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. లేకపోతే దేశంలో నిరంకుశ పాలన వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు.

భార్యను, బంధువులను
కాల్చి చంపాడు!

- అమెరికాలో భారత సంతతి వ్యక్తి ఘోరం
- నలుగురిని పొట్టన పెట్టుకున్న వైనం
- గదిలో దాక్కొని బతికిపోయిన పిల్లలు
- పారిపోతూ పట్టుబడ్డ నిందితుడు

న్యూయార్క్: అమెరికాలో ఘోరం జరిగింది. కుటుంబ కలహాల కారణంగా ఓ భారత సంతతి వ్యక్తి క్షణికావేశంలో విచక్షణ కోల్పోయాడు. భార్య, ఆమె తరఫు ముగ్గురు బంధువులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డాడు. వారు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. కళ్లముందే జరిగిన దారుణం చూసి బెంబేలెత్తిపోయిన అతని 12 ఏళ్ల కొడుకు, బంధువుల తాలూకు మరో ఇద్దరు పిల్లలు వెంటనే ఓ గదిలోకి దూరి గడియ పెట్టుకుని బతికిపోయారు. కొడుకు 911కు ఫోన్ చేయడంతో పోలీసులు సకాలంలో స్పందించి హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. అప్పటికే పారిపోయిన నిందితున్ని కొద్ది దూరంలోనే అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణం అందరినీ కలచివేస్తోంది. నిందితున్ని విజయ్‌కుమార్ (51)గా, మృతులను అతని భార్య మీమూ డోగ్రా (43), మిగతా వారిని గౌరవ్ కుమార్ (33), నిధీ చందర్ (37), హరీశ్ చందర్ (38)గా గుర్తించారు. ఇది మాటలకందని ఘోరమని అట్లాంటాలోని భారత కాన్సులేట్ జనరల్ పేర్కొంది. బాధిత కుటుంబానికి అన్నివిధాల సాయమూ అందిస్తున్నట్టు పేర్కొంది.

గదిలో దాక్కున్న పిల్లలు

విజయ్‌కుమార్ దంపతులు జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలో నివసిస్తుండేవారు. శుక్రవారం అర్ధరాత్రి ఏదో విషయమై ఇద్దరూ తీవ్రంగా గొడవపడ్డారు. ఘర్షణ నడుమే కొడుకుతో కలిసి శివారు నగరమైన లారెన్స్‌విలేలోని బ్రూక్స్ ఐవీ కోర్ట్‌లో ఉంటున్న డోగ్రా తాలూకు బంధువులు గౌరవ్, నిధి, హరీశ్ ఇంటికి చేరుకున్నారు. ఆ తర్వాత కాసేపటికే ఘర్షణ శ్రుతిమించి కాల్పులకు దారితీసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. గొడవకు దారితీసిన కారణమేమిటో తెలియాల్సి ఉందని చెప్పారు. ‘‘విజయ్ దంపతుల 12 ఏళ్ల కొడుకు తెల్లవారుజాము 2:30 ప్రాంతంలో మాకు కాల్ చేసి దారుణం గురించి చెప్పాడు. రాపిడ్ రెస్పాన్స్ బృందం నిమిషాల్లోనే ఘటనాస్థలికి చేరుకుంది. నలుగురు వ్యక్తులు ఇంట్లో తూటా గాయాలతో పడిపోయి కన్పించారు. ముగ్గురు పిల్లలు సకాలంలో స్పందించి పక్క గదిలోకి పరుగెత్తి దాక్కోవడంతో దాడి నుంచి బయట పడ్డట్టున్నారు’’అని పోలీసులు వివరించారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నుంచి దిగువకు 2900 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 37.4116 టీఎంసీలు.



సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 548.90 అడుగులకు చేరింది. కుడికాలువకు 10,000, ఎడమకాలువకు 7,029 క్యూసెక్కులు విడుదల చేశారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి:తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2600, గరిష్ట ధర రూ.3800, మోడల్ ధర రూ.3200 వరకు పలికింది.

న్యూస్‌రీల్

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

గుంటూరు లీగల్: జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ మహిళా ప్రాంగణంలోని ప్రభుత్వ ఎస్టీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వసతి గృహంలో సమస్యలను బాలికలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్యానెల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు మాట్లాడుతూ న్యాయపరమైన అవగాహన అవసరమని సూచించారు.

విజయకీలాద్రి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు

తాడేపల్లిరూరల్: గుంటూరు జిల్లా సీతానగరంలోని విజయకీలాద్రి దివ్యక్షేత్ర 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈనెల 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ధ్వజారోహణ, పల్లకీ సేవ, సంతానం కోరుకునే వారి కోసం వైనతేయ హోమం నిర్వహించామని తెలిపారు. గరుడ పటం, ధ్వజారోహణ అనంతరం శ్రీ స్వామివారి చేతుల మీదుగా దంపతులకు గరుడ ప్రసాదాన్ని అందించామని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

శాస్త్రోక్తంగా అమరేశ్వరునికి లక్ష బిల్వార్చన

అమరావతి: పంచారామ క్షేత్రాలలో ప్రథమారామక్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయంలో శనివారం లోక కల్యాణార్థం ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో జీవించాలనే సంకల్పంతో ద్విభాష్యం సూర్యవెంకట అవధానులు సహ కారంతో అమరేశ్వరునికి లక్ష బిల్వార్చనను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు, వేదపండితులు జరిపించారు. తొలుత మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతో పాటుగా గణపతి, రుద్ర హోమం నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణ అనంతరం సహస్రనామాలతో రుత్విక్కులు అమరేశ్వరునికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. బాల చాముండేశ్వరి అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నంబూరులో విశాల సాధుసంత్ సమాగమన మహోత్సవాలు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): వచ్చేనెల 4, 5, 6 తేదీల్లో నంబూరు రాధా గోవింద మందిరంలో విశాల సాధుసంత్ సమాగమన మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లునిర్వాహకులు ఎం.భాస్కర్‌రెడ్డి, నందిగల లలితలక్ష్మి తెలిపారు. శనివారం బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. నిర్వాహకులు మాట్లాడుతూ భాగవత ధర్మ సమాజ్ సంస్థాపకాచార్య అనంత శ్రీవిభూషిత జగద్గురు శ్రీకృష్ణ చైతన్య మాధ్వ గౌడేశ్వరాచార్య శ్రీపాద కృష్ణబలరామ స్వామీజీ మహారాజ్ ప్రభుపాద (యూపీ) నంబూరు గ్రామానికి విచ్చేస్తారని తెలిపారు. వచ్చేనెల 4 ఉదయం సుదర్శనయజ్ఞం, రాత్రి భరత నాట్యం, జానపద నృత్యాలు, ఐదున నృసింహ యజ్ఞం, జగద్గురు సన్మాన సమారోహం, రాత్రి కృష్ణలీలలు, శ్రీనివాస కల్యాణం, ఆరో తేదీన ఉదయం విశేష శోభాయాత్ర (గ్రామోత్సవం) నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఐదు నెలల ముందే

హత్యకు పథక రచన

- ప్రియుడితో కలసి భర్త ప్రాణం తీసిన భార్య
- ఆ రాత్రి అంతా పోర్న్ వీడియోలతో కాలక్షేపం
- వేధిస్తున్నాడంటూ ఆగస్టు 1న పోలీసులకు ఫిర్యాదు
- ఆ రోజే రంగప్రవేశం చేసిన ప్రియుడు
- భర్త నాగరాజుకు విడాకులు ఇస్తానంటూ పోలీస్‌స్టేషన్‌లో యాగీ చేసిన లక్ష్మీమాధురి
- నిజం తెలిసినా పిల్లల భవిష్యత్తు కోసం రాజీపడ్డ నాగరాజు

నాగరాజు, భార్య లక్ష్మీ మాధురి, కుమారుడు (ఫైల్)

తాడేపల్లి రూరల్: మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం చిలువూరుకు చెందిన నాగరాజు (45)ను ఈ నెల 18వ తేదీన భార్య, ప్రియుడు కలిసి హత్య చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ హత్య ఉదంతంలో విస్తుపోయే నిజాలు ఇప్పుడు వెలుగుచూస్తున్నాయి... భర్త హత్యకు ఐదు నెలల ముందే భార్య తన పథకాన్ని అమలు చేసినట్టు తాజాగా తెలుస్తోంది. అంతేగాక ఆ రాత్రి భర్తను హత్యచేసిన అనంతరం భార్య లక్ష్మీ మాధురి పోర్న్‌వీడియోలు చూస్తూ గడిపినట్టు సమాచారం. భర్తను హత్య చేసేందుకు తన ప్రియుడితోపాటు ఆమెకు మరో వ్యక్తి కూడా సహకరించినట్టు తెలిసింది.

పోలీసుల అదుపులో ఆర్‌ఎంపీ

నాగరాజు హత్యకేసులో మరో వ్యక్తి ఆర్‌ఎంపీ డాక్టర్‌ను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. నాగరాజును ఐదు నెలల క్రితమే హత్యచేయాలని భార్య లక్ష్మీ మాధురి, ప్రియుడు గోపి పథకం పన్నినట్లు తెలియవచ్చింది. దీనిలో భాగంగా నాగరాజు తనను వేధిస్తున్నాడని లక్ష్మీ మాధురి తన కుటుంబ సభ్యులతో కలసి దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌లో ఆగస్టు 1వ తేదీన ఫిర్యాదు చేసింది. జరిగిన విషయాన్ని మొత్తం పోలీసుల ముందు నాగరాజు వివరించడంతో చివరకు లక్ష్మీ మాధురి ప్లేటు ఫిరాయించి ప్రియుడిని తమ్ముడిగా చెబుతూ నమ్మబలికింది. అవసరమైతే భర్తకు విడాకులు ఇచ్చి గోపీతో వెళ్లిపోతానని పోలీసుల ముందు తేల్చి చెప్పడంతో నాగరాజు కుటుంబ సభ్యులు ఒక్కసారిగా అవాక్కయ్యి, నాగరాజుతో కాపురం చేయనవసరం లేదు, వెళ్లి పొమ్మని తేల్చిచెప్పారు. అయితే నాగరాజు తన 12 సంవత్సరాలు, 3 సంవత్సరాల కుమారులు తల్లిలేక ఇబ్బంది పడతారని రాజీ పడి లక్ష్మీ మాధురికి నచ్చజెప్పి ఇంటికి తెచ్చుకున్నాడు.

ముందే అనుమానం వ్యక్తం చేసిన నాగరాజు

తనను భార్య హత్య చేయిస్తుందని అప్పటికే తన స్నేహితుల వద్ద నాగరాజు అనుమానం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆగస్టు 1వ తేదీ తరువాత ఇంటికి వచ్చిన లక్ష్మీ మాధురి ప్రియుడు గోపీతో నాగరాజు బతికి ఉండగా మనిద్దరం కలవడం కష్టం, అతడిని ఎవరికీ అనుమానం రాకుండా హత్య చేద్దామని చెప్పడంతో గోపీ స్నేహితుడి సలహా మేరకు 20 నిద్ర మాత్రలు సేకరించారు. ఈనెల 18వ తేదీ రాత్రి నాగరాజుకు భార్య బిర్యానీ చేసి అందులో నిద్రమాత్రలు కలిపినట్లు విశ్వసనీయ సమాచారం. బిర్యానీ తింటుండగానే నాగరాజు మగతగా ఉందని బెడ్‌రూమ్‌లోకి వెళ్లి పడుకున్నాడు. ఎంతసేపటికీ నాగరాజు ప్రాణం పోకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక ఇంటిలో లైట్లు వేసుకుని లక్ష్మి మాధురి పోర్న్ వీడియోలు చూస్తూ ప్రియుడితో పలుమార్లు మాట్లాడిందని తెలుస్తోంది.

ఆర్‌ఎంపీ డాక్టర్ సహకారం ...

ఆ రాత్రి ఎంతసేపటికీ నాగరాజు ప్రాణం పోకపోవడంతో ప్రియుడికి ఫోన్ చేసి పిలిపించుకుంది. అతడి స్నేహితుడైన ఆర్‌ఎంపీ కూడా వచ్చి నాగరాజును హత్యచేయడంలో సహకరించినట్లు సమాచారం. నాగరాజు రెండు చేతులను గోపీ పట్టుకోగా, గోపీ స్నేహితుడు రెండు కాళ్లు పట్టుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో మాధురి నాగరాజు ముఖంపై దిండుపెట్టి ఛాతీపై కూర్చోవడంతో నాగరాజు మృతి చెందినట్లు ఆర్ ఎంపి డాక్టర్ గుర్తించి వారిద్దరూ అక్కడి నుంచి పరారయ్యారు.

హత్య బయట పడిందిలా..

తెల్లవారుజామున నాలుగు గంటలకే లక్ష్మీ మాధురి నాన్న లేవడం లేదంటూ కుమారుడికి చెప్పడంతో పక్కనే నివాసం ఉంటున్న నాగరాజు తండ్రిని పిలుచుకురాగా, అతడితో పాటు మరికొంతమంది వచ్చి మృతి చెందినట్లు గుర్తించి, ఏసీ బాక్సులో మృతదేహాన్ని ఉంచారు. ఉదయం నాగరాజు స్నేహితులు వచ్చి చెవి కమిలిపోయింది, ముక్కు నుంచి రక్తం వచ్చింది అని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ కేసు పెడతామని నాగరాజు తండ్రికి చెప్పడంతో హత్య ఉదంతం బయట పడింది. మొదటి నుంచి నాగరాజు తండ్రి తన కొడుకుని ఇద్దరు చంపడం జరగదని, అందులో ఇంకా కొంతమంది ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. చివరకు ఈ హత్య కేసులో మరొక వ్యక్తి ఉన్నట్లు దుగ్గిరాల పోలీసులు గుర్తించి ఆర్‌ఎంపీ డాక్టర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

- బైబిల్ మిషన్ మహోత్సవాలకు సిద్ధం

బైబిల్ మిషన్ మహోత్సవాల్లో దేవుని వర్తమానం అందించేందుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన వేదిక

బైబిల్ మిషన్ మహోత్సవాల నిర్వహణకు ఏర్పాటు చేసిన భారీ పందిళ్లు

బైబిల్ మిషన్ ప్రాంగణంలో వంటశాల వద్ద కూరగాయల పనుల్లో నిమగ్నమైన భక్తులు

పెట్రోలు పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం

మంటలు చెలరేగి మరో ఎనిమిది మందికి గాయాలు

సుద్దపల్లి(చేబ్రోలు): కుటుంబ మనస్పర్థల కారణంగా జరిగిన వివాదంలో ఓ వివాహిత పెట్రోలు పోసుకొని నిప్పు పెట్టుకోవటంతో మంటలు చెలరేగి మరో ఎనిమిది మందికి గాయాలైన సంఘటన చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. సుద్దపల్లి గ్రామం వడ్డెరపాలెంకు చెందిన ఆలకుంట మల్లేష్ కుటుంబంలో కొంతకాలంగా వివాదం జరుగుతుంది. దీనికి సంబంధించి తెనాలి పోలీసు స్టేషన్‌లో కేసు విచారణ జరుగుతుంది. మల్లేష్‌కు దుర్గ అనే మహిళకు మధ్య వివాదం జరిగింది. శనివారం రాత్రి సమయంలో దుర్గ పెట్రోలు తీసుకొని మల్లేష్ ఇంటికి వచ్చింది. ఈ సమయంలో ఇంటిలో ఉన్న వారితో దుర్గకు మధ్య గొడవ జరిగింది. ఆవేశంలో ఉన్న దుర్గ వంటిమీద పెట్రోలు పోసుకొని నిప్పుపెట్టుకొని ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. ఈ సంఘటనల్లో దుర్గకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. దుర్గతో పాటు మల్లేష్ కుటుంబ సభ్యులు అర్చన, పద్మ, తులసి, ప్రసన్నకుమార్, అరుణ్, ప్రసాద్‌లతో పాటు మొత్తం ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వీరిని చేబ్రోలు, తెనాలి, వట్టిచెరుకూరు ప్రాంతాలకు చెందిన 108 వాహనాల ద్వారా గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దెబ్బతిన్న ఆటో ముందుభాగం, ఆటోలో మృతి చెందిన రత్తమ్మ

ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటో, బైక్ ఎదురెదురుగా ఢీ
- ఆరుగురికి తీవ్ర గాయాలు, ముగ్గురు పరిస్థితి విషమం

మృతురాలు నార్ల రత్తమ్మ (ఫైల్)

నిడుముక్కల(తాడికొండ): ఎదురెదురుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ ఘటనా స్థలంలోనే మరణించడంతో పాటు ఆరుగురు తీవ్రగాయాల పాలైన ఘటన నిడుముక్కల శివారు కోళ్లఫారాల వద్ద జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం.. తెనాలికి చెందిన పెరుగు అమర్ అనే యువకుడు మోతడక చలపతి కళాశాలలో చదువుతున్న మంగళగిరి రూరల్‌కు చెందిన తోకా మహేశ్వరి, తేజస్విని అనే ఇద్దరు యువతులను వాహనంపై ఎక్కించుకొని అధిక వేగంతో గుంటూరు వైపు వెళుతుండగా పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన మన్నవ వెంకాయమ్మ, మన్నవ విష్ణుకుమారి, నార్ల రత్తమ్మ, ఆటో డ్రైవర్ మన్నవ సుధాకర్‌లు ఆటోలో ఫంక్షన్ నిమిత్తం వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో నార్ల రత్తమ్మ(55) ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ఘటనా స్థలంలో రోడ్డుపై పడి ఉన్న క్షతగాత్రులు

లగడపాడులో విషాదఛాయలు

మృతురాలు లగడపాడు గ్రామానికి చెందిన నార్ల రత్తమ్మ తన బంధువులైన హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన సోదరుడు మన్నవ సుధాకర్, వెంకాయమ్మ, కృష్ణకుమారితో కలిసి మోతడక గ్రామంలో ఇటీవల మృతి చెందిన బంధువుల కుటుంబాన్ని పరామర్శించడానికి వెళుతున్నారు. మార్గ మధ్యంలో నిడుముక్కల శివారు కోళ్ల ఫారాల సమీపంలో ద్విచక్ర వాహనం రూపంలో మృత్యువు ఎదురై ఆమె అనంత లోకాలకు వెళ్లిపోయింది. ఆమె మృతితో లగడపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆటోలో ఉన్న సుధాకర్, వెంకాయమ్మ, కృష్ణకుమారిల పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో రెండు గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

వర్సిటీనా..టీడీపీ కార్యాలయమా

- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో టీడీపీ ఫ్లెక్సీలు
- నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో పలువురు వర్సిటీ ఉద్యోగులు
- పట్టించుకోని వర్సిటీ ఉన్నతాధికారులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలఫ్లెక్సీలు

ఏఎన్‌యూ(పెదకాకాని): రాజకీయాలకు అతీతంగా విద్యాబోధనలు చేయాల్సిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని కొందరు ఉద్యోగులు పచ్చ పిచ్చితో టీడీపీ కార్యాలయంగా మారుస్తున్నారు. విద్యాబోధనలతో విరాజిల్లే విద్యాకేంద్రాన్ని కలుషితం చేస్తున్నారు. టీడీపీ ప్రజా ప్రతినిధుల పుట్టిన రోజులు, వారు హాజరయ్యే కార్యక్రమాలు ఉండటమే తరువాయి వెంటనే పలువురు వర్సిటీ ఉద్యోగులు, సిబ్బందితో కూడిన ఫ్లెక్సీలు వర్సిటీలోని రహదారుల వెంట ఏర్పాటు చేస్తున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వద్ద టీడీపీ నాయకుల ఫ్లెక్సీల ఏర్పాటు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈనెల 23వ తేదీన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు అలంకరించారు. ఆ ఫ్లెక్సీలు కూడా వర్సిటీ ఉద్యోగుల ఫొటోలతో ఏర్పాటు చేయడం విశేషం.

మాజీ సీఎం వైఎస్సార్ విగ్రహం సైతం తొలగింపు...

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విశ్వవిద్యాలయంలో రాజకీయాలకు అతీతంగా విద్యాబోధనలు జరగాలనే నినాదంతో వర్సిటీ అధికారులు వీసీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ సృష్టికర్త, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని సైతం తొలగించారు. సాక్షాత్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విగ్రహాన్ని తొలగించడంతో శ్రద్ధ చూపిన అధికారులు, వర్సిటీలో అలంకరిస్తున్న నారా లోకేష్, ఎమ్మెల్యేల ఫ్లెక్సీల వ్యవహారంలో ఎందుకు స్పందించడంలేదని పలువురు విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. వర్సిటీ ఉద్యోగులే విశ్వవిద్యాలయ ప్రాంగణంలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదనే చర్చ జరుగుతుంది.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే ఉద్యోగులపై చర్యలు తీసుకోండి..

మాజీ ముఖ్యమంత్రి విగ్రహం ఉంటేనే విద్యబోధనలు రాజకీయాలకు అతీతంగా జరగాలనే నీతులు చెప్పే అధికారులు పదే పదే టీడీపీ నాయకులు ఫ్లెక్సీలు వర్సిటీ ఉద్యోగులు రోడ్ల పక్కన ఏర్పాటు చేస్తుంటే రాజకీయాలకు అతీతంగా విద్యాబోధనలు అనే పదం గుర్తుకు రావడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సాక్షాత్తూ టీడీపీ కార్యాలయం వద్ద కూడా నాయకుల ఫ్లెక్సీలు రహదారి పొడవునా ఏర్పాటు చేస్తుంటే వర్సిటీలో మాత్రం ఏకంగా లోపలే ఏర్పాటు చేయడం విశేషం. అలా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వారం రోజులకు పైగా అక్కడే ఉంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వర్సిటీలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీల ఏర్పాటును నిలిపివేయాలని, రాజకీయాలకు అతీతంగా విద్యాబోధనలు కొనసాగించాలని, వర్సిటీ లోపల రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని పలువురు మేధావులు, విద్యావంతులు కోరుతున్నారు.

లోకేష్ జన్మదిన వేడుకల కోసం అబ్జర్వర్‌కు సెలవులు

ఉజ్వలహోంలో జరిగిన లోకేష్ జన్మదిన వేడుకల్లో దూరవిద్య పరీక్షల పర్యవేక్షకుడు

ఏఎన్‌యూ(పెదకాకాని): నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొనటానికి వర్సిటీలో టీఎన్‌టీయూసీ నాయకుడిగా చెలామణి అవుతున్న ఓ ఉద్యోగికి రెండు రోజుల పాటు సెలవులు మంజూరు చేయడం పలు విమర్శలకు దారి తీస్తుంది. రాష్ట్రంలోనే అత్యధిక మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్న రాజమండ్రి సమీపంలోని పరీక్షా కేంద్రంలో అతనికి విధులు కేటాయించి అతనికి అత్యధిక ప్రయోజనం చేకూర్చారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉంటే నిబంధనలకు విరుద్ధంగా ఆ ఉద్యోగికి వర్సిటీ అధికారులు సెలవులు ఇవ్వడం అతను వచ్చి వర్సిటీలో లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చూసి కొందరు టీడీపీ నాయకులను సైతం విస్మయానికి గురైనట్టు తెలిసింది. పరీక్షా కేంద్రాలకు పర్యవేక్షకులుగా నియమించబడి విధులు నిర్వహించే వారు తప్పనిసరి పరిస్థితుల్లోనూ, అనారోగ్యకారణాలతోనూ సెలవులు పెట్టడం సహజంగా జరుగుతుంది. వర్సిటీ అధికారులు మాత్రం అందుకు భిన్నంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల కోసం సెలవు ఇవ్వడం విశేషం. దీనిపై దూరవిద్య పరీక్షల సమన్వయకర్త రామచంద్రన్‌ను వివరణ కోరగా ఆ వ్యక్తి ఈనెల 23, 24 తేదీల్లో సెలవు కోరడంతో మంజూరు చేయడం జరిగిందన్నారు. అతని స్థానంలో డాక్టర్ బి శ్రీరాముడిని ఆ పరీక్షా కేంద్రానికి అబ్జర్వర్‌గా నియమించడం జరిగిందని వివరించారు.

నిబంధనలకు విరుద్ధంగా లోకేష్ జన్మదిన వేడుకలు

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్) : నిబంధనలకు విరుద్ధంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తన చాంబర్‌లో గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నిర్వహించారు. లోకేష్ మున్సిపల్ శాఖ మంత్రి కాక పోయినప్పటికీ కూడా నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో లోకేష్ జన్మదిన వేడుకల కేక్ కట్ చేయడంపై సర్వత్రా విమర్శలు రేకెత్తుతున్నాయి. టీడీపీకి సంబంధించిన కార్యక్రమాలను బయట నిర్వహించాల్సిన నాయకులే.. నిబంధనలను తుంగలో తొక్కి కార్పొరేషన్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం సమంజసం కాదని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు.

మేయర్ చాంబర్‌లో కేక్ కట్ చేస్తున్న మేయర్ రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీల

టీడీపీ సేవలో తరిస్తున్న ఉద్యోగులు

కొందరు ఉద్యోగుల వ్యవహార శైలిపై విమర్శలు

టీడీపీ నిర్వహించిన కార్యక్రమంలో అన్నదానం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు

పొన్నూరు: ఎన్నికల తరువాత టీడీపీ నాయకుల సిఫార్సులతో పోస్టింగులు దక్కించుకున్న కొందరు అధికారులు వాళ్ల ఆడుగులకు మడుగులొత్తుతున్నారు. తాము కావాలనుకున్న చోటకు బదిలీ చేయించారనే కారణంతో టీడీపీ నాయకులపై వీర విధేయత ప్రదర్శిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను తామే ముందుండి నడిపిస్తున్నారు. టీడీపీ నిర్వహించే ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ అభిమానాన్ని చాటుతున్నారు. శనివారం పొన్నూరులో టీడీపీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు పాల్గొని అన్నదానం చేయడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. టీడీపీ నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ పాల్గొనడం వల్ల ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతలపూడి మురళి ఆరోపించారు. ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వపరమైన కార్యక్రమాల్లో పాల్గొంటేనే ఉద్యోగులకు ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందని అన్నారు.

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

లక్ష్మీపురం: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిది గంటలకు ర్యాలీ ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ఓటర్ల దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.26-2-7, 2వ అంతస్తు, పద్మావతి ప్లాజా, సిండికేట్ బ్యాంక్ ప్రక్కన ఎ.కె.నగర్, నెల్లూరు వెబ్‌సైట్: www.shriramfinance.in

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 8(6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు / గ్యారంటార్ల వివరాలు:
1) **మదాల కమలాకర రావు,** తండ్రి: మదాల బుజ్జయ్య, డి.నెం. 17-19-160/4E, చైతన్య స్కూల్ సమీపంలో, వసంతరాయపురం, గుంటూరు, గుంటూరు జిల్లా - 522002. (ఋణగ్రహీత)
2) **మదాల నాగమణి,** భర్త: మదాల కమలాకర రావు, డి.నెం. 17-19-160/4E, చైతన్య స్కూల్ సమీపంలో, వసంతరాయపురం, గుంటూరు, గుంటూరు జిల్లా - 522002. (హామీదారు)
3) **మదాల శ్రీనివాస్,** తండ్రి: మదాల రమణయ్య, డి.నెం. 3-1946, జీనిగల వీధి, శెట్టిగుంట రోడ్, నెల్లూరు, ఎస్?పీఎస్?ఆర్ నెల్లూరు జిల్లా - 524003. (హామీదారు)
సర్/ మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకోనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **మదాల కమలాకర రావు,** కి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన

సూచిక: ఋణ ఒప్పందం నెం. **NELL3TF2302260001**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది. దీని రిజిష్టర్ కార్యాలయం: **శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14A, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032 లో ఉంది. అలాగే మా కార్యాలయం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరా భవన్ రోడ్, నెల్లూరు** లో కలదు.

సెక్యూర్డ్ ఋణదాత - శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద తేది: 18.02.2025 న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది: 18.02.2025 నాటికి బకాయి రూ. **1,57,29,479/- (ఒక కోటి యాభై ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)**తో పాటు ఇటీవల వడ్డీ/ ఖర్చులు మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితి లోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేటి సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది: 07.04.2025**న లాంఛనంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది: **09.01.2026** న భౌతికంగా స్వాధీనం చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేది నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సర్వీస్ ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

NELL3TF2204250003, NELL3TF2302260001 -
స్థిరాస్తి వివరణ - ఆస్తి షెడ్యూల్

ఎస్.పీ.ఎస్.ఆర్. నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ - నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్-నెల్లూరు సిటీ - నెల్లూరు బిట్-I ప్రాంతం - భాగవతీపాలెం ప్రాంతం, సర్వే నెం.539 లో మొత్తం 90 అంకణాల విస్తీర్ణంలో ఉన్న స్థలంలో, దాని పడమర వైపు 41.33 అంకణాలు లేదా 276.456 చదరపు మీటర్లు లేదా 330.64 చదరపు గజాలు విస్తీర్ణం గల ఖాళీ స్థలం మరియు అందులో ఉన్న శిథిలావస్థలోని టైటిల్ హౌస్, పాత ఇంటి నెం. 24-2-2298, ప్రస్తుత ఇంటి నెం. 24-6-157, పాత అసెస్‌మెంట్ నెం. 66707, ప్రస్తుత అసెస్?మెంట్ నెంబర్లు 1031033278, 1031134095 కలిగి ఉంది. దాని సరిహద్దులు క్రిందివిధంగా ఉన్నాయి: **తూర్పు:** వడబవల్లి ఇందిరా గాంధీ గారి ఇల్లు మరియు స్థలం; **దక్షిణం:** సంయుక్త దారి (జాయింట్ ప్యాసేజ్); **పడమర:** ఎస్. ఆనంద బాబు మరియు పి. సుశీలమ్మ గారి ఇల్లు; **ఉత్తరం:** అవుల మురళి మరియు అరవ చలం గారి ఇంటి ప్రహరీ గోడ కొంత వరకు, నాగరాజు గారి ఆస్బెస్టాస్ పైకప్పు గల ఇల్లు కొంత వరకు. పై సరిహద్దులలో మొత్తం 41.33 అంకణాలు లేదా 276.456 చదరపు మీటర్లు లేదా 330.648 చదరపు గజాలు విస్తీర్ణం గల ఖాళీ స్థలం మరియు అందులో 6½ అంకణాలు లేదా 460 చదరపు అడుగులు విస్తీర్ణంలో ఉన్న శిథిలావస్థలోని టైటిల్ హౌస్, దానికి సంబంధించిన అన్ని అనుబంధ హక్కులు (ఈజిమెంటరీ హక్కులు) సహా కలదు.

ప్రదేశం : నెల్లూరు
తేది : 22.01.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విజ్ఞాన్‌లో ముగిసిన ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్

అట్టహాసంగా సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్ పోటీలు

రాకెట్రీ చాలెంజ్ పోటీల విజేతలకు బహుమతులను అందజేస్తున్న డాక్టర్ ఎస్.వెంకటరామన్, సీవీ శ్రీధర్, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ మరియు హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్-2026' శనివారం ఘనంగా ముగిసింది. సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్ పోటీలు సైతం అట్టహాసంగా ముగిశాయి. విజేతలకు బహుమతులను అందజేశారు. ముగింపు కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఏఐఎంఎస్‌సీఎస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటరామన్ మాట్లాడుతూ ఉపగ్రహ రూపకల్పన నుంచి ప్రయోగం, డేటా స్వీకరణ, ప్రాసెసింగ్, వినియోగం వరకు పూర్తిస్థాయి చక్రం (కంప్లీట్ సైకిల్) సమర్థవంతంగా పనిచేస్తేనే వ్యవసాయం, పట్టణాభివృద్ధి, విపత్తుల నిర్వహణ వంటి రంగాల్లో గణనీయమైన ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. ఏపీ క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ మాట్లాడుతూ భవిష్యత్ ప్రపంచాన్ని నిర్ణయించబోయే రంగాల్లో క్వాంటమ్ టెక్నాలజీ కీలకమన్నారు.

■ ఐబీఎం క్వాంటమ్ ఇనిటియేటివ్స్ లీడ్ డాక్టర్ ఎల్. వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏఐ అనేది మన ఆలోచనలకు, మన దృక్పథానికి (ఆటిట్యూడ్) అద్దం లాంటిదని, అందుకే ముందు మన దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ భూమిని దాటి ఇతర గ్రహ వ్యవస్థల (బియాండ్ ప్లానెటరీ సిస్టమ్స్) పరిశోధన, డీప్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్‌లో హ్యూమనాయిడ్స్ 'అవతార్స్'గా పనిచేస్తాయని చెప్పారు.

మాట్లాడుతున్న మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్

విజ్ఞాన్, ఏఐఎంఎస్‌సీఎస్‌ల మధ్య అవగాహన ఒప్పందం

ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్-2026లో భాగంగా విజ్ఞాన్ యూనివర్సిటీ - హైదరాబాద్‌లోని ఏఐఎంఎస్‌సీఎస్ (అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఏఐఎంఎస్‌సీఎస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటరామన్‌తో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం వలన ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభతరం చేయవచ్చునన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ నేడు అంతరిక్ష పరిశోధనలు లేని ఆధునిక జీవితాన్ని ఊహించలేమని, మన చేతిలోని సెల్‌ఫోన్ నుంచి టీవీ ప్రసారాల వరకు, ఆరోగ్య రంగం నుండి వ్యవసాయం వరకు ప్రతిదీ స్పేస్ టెక్నాలజీతోనే ముడిపడి ఉందన్నారు.

విజేతలకు బహుమతులు

విజ్ఞాన్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు జరిగిన 'ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్-2026' కు వివిధ ప్రాంతాలకు చెందిన ఇంజనీరింగ్ కళాశాలలు, పాఠశాలల నుంచి సుమారు 250 మందికి పైగా విద్యార్థులు, వందలాది మంది అధ్యాపకులు మరియు ఇస్రో, ఐబీఎం వంటి దిగ్గజ సంస్థల శాస్త్రవేత్తలు పాల్గొని అంతరిక్ష విజ్ఞానాన్ని పంచుకున్నారు. ఈ సమ్మేళనం ముగింపు వేడుకల్లో భాగంగా ప్రతిభ కనబరిచిన విజేతలకు మరియు ఉత్సాహంగా పాల్గొన్న జట్లకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, మెమెంటులను అందజేశారు. 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్'లో 1.5 కిలోమీటర్ల ఎత్తుకు రాకెట్లను ప్రయోగించిన అన్నమాచార్య విద్యాసంస్థల విద్యార్థుల కృషికి దక్కిన గుర్తింపు, మిగిలిన వారందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. చాన్సలర్ పావులూరి సుబ్బారావు, ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.శేషగిరిరావు, ఏపీ సైన్స్ సిటీ సీఈఓ కేశినేని వెంకటేశ్వర్లు, సీఈఓ డాక్టర్ కూరపాటి మేఘన, ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలని ఇంటర్మీడియెట్ విద్య ఆర్జేడీ జి.పద్మ పేర్కొన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్స్ నిర్వహణపై శనివారం గుంటూరులోని ఏసీ కళాశాలలో ప్రిన్సిపాల్స్, చీఫ్ సూపరింటెండెంట్లు, ఎగ్జామినర్లకు ఓరియెంటేషన్ కల్పించారు. ఆర్జేడీ పద్మ మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటి నుంచి 10 వరకు రెండు స్పెల్స్‌లో జరుగనున్న జనరల్ ప్రాక్టికల్స్‌కు జిల్లాలోని 126 కేంద్రాల పరిధిలో 27,960 మంది విద్యార్థులు హాజరు కానున్నారు, ఫిబ్రవరి 10 నుంచి 3వ స్పెల్‌లో 17 కేంద్రాల్లో పరిధిలో 2,292 మంది హాజరుకానున్నారని వివరించారు.

■ ఆర్‌ఐవో జి.సునీత మాట్లాడుతూ హాల్‌టిక్కెట్లను ఇంటర్మీడియెట్ బోర్డు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, విద్యార్థులకు అందజేయాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. అదే విధంగా విద్యార్థులు మనమిత్ర వాట్సాప్ నంబరు 95523 00009 కు హాయ్ అని మెసేజ్ పంపి, ఇంటర్ ప్రథమ సంవత్సర హాల్ టిక్కెట్ నంబరు, ఆధార్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయడం ద్వారా హాల్ టిక్కెట్ పొందవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా ప్రాక్టికల్స్ నిర్వహణ విధి, విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు కె.సుచరిత, సిరిల్‌పాల్, జానకి రామారావు, సుబ్బారావు, సీనియర్ ప్రిన్సిపాల్ బాల మోహన్, ఎం.శ్రీనివాసరావు, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ కె.మోజెస్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హేమలత

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుంటూరు జీజీహెచ్‌లో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్న పి.హేమలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలోని ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర మహిళా విభాగానికి సంబంధించి ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో గుంటూరు జిల్లాకు చెందిన ఎం.గాయత్రి కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమలత మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

నేడు విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

కొరిటెపాడు(గుంటూరు): 'కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండర్ ప్రివిలేజ్డ్-గుంటూరు', 'కోపా-విసన్నపేట' వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలలో భాగంగా చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 247 మంది పేద విద్యార్థులకు రూ.9.50 లక్షల ఉపకార వేతనాలను పంపిణీ చేయనున్నట్లు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రూ.4.33 లక్షలు తులసి సీడ్స్ వారు 'కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్' ద్వారా 114 మంది పేద విద్యార్థులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా, విసన్నపేట లోని వికాస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభముతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా తులసి గ్రూప్స్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు హాజరై వితరణ చేయనున్నట్టు ఆయన వివరించారు.

కాలమిస్ట్ వెనిగళ్ల వెంకటరత్నం మృతి



వెనిగళ్ల వెంకటరత్నం(ఫైల్)

తెనాలి: తెనాలి ప్రాంతానికి చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్టు, కాలమిస్ట్ వెనిగళ్ల వెంకటరత్నం (88) శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో మృతి చెందారు. కొద్దిరోజులుగా అస్వస్థతతో ఉన్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వెంకటరత్నం స్వస్థలం తెనాలి సమీపంలోని అమృతలూరు మండల గ్రామం గోవాడ. హైస్కూలులో చదివే రోజుల్లోనే సాహిత్యంపై అనురక్తి ఏర్పడింది. తెనాలిలో డిగ్రీ పూర్తికాగానే హైదరాబాద్ వెళ్లారు. కోరమండల్ ఫర్టిలైజర్స్‌లో ఉద్యోగంలో చేరారు. 1972లో రసరంజని పేరుతో నాటక సంస్థను ఏర్పాటుచేసి నాటకాలు ఆడారు. 1982 నుంచి ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, కాలమిస్ట్‌గా పదేళ్లపాటు పత్రికలకు అనేక వ్యాసాలు రాశారు. అందులో హరిత విప్లవకారుడు నార్మన్ బోర్లాగ్‌పై వ్యాసం ప్రముఖమైంది. రసరేఖ పేరుతో హైదరాబాద్‌లో ఆయన నిర్వహించిన మూడు రోజుల కార్యక్రమాలు బాగా గుర్తింపు పొందాయి. ఒకప్పుడు రాష్ట్రంలో ఉధృతంగా జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో 'సారా పోరు' బుక్‌లెట్‌ను ప్రచురించారు. తెనాలిపై గల మమకారంతో 'ఆంధ్రాప్యారిస్ తెనాలి' పుస్తకాన్నీ తీసుకొచ్చారు. తాను పనిచేస్తున్న కంపెనీలో మేనేజరుగా రిటైరైన వెంకటరత్నం విశ్రాంత జీవితాన్ని హైదరాబాద్‌లోనే గడిపారు.

బాల్య వివాహాల నిరోధంపై అవగాహన సదస్సు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): జాతీయ బాలికా దినోత్సవం, బాల్య వివాహ ముక్తిభారత్ రెండవ విడత ప్రచార కార్యక్రమంను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం వివిధ మతాలకు సంబంధించిన మతాధికారులకు బాల్య వివాహ నిరోధానికి సంబంధించి అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఆర్‌ఓ ఖాజావలి మాట్లాడుతూ బాలికల విద్య పట్ల అందరూ శ్రద్ధ పెట్టాలని, జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, దీనికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని, బాల్య వివాహాలు జరిగితే సంబంధిత వ్యక్తులందరిపై చర్య తీసుకుంటారని తెలిపారు. జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమ, సాధికారత అధికారి పీపీజీ ప్రసూన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ జీఏ ప్రమీల, దేవదయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి కె.వీరాంజనేయులు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.పార్థసారథి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ వెంకట కృష్ణయ్యలు మాట్లాడారు.

కేంద్ర బడ్జెట్‌లో పేదలు, దళితులకు అన్యాయం

ముగిసిన ఏఐడీఆర్‌ఎం జాతీయ సమితి సమావేశాలు

మాట్లాడుతున్న వి.ఎస్.నిర్మల్, ఎ.రామమూర్తి, సంఘ నాయకులు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): కొత్తపేట మల్లయ్య లింగం భవన్‌లో ఏఐడీఆర్‌ఎం(ఆల్ ఇండియా దళిత్ రైట్స్ మూమెంట్) - డీహెచ్‌పీఎస్ జాతీయ సమితి సమావేశాలు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన ముగింపు సమావేశానికి ఏఐడీఆర్‌ఎం జాతీయ అధ్యక్షుడు ఎ.రామ్మూర్తి అధ్యక్షత వహించారు. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.నిర్మల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ పేదలకు, దళితులకు వ్యతిరేకంగా ఉందన్నారు. 'సర్' పేరుతో పేదల ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీజేపీ - ఆర్‌ఎస్‌ఎస్ కలిసి దళితులపై దాడులకు పాల్పడుతున్నాయని, గత సంవత్సరంలో 76 వేలకుపైగా దళితులపై దాడులు జరిగాయని చెప్పారు.

పలు కీలక తీర్మానాలు..

భవిష్యత్ కార్యాచరణలో భాగంగా జాతీయ సమితి సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం-1989ను రక్షించాలి, నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా చట్టాన్ని మరింత కఠినం చేయాలి. ఎంఎన్‌ఆర్‌జీఏ బదులుగా తీసుకొచ్చిన జి-రామ్-జి చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేలా కేంద్ర చట్టం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గుల్జార్ సింగ్ గోరియా (బీకేఎంయూ జాతీయ ప్రధాన కార్యదర్శి), కరవది సుబ్బారావు (దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), జె.వి.ప్రభాకర్, బి.రాయప్ప, కోట మాల్యాద్రి (సీపీఐ జిల్లా కార్యదర్శి), మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank — భారత ప్రభుత్వ రంగ సంస్థ / A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ, ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి [illegible] "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఏమున్నదో అది" మరియు "అక్కడ ఏమున్నప్పటికీ" అనే ప్రాతిపదికన విక్రయించబడునని [illegible] బ్రాంచ్ వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేవు. స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేదీ & సమయం: 10.02.2026, మ. 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేదీ: 10.02.2026, మ. 12.00 గం.ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలానాలో తెలిపిన ఖాతాకు RTGS/NEFT ద్వారా తేది: 10.02.2026, మ. 12.00 గం.ల లోపు పంపవలెను.

క్ర.సం	ఋణగ్రహీతలు/హామీదారులు & బ్రాంచ్ వివరములు	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు [illegible] బకాయి రూ. 41,92,24,013.38 + వడ్డీ + ఇతర ఖర్చులు.	[illegible]	రూ. 3,34,54,000	రూ. 33,45,400
2	M/s. [illegible] తేది 20.01.2026 నాటికి బకాయి రూ. 37,35,77,753.35 + వడ్డీ + ఇతర ఖర్చులు.	[illegible]	రూ. 4,57,31,000	రూ. 45,73,100

ఆస్తి తనిఖీ తేది & సమయం: 30.01.2026 (క్ర.సం.1 ఆస్తి) & 04.02.2026 (క్ర.సం.2 ఆస్తి) ఉ. 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు.
అమ్మకానికి సంబంధించిన వివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో [illegible] లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి [illegible] సంప్రదించవలెను. ఫోన్: 8331011695
[illegible]
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com
తేది: 21.01.2026, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

COMPUTER EDUCATION
■ Artificial Inteligence workshop for first Sem BA / B.Com / BBA / B.Sc by Dr Kishore.P 26Jan 12.30 to 3.30pm, PLNM Degree College. Contact: 9177408565

REAL ESTATE
■ గుంటూరు బుడంపాడులో 1074Sft 2BHK న్యూ ఫ్లాట్ 42ల & 1000Sft న్యూ ఫ్లాట్ 22ల & కంతేరు CRDA గ 23వేలు స్పాట్ రిజిస్ట్రేషన్. 9866960009
■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెన్నెన్నో ప్లాట్స్ అ/కొ॥ సంప్ర: జన చైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

LAND FOR SALE
■ కాజా నుండి చిలువూరు వెళ్లే రోడ్‌లో, తారురోడ్ ఫేసింగ్ 2 ఎకరాలు మరియు రెండవ పొలం 4ఎకరాలు అమ్మకమునకు కలదు. బ్రోకర్లు కూడా సంప్రదించవచ్చు. సం॥ 9390490662
■ కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, BPCL పెట్రోల్ బంక్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు అమ్మకానికి భూమి. ఫోన్ నంబర్ : 9553322091, 9553322081.

OLD BUILDINGS
■ పాతబిల్డింగులు పెంకుటిల్లు రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరల్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE
■ గుంటూరు అమరావతి మెయిన్‌రోడ్ ID హాస్పిటల్ ఎదురుగా 2248 Sq.yds ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర॥ 9989236317
■ Hyd హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, కుంట్లూర్ మెట్టు బాటసింగారం శ్రీమిత్ర జనచైతన్య వెంచర్స్ ప్లాట్ కొన. 9553973999, 6303049720

TOLET
■ అంకమ్మనగర్ మెయిన్‌రోడ్ SP బంగ్లా ఎదురు వెంకటలక్ష్మీ నిలయం 3వ ఫ్లోర్ మొత్తం డబుల్ బెడ్‌రూమ్ 24గం॥ మంచి నీటితో అన్ని వసతులతో ఫ్యామిలీకు బ్యాచిలర్స్‌కు అద్దెకు. 9959125860

SERVICES

GOLD FINANCE
■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

SHARES
■ Learn Most Successful Trading and Investment Strategies and Psychology from Certified Experts. For your daily profits. Ph: 9030591409

WANTED
■ AGM / RM / BM కావలెను. P.G, వివిధ రంగాలలో 10సం॥ అనుభవం, 45సం॥లోపు వారు గుంటూరులో పనిచేయుటకు రెజ్యూములను kamathamjob@gmail.comకు పంపగలరు.
■ సిటీ జంబో జిరాక్స్ 8/1 అరండల్‌పేట గుంటూరు నందు జిరాక్స్ తీయుటకు యువకులు మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ గుంటూరు లోకల్ వారు మాత్రమే సంప్ర॥ 9441065559
■ గుంటూరులోని ప్రముఖ Startup Company లో పనిచేయుటకు డిగ్రీ అర్హత గల నైపుణ్యం కలిగిన అభ్యర్థులు(M) కావలెను. ✆ 9010303088
■ ప్లాటినో సినిమాస్ మల్టీప్లెక్స్ సంస్థ నందు పనిచేయుటకు బి.కాం., ట్యాలీలో 2సంవత్సరాలు అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆ 7036024924
■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు : 22 సంవత్సరాలు నుండి 45సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 89784 80435
■ గుంటూరు కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్య భర్తలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వసతి సౌకర్యం కలదు. 9866132826, 9441121025
■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాసు ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 22సంవత్సరాలు నుండి 40సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 9248733320
■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22సంవత్సరములపైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 8978480429
■ ప్రముఖ హైకోర్టు న్యాయవాది దగ్గర పని చేయుటకు టైపు వచ్చిన జూనియర్ లాయర్ కావలెను. రూము సౌకర్యము కలదు. 8106719134, 9346928964
■ గుంటూరులోని హోల్‌సేల్ మెడికల్ షాపులో పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ మరియు సేల్స్ గర్ల్స్ కావలెను. టైమ్: 10-7. జీతం: 20-25వేలు. 9000812161
■ శ్రీకాంతి హోమ్‌కేర్ నందు పనిచేయుటకు ఆయాలు, నర్సులు, కేర్‌టేకర్స్ (M/F) కావలెను. జీతం: 18,000/- సంప్రదించండి. 7995123705 / 9618485329
■ Wanted Staff. Wanted Lady AO / Incharge, Primary Lady Teachers English, Science, Maths. Apple Techno School, Krishnababu Nagar, Gunjjanagundla, Guntur. 63010 36083
■ తాడేపల్లి, కుంచనపల్లి, పాతూరు పరిసర ప్రాంతలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 hrs. డ్యూటీ, జీతం:12000, భోజనం ఫ్రీ.Q. 10th, 50సం॥ లోపు ✆ 88014 97437
■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లు సేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో + వ + జీ 16-18 వేలు. ✆ 90631 72246, 96525 31847
■ మేడికొండూరులోని మా CRDA అప్రూవ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు రిటైర్డ్ ఉద్యోగస్తులు, గృహిణులు, LIC ఏజెంట్స్ & ఫ్రెషర్స్ కావలెను. మంచి కమిషన్ ఇవ్వబడును. 8885558620
■ కేర్ టేకర్స్, నర్సులు విజయవాడ లోని పేషంట్ ఇంటి వద్దనే ఉండి చూసు కొనుటకు కావలెను. ఆంధ్ర హోమ్ కేర్, మంచి జీతం.✆ 9701857559 / 7815835561.
■ గుంటూరులో ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. 10thపాస్, జీతం: 15వేలు వరకు + బోనస్. సంప్ర॥ 9440870099
■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం: 20,000 - 31,000/- భో + వసతి + ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671
■ తుమ్మల పాలెం ప్రముఖ కంపెనీలోకి మేల్ సెక్యూరిటీ గార్డ్స్&ASO కావలెను .మంచి జీతం PF/ESI Q:10th,ఇంటర్ 26రో 8గం॥వ.48లోపు 6300521289
■ గుంటూరులో బస్‌స్టాండ్ ఎదురు మా సంస్థ నందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత: 10th-డిగ్రీ, వర్క్ టైం: 9am-5.30pm, శాలరీ : 8500-9000/- సంప్ర॥ 9989398775
■ తెనాలి, మంగళగిరి ఏరియాలో పురుగు మందు కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ:డిగ్రీ, జీ: 15000+3000. సంప్ర: 91214 69383
■ అతిథి గృహఫుడ్స్ గుంటూరు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన DTP ఆపరేటర్ (లేడీస్) వెంటనే కావలెను. వయసు:35 సం॥లోపు, టైమ్ 10 to 8, జీతం: 15000/- సంప్ర: 93969 71898
■ ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ. వ:18-28 సం॥లోపు ✆ 9133444985 / 89
■ ఎలక్ట్రికల్ ఆటోలు & ట్రాక్టర్లు కు గుంటూరు జిల్లాలో బ్రాంచిల కొరకు 1.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ Q: ఏదైనా డిగ్రీ (ఫ్రెషర్ / అనుభవము ఉన్నవారు) కావలెను. సంప్రదించండి. సెల్ : 8008931308, 9133865966, hr.shreelakshmiinfraequipment@gmail.com
■ సేల్స్ రిప్రజెంటేటివ్స్ మరియు సేల్స్ ఇంజినీర్స్ ప్రముఖ ఇంజినీరింగ్ కంపెనీ (ప్రముఖ ఎయిర్ కంప్రెషర్స్) వారికి ఉమ్మడి నెల్లూరు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లాలలో పని చేయుటకు కావలెను. వసతి సౌకర్యం కలదు. అనుభవం గలవారు మరియు ఫ్రెషర్స్. ✆ 98481 13083, 77805 26322. coastguru@gmail.com
■ Wanted Office Assistant Female age below 30 yrs. Young and Dynamic. Fluency in English / Hindi and Computer Knowledge. Contact: ✆ 81252 91333
■ ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పని చేయుటకు పదవ తరగతి విద్యార్హతతో వివాహిత స్త్రీలకు ఆఫీసు అసిస్టెంట్ జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939
■ త్రివేణీహోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ: 18k - 20k, Ph: 9640400073, 9160900024

సాక్షి క్లాసిఫైడ్స్ — గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే | ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
గుంటూరు 7075167663 7075167541

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో ప్రచురితమయ్యే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యక్షంగా వ్యవహరించాలని మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారులు తెలిపే [illegible] ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ ఖాతాల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

పశువులకు వైద్య పరీక్షలు

ఫిరంగిపురం: మండలంలోని పొనుగుపాడు గ్రామంలో నుదురుపాడు పశు వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. 35 పశువులను చూసి పరీక్షలు, ఎద ఇంజెక్షన్లు చేశారు. పలు జీవాలకు నట్టల నివారణ మందు అందజేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాడి రైతు తమ పశువులకు బీమా చేయించుకోవాలని పశు వైద్యాధికారి పీర్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఆర్.వినీల, పాడిరైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణం బ్రహ్మానందపురంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భీమారావు యశ్వంత్ అంబేడ్కర్ (బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రెండో మనవడు) ముఖ్య అతిథిగా మాట్లాడుతూ అంబేడ్కర్ సిద్ధాంతాల సాధనకు కృషి చేయాలని అన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్, సతీష్ చందర్, డాక్టర్ చిలుకోటి బేతాళ సుదర్శనం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం రామారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పివీరాజు, వంజవాకా ముత్తయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, గుంటూరు నగర అధ్యక్షుడు దారా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసులు అందజేత

తాడేపల్లి రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12వ తేదీన జరుగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ తాడేపల్లిలోని పలు కంపెనీలలో సీఐటీయూ ట్రేడ్ యూనియన్ నాయకత్వాన సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నేత దుర్గారావు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వలన కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. సీఐటీయూ నాయకులు బి.వెంకటేశ్వర్లు, నరసింహారావు, ఏఐటీయూసీ నాయకులు టి. వెంకటయ్య, వైఎస్సార్‌టీయూ నేతలు శ్రీనివాసరావు, ఐఎఫ్‌టీ నాయకుడు కె. చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత గర్జన పోస్టర్ ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్: చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఫిబ్రవరి 22వ తేదీన జరిగే చలో మంగళగిరి చేనేత గర్జన పోస్టర్‌ను, కరపత్రాలను శనివారం మంగళగిరి పట్టణం శ్రీ భద్రావతి సమేత భావన ఋషి దేవాలయంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 22వ తేదీన ఉదయం మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ గాలిగోపురం వద్ద నుంచి నూతన సర్కిల్ వరకు మహాప్రదర్శన, అనంతరం నేతన్న సర్కిల్ వద్ద సభ జరుగుతుందని తెలిపారు. కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, పిల్లలమర్రి బాలకృష్ణ, బంగారు ఆనంద ప్రసాద్, కట్టా భద్రాచలం, బాలాజీ, దామర్ల శ్రీకృష్ణ, కసుల రవికుమార్, నందం బ్రహ్మేశ్వరరావు, వెంకటేశ్వర్లు, డోకిపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల దీక్ష

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్ష శనివారంతో 417వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ నాయకులు దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. రమాదేవి, ఇమామ్‌బీ, సారమ్మ, శివకుమారి, రమణ కుర్మాయ్యి.. యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, ఇశ్రాయేలు, శివ, సాంబయ్య, సుభాని, మల్లేశ్వర్, గురవయ్య, సింగ్, నాగేశ్వరరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు హక్కులపై అవగాహన ముఖ్యం

దుగ్గిరాల జెడ్పీ హైస్కూల్‌లో మాట్లాడుతున్న డాక్టర్ ఇందిర

శ్రీరామ్ పాఠశాలలో మాట్లాడుతున్న డాక్టర్ మానస మంజరి

దుగ్గిరాల/తాడేపల్లి రూరల్: విద్యార్థి దశలోనే బాలికలు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని... ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని దుగ్గిరాల డాక్టరు సి.హెచ్. ఇందిర అన్నారు. శనివారం దుగ్గిరాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందిర మాట్లాడుతూ లింగ వివక్ష, బాల్య వివాహాలను నిర్మూలించడం ద్వారా సమాజంలో బాలికల అభివృద్ధి, తద్వారా సమాజ ప్రగతి సాధ్యం అవుతుందని తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం శోభాదేవి మాట్లాడుతూ బాలికల సాధికారతకు పలు ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సుబ్బారావు, వి.బుజ్జి, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

■ బాలికలు చిన్న వయస్సు నుంచి క్రమశిక్షణగా

తాడేపల్లిలోని జెడ్పీ హైస్కూల్‌లో మాట్లాడుతున్న సిస్టర్ మెర్సీ జార్జి

ఉంటూ విద్యాబుద్ధులు నేర్చుకుని సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తాడేపల్లి ప్రభుత్వ పట్టణ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ మానస మంజరి అన్నారు. శనివారం తాడేపల్లిలోని ప్రకాశ్‌నగర్ శ్రీరామ్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో నవజీవన్ బాలభవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళగిరి సీడీపీఓ కె.సరిత, నీతోడు మానసిక వికాస కేంద్రం సైకాలజిస్ట్ జి. అనూష, జోనల్ కో ఆర్డినేటర్ బి.రమేష్, మహిళా స్త్రీ సంరక్షణ కార్యదర్శి జి. వెంకటరమణ, సంక్షేమ కార్యదర్శి టి.జయలక్ష్మి పాల్గొన్నారు.

■ తాడేపల్లి పట్టణం శ్రీ కళ్ళం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ మెర్సీ జార్జి మాట్లాడుతూ బాలికలకు హక్కులపై అవగాహన ముఖ్యమన్నారు. తాడేపల్లి ఎస్ఐ అపర్ణ, సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి శీలం నాగార్జున, కాన్వెంట్ సిబ్బంది అత్తోట పోతురాజు, ఎన్.నాగమణి, పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సీఆర్డీఏ గ్రీవెన్స్‌కు 48 ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ కన్నబాబు

తాడికొండ: శనివారం తుళ్ళూరు మండలం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మొత్తం 48 ఫిర్యాదులు అందినట్లు కమిషనర్ కె. కన్నబాబు తెలిపారు. రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం- గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. అర్జీలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అమరావతిలో భూ వ్యవహారాలకు సంబంధించి 34, ప్లానింగ్ విభాగం 12, డెవలప్మెంట్ ప్రమోషన్ 1, సామాజిక సంక్షేమానికి సంబంధించి 1 ఫిర్యాదు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ (క్యాపిటల్ సిటీ) వసంత రాయుడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్ కుమార్, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ వి. డేవిడ్ రాజు, డెవలప్మెంట్ ప్రమోషన్ జోనల్ జాయింట్ డైరెక్టర్ సీహెచ్ మధుసూదనరావు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ (జీఆర్‌ఎం) నోడల్ అధికారి పి. జయశ్రీ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం. శేషిరెడ్డి, కేఎస్ భాగ్యరేఖ, పి.పద్మావతి, ఏజీ చిన్నికృష్ణ, జి. రవీందర్, బి.సాయి శ్రీనివాస నాయక్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే (ఎల్‌పి) ఎస్. రవీంద్ర ప్రసాద్, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అమెరికాలో నివసిస్తున్న మహిళా రైతు కొసరాజు జోయ అభ్యర్థన మేరకు రిటర్నబుల్ ప్లాటు కేటాయించి వెంటనే రిజిస్ట్రేషన్ చేసినట్లు సీఆర్డీఏ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

భార్య అదృశ్యంపై పోలీసులకు భర్త ఫిర్యాదు

శ్రీలక్ష్మి, సందీప్‌రెడ్డి పెళ్లి నాటి ఫొటో

తాడేపల్లి రూరల్: వివాహం అనంతరం మహిళ అదృశ్యంపై ఆమె భర్త శనివారం తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సేకరించిన వివరాల ప్రకారం... తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండకు చెందిన సందీప్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో చేయి కోల్పోయారు. ఆయన పెనుమాకకు చెందిన మర్రిరెడ్డి చిన్నపరెడ్డి, భాగలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీలక్ష్మికి రూ. 5 లక్షలు ఇచ్చి పెళ్లి చేసుకున్నారు. కొండూరు శ్యామల అనే హిజ్రా ఈ సంబంధం కుదర్చడంలో ముఖ్యపాత్ర పోషించింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లకు శ్రీలక్ష్మి పెనుమాక వచ్చింది. తిరిగి రాకపోవడంతో భర్త కూడా ఇక్కడకు వచ్చారు. కానీ భార్యతోపాటు ఆమె తల్లిదండ్రులు, హిజ్రా కనిపించకుండా వెళ్లిపోయారు. గతంలోనే శ్రీలక్ష్మికి వివాహమై, ఒక పాప కూడా ఉందని తమకు తెలిసిందని ఆయన చెప్పారు. నల్గొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, తాడేపల్లి పీఎస్‌లో కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు సందీప్‌రెడ్డి తెలిపారు. శ్యామల కొంతమంది ఆడపిల్లలను చేరదీసి పెళ్లి పేరుతో ఇలా మోసం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న ఎస్ఎస్ చెంగయ్య

తాడేపల్లి రూరల్: కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెను కార్మికులందరూ జయప్రదం చేయాలని సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో పట్టణ కన్వీనింగ్ కమిటీ సమావేశాన్ని ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుచ్చిబాబు అధ్యక్షతన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, జె.వి. రాఘవులు, వీవీ జవహర్ లాల్, టి. శ్రీరాములు, పిల్లలమర్రి బాలకృష్ణ, ఎం.వి. సుబ్బారావు, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం

అవార్డుగ్రహీతలతో అతిథులు

తెనాలి: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ దగ్గర్లోని ఈ-కన్వెన్షన్ హాలులో రోటరీ ఎక్స్‌లెన్స్ అవార్డులను ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా ప్రవాసభారతీయుడు, అంతర్జాతీయ చిత్రకారుడు ఎస్వీ రామారావు హాజరయ్యారు. గౌరవ అతిథిగా ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్. వడ్లమూడి, రోటరీ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గొన్నారు. వివిధ రంగాల్లోని ప్రముఖులు డీఎల్ కాంతారావు, కొల్లూరు రమేష్, గేరా రాజశేఖర్, కేవీఎస్‌కే కిషోర్, ఆలపాటి కిరణ్, పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షుడు దరిశి శివకోటేశ్వర రావును ఎక్స్‌లెన్స్ అవార్డులతో సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర రావు, కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, జాస్తి నరేంద్ర, ఆలపాటి వెంకట్రామయ్య తదితరులు పర్యవేక్షించారు.

ఘనంగా ఎయిమ్స్ వ్యవస్థాపక దినోత్సవం

తాడేపల్లి రూరల్ : మంగళగిరిలో ఉన్న ఎయిమ్స్ 8వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చెందుతున్న ఎయిమ్స్‌కు మరో 10 ఎకరాలను ప్రభుత్వం త్వరగా కేటాయించేలా కృషి చేస్తానని అన్నారు. దీంతో ట్రామా కేర్ కూడా త్వరలో అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఎయిమ్స్‌కు ఏడాదికి రూ. 500 కోట్లు కేటాయిస్తుండగా, రాష్ట్రంలోని బోధనాసుపత్రులకు సగటున రూ. 150 కోట్ల చొప్పున అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ నళిని పార్థసారథి, కంబైన్డ్ కంబాట మెడికల్ సర్వీసెస్ అండ్ సీపీఎంఎఫ్‌ఎస్ డాక్టర్ ఆర్.ఎస్. రాథోర్, మంగళగిరి ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.ఎస్. సింగ్, ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీ ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, మంగళగిరి ఎయిమ్స్ అధ్యక్షులు మేజర్ జనరల్ తపన్‌కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథం ప్రారంభం

దుగ్గిరాల: పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛ రథం ప్రారంభించామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టరు ఆరుద్ర భూలక్ష్మి అన్నారు. శనివారం దుగ్గిరాల మండల కేంద్రంలో రథాన్ని మండల ఎంపీపీ జబీన్‌తో కలిసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చేపట్టిన ర్యాలీ పోలీసుస్టేషన్ కూడలి వరకు సాగింది. కూడలిలో మానవ హారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానావత్ ఖుషీబాయి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

తాడేపల్లి రూరల్: మంగళగిరి రూరల్ పెదవడ్లపూడిలోని పాతూరి నాగభూషణం కుటుంబ సభ్యులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. నాగభూషణం సతీమణి, మాజీ సర్పంచ్ సుధారాణి, సాయికృష్ణ, వీరజ దంపతులు, శ్రీరామ్, సిద్ధార్థ, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మంగళగిరి లక్ష్యం

డైజెస్టర్లను ప్రారంభిస్తున్న కమిషనర్ అలీమ్‌బాషా

తాడేపల్లి రూరల్ : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర సాధనే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నట్లు కమిషనర్ అలీమ్ బాషా అన్నారు. శనివారం ఎంటీఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళగిరిలో జీరో గ్యాస్ శానిటేషన్, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిగత టాయిలెట్ల నిర్వహణపై కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. రోజుకు 100 కిలోలకుపైగా చెత్త ఉత్పత్తి అయ్యే చోట్ల తడిచెత్తతో ఎరువు తయారీ యంత్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, రూరల్ పరిధిలోని అక్షయ పాత్ర వద్ద కంపోస్ట్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాటితోపాటు వ్యవసాయ శాఖ మార్కెట్, రైతు బజార్ ప్రాంతాల్లో డైజెస్టర్లను, ఆన్‌సైట్ కంపోస్ట్ యూనిట్లను ప్రారంభించామని పేర్కొన్నారు. ఇస్లాంపేట సచివాలయంలో రీయూస్, రెడ్యూస్, రీసైకిల్ సెంటర్లను ఆవిష్కరించామని తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈఓ సునీల్‌కుమార్, అడిషనల్ కమిషనర్ శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, సెక్రటరీ శ్రీనివాసరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, ఏపీఐఐసీ కార్పొరేషన్ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకిదేవి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీలకు శిక్షణ

ఫిరంగిపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డీఆర్‌డీఏ, వెలుగు ఆధ్వర్యంలో సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంఘాలను బలపరుచుకునే విధానం, సంఘం పుస్తకాలు రాయడం వల్ల సభ్యుల నగదు జమ, ఖర్చులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఏపీఎం వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ ఆరోగ్యం, పౌష్టికాహారంపై దృష్టి పెట్టాలన్నారు.

తోపుడు బండ్లు అందజేత

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను తొలగించేందుకు వీలుగా తోపుడుబండ్లు, డస్ట్‌బిన్‌లు అందజేశారు. వీధుల్లో చెత్తను సేకరించి డంపింగ్ షెడ్డుకు తరలించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రతిఒక్కరూ తమ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీడీవో విష్ణువర్ధన్, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బుల్లెమ్మకు ఘన నివాళులు

బుల్లెమ్మకు నివాళులర్పిస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు

తాడేపల్లి రూరల్: మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో మృతిచెందిన రుద్రు బుల్లెమ్మకు వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి శనివారం నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రుద్రు వీరయ్య మాతృమూర్తి రుద్రు బుల్లెమ్మ (75) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దొంతిరెడ్డి వేమారెడ్డి వైఎస్సార్‌సీపీ రూరల్ అధ్యక్షులు నాలి వెంకటకృష్ణతో కలసి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ రుద్రు వీరయ్య కుటుంబం వైఎస్సార్‌సీపీకి ఎంతో అండగా ఉందని, బుల్లెమ్మ పార్టీ కోసం తన కుమారుడితో కలసి ఎంతో సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదాం, నవులూరు గ్రామ అధ్యక్షులు తాడిబోయిన గంగయ్య, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొడ్డక శివపార్వతి, రుద్ర నాగరాజు, తెల్లమేకల సాంబశివరావు, మర్రిరాజు, దొడ్డక కృష్ణ, తాడిబోయిన బాపయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఫెడరేషన్ నాయకులు

తాడేపల్లి రూరల్ : ఒంగోలు నగరం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర కార్యదర్శి విజయమ్మను పనిలో ఆపడాన్ని నిరసిస్తూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ విజయమ్మపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని, వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొనాలని, ఇందుకు సంబంధించి కార్పొరేషన్ అధికారులకు నోటీసులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి. వెంకటేశ్వరరావు, ఎం. బాలాజీ, ఫెడరేషన్ నాయకులు వై. శివనాగేశ్వరావు, వి. వెంగమ్మ, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏడు శనివారాల గానామృతం

పూజల్లో పాల్గొన్న ట్రస్ట్ సభ్యులు

తెనాలిటౌన్: పట్టణానికి చెందిన శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర గానామృత కార్యక్రమం వరుసగా అయిదో శనివారం వైభవంగా కొనసాగింది. స్థానిక బాలాజీరావుపేటలోనీ ప్రియా థియేటర్ ఎదుట కోట బద్రీనాథ్ గుప్తా స్థలంలో ఏడుకొండలస్వామికి ఏడు శనివారాలు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం కొనసాగుతోంది. ఈ శనివారం అయిదో పర్యాయం ఉత్సవం జరిపారు. తొలుత స్వామివారికి విశేష పూజాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ నేతృత్వంలో బృంద సభ్యులు, మహిళా భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి గీతాలాపన చేశారు. ట్రస్టు సలహా కమిటీ అధ్యక్షులు దివ్వెల వెంకట శ్రీనివాసరావుకు ట్రస్ట్ సభ్యులు జ్ఞాపికను అందజేశారు. ట్రస్టు నిర్వాహకులు ఆర్వీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో సుందర మనోహరంగా నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం నిర్మించనున్నట్లు తెలిపారు. దాతలు తమకు తోచిన విరాళం అందజేసి సహకరించాలని కోరారు. ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, మడుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు, గుడివాడ బాలకృష్ణ, కోట బద్రీనాథ్ గుప్తా, రొంపిచర్ల సురేష్, మాజేటి వెంకటేష్, గోలి సోమశేఖర్, వెచ్చా కిషోర్, కాటేపల్లి రాజశేఖర్, బచ్చు లీలా ప్రసాదరావు, కోట రవిశంకర్, గార్లపాటి అశోక్, సంకీర్తన బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధి సీతానగరంలో శ్రీ భవాని జల శంకర ఆలయ అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చొరవతో సుమారు రూ. 5.80 లక్షలతో ఈ పనులు చేపట్టనున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గుత్తికొండ శివన్నారాయణ, గోపాలకృష్ణ, ప్రభాకర్, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, రాంబాబు, ప్రభాకర్, శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీభావనారుషి కల్యాణం

స్వామివార్ల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

తెనాలి: పట్టణ షరాఫ్ బజారులోని శ్రీభద్రావతీ సమేత శ్రీ భావనా ఋషి స్వామి కల్యాణ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. దేవస్థానం వద్ద ఉదయం ఆరు గంటలకు పట్టు వస్త్రాలు సమర్పించి, ఎదుర్కోల ఉత్సవం నిర్వహించుకుని తెనాలి నడిబొడ్డున గల గాడిబావి సెంటర్లో స్వామివారి మణిమయ కల్యాణ మండపానికి పద్మశాలీయ సంఘీయులు వేలాదిగా చేరుకున్నారు. వేదమంత్రాలు, వ్యాఖ్యాతల ప్రసంగాలు, మంచి ముత్యాల తలంబ్రాలు స్వామి అమ్మవార్లకు సమర్పించి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిపారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్వామివార్ల కల్యాణ వేడుకకు హాజరై, స్వామివార్లను దర్శించుకున్నారు.

ఆట్టహాసంగా స్వామివార్ల ఊరేగింపు...

కల్యాణ మహోత్సవానికి ముందుగా శుక్రవారం రాత్రి శ్రీభద్రావతి సమేత శ్రీభావన ఋషి స్వామి వార్లను పురవీధుల్లో ఊరేగించారు. బంగేశ్వర వాహనంపై శ్రీ భావన ఋషి స్వామి, గజవాహనంపై శ్రీభద్రావతి అమ్మవారు దేవస్థానం నుంచి ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళ వాయిద్యాలతో మ్యూజికల్ ఆర్కెస్ట్రా, కర్ణాటక నుంచి శివపార్వతుల నత్యప్రదర్శన, కేరళ వాయిద్యాలు కనకతప్పెట్లు, కాళికా వేషధారణలు సహా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో రాత్రంతా పట్టణ వీధుల్లో ఊరేగింపు సాగింది. పలు ప్రాంతాల్లో స్థానికులు స్వామి అమ్మవార్లకు నివేదనలు చెల్లించారు. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి, అమ్మవార్లను గాడిబావి సెంటర్లోని శ్రీభద్రావతి సమేత శ్రీభావనారుషి స్వామి మణిమయ కల్యాణ మండపానికి చేర్చారు. ఆయా కార్యక్రమాల్లో సంఘ పెద్ద శ్రేష్ఠులు జొన్నాదుల కృష్ణ సత్యనారాయణ, జొన్నాదుల కోటేశ్వరరావు పద్మశాలీయ బహుత్తమ సంఘ గౌరవాధ్యక్షులు జొన్నాదుల మహేష్, అధ్యక్షులు తిరువీధుల సాంబశివరావు, ఆలయ చైర్మన్ చిన్నం హరి గోపాల్ పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

మాతృభూమి


● సల్మాన్ ఖాన్

గాల్వాన్ లోయలో 2020లో భారత్–చైనా సైనికుల మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధం నేపథ్యంలో రూపొందుతున్న హిందీ చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గాల్వాన్'. ఈ చిత్రంలో హీరో సల్మాన్ ఖాన్ ఆర్మీ ఆఫీసర్ పాత్ర పోషిస్తున్నారు. చిత్రాంగదా సింగ్ ఆయన భార్య పాత్రలో నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. దేశభక్తి నేపథ్యంలో సాగే ఈ చిత్రం నుంచి శనివారం 'మాతృభూమి' అనే పాటను రిలీజ్ చేశారు. దేశభక్తితో కూడిన ఎమోషనల్ లిరిక్స్‌తో ఈ పాట సాగుతుంది. 'మాతృభూమి కోసం మరణం, మాతృభూమి కోసం జననం' అనే అర్థం వచ్చేలా ఈ 'మాతృభూమి' పాటను రాశారు సమీర్ అంజాన్. సంగీత దర్శకుడు హిమేష్ రేష్మియా స్వరపరచిన ఈ పాటను అర్జిత్ సింగ్–శ్రేయా ఘోషల్–మాస్టర్ మణి ధరమ్ కోట్ ఆలపించారు. అపూర్వ లఖియా దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నిర్మిస్తున్న 'బ్యాటిల్ ఆఫ్ గాల్వాన్' చిత్రం ఏప్రిల్ 17న విడుదల కానుంది.

షూటింగ్ షురూ

● అల్లు అర్జున్

చిన్న బ్రేక్ తర్వాత షూటింగ్ షురూ చేశారు అల్లు అర్జున్. ఆయన హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ భారీ బడ్జెట్ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో దీపికా పదుకోన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్, అనూ ఇమ్మాన్యుయేల్ నటించనున్నారనే ప్రచారం ఎప్పట్నుంచో జరుగుతున్న సంగతి తెలిసిందే. కాగా, కొంత గ్యాప్ తర్వాత ఈ సినిమా కొత్త షెడ్యూల్ ముంబైలో ప్రారంభమైందని, అల్లు అర్జున్ ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారని బాలీవుడ్ సమాచారం. ఇటీవల 'పుష్ప 2: ది రూల్' సినిమా జపాన్‌లో విడుదల కాగా, ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అల్లు అర్జున్ జపాన్ వెళ్లారు. తిరిగి ఆయన ఇండియాకు వచ్చి అట్లీ డైరెక్షన్‌లోని సినిమా షూటింగ్‌తో బిజీ అయ్యారని టాక్. అలాగే ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్స్ కాజోల్, జిమ్ సర్బ్ నటిస్తున్నారనే టాక్ కొత్తగా తెరపైకి వచ్చింది. అయితే ఈ అంశాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రం 2027లో విడుదల కానుందని తెలిసింది. ఇక అల్లు అర్జున్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాదే ప్రారంభం అవుతుంది.

నేనో విధ్వంసం


● షారుక్ ఖాన్

'పఠాన్' (2023) వంటి బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత హీరో షారుక్ ఖాన్, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కింగ్'. ఈ చిత్రంలో దీపికా పదుకోన్, షారుక్ కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 24న రిలీజ్ చేయనున్నట్లుగా 'డేట్ అనౌన్స్‌మెంట్' వీడియోతో ప్రకటించారు. 'భయం లేదు... నేనో విధ్వంసం' అంటూ షారుక్ ఖాన్ డైలాగ్ చెప్పడం, యాక్షన్ విజువల్స్ ఈ వీడియోలో కనిపిస్తాయి. ఈ చిత్రంలో షారుక్ పాత్రలో నెగటివ్ షేడ్స్ ఉంటాయని తెలిసింది.

సమ్మర్‌లో స్వయంభు

● నిఖిల్

నిఖిల్ హీరోగా రూపొందిన పాన్ ఇండియన్ మూవీ 'స్వయంభు'. ఈ హిస్టారికల్ యాక్షన్ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. సంయుక్త, నభా నటేష్ హీరోయిన్లుగా నటించారు. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ నిర్మించారు. ఈ చిత్రాన్ని ఈ సమ్మర్‌కి ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు శనివారం నిర్మాతలు పేర్కొన్నారు. ''ఈ చిత్రంలో చేసిన పాత్ర కోసం నిఖిల్ ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నారు. ఫిజికల్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. విజువల్ వండర్‌లా ఈ సినిమా ఉంటుంది. వీఎఫ్ఎక్స్ అద్భుతంగా ఉంటాయి. సెంథిల్ కెమెరా పనితనం, రవి బస్రూర్ సంగీతం హైలైట్‌గా నిలుస్తాయి'' అన్నారు నిర్మాతలు.

కామెడీ... థ్రిల్

● సాహితి, యోగేష్

యోగేష్ కల్లె హీరోగా, సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'త్రిముఖ'. రాజేష్ నాయుడు దర్శకత్వంలో శ్రీదేవి మద్దాలి, రమేష్ మద్దాలి నిర్మించారు. ఈ నెల 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. శనివారం జరిగిన ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ ప్రెస్‌మీట్‌లో యోగేష్ కల్లె మాట్లాడుతూ– ''హీరోగా 'త్రిముఖ' నా తొలి చిత్రం. ఈ సినిమా ప్రయాణంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. సన్నీ లియోన్, 'సీఐడీ' ఫేమ్ ఆదిత్య శ్రీవాస్తవ గార్లు ఈ సినిమాలో నటించడం విశేషం. కామెడీ, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఉన్న ఈ కథతో ఒక కొత్త ప్రయత్నం చేశాం'' అన్నారు. ''మంచి కథతో, బలమైన స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా తీశాం. ఈ సినిమాలోని ప్రతి పాత్ర ఒక మంచి విషయాన్ని తెలియజేస్తుంది. సన్నీ లియోన్‌గారిని మంచి పెర్ఫార్మర్‌గా చూస్తారు. అలాగే యోగేష్‌కు మంచి నటుడిగా గుర్తింపు వస్తుంది'' అని చెప్పారు రాజేశ్ నాయుడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటీనటులు సాహితీ దాసరి, ప్రవీణ్, జెమినీ సురేష్ చిత్రవిజయం పట్ల తమ నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

చాయ్‌వాలా అంటే...


● రాధ .వి, బాబూరావు. సజ్జనార్, శివ కందుకూరి, హర్ష, రాజీవ్

శివ కందుకూరి హీరోగా నటించిన సినిమా 'చాయ్‌వాలా'. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, తేజు అశ్విని, రాజ్‌కుమార్ కసిరెడ్డి, చైతన్య కృష్ణ, వడ్లమాని శ్రీనివాస్ ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రమోద్ హర్ష దర్శకత్వంలో రాధ వి. పాపుడిప్పు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న విడుదల కానుంది. ఈ సినిమా టైటిల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. 'చాయ్‌వాలా అంటే ఊరుకోను సాలా... థౌజండ్‌వాలా లాగా పేలిపోతా కుల్లా..' అంటూ ఈ పాట సాగుతుంది. ప్రశాంత్ ఆర్. విహారి స్వరకల్పనలో సురేష్ బనిశెట్టి ఈ పాటకు సాహిత్యం అందించగా కాలభైరవ పాడారు. ఈ కార్యక్రమానికి సిటీ కమిషనర్ సజ్జనార్, నీలోఫర్ ఫౌండర్ బాబురావు, కిమ్స్ ఎండీ రవికిరణ్ వర్మ, నీలోఫర్ కేఫ్ ఎండీ శశాంక్ ముఖ్య అతిథులుగా హాజరై, సినిమా విజయాన్ని ఆకాంక్షిస్తూ, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. శివ కందుకూరి మాట్లాడుతూ– ''సిగ్గు వల్లో, భయం వల్లో ఇంట్లో మాట్లాడని మాటలు, బయటకు చూపించలేని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉంటాయి. అలాగే ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ ఉంది. 'చాయ్‌వాలా' అందరికీ కనెక్ట్ అయ్యే చిత్రం'' అని చెప్పారు. ''ఈ సినిమా విజయం పట్ల చాలా నమ్మకంగా ఉన్నాం'' అని అన్నారు ప్రమోద్ హర్ష. ''ఈ చిత్రంలో కొత్త శివను చూస్తారు. ఇంట్రవెల్ బ్యాంగ్ చూసి ఎమోషనల్ అయ్యాను'' అని పేర్కొన్నారు రాజ్ కందుకూరి. రాజీవ్ కనకాల, సహ నిర్మాత వెంకట్, కెమెరామేన్ క్రాంతి, మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ .ఆర్ విహారి, రచయిత సురేష్ బనిసెట్టి, ఎడిటర్ పవన్, స్క్రీన్‌ప్లే రైటర్ ఇమ్రాన్ మాట్లాడారు.

స్నేహం... ప్రేమ

అభినవ శౌర్య, అనుశ్రీ హీరో హీరోయిన్లుగా, రఘు కుంచె కీలక పాత్రలో నటించిన చిత్రం 'దేవగుడి'. బెల్లం సుధారెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణా రెడ్డి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో అభినవ్ శౌర్య మాట్లాడుతూ– ''చిన్న చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తే, మాలాంటి కొత్త టాలెంట్ బయటకొస్తుంది'' అన్నారు. ''నిజజీవిత సంఘటన ఆధారంగా షార్ప్ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా తీశాం. స్నేహం, ప్రేమ, ఫ్యామిలీ ఎమోషన్స్ ఈ సినిమాలోని ప్రధానాంశాలు. మా సినిమా ప్రేక్షకులందరికీ నచ్చేలా ఉంటుంది'' అని చెప్పారు బెల్లం రామకృష్ణా రెడ్డి. ''నటుడిగా నా కెరీర్‌లో ఎప్పుడూ చేయనటువంటి యాక్షన్ సీక్వెన్స్‌ను ఈ సినిమా కోసం చేశాను'' అని తెలిపారు రఘు కుంచె. ''అమ్మాయి సినీ ఇండస్ట్రీలోకి వస్తే ఎంత నెగటివ్‌గా మాట్లాడతారో తెలుసు. నేనీ సినిమా చేస్తున్నప్పుడు అలా నెగటివ్‌గా మాట్లాడినవారే, ఇప్పుడు తమ ఇంటికి ఆహ్వానిస్తున్నారు. ఒకప్పుడు బాధపడిన నేను ఇప్పుడు గర్వంగా తలెత్తుకుని తిరుగుతున్నాను'' అన్నారు అనుశ్రీ. సంగీతదర్శకుడు ఎస్కే మదీన్, ఛాయాగ్రాహకుడు లక్ష్మీకాంత్ కనిక మాట్లాడారు.

● అభినవ శౌర్య, అనుశ్రీ, బెల్లం రామకృష్ణా రెడ్డి

జాలి పడేదెవ్వడు!

● కసి రెడ్డి, పవన్ కల్యాణ్, వైష్ణవి, వీరు ఉలవల

భార్యాభర్తల బంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'పురుష'. బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు నిర్మించారు. వీరు ఉలవల దర్శకత్వం వహించిన ఈ మూవీతో పవన్ కల్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కానున్నారు. సప్తగిరి, కసిరెడ్డి రాజ్ కుమార్, వైష్ణవి కొక్కుర, విశిక ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రంలోని 'మగాడి మీద జాలి పడేదెవ్వడు' అంటూ సాగే పాటను విడుదల చేశారు. శ్రవణ్ భరద్వాజ్ స్వరపరచిన ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, కీరవాణి ఆలపించారు. ''ఈ చిత్రంలోని థీమ్ సాంగ్ అన్నట్టుగా మగాడి మీద జాలి కలిగేలా, మగాడి పరిస్థితిపై సానుభూతి పెరిగేలా 'జాలి పడేదెవ్వడు... మగాడి మీద జాలి పడేదెవ్వడు' పాట సాగుతుంది. భార్యాభర్తల మధ్య బంధాన్ని వివరించేలా ఈ పాట ఉంటుంది. త్వరలో మా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తాం'' అని నిర్మాత పేర్కొన్నారు.

వ్యవసాయం ప్రాముఖ్యతను తెలిపేలా...


● త్రిగుణ్

త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ, అనీష్ కురువిల్లా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్'. మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వంలో సీహెచ్‌వీఎస్ బాబ్జీ సమర్పణలో అరవింద్ మండెం నిర్మించారు. ప్రకాశ్ చెరుకూరి స్వరపరచిన ఈ చిత్రంలోని యాంథమ్ సాంగ్‌ని విడుదల చేశారు. వ్యవసాయం ప్రాముఖ్యత, మట్టి వాసనతో పాటు ఆధునిక టెక్నాలజీని కలిపి అరవింద్ మండెం సాహిత్యం అందించిన ఈ పాటను బాబా సెహగల్ పాడారు. ''ఈ పాటలో కృష్ణుడు వ్యవసాయం చేస్తున్నట్లుగా చూపించిన విధానం ప్రేక్షకుల్లో మా సినిమా పట్ల ఆసక్తి రేకెత్తించేలా ఉంటుంది. త్వరలో మా సినిమాని విడుదల చేస్తాం'' అని దర్శక–నిర్మాతలు తెలిపారు.

బీజేపీ విజయ ప్రస్థానానికి విజయవాడలోనే బీజం

కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్

ప్రసంగిస్తున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్

సాక్షి, అమరావతి /వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ): బీజేపీ నేడు దేశవ్యాప్తంగా శక్తివంతంగా ఎదగడానికి విజయవాడ గడ్డపై 1965లో జరిగిన భారతీయ జనసంఘ్ జాతీయ సదస్సే కారణమని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఉద్ఘాటించారు. విజయవాడలో శనివారం జరిగిన 'ఏకాత్మ మానవ దర్శన సభ' ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. 1965లో ఇదే వేదికపై పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 'ఏకాత్మ మానవతా దర్శనం' సిద్ధాంతాన్ని ప్రతిపాదించి నేటికి 60 ఏళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. విజయవాడను పార్టీ ఎప్పటికీ మరువదని, ఈ ప్రాంతంతో బీజేపీకి విడదీయరాని అనుబంధం ఉందని మంత్రి పేర్కొన్నారు. బీజేపీ జాతీయ సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయంలో ఏకాత్మ మానవతావాద స్ఫూర్తి కనిపిస్తోందని చెప్పారు. మంత్రి సత్యకుమార్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, సీఎం రమేష్, వినయ్ సహస్రబుద్ధే, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, డాక్టర్ పీవీ.పార్థసారధి, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో పూలే స్మృతివనం: మంత్రి సవిత

భవానీపురం (విజయవాడ పశ్చిమ): అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతివనం నిర్మించనున్నట్లు మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఏప్రిల్ 11న పూలే జయంతిని పెద్దఎత్తున నిర్వహించనున్నామని, అదేరోజు పూలే స్మృతివన నిర్మాణానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అమరావతిలో ఐదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయనున్నామని, దానికి పూలే పేరు పెడతామని చెప్పారు. శనివారం బీసీ సంఘాల నేతలతో సమావేశమైన ఆమె.. అన్ని జిల్లా కేంద్రాలలో బీసీ భవన్‌లు నిర్మించనున్నట్లు తెలిపారు.

9 మంది మావోయిస్టుల లొంగుబాటు

రామగుండం సీపీ ఎదుట 8 మంది, బీజాపూర్ పోలీసుల ఎదుట మరొకరు

అచ్చంపేటలో ఇద్దరు మావోయిస్టుల అరెస్ట్

లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు అందిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

గోదావరిఖని(తెలంగాణ)/ బొల్లాపల్లి (గుంటూరు): మావోయిస్టు పార్టీకి చెందిన దళసభ్యులు, మిలీషియా సభ్యులు శనివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా ఎదుట 8 మంది, ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ పోలీసుల ఎదుట మరొకరు లొంగిపోయినట్టు పోలీసులు వెల్లడించారు. వీరిలో మావోయిస్టు పార్టీ టెక్నికల్ టీమ్ సభ్యురాలు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన బాలక్క అలియాస్ జాడి పుష్ప కూడా ఉన్నారు. శుక్రవారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ పోలీసుల వద్ద ఆమె ఆయుధంతో సహా లొంగిపోయింది. ఆమె ఫొటోలు, వీడియో చూసిన తల్లి ఆవుల మల్లమ్మ, సోదరుడు గంగయ్య ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆమె భర్త జాడి వెంకటి అలియాస్ బిమల్ మావోయిస్టు టెక్నికల్ టీమ్ ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ గత ఏడాది సెప్టెంబర్ 12న ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పుల్లో మృతిచెందిన విషయం తెలిసిందే. తెలంగాణలో 8 మంది లొంగిపోగా అందులో ముగ్గురు దళసభ్యులు, మిగతావారు మిలీషియా సభ్యులు. లొంగిపోయిన వారిలో జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాల గ్రామానికి చెందిన ధర్మాజీ శ్రీకాంత్, దళసభ్యుడిగా పనిచేసిన ముడియం జోగ, ముడియం మంగు, పొడియం కాములు, మహిళా సభ్యురాలు కుంజం లక్కె, మోదం భీమ, కుంజం ఉంగా, ముడికం సుక్రం ఉండగా.. వీరిలో శ్రీకాంత్ మినహా మిగిలిన వాళ్లందరూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందినవారు.

ఏపీకి చెందిన ఇద్దరు మావోల అరెస్ట్

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు మీసాల సలోమాన్ అలియాస్ సంతోష్‌తోపాటు ఆయన భార్య సన్ బట్టిని పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఇద్దరు మావోయిస్టులతో పాటు మరో ముగ్గురు మావోయిస్టు సానుభూతిపరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం పామిడిపాడుకు చెందిన మీసాల సలోమాన్ అలియాస్ సంతోష్ అలియాస్ నాగరాజు దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడిగా, మిలిటరీ ఇన్‌స్ట్రక్టర్‌గా, టీం కమాండర్‌గా పని చేస్తున్నారు. అతడి భార్య సన్ బట్టి సైతం 20 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నారు. వీరితోపాటు తెలంగాణ ప్రజాఫ్రంట్ కో కన్వీనర్ ఎడ్ల అంబయ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జక్క బాలయ్య, మాజీ మావోయిస్టు మనొట్టి యాదయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. బొల్లాపల్లి మండలం పమిడిపాడుకు మీసాల సలోమాన్ 30 ఏళ్ల కిందట మావోయిస్టు పార్టీలోకి వెళ్లాడు. మీసాల నాగయ్య, భిక్షమమ్మ దంపతుల ఐదుగురి సంతానంలో సలోమాన్ మూడోవాడు.

సీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపివేతకు లోపాయికారీ

ఒప్పందం నిజమా ? కాదా ?

రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కాకాణి

వెంకటగిరి (సైదాపురం): రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపివేతకు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాల లోపాయికారీ ఒప్పందాలు నిజమా ? కాదా ? అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో శనివారం వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన తర్వాతే నిలిపివేశారని ఆరోపించారు. చంద్రబాబు లోపాయికారితనం ఒప్పందంతో రైతులు అన్యాయం అయిపోతారన్న ఉద్దేశంతో సోమశిల–కండలేరు వద్ద చేపట్టిన ఆందోళనకు నెల్లూరు జిల్లా నుంచి అన్ని నియోజకవర్గాల్లో ఉన్న వందలాది మంది అన్నదాతలు తమకు సంఘీభావం తెలిపారన్నారు. అయితే వందలాది మంది పోలీసులను పంపి అన్యాయంగా అరెస్టు చేయించి పోలీసుస్టేషన్‌కు తరలించారన్నారు. అదే ప్రాజెక్టుకు అధికార పార్టీ ఎమ్మెల్యేలు నలుగురు పోతే వారి వెంట నలుగురు రైతులు కూడా లేరన్నారు. కూటమి ప్రభుత్వంలో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించామని మాయమాటలు చెబుతున్నారని.. వారికి దమ్ము, ధైర్యం ఉంటే ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో సచివాలయాల వారీగా జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రెడ్‌బుక్ రాజ్యాంగం పాలన నడుస్తోందని వైఎస్సార్‌సీపీ తిరుపతి పార్లమెంట్ పరిశీలకులు, మేడా రఘునాథ రెడ్డి విమర్శించారు.

మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై బాబు దుష్ప్రచారం

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై కూటమి ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిందని తిరుపతి ఎంపీ గురుమూర్తి విమర్శించారు. భూముల రీసర్వేతో ఎంతో మంది రైతులకు మేలు జరిగిందని, దీంతో జగన్ మోహన్‌రెడ్డికి మంచి పేరు వస్తుందనే అక్కసుతో చంద్రబాబు, ఎల్లో గ్యాంగ్ ఎన్నికల ముందు దుష్ప్రచారంతో పాటు పత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చారన్నారు. రీసర్వేలో ఏపీ ప్లాటినం గ్రేడింగ్ సాధించిందని 2023లోనే పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. అందుకు ప్రతిఫలంగా 2025 ఫిబ్రవరి 19న రాష్ట్ర ప్రభుత్వానికి రూ.400 కోట్ల నిధులను కేంద్రం రాయితీ రూపంలో మంజూరు చేసిందన్నారు. దీనిని సీఎం చంద్రబాబు తన ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత, ఎస్ఈసీ సభ్యులు బొలిగర్ల మస్తాన్‌యాదవ్, పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ బి.వెంకటరమణారెడ్డి, సనత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలి భర్తపై కన్నేసిన మహిళ

- భార్యకు హెచ్ఐవీ ఉందని నమ్మించే ప్రయత్నం
- దాడి చేసి హెచ్ఐవీ ఇంజెక్షన్ ఇచ్చిన వైనం

కర్నూలు: కర్నూలు మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ భర్తపై కన్నేసిన ఓ మహిళ భార్యాభర్తలను విడదీసేందుకు హెచ్ఐవీ ఇంజెక్షన్‌తో దాడి చేసి, పోలీసులకు చిక్కి కటకటాలపాలైంది. కర్నూలు నగరం గణేష్ నగర్‌లో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ నివాసముంటున్నారు. నందికొట్కూరు రోడ్డులోని మల్లారెడ్డి వెంచర్‌లో నివాసముంటున్న బీచుపల్లి బోయ వసుంధరకు మహిళా వైద్యురాలి భర్తతో పరిచయం ఉంది. భార్యాభర్తలను విడదీస్తే తాను మరింత దగ్గర కావొచ్చన్న దురుద్దేశంతో ఆదోని ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన కొంగె జ్యోతి, భూమా జస్వంత్, భూమా శృతితో కలిసి వైద్యురాలిపై దాడికి పథకం పన్నింది. వైద్యురాలికి హెచ్ఐవీ ఇంజెక్షన్ ఇచ్చి, ఆమెకు హెచ్ఐవీ సోకిందని చెబితే ఆ జంట విడిపోతుందని భావించింది. ఈ నెల 9న ఆమె ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా లక్ష్మీనగర్ కేసీ కెనాల్ గట్టు వద్ద వైద్యురాలి వాహనాన్ని ఢీకొట్టారు. ఆమెను ఆటోలో ఎక్కించేందుకు సహాయం చేస్తున్నట్లు నటించి, హెచ్ఐవీ ఇంజెక్షన్ వేసి పరారయ్యారు. జరిగిన విషయాన్ని వైద్యురాలు తన భర్తకు చెప్పడంతో ఆయన మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ బాబు ప్రసాద్ పేర్కొన్నారు.

విరసం 30వ మహాసభలు ప్రారంభం

ముషీరాబాద్: విప్లవ రచయితల సంఘం (విరసం) 30వ మహాసభలు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విరసం పతాకాన్ని సీనియర్ రచయిత చెంచయ్య ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపాన్ని అమరుల కుటుంబ సభ్యులు మోడెం బాలకృష్ణ తల్లి మల్లమ్మ, చంద్రవాస్ కుటుంబ సభ్యులు పార్వతి, బాబు, పాక హనుమంతు ఆవిష్కరించారు. మహాసభకు మొదట శివరాత్రి సుధాకర్ ఆహ్వానం పలకగా.. అరసవెల్లి కృష్ణ మాట్లాడుతూ.. విరసం మాత్రమే ఐదు శతాబ్దాలుగా ప్రజావిముక్తి పోరాటాలతో కలిసి నడుస్తోందన్నారు. జి.కళ్యాణరావు, సీనియర్ కవి కె.శివారెడ్డి సందేశాలను ఆయన చదివి వినిపించారు. తమిళ కవయిత్రి, ఉపాధ్యాయిని సుకీర్త రాణి ప్రసంగిస్తూ సాహిత్యానికి తనవైన సూత్రాలు, సిద్ధాంతాలు ఉన్నాయన్నారు. అనంతరం సుకీర్త రాణి రాసిన స్వేచ్ఛ పతాక కవితకు తెలుగు అనువాదాన్ని వడ్డెబోయిన శ్రీనివాస్ వినిపించారు. అనంతరం నల్లూరి రుక్మిణి రాసిన 'చుక్క పొడుపు' నవలను కృష్ణాబాయి ఆవిష్కరించగా.. వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ పుస్తకం గురించి వివరించారు. కార్యదర్శి రివేరా విరసం నివేదిక ప్రవేశపెట్టారు.

కుల గణన చేసి బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ పి.ఈశ్వరయ్య

గుంటూరు రూరల్: దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణనను శాస్త్రీయంగా నిర్వహించి బీసీ వర్గాలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ పి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శనివారం జననాయక్ కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరులోని బీవీఆర్ కన్వెన్షన్ హాల్లో భారత రత్న, బిహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్ 102వ జయంతి ఘనంగా జరిగింది. ఇందులో జస్టిస్ పి.ఈశ్వరయ్య మాట్లాడుతూ..కర్పూరి ఠాగూర్ దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయుడని కొనియాడారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య మాట్లాడుతూ.. కర్పూరి ఠాకూర్‌ను అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా అభివర్ణించారు. జన నాయక్ కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ నేత డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ.. కర్పూరి ఠాకూర్ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ రచయిత జూలూరు గౌరీ శంకర్ సంపాదకత్వంలో వెలువడిన జననాయక్ పుస్తకాన్ని, రామ్ మనోహర్ లోహియా పుస్తకాలను జస్టిస్ ఈశ్వరయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మాణిక్య వరప్రసాద్, ఆల్ ఇండియా దళిత సేన చైర్మన్ జేబీ రాజు, నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న జస్టిస్ ఈశ్వరయ్య

What questions will you ask about diabetes to a doctor

CONTROL AND COORDINATION

Control and coordination in human beings help the body to work in a smooth and organized manner by regulating and integrating the activities of different organs. This function is carried out mainly by the nervous system and the endocrine system.

Nervous System - Functions

The nervous system controls and coordinates all activities in the body through electrical and chemical signals. It consists of the brain, spinal cord, and nerves. It receives information from sense organs, processes it, and sends responses to muscles and glands. The brain controls thinking, memory, emotions, and voluntary actions. The spinal cord controls reflex actions and connects the brain with the body. Nerves transmit messages to and from different parts of the body.

Endocrine Glands - Functions

Endocrine glands control body activities by releasing hormones directly into the blood. The pituitary gland is the master gland that controls other glands. The thyroid gland regulates metabolism and growth.

The adrenal glands prepare the body for stress and emergencies. The pancreas regulates blood sugar using insulin and glucagon. The sex glands control puberty and reproductive functions.

Control and Coordination in Plants

Plants do not have a nervous system, but they show control and coordination through chemical substances called plant hormones. These hormones regulate growth, movement, and responses to stimuli like light, water, and touch. Auxins help in bending of shoots towards light (phototropism). Gibberellins promote stem growth, cytokinins stimulate cell division, ethylene helps in fruit ripening, and abscisic acid inhibits growth and causes dormancy.

LONG ANSWERS — 8 MARKS

1. Describe the structure of a neuron and explain its function.

Structure of a Neuron: A neuron is the **structural and functional unit of the nervous system.** It has three main parts:

1. Cell Body (Soma):
   A neuron is the structural and functional unit of the nervous system.
   It consists of a cell body (cyton) containing a nucleus that controls all activities.
2. Dendrites: dendrites are short, branched structures that receive nerve impulses.
3. Axon: The axon is a long fibre that carries impulses away from the cell body.

The axon is often covered with a myelin sheath which speeds up impulse transmission.

The axon ends in nerve terminals that connect with other neurons or muscles.

Function of a Neuron:

Neurons transmit electrical signals throughout the body.This helps in coordination, control, and quick response to stimuli.

2. Analyse the reason for not being able to taste the food properly when we suffer from a cold.

1. Taste and smell work together to identify the flavour of food.
2. During a cold, the nasal passages get blocked due to mucus.
3. This prevents smell receptors from working properly.
4. As a result, the brain receives fewer smell signals.
5. Taste buds alone can detect only basic tastes like sweet, sour, salty, and bitter.
6. The full flavour of food is therefore not sensed.
7. This makes food seem tasteless or bland during a cold.
8. Hence, loss of smell reduces our ability to taste food properly.

3 What are the differences between movements in a plant and movements in our legs ?

Movements in Plants	Movements in Our Legs
Occur due to growth or response to stimuli	Occur due to muscle contraction and relaxation
Usually slow movements	Usually fast movements
Do not involve muscles or nerves	Involve muscles and nervous control
Mostly irreversible (growth movements)	Mostly reversible
Seen in parts of the plant only	Seen in whole limb movement
Help plants adjust to environment	Help in walking, running, and other activities

4. How do the reflex responses take place in animals? Explain with an example.

Reflex response: A reflex is a quick, automatic, and in voluntary response of the body to a stimulus, which does not involve conscious thought.

How it takes place:

1. A stimulus (like heat, pain, or touch) is detected by receptors in the sense organ.
2. The sensory neuron carries the message from the receptor to the spinal cord or brain.
3. The inter neuron in the spinal cord processes the message.
4. A motor neuron carries the command from the spinal cord to the effector (muscle or gland).
5. The effector responds, producing a reflex action.

Example:

Withdrawing hand from a hot object:

Heat stimulates pain receptors in the skin → sensory neuron → spinal cord → motor neuron → muscles in hand → hand pulls back quickly



5. How does our body respond when adrenaline is secreted into the blood

1. Adrenaline prepares the body for emergency situations.
2. It increases heart rate and blood pressure.
3. Breathing becomes faster to supply more oxygen.
4. Blood flow increases to muscles and brain.
5. The liver releases more glucose into the blood.
6. Digestion slows down temporarily.
7. Pupils dilate to improve vision.
8. Thus, the body becomes alert and ready for quick action.

6. Compare and contrast nervous and hormonal mechanism for control and coordination in animals.

Nervous Mechanism	Hormonal Mechanism
Works through nerve impulses	Works through chemical hormones
Messages travel along nerve fibres	Hormones travel through blood
Response is very fast	Response is slow
Effects are short-lived	Effects are long-lasting
Acts on specific target organs	Acts on many organs at a time
Controlled by nervous system	Controlled by endocrine glands
Useful for quick actions like reflexes	Useful for growth and development
Requires neurons	Does not require neurons

7. Mention the parts of the brain and their functions?

The brain is present in a hard bony box called cranium and covered with three layers.

Parts of Human brain:-

(1) Fore Brain:- Largest part of the brain, having olfactory lobes.

(a) Cerebrum - Composed of two cerebral hemispheres, having folds Gyri and Sulci.

Functions:- Site of mental abilities, memory, reasonings, perceptions, emotions and speech. Shows sensations and responds to cold, heat, pain.

(b) Diencephalon:- Rhomboidal shape, lies between cerebrum and mid brain, divided into thalamus and hypothalamus.

Functions:- Reflex centre for muscular activities, center for emotions like anger, Hypothalamus controls the master gland - pituitary gland.

(2) Mid brain - Optic lobes:- Connects the Fore brain to Hind brain.

Functions:- It is a relay center for the sensory information from ears to cerebrum and controls the reflex movements of head, eye and neck muscles.

(3) Hind brain :-

(a) Cerebellum:- Located below the cerebrum and above medulla oblongata, having two large cerebellar hemispheres.

Functions:- Maintain posture, equilibrium and muscle tone.

(b) Medulla oblongata:- Triangular shape, extends from pons from spinal cord.

Functions:- Controls body's autonomic functions such as heartbeat, breathing

Continued on next page..

Q. Read the following information and answer the questions given below.

S.No.	Hormone	Endocrine Gland	Functions
1.	Growth hormone	Pituitary gland	Stimulates growth in all organs
2.	Thyroxine	Thyroid gland	Regulates metabolism for body growth
3.	Insulin		Regulates blood sugar level
4.	Testosterone	Testes	
5.	Progesterone Estrogen	Ovaries	Development of female sex organs, regulates menstrual cycle, etc.
6.	Adrenaline	Adrenal gland	
7.	Releasing hormones		Stimulates pituitary gland to release hormones

a) Name the gland which has an effect on almost all body organs. Pituitary gland
b) Which hormones help in the development of sex organs in females? Estrogen and Progesterone
c) Which hormone is secreted by the testes? Testosterone
d) Which hormone regulates blood sugar level? Insulin

8. Distinguish between Coordination in Plants & Animals

Coordination in Plants	Coordination in Animals
Occurs through plant hormones	Occurs through nervous and endocrine systems
Responses are usually slow	Responses are usually fast
No specialized nervous system	Well-developed nervous system present
Movements are mostly growth-based	Movements are muscle-based
Responses are mostly permanent	Responses are mostly temporary
Coordination is mainly chemical	Coordination is both electrical and chemical
Occurs in specific plant parts	Occurs in the whole body
Helps in growth and development	Helps in quick response and survival

9. Observe the following table and answer the following questions

S.no	Division 1	Division 2
1	Auxin	Adrenaline
2	Gibberellin	Testosterone
3	Ethylene	Growth hormone
4	Abscisic acid	Thyroxine

1. on what basis the above classification is done?
   Plant hormones and animal hormones
2. what are the duties of adrenalin?
   Adrenaline prepares the body for a fight-or-flight response by increasing heart rate and blood pressure, and increasing blood flow to the brain and muscles.
3. Which gland secretes Growth hormone?
   Pituitary gland
4. Which hormone ripens the fruits?
   Ethylene

SHORT ANSWERS — 4 MARKS

1. What questions will you ask about diabetes to a doctor.
1. What is diabetes and its types?
2. What are the main causes of diabetes?
3. What are the common symptoms of diabetes?
4. How is blood sugar level measured?
5. What treatments are available for diabetes?
6. How can diet and lifestyle help manage diabetes?

2. If you have a chance to meet a Neurologist, what questions will you ask about mental health.
1. What is mental health and why is it important?
2. What are the common mental health disorders?
3. How do brain and nervous system affect mental health?
4. What are the causes of mental health problems?
5. How can stress, lifestyle, and diet impact mental health?
6. What are the symptoms to watch for in mental health issues?

3. Draw a labeled diagram of a neuron? (diagram 2 marks parts 2 marks)



Nerve cell

4. What questions will you ask an Endocrinologist to know about endocrine glands in human body?
1. What are endocrine glands and their functions?
2. Which hormones are secreted by each endocrine gland?

3. How do these hormones affect different organs in the body?
4. What happens if an endocrine gland produces too much or too little hormone?
5. What are the common diseases related to endocrine glands?
6. How can we maintain healthy endocrine glands?

5. Write any four phytohormones and their functions in detail?

Here are four phytohormones and their functions

Auxins

Auxins: help plants grow longer by promoting cell elongation.

They are mainly found in the tips of roots and shoots.

Gibberellins

Gibberellins promote the growth of stems and increase the size of fruits.

Cytokinins

cytokinins help in cell division, which makes plants grow.

Abscisic Acid (ABA)

Abscisic acid helps plants survive during drought by closing stomata to reduce water loss.

6. If you have a chance to meet a doctor, what questions will you ask to know about pancreas.
1. What is the function of the pancreas in our body?
2. Which hormones are secreted by the pancreas?
3. How does the pancreas control blood sugar?
4. What enzymes are produced by the pancreas for digestion?
5. What are the common diseases related to the pancreas?
6. How can we keep the pancreas healthy?

7. Draw neat and labeled parts of Human Brain



8. Mention one function for each of these hormones: (a) Thyroxin (b) Insulin (c) Adrenaline (d) Growth hormone

1. Thyroxin:
   Thyroxin regulates carbohydrate, protein and fat metabolism in the body so as to provide the best balance for growth.
2. Insulin:
   Insulin regulates blood glucose levels. If insulin is not secreted at an appropriate level, it leads to a rise in blood glucoselevel which results in many adverse effects on life processes.
3. Adrenaline:
   Adrenaline prepares our body for emergency situations. Adrenaline is also called a fight and flight hormone.
4. Growth Hormone:
   Growth hormone is responsible for the growth and regulation of growth.

P. Neelakantaiah
ZPHS Karakambadi,
Tirupati Dist.

Daily Quiz

సమాధానాలు రాయడానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. Which system provides the fastest response to stimuli in the human body?
A) Endocrine system
B) Nervous system
C) Circulatory system
D) Digestive system

2. Which part of the brain controls voluntary actions like walking and writing?
A) Medulla
B) Cerebellum
C) Cerebrum
D) Hypothalamus

3. Which hormone regulates the body's metabolism?
A) Insulin
B) Thyroxine
C) Adrenaline
D) Growth hormone

4. Reflex actions are mainly controlled by the:
A) Brain B) Cerebellum
C) Spinal cord
D) Pituitary gland

5. Which gland is called the "master gland" of the endocrine system?
A) Thyroid B) Pancreas
C) Adrenal D) Pituitary

1 విదేశీ వస్తు బహిష్కరణలో భాగంగా ముంబైలోని ఒక బ్రిటిష్ దుకాణం ముందు నిలబడి ఉన్న ఫైర్‌బ్రాండ్... లీలావతి మున్షీ

1930-31 ఆల్బమ్

2 ఉప్పు తయారు చేయడానికి ముంబైలోని సముద్రపు నీటిని తమ ఇళ్లకు తీసుకువెళుతున్న మహిళలు, పిల్లలు.

ఆమె సమరానికి ఆనవాలు

కాలగర్భం నుంచి వెలికి వచ్చిన వెల కట్టలేని విలువైన వజ్రంలాంటి ఆల్బమ్ ఇది. మన దేశానికి స్వాతంత్ర్యం రావడానికి చా...లా సంవత్సరాల ముందు వచ్చిన ఈ బ్లాక్ అండ్ వైట్ ఆల్బమ్ ఎక్కడో అజ్ఞాతంలో ఉండిపోయింది. ఇప్పుడు ఆ అజ్ఞాతవాసాన్ని వీడి తాజాగా ప్రజల మధ్యలోకి వచ్చింది. ప్రసిద్ధ మహిళా నాయకులు కాదు సామాన్య అసామాన్య స్వాతంత్ర్యోద్యమ మహిళా నాయకుల విశ్వరూపాన్ని ప్రదర్శించే ఫొటో ఆల్బమ్ ఇది...

3 బ్రిటిష్ పోలీసులతో ఢీ అంటే ఢీ అంటున్న మహిళా ఉద్యమకారులు

రెండు దశాబ్దాల క్రితం లండన్‌లో ఒక ఫొటో ఆల్బమ్‌ను వేలం వేశారు. వేలం పాటలో ఈ ఆల్బమ్‌ను దిల్లీకి చెందిన అల్కాజీ ఫౌండేషన్ సొంతం చేసుకుంది. చిన్న సైజ్‌లో ఉన్న ఈ ఆల్బమ్ బూడిద రంగు కవర్‌పై...‘ఓల్డ్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అండ్ వైట్ ఫొటోస్ కలెక్షన్ -కె.ఎల్.నర్సీ’ అని కనిపిస్తుంది.

డ్యూక్ యూనివర్శిటీకి చెందిన ఇద్దరు పరిశోధకులు ప్రత్యేక దృష్టి సారించే వరకు ఈ ఫొటో ఆల్బమ్ అల్కాజీ ఫౌండేషన్‌కే పరిమితం అయింది. పరిశోధకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిన ఆల్బమ్ ఇది. స్వాతంత్ర్యోద్యమ కాలంలో మహిళల నాయకత్వానికి, ఉద్యమ క్రియాశీలతకు అద్దం పట్టే ఆల్బమ్ ఇది.

సహాయ నిరాకరణ ఉద్యమం నాటికి మహిళల పాత్ర పరిమితంగానే ఉండేది. ఆ తరువాత మాత్రం మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఎవరికీ తెలియని

4 జాతీయ జెండాతో ఉద్యమ బాటలో మహిళలు

మహిళా స్వచ్ఛంద సేవకులు ఈ ఆల్బమ్‌లో కనిపిస్తారు. ఎంతోమంది మహిళా కార్యకర్తలు తమ చంటి బిడ్డలతో పాటు బ్రిటిష్ వలసవాద వ్యతిరేక పోరాటంలో భాగమైన అరుదైన దృశ్యాలు ఇందులో కనిపిస్తాయి.

‘ఉద్యమ స్ఫూర్తికి అద్దం పట్టేలా ఉన్న ఈ ఫొటోలలోని మహిళలను చూసి మేము ముగ్ధులమయ్యాం’ అన్నారు డ్యూక్ విశ్వవిద్యాలయానికి చెందిన సుమతి రామస్వామి. ఆమె తన సహోద్యోగి అవరతి భట్నాగర్‌తో కలిసి ఈ ఆల్బమ్‌ను అధ్యయనం చేశారు.

‘ఈ ఆల్బమ్ జాతీయవాద

5 ‘రాట్నం వడకండి’ నినాదంతో మహిళల నేతృత్వంలో ముంబై వీధుల్లో జరిగిన ఊరేగింపు

ఉద్యమంలో మహిళల పాత్రను కళ్లకు కట్టడం మాత్రమే కాదు మహిళలు ఇల్లు దాటి ఉద్యమంలోకి అడుగుపెట్టడానికి సంబంధించిన అరుదైన దృశ్యాలకు వేదికగా నిలిచింది’ అంటారు భట్నాగర్.

ఒక ఫొటోలో... గుజరాత్ స్వాతంత్ర్య సమరయోధురాలు లీలావతి మున్షీ బ్రిటిష్ ప్రభుత్వ యాజమాన్యంలోని ఉప్పు పాన్‌పై దాడి చేస్తున్న పురుషుల బృందానికి సూచన ఇవ్వడం కనిపిస్తుంది.

మరో ఫొటోలో విదేశీ వస్తు బహిష్కరణలో భాగంగా బ్రిటిష్

6 ముంబైలోని చౌపట్టీ బీచ్ దగ్గర ఉప్పు తయారు చేయడానికి సిద్ధం అవుతున్న మహిళలు

డిపార్ట్‌మెంటల్ స్టోర్ ప్రవేశ ద్వారం ముందు మున్షీ ధిక్కారంగా నిలబడి కనిపిస్తుంది.

సుమతి రామస్వామి, అవరతి భట్నాగర్ ఈ ఆల్బమ్‌ను ‘ఫొటోగ్రాఫింగ్ సివిల్ డిసొబిడియన్స్’ పేరుతో పుస్తకంగా తీసుకువచ్చారు. అరుదైన ఛాయాచిత్రాలతో పాటు విద్యావేత్తలు రాసిన విలువైన వ్యాసాలు కూడా ఉన్న ఈ పుస్తకం నేటి తరం మహిళలకు మార్గదర్శనం చేసేలా ఉంటుంది.

● నేడు రథసప్తమి

సప్త వాహనాలపై సప్తగిరీశుడు

ఈ విశ్వంలో కేవలం శ్రీ సూర్యనారాయణ స్వామి మాత్రమే ఏడు కిరణాలు కలిగి, ఒకే ఒక చక్రం కలిగిన ఏడు గుర్రాలతో, అనూరువైన సారథి నడుపుతున్న రథాన్ని అధిరోహించి అంతరిక్షంలో మన మాంసనేత్రంతో చూడగలిగే ప్రత్యక్ష దైవం. అటువంటి అద్భుత దివ్య మూర్తి ఎక్కిన రథం ప్రత్యేకతను తెలియజేస్తూ, మాఘ శుద్ధ సప్తమిన ఆవిర్భవించిన శ్రీ సూర్య నారాయణుని పుట్టినరోజును, సూర్య భగవానునికి అత్యంత ప్రియమైన సప్తమిని ‘‘రథసప్తమి’’ పేరుతో జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా తిరుమలలో శ్రీవారు నేడు ఉదయం నుంచి రాత్రి వరకు ఏడు వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు. ఆ విశేషాలు...

కొందరు రథ సప్తమినే సూర్యజయంతి అంటారు. కానీ నిజానికి సూర్యుడు పుట్టిన రోజు కాదిది. సూర్యుడు తన ఉష్ణచైతన్యాన్ని లోకులకు పంచిపెట్టడం కోసం రథాన్నెక్కి విధుల్లో ప్రవేశించిన రోజు ఇది. అయితే లోకంలో సూర్యజయంతిగానే గుర్తింపు పొందింది. ఇక్కడ రథారోహణమే ప్రధాన కృత్యం. లోకబాంధవ ధర్మానికి సిద్ధపడిన రోజు కనుక రథసప్తమి అయ్యింది.

సూర్యుడు రథోద్యోగంలో చేరింది మొదలు రాత్రింబవళ్లు తిరుగుతూనే ఉన్నాడు. ఒక్క నిమిషం కూడా ఎక్కడా కూర్చునే ఉద్యోగం కాదది. ఆయన సారథీ అంతే.. వికలాంగుడైన అనూరుడు క్షణం విశ్రాంతి తీసుకోడు. ఎప్పుడూ విధి నిర్వహణలోనే ఉంటాడు.

సూర్యుడు రోజుకు ఒక డిగ్రీ చొప్పున సంచరిస్తూ 360 రోజులలో ఈ వృత్తాన్ని పూర్తిచేస్తాడు. అంటే ఒక సంవత్సరం. అందుకే జ్యోతిషులు ఈ సృష్టి చక్రాన్ని 12 రాశులుగా విభజించి, ఒక్కొక్క రాశిని 30 డిగ్రీలుగా విభజించారు. సూర్యుడు ఒక్కొక్క రాశిలో సంచరించే కాలాన్ని ఒక మాసంగా పరిగణించారు. మనకు కనిపించే సూర్యుడు ఒక్కడే అయినా, విశ్వంలో ఇంకా 11 మంది సూర్యులు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. కానీ మన భారతీయులు వేదకాలంలోనే ఈ ద్వాదశ ఆదిత్యులను కనుగొన్నారు. వారే మిత్ర, రవి, సూర్య, భగ, పూష, హిరణ్యగర్భ, మరీచి, ఆదిత్య, సవిత, అర్క, భాస్కరులు. వీరే ద్వాదశ మాసాలకూ అధిదేవతలు. వీటి కారణంగానే 12 రాశులు ఏర్పడ్డాయి. సూర్యుడు ఒక్కొక్క మాసంలో ఒక్కొక్క రాశిలో సంచరిస్తాడు. మాఘమాసంలో ‘అర్క’ నామంతో సంచరిస్తాడు.

సూర్యారాధన ఫలాలు

ఈ రథసప్తమి రోజునే శ్రీ సూర్య భగవానుడు సత్రాజిత్తుకి శమంతక మణిని ప్రసాదించాడని చెప్తారు. శ్రీ సూర్యభగవానుని గురువుగా ప్రార్థించి శ్రీ ఆంజనేయ స్వామి చతుర్వేదాలను, ఉపనిషత్తులను, వ్యాకరణాన్ని అభ్యసించాడు. యాజ్ఞవల్క్య మహర్షి శ్రీ సూర్య భగవానుని నుంచి ఉపనిషద్ జ్ఞానాన్నిపొందాడు. శ్రీ సూర్యనారాయణ స్వామిని ప్రార్థించి ధర్మరాజు అక్షయ పాత్రను పొందాడు. సూర్య నారాయణ స్వామిని నిత్యం ప్రార్థించే ద్రౌపదీ దేవిని కీచకుడు సమీపించ బోతున్నప్పుడు సూర్య భగవానుడు ఒక గంధర్వుడిని ఆమె రక్షణకు పంపాడు. అతను గుప్తంగా వచ్చి, కీచకుడిని తోసేసి, ద్రౌపదిని రక్షించాడు. మాఘ శుద్ధ సప్తమి సూర్య గ్రహణంతో సమానం. అరుణోదయ వేళ చేసిన స్నాన, జప, అర్ఘ్యప్రదాన, తర్పణాదులు అనేక కోట్ల రెట్లు పుణ్య ఫలాలను, ఆయురారోగ్య సంపదలను ఇస్తాయని శాస్త్రవచనం.

– అలిదేన లక్ష్మీకాంత్,
సాక్షి, తిరుమల

రథసప్తమి ... శ్రీవారి వాహన సేవల వివరాలు

రథసప్తమి సందర్భంగా తిరుమలలో స్వామివారు ఈనెల 25వ తేదీ, ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఏడు వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు

- ఉదయం 5.30 నుండి 8 వరకు : సూర్య ప్రభ వాహనం
- ఉదయం 9 నుండి 10 వరకు : చిన్న శేష వాహనం
- ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 వరకు : గరుడ వాహనం
- మధ్యాహ్నం 1 నుండి 2 వరకు : హనుమంత వాహనం
- మధ్యాహ్నం 2 నుండి 3 వరకు : చక్రస్నానం
- సాయంత్రం 4 నుండి 5 వరకు : కల్పవృక్ష వాహనం
- సాయంత్రం 6 నుండి 7 వరకు : సర్వభూపాల వాహనం
- రాత్రి 8 నుండి 9 వరకు : చంద్రప్రభ వాహనం

హెల్త్

● మెనోపాజ్... బ్రెయిన్‌ఫాగ్

ఒక వయసు వచ్చాక మహిళల్లో గర్భధారణలు పూర్తిగా ఆగిపోవడానికి చిహ్నంగా రుతుక్రమం ఆగడమన్నది చాలా సాధారణం. ఇలా పీరియడ్స్ రావడం ఆగిపోవడాన్ని డాక్టర్లు ‘మెనోపాజ్’గా చెబుతంటారు. హార్మోన్ల మార్పులతో ఇలా మెనోపాజ్ ఆగడానికి ముందుగా మహిళల్లో చాలా రకాల ప్రతికూల లక్షణాలు కనిపిస్తుంటాయి. అందులో ఒంటి నుంచి వేడి ఆవిర్లు వస్తుండే హాట్ ఫ్లషెస్, మూడ్స్ త్వరగా మారిపోతూ ఉండటం (మూడ్ స్వింగ్స్), పీరియడ్స్ పూర్తిగా ఆగిపోయే ముందు క్రమబద్ధంగా రాకపోవడం (ఇర్రెగ్యులర్ పీరియడ్స్)... ఇవన్నీ సాధారణం. అయితే వీటితో పాటు ‘బ్రెయిన్ ఫాగ్’ అనే లక్షణం కూడా చాలా నిశ్శబ్దంగా కనిపిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు... ఈ లక్షణాన్ని మెనోపాజ్‌కు సంబంధించినది కాకపోవచ్చంటూ కొందరు అయోమయానికి గురికావడం కూడా సహజమంటున్నారు. మెనోపాజ్‌కు ముందర నిశ్శబ్దంగా వచ్చే ఈ ‘బ్రెయిన్‌ఫాగ్’ వివరాలేమిటో చూద్దాం.

మంచి హాబీస్‌తో మంచులా కరిగేలా...

నిజానికి బ్రెయిన్ ఫాగ్ అనేది గతంలో కరోనా వైరస్ విజృంభించాక... కోవిడ్–19 తాలూకు అనంతర దీర్ఘకాలిక దుష్ప్రభావాలలో ఒకటిగా చెబుతూ వెలుగులోకి వచ్చింది. ఈ ‘బ్రెయిన్ ఫాగ్’ దశలో మెదడు అయోమయానికి గురికావడం, మనసుకు మబ్బులు పట్టినట్లుగా మందకొడిగా ఉండిపోవడం, ఆలోచనల్లో స్పష్టత లేకుండా ఉండటం, ఏదీ స్పష్టంగా అనిపించకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వాతావరణంలో మంచు బాగా కమ్మినప్పుడు చూడటానికి ఎదుటి దృశ్యం గోచరించడంలో ఉండే అస్పష్టతలాగానే... మనసుకు లేదా మెదడుకు అదే మంచు ఆవరిస్తే ఆలోచనల్లో, భావాల్లో ఎలాంటి అయోమయంగా / అస్పష్టతతో ఉంటాయో తెలియజెప్పేందుకే ఈ బ్రెయిన్ ఫాగ్ అనే పదం ఉపకరిస్తుంది.

బ్రెయిన్‌ఫాగ్‌లో కనిపించే లక్షణాలు...

● దేనిపైనా ఏకాగ్రత నిలవకపోవడం లేదా ఏదైనా విషయంపై దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బంది కలగడం. ● మనుషుల, ప్రదేశాల పేర్లూ, కొన్ని పదాలు ఠక్కుమని స్ఫురించకపోవడం లేదా మరచిపోవడం. ● మనం చేయాల్సిన పనులు, తదుపరి షెడ్యూల్స్ మరచిపోతూ ఉండటం. ● తీవ్రమైన నిస్సత్తువ లేదా బాగా మందకొడిగా అనిపించడం. ● సాఫీగా ఆలోచించలేకపోవడం, మునపటిలా కాకుండా ఏదైనా ఆలోచనల్లో స్పష్టత వచ్చేందుకు తీవ్రంగా ఇబ్బందిపడాల్సి రావడం.

ఎందుకిలా జరుగుతుందంటే...

రుతుస్రావం ఆగిపోయే ముందుగా మహిళల్లో స్రవించే చాలా రకాల హార్మోన్లు... వీటిల్లోనూ మరీ ముఖ్యంగా ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ వంటివి బాగా తగ్గడంతో హార్మోన్లలో అసమతౌల్యత ఏర్పడుతుంది. ఇవి కేవలం ప్రత్యుత్పత్తి కోసమే కాకుండా మెదడు సరిగా పనిచేయడంలో కూడా బాగా ఉపకరిస్తుంటాయి. ఉదాహరణకు ఈస్ట్రోజెన్ అన్న హార్మోన్ మెదడులోని నాడీకణాల మధ్య కమ్యూనికేషన్ నెరపుతుంటుంది. అలాగే మెదడులో స్రవించే రసాయనాలైన సెరటోనిన్, డోపమైన్ వంటి న్యూరోట్రాన్స్‌మిట్టర్లు తమ బాధ్యతలను నెరవేర్చడంలోనూ ఈస్ట్రోజెన్ తగిన భూమికను పోషిస్తుంది. ఈ హార్మోన్ తగ్గడంతో ప్రత్యుత్పత్తి వ్యవస్థ పనితీరు ఆగడం ఎలాగూ జరిగేదే అయినా దాంతోపాటు మెదడులోని కార్యకలాపాలూ ప్రభావితమవుతాయి. దాంతో మెదడు ఆకృతిలో కూడా కొంతలో కొంత మార్పు తప్పనిసరిగా వస్తుందని ఆధునిక శాస్త్రపరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఉదాహరణకు ఫ్రంటల్ కార్టెక్స్, హిప్పోక్యాంపస్ వంటివి ఉన్న చోటు నుంచి కాస్తంత పక్కకు జరగడం వంటివి. ఈ కారణంగా కొందరు మహిళల్లో వారి జ్ఞాపకశక్తిపైనా అలాగే మూడ్స్‌లో మార్పుల పైనా ప్రభావం పడుతుందని కొన్ని అధ్యయనాల్లో తేలింది.

డాక్టర్ శిల్పారెడ్డి వి.
సీనియర్ గైనకాలజిస్ట్

నిద్రపైనా దుష్ప్రభావాలు...

ఈ బ్రెయిన్‌ఫాగ్ తాలూకు దుష్ప్రభావాలు మెనోపాజ్ వచ్చిన మహిళల నిద్రపైనా పడతాయి. దాంతో వాళ్లు తరచూ నిద్రాభంగానికి గురవుతుండటం జరుగుతుంది (ఒంట్లోంచి ఆవిరులు వస్తుండే హాట్ ఫ్లషెస్, రాత్రిళ్లు తీవ్రంగా చెమటలు పట్టే నైట్ స్వెట్టింగ్ వంటి లక్షణాలు కూడా మహిళల్లో నిద్రలేమి కారణమవుతుంటాయి). ఈ నిద్రలేమి తిరిగి మళ్లీ మెదడును మందకొడిగా చేయడానికి కారణమవుతుంటుంది.



అధిగమించడం ఎలా...

మెనోపాజ్‌లో కనిపించే ఈ బ్రెయిన్‌ఫాగ్‌ను అధిగమించడానికి మంచి జీవనశైలి బాగా ఉపయోగపడుతుంది. కంటినిండా నిద్రపోవడం, మంచి గాఢమైన, నాణ్యమైన నిద్రతోనూ, అన్ని రకాల పోషకాలతో కూడిన మంచి సమతులాహారంతోనూ, క్రమంతప్పకుండా చేసే వ్యాయామాలతో పాటు ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా హాయిగా కాలం గడుపుతూ, తమను తాము బిజీగా పెట్టుకుంటూ నిత్యం మంచి పుస్తకాలు చదవడం, గళ్లనుడికట్టు లేదా క్లిష్టమైన పజిల్స్ సాధించడం లాంటి ‘మెంటల్ ఎంగేజ్‌మెంట్’ కార్యకలాపాలతో గడపడం వల్ల ఈ తరహా బ్రెయిన్‌ఫాగ్ లక్షణాలు చాలావరకు తగ్గుతాయి.

మతిమరపు వస్తుందా అన్నంత ఆందోళన...

బ్రెయిన్‌ఫాగ్ తాలూకు ఈ లక్షణాలతో మెనోపాజ్ దశలో మహిళలకు తమకు మతిమరపు గానీ లేదా అల్జైమర్స్‌గానీ వస్తున్నాయా అంటూ తీవ్రమైన ఆందోళనకు గురవుతుంటారు. అయితే అదృష్టవశాత్తూ ఇవేవీ అల్జైమర్స్‌లాంటి తీవ్రమైన మతిమరపులాంటి సమస్యలను తెచ్చిపెట్టవన్నది వైద్య నిపుణుల మాట. అంతేకాదు... బ్రెయిన్‌ఫాగ్‌తో కనిపించే ఈ లక్షణాన్నీ చాలావరకు తాత్కాలికమేనంటున్నారు.

చికిత్స...

బ్రెయిన్‌ఫాగ్ లక్షణాలు చాలా తీవ్రంగా ఉన్న మహిళలకు వాళ్లలో తగ్గిన హార్మోన్లను భర్తీ చేసే ‘హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ’తో లక్షణాలు అదుపులోకి వస్తాయి. అయితే వాళ్ల సమస్యలకు ఇతరత్రా వేరే కారణాలేవీ లేవని నిర్ధారణ చేసుకున్న తర్వాతే ఈ హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ (హెచ్‌ఆర్‌టీ) ఇస్తారు.

● కాంప్లిమెంటరీ ఫుడ్

అమ్మ పాలతో అదనంగా...

చిన్నారులకు ఆర్నెల్లు నిండేవరకు తల్లిపాలు మినహా ఇతర ఆహారాలేవీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆర్నెల్ల వయసు దాటాకే చిన్న పిల్లలకు ఘనాహారం ఇవ్వడం మంచిదని అనేక అధ్యయనాలూ, నిపుణులూ సిఫార్సు చేస్తున్నారు. ఆర్నెల్లు దాటాక పిల్లలకు క్రమంగా ఘనాహారానికి మార్చే ప్రక్రియలో తల్లిపాలతో పాటు కొద్దికొద్దిగా ఆహారాన్ని ఇచ్చే క్రమంలో వారికి పెట్టే మెత్తటి గుజ్జులాంటి ఫుడ్‌ను ‘కాంప్లిమెంటరీ ఫుడ్’గా చెప్పవచ్చు. అది ఎలా ఇవ్వాలో తెలుసుకుందాం.

కాంప్లిమెంటరీ ఆహారం గురించి ఇటీవల మార్కెట్‌లో యాడ్స్ ద్వారా ప్రచారాలూ, వాణిజ్యపరమైన హడావుడి ఎక్కువగా ఉంటున్నాయి. తమ కంపెనీ ఆహారం వల్ల ఎదిగే పిల్లలకు మంచి పౌష్టికత లభిస్తుందంటూ ఈ తరహా అడ్వర్టైజ్‌మెంట్స్‌లో చెబుతుంటారు. నిజానికి కాంప్లిమెంటరీ ఆహారం అంటే... తల్లిపాలతో పాటు ఆర్నెల్ల వయసు నుంచి పిల్లలకు అదనంగా ఇవ్వాల్సిన అనుబంధ ఆహారం అని చెప్పవచ్చు. కాబట్టి కాంప్లిమెంటరీ ఆహారమనగానే అదేదో తప్పనిసరిగా మార్కెట్‌లో కొని చిన్నారులకు తినిపించాల్సిన ఆహారమంటూ పొరబడాల్సిన / అపోహపడాల్సిన అవసరం లేదు.

ఘనాహారంలో ఇవ్వాల్సిన న్యూట్రిషన్ ఇలా...

ఘనాహారంలో భాగంగా పిల్లలకు మెత్తగా ఉడికించిన అన్నం (రైస్), పప్పులు (దాల్), అరటిపండు గుజ్జుగా చిదిమి ఇవ్వాలి. ఆలూ వంటి ఉడకబెట్టిన కూరగాయలూ మెత్తగా చిదిమి పెట్టవచ్చు. ఘనాహారం మొదలుపెట్టిన నాటి నుంచి చిన్నారులకు కాచి చల్లార్చిన నీళ్లు పడుతూ ఉండాలి. అంతేతప్ప వాణిజ్య ప్రయోజనాలతో మార్కెట్‌లో లభ్యమయ్యే ఆహారాన్నే ఇవ్వాల్సిన అవసరం లేదు.

ఏ మోతాదులోనంటే...

పైన చెప్పిన ఆహారాన్ని ఆర్నెల్ల వయసు నుంచి రోజూ 150 ఎమ్‌ఎల్ పరిమాణంలో రెండు నుంచి మూడు సార్లు తినిపించవచ్చు. పాలు ఎక్కువగా పట్టని పిల్లలకు రోజూ 3 నుంచి 5 సార్లు కూడా తినిపించవచ్చు. ఇక ఎనిమిది/తొమ్మిది నెలలు నిండిన పిల్లలకు పైన పేర్కొన్న ఆహారమేగాక... మెత్తగా చిదిమిన ఇడ్లీ లేదా రోటీ కాస్తంత గట్టిగా వండిన పప్పుతో ఇవ్వవచ్చు. ఇక రవ్వతో కాస్తంత జావలా వండిన ఆహారం (పారిడ్జ్), సపోటా, బొప్పాయి వంటి పండ్లను చిదిమి ఆహారంగా ఇవ్వవచ్చు. ఇవన్నీ కూడా కాంప్లిమెంటరీ ఆహారం కిందికే వస్తాయి.

కాంప్లిమెంటరీ ఆహారం ఎలా ఉండాలంటే...

పిల్లల కడుపుకు నప్పేదీ, సరైనది, మృదువుగా ఉండేది, తేలిగ్గా జీర్ణమయ్యేది, స్థానిక సంస్కృతి ఆమోదించేది, తేలిగ్గా వండగలిగేది, తల్లిదండ్రుల ఆర్థిక స్థోమతను బట్టి వారు భరించగలిగేంత (అఫర్డ్ చేయగలిగేంత) చవకగా దొరికేదని అధ్యయనాల నిర్వచనం. ఇప్పుడంటే దీన్ని ‘కాంప్లిమెంటరీ ఆహారం’గా చెబుతున్నారు గానీ... గతంలో ఘనాహారాన్ని మొదలుపెట్టే ప్రక్రియను ఇంగ్లిష్‌లో ‘వీనింగ్’ అనేవారు. అయితే ఈ ప్రక్రియను వీనింగ్ అనడం అంత సమంజసం కాదని నిపుణుల అభిప్రాయం. నిజానికి వీనింగ్ అంటే పాలు పట్టడాన్ని క్రమంగా ఆపేస్తూ ఘనాహారానికి మళ్లడం అని అర్థం. కానీ పిల్లలకు రెండేళ్లు నిండేవరకు తల్లిపాలు పట్టడాన్ని కొనసాగిస్తూనే ఈ ఘనాహారాన్ని అనుబంధంగా ఇవ్వాలి కాబట్టి దీన్ని ఇప్పుడు అనుబంధ ఆహారం (కాంప్లిమెంటరీ ఫుడ్) అంటున్నారు. ఇక కొద్దిమంది తల్లిదండ్రులు తమ పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో కాస్తంత త్వరగా అంటే... మూడు లేదా నాలుగు నెలల వయసప్పటి నుంచే ఘనాహారాన్ని మొదలుపెడుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ఇలా మొదలుపెట్టిన పిల్లల్లో కొందరికి ఆహారం గొంతులో ఇరుక్కోవడం (చోకింగ్), నీళ్లవిరేచనాలు (డయేరియా), అలర్జీల వంటి లక్షణాలు కనిపించవచ్చు.

అలాగే అనుబంధ ఆహారాన్ని ఆలస్యం ఇవ్వడం మొదలుపెడితే అది వాళ్ల పెరుగుదలపై దుష్ప్రభావం చూపవచ్చు. అందుకే సరైన సమయంలో పిల్లలకు ఘనాహారం / అనుబంధ ఆహారం మొదలుపెట్టడం అన్నది ముఖ్యం. అయితే... ఘనాహారం ఇస్తున్నప్పటికీ పిల్లలకు రెండేళ్లు వచ్చేవరకు తల్లిపాలు ఇవ్వడం చాలా మంచిది. అది భవిష్యత్తులో వాళ్లను ఎన్నో జబ్బుల నుంచి దూరం చేస్తూ... ఆ పిల్లలకు పెద్దవయసు వచ్చాక కూడా రక్షణ ఇస్తూనే ఉంటుంది.

హరిత శ్యామ్ .బి
సీనియర్ డైటీషియన్

గుకేశ్‌కు వరుసగా రెండో ఓటమి

విక్ ఆన్ జీ (నెదర్లాండ్స్): టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్‌కు వరుసగా రెండో పరాజయం ఎదురైంది. శుక్రవారం ఆరో రౌండ్‌లో నొదిర్బెక్ అబ్దుసత్తరోవ్ (ఉజ్బెకిస్తాన్) చేతిలో ఓడిన గుకేశ్... శనివారం ఏడో రౌండ్‌లో అనీశ్ గిరి (నెదర్లాండ్స్) చేతిలో కూడా పరాజయం పాలయ్యాడు. ఏడు రౌండ్‌ల తర్వాత గుకేశ్ ఒకే ఒక రౌండ్‌లో గెలిచి రెండు పరాజయాలు, నాలుగు డ్రాలు నమోదు చేశాడు. మరో భారత ఆటగాడు ప్రజ్ఞానంద, బ్లూబమ్ మథియాస్ (జర్మనీ) మధ్య జరిగిన ఏడో రౌండ్ గేమ్ డ్రాగా ముగియగా, వాన్ ఫారెస్ట్ జోర్డాన్ (నెదర్లాండ్స్) చేతిలో అరవింద్ చిదంబరం ఓడిపోయాడు. ఆరో రౌండ్‌లో తెలంగాణ ఆటగాడు అర్జున్ ఇరిగేశి... బ్లూబమ్ మథియాస్ (జర్మనీ)తో జరిగిన గేమ్‌ను డ్రాగా ముగించాడు. ఏడు రౌండ్‌లు ముగిసే సరికి నాలుగు విజయాలు సాధించిన అబ్దుసత్తరోవ్ (ఉజ్బెకిస్తాన్) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టోర్నమెంట్‌లో 14 మంది గ్రాండ్‌మాస్టర్లు పాల్గొంటుండగా... ప్రతీ ప్రత్యర్థితో ఒక్కో సారి ఆడుతూ ఆటగాళ్లు 13 రౌండ్లలో తలపడాల్సి ఉంటుంది.

బంగ్లాదేశ్ ఖేల్ ఖతం!

- టి20 వరల్డ్ కప్‌నుంచి తప్పించిన ఐసీసీ
- భారత్‌లో ఆడేందుకు నిరాకరించడంతో చర్య
- టోర్నీ బరిలో దిగనున్న స్కాట్లాండ్

దుబాయ్: టి20 వరల్డ్ కప్‌లో భాగంగా తమ మ్యాచ్‌లను భారత్‌లో ఆడేందుకు నిరాకరించిన బంగ్లాదేశ్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చర్య తీసుకుంది. బంగ్లా టీమ్‌ను వరల్డ్ కప్‌నుంచి తప్పిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. జట్టు ఆటగాళ్లు, ఇతర సిబ్బంది భద్రతకు హామీ ఇస్తూ ఎన్నో విధాలుగా నచ్చజెప్పే ప్రయత్నం చేసినా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) తమ మంకు పట్టు వీడలేదు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో టీమ్‌పై ఐసీసీ వేటు వేసింది. ఐసీసీ ర్యాంకింగ్స్ ప్రకారం తర్వాతి స్థానంలో ఉన్న స్కాట్లాండ్ ఈ టోర్నమెంట్‌లో బంగ్లా స్థానంలో బరిలోకి దిగుతుంది. బంగ్లాను తప్పించాలనే ప్రతిపాదనపై ఐసీసీ బోర్డు సమావేశంలో 14 దేశాల ప్రతినిధులు అనుకూలంగా ఓటు వేయగా...కేవలం పాకిస్తాన్ మాత్రం ఆ జట్టుకు మద్దతు పలికింది. దాంతో వేటు లాంఛనంగానే మారింది. టీమ్‌ను వరల్డ్ కప్‌ను తొలగిస్తూ తాము తీసుకున్న నిర్ణయాన్ని ఐసీసీ శుక్రవారం బీసీబీకి తెలియజేసింది. ఐసీసీలోని ఇతర సభ్య దేశాలకు కూడా ఈ సమాచారం అందించింది. టోర్నీకి దూరం కావడం బంగ్లా బోర్డుపై ఆర్థికపరంగా కూడా తీవ్ర ప్రభావం చూపించనుంది. వరల్డ్ కప్‌లో పాల్గొనేందుకు ఇచ్చే 5 లక్షల డాలర్లతో పాటు ఐసీసీనుంచి ప్రతీ ఏటా అందే 27 మిలియన్ డాలర్లు కోల్పోనుంది.

బంగ్లా నిష్క్రమణ నేపథ్యమిదీ...

తాజా పరిణామాలను బట్టి చూస్తే వరల్డ్ కప్‌కు దూరం కావడం బంగ్లా స్వయంకృతమే. ఐపీఎల్ వేలంలో బంగ్లా పేసర్ ముస్తఫిజుర్ రహమాన్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ. 9.50 కోట్లకు సొంతం చేసుకుంది. అయితే బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడులు జరుగుతున్న నేపథ్యంలో అక్కడి ఆటగాడిని ఐపీఎల్‌లో ఆడించాలనే ఆలోచనపై భారత్‌లో తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. వీటికి స్పందిస్తూ కేకేఆర్ యాజమాన్యం ముస్తఫిజుర్‌ను లీగ్ నుంచి తప్పించింది. తమ ఆటగాడిని అర్ధాంతరంగా తొలగించడం బీసీబీకి నచ్చలేదు. దీనిని ఆ దేశ బోర్డు ఒక రకమైన అవమానంగా భావించింది. దాంతో భారత్‌లో తమ ఆటగాళ్లకు భద్రత లేదంటూ కొత్త విషయాన్ని ముందుకు తెచ్చింది. టి20 వరల్డ్ కప్‌లో తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలంటూ డిమాండ్ చేస్తూ వచ్చింది. ఈ అంశంపై స్పందించిన ఐసీసీ బంగ్లాకు నచ్చజెప్పే ప్రయత్నం చేసింది. టోర్నీకి చాలా తక్కువ సమయం ఉండటంతో ఇప్పుడు షెడ్యూల్ మార్పు సాధ్యం కాదని స్పష్టం చేసింది. భారత్‌లో ఆ దేశపు ఆటగాళ్లు, మీడియా, ఇతర సిబ్బందికి ఎలాంటి సమస్య రాకుండా అన్ని రకాలుగా భద్రతాపరమైన ఏర్పాట్లు చేస్తామని కూడా హామీ ఇచ్చారు. అయితే బీసీబీ మాత్రం వెనక్కి తగ్గలేదు. మరో వైపు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మొహసిన్ నఖ్వీ కూడా తమ జట్టు పాల్గొనే అంశంపై కొత్త సందేహాలు రేకెత్తించారు. 'పాకిస్తాన్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే మేం వరల్డ్ కప్‌లో ఆడటం ఆధారపడి ఉంటుంది. మా పీఎం దేశంలో లేరు. ఆయన తిరిగొచ్చాకే దీనిపై తుది నిర్ణయం ప్రకటిస్తాం. ఐసీసీ ఆదేశాలను కాకుండా మేం ప్రభుత్వ నిర్ణయాన్ని పాటిస్తాం' అని ఆయన చెప్పారు.

సిరీస్‌పై గురి...

- నేడు న్యూజిలాండ్‌తో భారత్ మూడో టి20
- రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రసారం

ఇషాన్, సూర్యకుమార్

గువాహటి: సొంతగడ్డపై టి20 ప్రపంచకప్‌నకు ముందు ఆడుతున్న చివరి ద్వైపాక్షిక సిరీస్‌లో టీమిండియా జోరు కనబరుస్తోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆడిన రెండు టి20ల్లోనూ గెలిచిన సూర్యకుమార్ సారథ్యంలోని భారత జట్టు నేడు న్యూజిలాండ్‌తో మూడో మ్యాచ్‌కు సిద్ధమైంది. గత రెండు మ్యాచ్‌ల్లో సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన టీమిండియా... అదే జోష్‌లో ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ఇక్కడే సిరీస్ చేజిక్కించుకోవాలని భావిస్తోంది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో భారత జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. మరో వైపు భారత గడ్డపై తొలిసారి వన్డే సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్ జట్టు... టి20ల్లో మాత్రం ఆ స్థాయి ప్రదర్శన కనబర్చలేకపోతోంది. ముఖ్యంగా టీమిండియా హిట్టర్లను కట్టడి చేయడంలో కివీస్ బౌలర్లు విఫలమవుతున్నారు. మరి సిరీస్‌లో సజీవంగా ఉండాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఎలాంటి ప్రదర్శన కనబరుస్తుందో చూడాలి. పిచ్ బ్యాటింగ్, బౌలింగ్‌కు సమానంగా సహకరించనుండగా... మంచు ప్రభావం ఉండనుంది. టాస్ గెలిచిన జట్టు ఛేదనకే మొగ్గు చూపనుంది.

సంజూ రాణించేనా..!

ఐసీసీ టి20 ప్రపంచకప్‌నకు ముందు భారత జట్టు మరో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడనుండగా... బ్యాటింగ్ ఆర్డర్‌పై టీమ్ మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఒక అంచనాకు వచ్చింది. మెగాటోర్నీలో ఇన్నింగ్స్‌ను ఆరంభిస్తాడనుకుంటున్న సంజూ సామ్సన్ గత రెండు మ్యాచ్‌ల్లో నిరాశ పరిచాడు. అదే సమయంలో రెండో టి20ల్లో ఇషాన్ కిషన్ చెలరేగిపోయాడు. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌లోనైనా సంజూ స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తాడా చూడాలి. ముఖ్యంగా సామ్సన్ పేస్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో విఫలమవుతున్నాడు. దాన్ని అధిగమించకపోతే... మెగా టోర్నీలో తిలక్ వర్మ వస్తే సామ్సన్ స్థానాన్ని ఇషాన్ భర్తీ చేసినా ఆశ్చర్యపోనక్కరలేదు. అభిషేక్ గత మ్యాచ్‌లో 'గోల్డెన్ డకౌట్' అయినా... అతడి దూకుడుపై ఎవరికీ సందేహాలు లేవు. తన దైన రోజున ఒంటి చేత్తో మ్యాచ్‌ను లాగేసుకునే అభిషేక్ నుంచి అభిమానులు అలాంటి సుడిగాలి ఇన్నింగ్స్‌లే ఆశిస్తున్నారు. ఇక సుదీర్ఘ కాలం తర్వాత సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. వరల్డ్‌కప్‌నకు ముందు ఇది జట్టుకు శుభపరిణామం కాగా... మిడిలార్డర్‌లో శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్ రూపంలో ధాటిగా ఆడగల సమర్థులు ఉన్నారు. వీరంతా కలిసికట్టుగా కదం తొక్కితే... మూడో మ్యాచ్‌లోనూ భారీ స్కోరు ఖాయమే. బౌలింగ్‌లో అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, కుల్దీప్, వరుణ్ చక్రవర్తి కీలకం కానున్నారు. గత మ్యాచ్‌కు విశ్రాంతి తీసుకున్న బుమ్రా తిరిగి వస్తే హర్షిత్ బెంచ్‌కు పరిమితం కానున్నాడు.

డారిల్ మిచెల్‌పై ఆశలు

టీమిండియాతో వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో విజృంభించిన డారిల్ మిచెల్‌పై న్యూజిలాండ్ జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. వన్డేల్లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన అతడు టి20ల్లో మాత్రం పెద్దగా మెరవడం లేదు. దీంతో కివీస్ గెలుపుబాట పట్టలేకపోతోంది. ఓపెనర్లు కాన్వే, సీఫెర్ట్ జట్టుకు మెరుపు ఆరంభాలను ఇచ్చినట్లే కనిపిస్తున్నా... ఈ జంట ఎక్కువసేపు నిలవలేకపోతుండటంతో మిడిలార్డర్‌పై భారం పడుతోంది. గత మ్యాచ్‌లో చక్కటి షాట్‌లతో ఆకట్టుకున్న రచిన్ రవీంద్ర అదే జోరు కొనసాగించాలని చూస్తుండగా... గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్‌మన్, సాంట్నర్ కలిసికట్టుగా రాణించాల్సిన అవసరముంది. కెప్టెన్ సాంట్నర్ గత మ్యాచ్‌లో బ్యాట్‌తో ఆకట్టుకున్నా... బౌలింగ్‌లో మాత్రం ప్రభావం చూపలేకపోయాడు. ఫౌల్క్స్ బంతులనైతే టీమిండియా బ్యాటర్లు చీల్చి చెండాడారు. మూడు ఓవర్లలోనే 67 పరుగులు సమర్పించుకున్న అతడు కివీస్ పరాజయానికి ప్రధాన కారణంగా నిలిచాడు. ఈ తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని కివీస్ సమష్టిగా సత్తా చాటాలని భావిస్తోంది.

తుది జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్, సామ్సన్, ఇషాన్, దూబే, హార్దిక్, రింకూ సింగ్, హర్షిత్/బుమ్రా, కుల్దీప్, అర్ష్‌దీప్, వరుణ్ చక్రవర్తి.

న్యూజిలాండ్: సాంట్నర్ (కెప్టెన్), కాన్వే, సైఫెర్ట్, రచిన్, ఫిలిప్స్, డరైల్ మిచెల్, చాప్‌మన్, ఫౌల్క్స్, హెన్రీ, సోధి, డఫీ.



రషీద్

ఆంధ్ర లక్ష్యం 259 ప్రస్తుతం 93/1

- విదర్భతో రంజీ మ్యాచ్

సాక్షి, అనంతపురం: దేశవాళీ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో చక్కటి ప్రదర్శన కనబరుస్తున్న ఆంధ్ర జట్టు విదర్భతో మ్యాచ్‌లో విజయం దిశగా సాగుతోంది. గ్రూప్ 'ఎ'లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో 259 పరుగుల లక్ష్య ఛేదనలో... శనివారం మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 26 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 93 పరుగులు చేసింది. అభిషేక్ రెడ్డి (11) విఫలం కాగా... షేక్ రషీద్ (50 బ్యాటింగ్; 8 ఫోర్లు), శ్రీకర్ భరత్ (27 బ్యాటింగ్; 3 ఫోర్లు) రాణించారు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు అభేద్యంగా 68 పరుగులు జోడించారు. నేడు ఆటకు చివరి రోజు కాగా... చేతిలో 9 వికెట్లు ఉన్న ఆంధ్ర జట్టు లక్ష్యానికి 166 పరుగుల దూరంలో ఉంది. కెప్టెన్ రికీ భుయ్, టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, కరణ్ షిండే, సౌరభ్ కుమార్ బ్యాటింగ్‌కు రావాల్సి ఉంది. గ్రూప్ దశలో ఆడిన 5 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 2 'డ్రా'లతో 22 పాయింట్లు సాధించి పట్టికలో రెండో స్థానంలో ఉన్న ఆంధ్ర జట్టు ఈ మ్యాచ్‌లో గెలిస్తే... క్వార్టర్ ఫైనల్‌కు చేరడం ఖాయమే. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 4/0తో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన విదర్భ జట్టు... 55.2 ఓవర్లలో 191 పరుగులకు ఆలౌటైంది. యశ్ రాథోడ్ (56; 7 ఫోర్లు, 1 సిక్స్), అమన్ మోఖడె (51; 6 ఫోర్లు) అర్ధశతకాలు సాధించగా... రవికుమార్ సమర్థ్ (47) రాణించాడు. ఆంధ్ర బౌలర్లలో సాయితేజ 4 వికెట్లు పడగొట్టగా... సౌరభ్ కుమార్, నితీశ్ రెడ్డి చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

యువ భారత్ హ్యాట్రిక్

- మూడో మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై జయభేరి
- మెరిసిన అంబరీశ్, ఆయుశ్
- అండర్-19 ప్రపంచకప్

మార్కో విలియమ్ ఆల్వేను క్లీన్ బౌల్డ్ చేసిన అంబరీశ్

బులవాయో (జింబాబ్వే): అండర్-19 ప్రపంచకప్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొడుతున్న భారత జట్టు... 'హ్యాట్రిక్' నమోదు చేసుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించిన ఆయుశ్ మాత్రే సారథ్యంలోని యువ భారత జట్టు... శనివారం మూడో మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 7 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం) విజయం సాధించింది. గ్రూప్ 'బి'లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన యంగ్ ఇండియా... 6 పాయింట్లతో పట్టిక అగ్ర స్థానంలో నిలిచింది. చివరి లీగ్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించారు. ఆ తర్వాత మరోసారి వర్షం ముంచెత్తడంతో... 37 ఓవర్లకు సవరించారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు 36.2 ఓవర్లలో 135 పరుగులకు ఆలౌటైంది. కాలమ్ సామ్సన్ (48 బంతుల్లో 37 నాటౌట్; 1 ఫోర్) టాప్ స్కోరర్ కాగా... సెల్విన్ సంజయ్ (28), జాకబ్ కాటర్ (23) కాస్త పోరాడారు. భారత బౌలర్ల ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ ఒక దశలో 22 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి మరింత స్వల్ప స్కోరుకే పరిమితమయ్యేలా కనిపించగా... చివర్లో కాస్త పోరాడి వంద పరుగుల మార్క్ దాటగలిగింది. మన బౌలర్లలో అంబరీశ్ 29 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టగా... హెనిల్ పటేల్ 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అనంతరం లక్ష్యాన్ని 37 ఓవర్లలో 130గా నిర్ణయించగా... భారత జట్టు 13.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 130 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ ఆయుశ్ మాత్రే (27 బంతుల్లో 53; 2 ఫోర్లు, 6 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో రాణించగా... యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (23 బంతుల్లో 40; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. ఫలితంగా భారత జట్టు సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. 'సూపర్ సిక్స్' తొలి మ్యాచ్‌లో మంగళవారం జింబాబ్వేతో తలపడే భారత్... ఫిబ్రవరి 1న ఆదివారం పాకిస్తాన్‌ను ఎదుర్కొంటుంది.

స్కోరు వివరాలు

న్యూజిలాండ్ అండర్-19 ఇన్నింగ్స్: ఆర్యాన్ (సి) అభిజ్ఞాన్ (బి) హెనిల్ 5; హుగో (సి) అభిజ్ఞాన్ (బి) అంబరీశ్ 4; టామ్ జోన్స్ (సి) ఆయుశ్ (బి) అంబరీశ్ 2; స్నేహిత్ రెడ్డి (స్టంప్డ్) అభిజ్ఞాన్ (బి) ఖిలాన్ 10; మార్కో ఆల్వే (బి) అంబరీశ్ 1; కాటర్ (సి) అభిజ్ఞాన్ (బి) ఇనాన్ 23; జస్కరణ్ (సి) ఖిలాన్ (బి) కనిష్క 18; సామ్సన్ (నాటౌట్) 37; సెల్విన్ (సి) విహాన్ (బి) అంబరీశ్ 28; మోరే (బి) హెనిల్ 1; మాసన్ క్లార్క్ (బి) హెనిల్ 4; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం (36.2 ఓవర్లలో ఆలౌట్) 135. వికెట్ల పతనం:** 1-5, 2-9, 3-17, 4-22, 5-22, 6-59, 7-69, 8-122, 9-127, 10-135. **బౌలింగ్:** అంబరీశ్ 8-1-29-4; హెనిల్ పటేల్ 7.2-1-23-3; ఖిలాన్ పటేల్ 7-1-26-1; మొహమ్మద్ ఇనాన్ 7-0-26-1; కనిష్క చౌహాన్ 7-0-30-1.

భారత్ అండర్-19 ఇన్నింగ్స్: ఆరోన్ జార్జ్ (బి) క్లార్క్ 7; వైభవ్ (సి) క్లార్క్ (బి) జస్కరణ్ 40; ఆయుశ్ (సి) మోరే (బి) సెల్విన్ 53; విహాన్ (నాటౌట్) 17; వేదాంత్ (నాటౌట్) 13; ఎక్స్‌ట్రాలు 0; **మొత్తం (13.3 ఓవర్లలో 3 వికెట్లకు) 130. వికెట్ల పతనం:** 1-11, 2-87, 3-101. **బౌలింగ్:** ఫ్లైన్ మోరే 3-0-30-0; మాసన్ క్లార్క్ 3-0-29-1; జస్కరణ్ సంధు 4-0-34-1; సామ్సన్ 1-0-15-0; సెల్విన్ సంజయ్ 2.3-0-22-1.

ప్రతీకకు టెస్టు పిలుపు

ఆస్ట్రేలియాతో ఏకైక టెస్టుకు భారత మహిళల జట్టు ప్రకటన

న్యూఢిల్లీ: మహిళల వన్డే ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యురాలైన ప్రతీక రావల్... తొలిసారి టెస్టు జట్టులో చోటు దక్కించుకుంది. ప్రతీకతో పాటు లెఫ్టార్మ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ, మీడియం పేసర్ క్రాంతి గౌడ్ కూడా మొదటిసారి భారత టెస్టు జట్టుకు ఎంపికయ్యారు. మార్చి 6 నుంచి పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరగనున్న ఏకైక టెస్టు కోసం సెలెక్షన్ కమిటీ శనివారం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు ఈ పర్యటనలో భాగంగా ఆసీస్‌తో 3 టి20లు, 3 వన్డేలు, ఒక టెస్టు మ్యాచ్ ఆడనుంది. పరిమిత ఓవర్ల కోసం ఇప్పటికే జట్లను ప్రకటించగా... తాజాగా టెస్టు జట్టును ఎంపిక చేశారు. వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్‌కు ముందు గాయంతో జట్టుకు దూరమైన ప్రతీక ఇప్పుడు పూర్తి స్థాయిలో కోలుకుంది. ఇక అండర్-19 ప్రపంచకప్ మెరుపులతో భారత టి20 జట్టులోకి వచ్చిన వైష్ణవి ఇప్పుడు సుదీర్ఘ ఫార్మాట్‌లో చోటు దక్కించుకుంది. ఇక వన్డే, టి20 సిరీస్‌లకు ఎంపికైన వికెట్ కీపర్ కమలిని గాయపడటంతో ఆమె స్థానంలో ఉమ ఛెత్రీకి అవకాశం దక్కింది.

భారత మహిళల టెస్టు జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, అమన్‌జ్యోత్ కౌర్, రిచా ఘోష్, ఉమా ఛెత్రీ, ప్రతీక రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, రేణుక ఠాకూర్, స్నేహ రాణా, క్రాంతి గౌడ్, వైష్ణవి శర్మ, సయాలి సత్‌గరే.

డబ్ల్యూపీఎల్‌లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జోరుకు ఢిల్లీ బ్రేక్ వేసింది. గత ఐదు మ్యాచ్‌ల్లో చక్కటి ప్రదర్శన కనబర్చిన బెంగళూరును తమ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో కట్టిపడేసింది. ఫలితంగా స్వల్ప స్కోరుకే పరిమితమైన స్మృతి బృందం... ఆ తర్వాత బౌలింగ్‌లోనూ ఎలాంటి మ్యాజిక్ చేయలేక సీజన్‌లో తొలి ఓటమిని మూటగట్టుకుంది.

- 7 వికెట్ల తేడాతో ఢిల్లీ గెలుపు
- కాప్ ఆల్‌రౌండ్ షో
- మహిళల ప్రీమియర్ లీగ్

మారిజానే కాప్‌కు సహచరుల అభినందన

బెంగళూరుకు తొలి ఓటమి

వడోదర: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)కి తొలి పరాజయం ఎదురైంది. వరుసగా ఐదు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన ఆర్‌సీబీపై శనివారం జరిగిన పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 109 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ స్మృతి మంధాన (34 బంతుల్లో 38; 6 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా... రాధ యాదవ్ (18), జార్జియా వాల్ (11) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. గ్రేస్ హ్యారిస్ (9), గౌతమి (3), రిచా ఘోష్ (5), డి క్లెర్క్ (5) విఫలమయ్యారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో నందిని శర్మ 3 వికెట్లు పడగొట్టగా... మిన్ను మణి, మారిజానే కాప్, చినెల్లి హెన్రీ తలా రెండు వికెట్లు తీశారు. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనలో ఢిల్లీ 15.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 111 పరుగులు చేసి గెలిచింది. వోల్వార్ట్ (38 బంతుల్లో 42 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) జట్టును విజయ తీరాలకు చేర్చగా... షఫాలీ వర్మ (16; 4 ఫోర్లు), కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ (24; 4 ఫోర్లు), కాప్ (19 నాటౌట్; 3 ఫోర్లు) ఆమెకు సహకరించారు. బెంగళూరు బౌలర్లలో సయాలీ సత్‌గరే 2 వికెట్లు పడగొట్టింది. 6 మ్యాచ్‌లాడి 3 విజయాలు, 3 పరాజయాలతో 6 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ పట్టికలో రెండో స్థానానికి చేరింది. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన కాప్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. లీగ్‌లో నేడు విశ్రాంతి దినం కాగా... సోమవారం జరగనున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: గ్రేస్ (సి) వోల్వార్ట్ (బి) కాప్ 9; స్మృతి (సి) నిక్కీ (బి) మిన్ను మణి 38; వాల్ (బి) కాప్ 11; గౌతమి (బి) శ్రీచరణి 3; రిచా (సి) వోల్వార్ట్ (బి) మిన్ను మణి 5; రాధ (సి) లీ (బి) చినెల్లి 18; డి క్లెర్క్ (సి) జెమీమా (బి) చినెల్లి 5; అరుంధతి (ఎల్బీ) (బి) నందిని 2; సయాలీ (బి) నందిని 3; శ్రేయాంక (సి) షఫాలీ (బి) నందిని 7; లారెన్ బెల్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం(20 ఓవర్లలో ఆలౌట్) 109. వికెట్ల పతనం:** 1-36, 2-62, 3-67, 4-69, 5-78, 6-94, 7-97, 8-99, 9-108, 10-109. **బౌలింగ్:** చినెల్లి హెన్రీ 4-0-22-2; కాప్ 4-0-17-2; నందిని 4-0-26-3; శ్రీచరణి 4-0-14-1; స్నేహ రాణా 1-0-10-0; మిన్ను మణి 3-0-18-2.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: షఫాలీ (స్టంప్డ్) రిచా (బి) సయాలీ 16; లిజెల్లీ (సి) వాల్ (బి) సయాలీ 6; వోల్వార్ట్ (నాటౌట్) 42; జెమీమా (సి) స్మృతి (బి) రాధ 24; కాప్ (నాటౌట్) 19; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (15.4 ఓవర్లలో 3 వికెట్లకు) 111. వికెట్ల పతనం:** 1-17, 2-24, 3-76. **బౌలింగ్:** లౌరెన్ బెల్ 4-0-30-0; సయాలీ సత్‌గరే 3-0-18-2; అరుంధతి రెడ్డి 2-0-17-0; శ్రేయాంక 2.4-0-14-0; డిక్లెర్క్ 1-0-9-0; రాధ 2-0-10-1; జార్జియా వాల్1-0-12-0.

జొకోవిచ్ @ 400

- గ్రాండ్‌స్లామ్‌లో రికార్డు విజయం
- ప్రీక్వార్టర్స్‌లో సెర్బియా దిగ్గజం
- ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: స్టార్ ఆటగాడు, వరల్డ్ మాజీ నంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ తన 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ వేటలో మరో అడుగు ముందుకు వేశాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలో ఈ సెర్బియా దిగ్గజం ప్రీక్వార్టర్స్‌లోకి అడుగు పెట్టాడు. శనివారం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో జొకోవిచ్ 6-3, 6-4, 7-6 (7/4)తో బొటిక్ వాన్ డి జాండ్‌షుల్ప్ (నెదర్లాండ్స్)పై విజయం సాధించాడు. ఈ క్రమంలో అరుదైన రికార్డును అతను తన ఖాతాలో వేసుకున్నాడు. గ్రాండ్‌స్లామ్ కెరీర్‌లో జొకోవిచ్‌కు ఇది 400వ విజయం కావడం విశేషం. దీంతో పాటు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అత్యధిక మ్యాచ్‌లు నెగ్గిన రోజర్ ఫెడరర్ (102 మ్యాచ్‌లు) రికార్డును కూడా అతను సమం చేశాడు. వరల్డ్ నంబర్‌వన్, డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సినెర్ (ఇటలీ) కూడా ముందంజ వేశాడు. తీవ్ర వేడి కారణంగా అలసటకు గురై ఇబ్బంది పడిన సినెర్ చివరకు విజయాన్ని దక్కించుకున్నాడు. మూడో రౌండ్‌లో అతను 4-6, 6-3, 6-4, 6-4తో ఇలియట్ స్పిజారి (అమెరికా)పై గెలుపొందాడు. తొమ్మిదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా) మూడో రౌండ్‌లో 7-6 (7/5), 2-6, 6-4, 6-4తో వావ్రింకా (స్విట్జర్లాండ్)పై గెలుపొందాడు. మహిళల విభాగంలో రెండు సార్లు విజేత నవోమీ ఒసాకా (జపాన్) గాయంతో మూడో రౌండ్‌కు ముందు టోర్నీనుంచి తప్పుకుంది. ఇతర మ్యాచ్‌లలో రెండో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్) 6-1, 1-6, 6-1తో కలిన్స్‌కయా (రష్యా)పై, మాడిసన్ కీస్ (అమెరికా) 6-3, 6-3తో ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)పై, పెగులా 6-3, 6-2తో సలెక్‌మెన్‌టోవా (రష్యా)పై గెలిచి ప్రీక్వార్టర్స్‌కు చేరారు.

యూకీ బాంబ్రీ ముందంజ...

పురుషుల డబుల్స్ భారత ఆటగాడు యూకీ బాంబ్రీ మూడో రౌండ్‌లోకి అడుగు పెట్టాడు. బాంబ్రీ – ఆండ్రీ గొరాన్సన్ (స్వీడన్) తమ రెండో రౌండ్ పోరులో 4-6, 7-6 (7/5), 6-3తో సాంటియాగో గొంజాలెజ్ – డేవిడ్ పెల్ జంటపై విజయం సాధించారు. అయితే మరో భారత ఆటగాడు శ్రీరామ్ బాలాజీ పరాజయంతో నిష్క్రమించాడు. రెండో రౌండ్‌లో బాలాజీ – నీల్ ఒబర్‌లీనర్ (ఆస్ట్రేలియా) 5-7, 1-6తో నాలుగో సీడ్ మార్సెల్ అరెవాలో – మేట్ పావిక్ చేతిలో ఓటమి పాలయ్యారు.

పెళ్ళిచూపులు

వధువు కావలెను

2వ పెళ్ళి కులపట్టింపు లేదు 50Yrs B.Tech/ Govt ఆఫీసర్ 5 లక్షలు PM సొంత ఇల్లు + పొలాలు 50 కోట్ల ఆస్తి వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. (పిల్లలు ఉన్న OK) సంప్ర. 8341454870 [HA-783686]

క్రిస్టియన్ మాల /B.Tech/C.Govt. AAO/ LIC Dept/ 1 Lakh. PM/6' ఎత్తు/29 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9908222406 [HA-15909]

వడ్డెర/M.Tech NIT/C.Govt. Asst. మేనేజర్/IOCL/1Lakh. PM/6' ఎత్తు/ 29 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 6305007091 [HA-15909]

SC హిందూ మాదిగ/కట్న ప్రసక్తి లేదు/ B.Tech / Govt. బీట్ ఆఫీసర్/ఫారెస్ట్ Dept/9 Lakhs. PA/5'11 ఎత్తు/30 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 6305007091 [HA-15909]

SC మాదిగ & క్రిస్టియన్ / కట్న ప్రసక్తి లేదు/ B.Tech/Govt. AEE/ ఇరిగేషన్ Dept/14 Lakhs. PA/5'8" ఎత్తు/ 28 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 6304407230 [HA-15909]

ఆర్యవైశ్య/28,5'8" B.Tech/Software Job (100 Cr బిజినెస్ Own Company Proposal) గల అందమైన వరునికి, సాంప్రదాయ కులప్రసక్తి లేని డిగ్రీ చదివిన అందమైన వధువు కావలెను. 8341742398 (డైరెక్ట్) [H-821112]

హిందూ Age 34, 5'7", హైదరాబాద్ లో బిజినెస్ చేసే, కట్నం ఆశించని, అందమైన వరునికి, 1వ, పిల్లలు లేని 2వ మంచి సంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను ✆ 93928 18189 [B-755620]

దూదేకుల 32/5'6" వరంగల్, డిగ్రీ, సొంత ఇల్లు, ల్యాండ్స్, బిజినెస్ చేయు వరునికి తగిన వధువు కావలెను. కట్నం, కుల ప్రసక్తి లేదు(Except SC) Self: 8985773533. [HA-15917]

★★

మాల క్రిస్టియన్స్, వయస్సు 32, 5'8"H, Fair B.Tech., Software, లండన్‌లోజాబ్ కలిగిన వరుడికి వధువు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి కావలెను. ✆ : 77949 11019 [R-1286151]

వరుడు కావలెను

కుల ప్రసక్తి లేదు/35Yrs/విడోవర్ పిల్లలు లేని SC (మాల) మంచి ఉద్యోగం కలిగి వెల్ సెటిల్డ్ గల అందమైన వధువుకి వరుడు కావలెను సంప్ర. 7995004462 [HA-783686]

కుల ప్రసక్తి లేదు అందమైన వధువు మొదటి/ రెండోవ పెళ్ళి అయిన ఒకే 35Yrs/5'4"/డిగ్రీ గుడ్ జాబ్/వెల్ సెటిల్డ్ గుడ్ ఫ్యామిలీ వధువుకి వరుడు కావలెను ఫోన్: 9959501399 [HA-783686]

2వ పెళ్ళి కులపట్టింపు లేదు 37Yrs డిగ్రీ Govt. ఆఫీసర్ 3 లక్షలు PM సొంత ఇల్లు + రెంట్స్ వెల్ సెటిల్డ్ 50 కోట్ల ఆస్తి గల అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్న OK & ఇల్లరికం OK) సంప్ర. 8341454870 [HA-783686]

క్రిస్టియన్ మాదిగ/50 లక్షల ఆస్తి/ CA /చార్టెడ్ అకౌంటెంట్/60,000/-PM/5'4" ఎత్తు/24 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 6305007091 [HA-15909]

SC హిందూ మాల/M.Tech/Govt. Asst. ఇంజినీర్/ట్రాన్స్‌కో/15 లక్షల PA/5'5" ఎత్తు/25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9908222406 [HA-15909]

SC మాల & క్రిస్టియన్/B.Tech/C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/65,000/- PM/5'4" ఎత్తు/25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9676995093 [HA-15909]

యాదవ/B.Tech/MBA/IIT/C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/10 లక్షలు PM/5'4" ఎత్తు/26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9515755529, 9676995093 [HA-15909]

వడ్డెర/B.Tech/C.Govt. బ్యాంక్ P.O/ SBI/55,000/-PM/5'4"ఎత్తు/25సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8341650195 [HA-15909]

రెండోపెళ్ళి/24Y&25Y&26Y&27Y&28Y&29Y& 30Y &31Y&33Y&34Y&35Y&36Y&37Y&39Y&40Y& 41Y&42Y&43Y&44Y&45Y&47Y&48Y&49Y&50Y/ ''మా సేవ''(Since: 1998) ఫోన్: 9291503949 [HA-15909]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Business, BE, 27, 6' 1", Very Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6', Engineer, 300 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MS, 28,5' 7", Business Analyst, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, MHA, 26,5'5", Project Manager, 33Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 26, 5' 8", SWE, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 4", Accenture, SWE, 6 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, LLB, MCA, 29,6'1",45Cr, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 29,6', Engineer, 400K, H1,20 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, DM, 27,5'11",PG Doctor, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MBA,35,5'8", Hyd, Very Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE,25, 5'8", SWE,27LP/A, Hyderabad, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 28, 5' 6", Software Engineer, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad.9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, MCH, 31, 5' 5", Doctor, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE (IIT), 28, 5' 3", 53 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

కమ్మ/50Y/విడో/Govt. పెన్షనర్/సొంత పెంట్రోల్ పంపు/50 ఎకరాల ల్యాండ్/ 6 లక్షల ఆదాయం కోట్ల ప్రాపర్టీ గల వధువుకి FC/BC వరుడు కావలెను. 9030505826 [HA-821229]

క్షత్రియ/50Y/విడో/5'3"/Govt Teacher/ 80K/- PM/ సొంత ఇల్లు/కోచింగ్ సెంటర్/ 1L/-PM పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 9502169643 [HA-821229]

పద్మశాలి/విడో/5'3"/ ఫ్యామిలీ పెన్షనర్ 50,000 PM/పట్టు సారీ బిజినెస్/ 1L/-PM ఆస్తి కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. 7331146405 [HA-821229]

కమ్మ/విడో/Govt rtd(H.M)/పెన్షనర్ సొంత అపార్ట్‌మెంట్ రెంట్స్& /28 ఎకరాల పొలం/ సొంత షాపింగ్ మాల్/5L/-PM కలిగి పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను CNB. 7732054195 [HA-821229]

బ్రాహ్మణ వధువు 25Y/TTC ఫాదర్ లేట్, మధర్ క్యాంటరింగ్ బిజినెస్, 1 సిస్టర్, మ్యారిడ్, శాఖ పట్టింపు లేదు, పౌరహితం అయినా ఓకే. ఫోన్: 8121031369 [HA-15917]

రెడ్డి/విడో/అన్ని వయస్సులు వారికి 1st&2nd సంబంధాలు కలవు/కుల, ఆస్తి పట్టింపు లేదు/45Yrs, డిగ్రీ/బిజినెస్ & స్థిర ఆస్తి కలిగిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం ఓకే). ఫోన్ : 9063623252 [HA-15917]

రెడ్డి/2nd (కుల-ఆస్తి పట్టింపు లేదు) Age: 32, Q: డిగ్రీ, సొంత వ్యాపారం మంచి స్థిరాస్తి గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం ఓకే) అన్నీ వయస్సుల వారికి 1వ/2వ సంబంధాలు కలవు. ఫోన్: 9030062353 [HA-15917]

రెడ్డి/విడో/కుల ఆస్తి ప్రసక్తి లేదు/Age: 35, Q: డిగ్రీ, జాబ్ కలిగిన అందమైయిన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం ఓకే) ఫోన్ : 8074131208 [HA-15917]

మాల: B.Tech (IIT) MBA (IIM), /29Y/ V.Fair/10cr/ నెలకు 2 లక్షల జీతంతో జాబ్ చేస్తున్న వధువు కొరకు (అర్జెంట్)గా సం.ప్ర 81065 01199, 92484 94810 [M-136]

★★

కుల ప్రసక్తి లేదు/విడో/55Y/విజయవాడ, HYD లో సొంత ఇల్లు(రెంట్స్) వెల్‌సెటిల్డ్ పిల్లలులేని ఏబాధర బంధీలేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. 8519803423 [HA-821071]

వేదికలు



శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-8212054]

మనిషి జీవితం శాశ్వతం కానిది ఉన్నంతకాలం సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నారా? మీ జీవిత భాగస్వామి కోసం సంప్ర వ. 40Yr to 65Yr (లేట్ మ్యాచ్ సంబంధాలు చూడబడును.) ఫోన్ :7286031653 [HA-783686]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-01-26వ తేదీ ఉ॥ 10 గం॥లకు 68వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ॥ 2 గం॥లకు 23వ పునర్వివాహ పరిచయ వేదిక, విజయవాడ, KBN కాలేజ్‌లో జరుగును. ✆ 99895 00130, 81064 54284 [B-1133]

★★

వడ్డెర వధువు, వరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి. ఫ్రీ రిజిస్ట్రేషన్. లక్ష్మీ శ్రీనివాస మ్యారేజెస్, ✆ 8985394744. [SCA26011441]

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివా హవేదిక మాత్రమే. ప్రకటన దారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యా సాధ్యాలు, వధూవరుల వివరాల ను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.



ట్రావెల్స్ బస్సు బీభత్సం

- అర్ధరాత్రి వేళ రోడ్డు పక్కన ఆగి ఉన్న బొలేరోను, ఆ వెంటనే ఎదురు వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
- ఒకరు మృతి, 20 మందికి గాయాలు

ప్రమాదానికి గురైన బస్సులు

కొనకనమిట్ల: మార్కాపురం జిల్లా కొనకనమిట్ల మండలం పెదారికట్ల–చినారికట్ల మధ్య శుక్రవారం అర్ధరాత్రి ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చి రోడ్డు పక్కన ఆగి ఉన్న ఓ బొలేరో వాహనాన్ని, ఆ వెంటనే ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో 20 మంది గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు... శుక్రవారం రాత్రి కనిగిరి నుంచి వెదురుకర్రల లోడుతో గిద్దలూరుకు వెళ్తున్న బొలేరో వాహనం చినారికట్ల సమీపంలో మరమ్మతులకు గురైంది. డ్రైవర్ పీరయ్య బొలేరోను రోడ్డు పక్కన నిలిపి వాహనం లోపల నిద్రపోతున్నాడు. అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో వాసవి ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రొద్దుటూరు నుంచి విజయవాడకు వెళుతూ రోడ్డు పక్కన ఆగి ఉన్న బొలేరో వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీకొట్టింది. అదే సమయంలో ఎదురుగా విజయవాడ నుంచి కనిగిరి వస్తున్న ఆర్టీసీ బస్‌ను కూడా ఢీకొంది. దీంతో బొలేరో వాహనంలో ఉన్న వెదురు కర్రలు ట్రావెల్స్ బస్సు ముందు భాగంలోకి చొచ్చుకుపోయాయి. రెండు బస్సుల ముందు భాగాలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో ట్రావెల్స్ బస్సు ముందు సీటులో కూర్చున్న వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు మండలం చిన్నయ్యగారిపల్లెకు చెందిన అన్నపురెడ్డి జనార్దన్‌రెడ్డి (54) పొట్టలోకి వెదురు కర్ర చొచ్చుకుపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రెండు బస్సుల డ్రైవర్లతోపాటు మరో 18 మందికి గాయాలయ్యాయి. వారిలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను కొనకనమిట్ల పోలీసులు కనిగిరి వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. జనార్దన్‌రెడ్డి మృతదేహాన్ని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా, రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొనడంతో వచ్చిన భారీ శబ్దానికి నిద్రలో ఉన్న ప్రయాణికులు ఉలిక్కిపడి లేచి ఏమైందో తెలియక చీకట్లో తీవ్ర భయాందోళనలకు గురై ఆర్తనాదాలు చేశారు.

మృతుడు జనార్దన్‌రెడ్డి(ఫైల్)

రాయలసీమ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి

- అమరావతి కాదు.. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి
- ప్రాంతీయ సదస్సులో సీఈఎస్‌ఎస్ ప్రొఫెసర్ సి.రామచంద్రయ్య

కడప సెవెన్‌రోడ్స్: రానున్న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయించాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కడప నగరంలోని బీసీ భవన్‌లో ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక అధ్యక్షుడు నారాయణరెడ్డి అధ్యక్షతన ప్రాంతీయ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సీఈఎస్‌ఎస్ ప్రొఫెసర్ సి.రామచంద్రయ్య మాట్లాడుతూ.. అభివృద్ధి వికేంద్రీకరణ వల్లే ప్రాంతాల మధ్య సమన్యాయం జరుగుతుందన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం అమరావతి కోసం 1.75 లక్షల ఎకరాలకు పైగా భూమి ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించి, మాస్టర్ ప్లాన్ తయారు చేస్తోందన్నారు. రాజధాని పేరుతో బాబు ప్రభుత్వం ప్రజలపై తీరని ఆర్థిక భారాన్ని మోపుతోందని ధ్వజమెత్తారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు రూ.కోటి మంజూరు చేస్తే లక్ష ఎకరాలకు నీరు అందుతుందని, కానీ బాబు ప్రభుత్వానికి ప్రాజెక్టులపై శ్రద్ధ లేదని విమర్శించారు. రానున్న బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తే రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు శ్యాం ప్రసాద్, వైవీ శివయ్య, జి.నారాయణరెడ్డి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకుడు ఓబయ్య, పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్, పీఆర్‌ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు బూసిపాటి కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వగిరి క్షేత్రంలో అధ్యయనోత్సవాలకు శ్రీకారం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రానికి అనుబంధంగా కొనసాగుతున్న శ్రీపూర్వగిరి (పాతగుట్ట) లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం అర్చకులు అధ్యయనోత్సవాలకు పాంచరాత్ర ఆగమశాస్త్ర అనుసారం శ్రీకారం చుట్టారు. వేడుకల్లో భాగంగా తిరుమంజన మహోత్సవం వైభవంగా చేపట్టారు. సాయంత్రం ఆలయంలో తొళక్కము నిర్వహించారు. అనంతరం దివ్య ప్రబంధ సేవా కాలంలో పారాయణికులు పారాయణాన్ని గావించారు. ఆయా వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ కె.వినోద్‌రెడ్డి, ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, వేద పారాయణికులు, రుత్వికులు, అర్చకులు, ఆలయాధికారులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధనకు కలాలను పదునెక్కిస్తాం

ఖైరతాబాద్ (హైదరాబాద్): బీసీ హక్కుల సాధన ఉద్యమానికి.. తమ కలాలను పదునెక్కిస్తామని బీసీ కవులు, రచయితలు, విద్యావేత్తలు ప్రతిజ్ఞ చేశారు. శనివారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జల దృశ్యం వేదికగా జననాయక్ కర్పూరీ ఠాకూర్ పుస్తకాల ఆవిష్కరణ సభను నిర్వహించారు. బీసీ కవులు, రచయితల మహా సమ్మేళనాన్ని నిర్వహించి బీసీ సాహిత్య, సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని నిర్ణయించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకు సాహిత్య సాంస్కృతిక రంగం క్రియాశీలక పాత్ర పోషించాలని తీర్మానించారు. కర్పూరీ ఠాకూర్ 102వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద.. జూలూరు గౌరీ శంకర్ సంపాదకత్వంలో వెలువడిన జననాయక్ – కర్పూరీ ఠాకూర్‌పై కవితా సంకలనం, వ్యాస సంకలనాలను రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, సామాజిక ఉద్యమకారుడు రాములు ఆవిష్కరించారు.

సత్యదేవుని ప్రసాదం..
ఎలుకలకు ఫలహారం

పాత నమూనా ఆలయ ప్రసాద కౌంటర్‌లో ప్రసాదాన్ని ఆరగించిన మూషికాలు

- ప్రసాదం కొనుగోలు చేయడానికి వెళ్లిన భక్తుల ఆగ్రహం
- సోషల్ మీడియాలో ఎలుకల వీడియో వైరల్
- చిరుద్యోగులపై నెపం నెట్టి ఇద్దరు సస్పెన్షన్

సత్యదేవుని పాత నమూనా ఆలయం వద్ద ప్రసాదం కౌంటర్‌లో ప్రసాదం పొట్లాలపై తిరుగుతున్న ఎలుకలు

ప్రసాదం పొట్లాలపై ఎలుకలు తిరుగుతున్న వీడియో కోసం ఈ క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు

అన్నవరం (కాకినాడ జిల్లా): చంద్రబాబు కూటమి పాలనలో మరో అపచారం జరిగింది. రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలోని శ్రీవీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానాన్ని వివాదాలు వదలడం లేదు. తాజాగా దేవస్థానం తరఫున జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ప్రసాదం కౌంటర్‌లో గోధుమ నూక ప్రసాదం ఎలుకలకు ఫలహారం కావడంతో భక్తుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. ప్రసాదం పొట్లాలపై ఎలుకలు పరుగులు తీస్తూ ఆ ప్రసాదాన్ని తింటున్న వీడియో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే స్వామివారి ప్రసాదం విక్రయాలు చేసేచోట ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఏమిటని హిందూ ధార్మిక సంస్థలతోపాటు భక్తులూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యమే భక్తుల ఆగ్రహానికి కారణం

బుధవారం రాత్రి 11 గంటల సమయంలో జాతీయ రహదారిపై గల సత్యదేవుని పాత నమూనా ఆలయం వద్ద ప్రసాదం కౌంటర్‌లో స్వామివారి ప్రసాదం కొనుగోలు చేయడానికి వెళ్లిన భక్తులు అక్కడ ప్లాస్టిక్ బుట్టలలో నిల్వ ఉంచిన ప్రసాదంపై ఎలుకలు పరుగులు తీయడం గమనించారు. అవి ప్రసాదం ప్యాకెట్‌ను కొరికి తింటుండటాన్ని గమనించి అక్కడ సిబ్బందిని ప్రశ్నించారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహించిన భక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియో రాష్ట్రవ్యాప్తంగా వైరల్ కావడంతో ఆలయ అధికారుల తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి వెంకన్న లడ్డూ తరువాత అంతలా భక్తులు ఇష్టపడేది సత్యదేవుని ప్రసాదం. రత్నగిరిపై గల రెండు ప్రసాదం కౌంటర్లతోపాటు కొండ దిగువన తొలి పావంచా, జాతీయ రహదారిపై పాత, కొత్త నమూనా ఆలయాల వద్ద కౌంటర్లలో స్వామివారి ప్రసాదాన్ని విక్రయిస్తున్నారు. స్వామివారి ప్రసాదం విక్రయాల ద్వారా ఏటా రూ.25 కోట్ల ఆదాయం వస్తోంది. వ్రతాల ఆదాయం తరువాత ఆ స్థాయిలో ఆదాయం వచ్చేది ప్రసాదం విక్రయాల ద్వారానే. పాత నమూనా ఆలయం వద్ద మెష్‌తో తయారు చేయించిన కౌంటర్లు మాత్రమే ఉన్నాయి. ఈ కౌంటర్ వద్ద ప్రసాదం విక్రయాల ద్వారా ఏటా రూ.4 కోట్ల ఆదాయం వస్తోంది. అయినప్పటికీ ఇక్కడ పక్కా భవనం లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. అక్కడ మెష్‌తో తయారు చేసిన కౌంటర్లలో ప్రసాదం విక్రయిస్తున్నారు. ఈ ప్రసాదం కౌంటర్ మెష్‌లకు రంధ్రాలు ఉండటంతో ఎలుకలు లోపలకు వచ్చి స్వామివారి ప్రసాదం తింటున్నాయి. ప్రసాదాలు కొనుగోలు చేసే భక్తులతో నిత్యం ఇక్కడ రద్దీ ఉంటుంది. షెల్టర్, క్యూలు లేకపోవడంతో భక్తులు బయట నిలబడి ప్రసాదం కొనాల్సి వస్తోంది. వానొచ్చినా, ఎండొచ్చినా భక్తులకు ఇబ్బంది తప్పడం లేదు. ఈ ఘటన నేపథ్యంలో ప్రభుత్వం చిరుద్యోగులపై నెపం నెట్టి ఇద్దర్ని సస్పెండ్ చేసింది.

కలుగుల్ని రేకుతో మూసివేయించి.. అద్దాల బిగింపు

భక్తుల నుంచి ఆగ్రహం వ్యక్తం కావడంతో దీనిపై నివేదిక ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం శుక్రవారం అధికారులను ఆదేశించింది. దీంతో దేవస్థానం అధికారులు ఆ ప్రసాదం కౌంటర్లో పనిచేస్తున్న ఉద్యోగి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డును సస్పెండ్ చేశారు. దాంతోబాటు ప్రసాదం కౌంటర్‌కు గల రంధ్రాలను రేకుతో మూసివేయించి, మెష్ చుట్టూ అద్దాలు వేయించారు. ఈ ఘటనపై ఆలయ ఈవో వి.త్రినాథరావును వివరణ కోరగా.. బుధవారం రాత్రి ఇక్కడ ప్రసాదం కౌంటర్‌లోకి ఎలుకలు వచ్చిన నేపథ్యంలో మెష్ చుట్టూ అద్దాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఎలుకలు వస్తున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకురానందున అక్కడ పని చేస్తున్న ఇద్దరిని సస్పెండ్ చేశామని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని తెలిపారు. పాత నమూనా ఆలయం వద్ద ప్రసాదాల విక్రయానికి పక్కా భవనం నిర్మించాలని నిర్ణయించి అంచనాలు రూపొందించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు.

ప్రసాదం కౌంటర్ మెష్‌కు బిగించిన అద్దాలు

విద్యుత్ ప్రసార లైన్ల పనులు వేగవంతం చేయాలి: సీఎస్

సాక్షి, అమరావతి: అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలో 400 కేవీ, 220 కేవీ విద్యుత్ ప్రసార లైన్ల పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. అమరావతిలో విద్యుత్ పనులపై ఉన్నతాధికారులతో ఆయన శనివారం సమీక్షించారు. సవరించిన అలైన్‌మెంట్‌లు, కోర్ అభివృద్ధి ప్రాంతాలను తప్పిస్తూ, గ్రీన్ బఫర్లు, ప్రధాన రహదారి కారిడార్లకు అనుగుణంగా, మాస్టర్ ప్లాన్ ప్రకారం రూపొందించినట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు.

ఉగాదికి 5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

సాక్షి, అమరావతి: ఉగాది నాటికి రాష్ట్రంలో 5 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన ఇళ్లల్లో లబ్ధిదారులు నివాసం ఉండేలా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. లే అవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికను వెంటనే రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం, స్థితిగతులపై మంత్రి శనివారం విజయవాడలోని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో మాట్లాడుతూ..అధికారులు, సిబ్బంది రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలని, ప్రతిరోజు అధికారులు తనిఖీ చేసి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ అరుణబాబు, చీఫ్ ఇంజినీర్ జయరామాచారి పాల్గొన్నారు.

చంద్రబాబు దావోస్ పర్యటన వృథా ప్రయాస

- తెచ్చిన పెట్టుబడుల కన్నా ఖర్చులే అధికం
- మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ధ్వజం

అనంతపురం: పెట్టుబడుల ఆకర్షణ పేరుతో 15 సార్లు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు.. తెచ్చిన పెట్టుబడుల కన్నా, ఈ పర్యటన ఖర్చుల్లోనే రికార్డు సృష్టించారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత సాకే శైలజానాథ్ విమర్శించారు. శనివారం ఆయన అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దావోస్ పర్యటనల్లో చేసుకున్న ఒప్పందాలు, అందులో కార్యరూపం దాల్చి కల్పించిన ఉద్యోగాల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చేస్తున్న చంద్రబాబు సాధించలేని పారిశ్రామిక ప్రగతిని ఐదేళ్ల తన పాలనలో వైఎస్ జగన్ సాధించి చూపారని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే రుజువు చేస్తున్నాయన్నారు. విశాఖ నగరంలోని విలువైన భూములను కేకు ముక్కల మాదిరిగా చంద్రబాబు తన బినామీలకు పంచేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు భూదోపిడీ వెనకున్న బాగోతాలను వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక బట్టబయలు చేస్తామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని విమర్శించారు. నిందితులను వదిలేసి బాధితులపైనే కేసులు నమోదు చేసి వేధిస్తున్న దుస్థితి నెలకొందన్నారు. ప్రజల్లో అసంతృప్తి వచ్చిన ప్రతిసారీ దాన్ని డైవర్ట్ చేయడానికి వైఎస్సార్‌సీపీ నాయకుల మీద తప్పుడు కేసులు పెట్టి.. అరెస్టులు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అనంతపురం జిల్లాలో అనంతపురం, శింగనమల, రాప్తాడు, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గాల్లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. యల్లనూరులో ఈ నెల ఒకటో తేదీన వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ వర్గీయులు దాడి చేయగా.. తిరిగి తమ పార్టీ వారినే నిందితులుగా చేర్చి రిమాండ్‌కు పంపడం శోచనీయమని శైలజానాథ్ అన్నారు.

స్పెషల్ ఫ్లైట్ రహస్య జీవోలు బయట పెట్టండి

- బిల్లుల ఇన్‌వాయిస్‌లు బహిర్గతం చేయాలి
- ప్రత్యేక విమానాల్లో చంద్రబాబు, పవన్, లోకేశ్ జల్సాలు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ డిమాండ్



సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లలో తిరిగే ఖర్చుల ఇన్‌వాయిస్‌లు, బిల్లుల చెల్లింపులకు సంబంధించి ప్రభుత్వం జారీచేసిన రహస్య జీవోలను బయట పెట్టాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమకు మేలు చేస్తారనే ఆశతో ప్రజలు టీడీపీ కూటమికి పట్టంగడితే విచ్చలవిడిగా దుబారా ఖర్చులు, జల్సాలు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని ఏ ముఖ్యమంత్రీ, ఏ బిజినెస్ మ్యాన్ కూడా చంద్రబాబు, పవన్, లోకేశ్ మాదిరిగా హైదరాబాద్ నుంచి షటిల్ సర్వీసులు చేయరని ఎద్దేవా చేశారు. ఏపీలో మంత్రి పదవులు వెలగబెడుతూ వారం వారం హైదరాబాద్‌లో ఏం పని ఉంటుందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు విమాన ప్రయాణాలకు ఏడాదిలో రూ.56 కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని జీఏడీ వెల్లడించిందని, అంతకన్నా ఎక్కువగా తిరుగుతున్న పవన్, లోకేశ్‌కు ఎంత ఖర్చయి ఉంటుందని పుత్తా ప్రశ్నించారు.

ఐదురోజుల్లో పవన్‌కళ్యాణ్ 11 సర్వీసులు..

డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఈనెల 19 నుంచి 23 వరకు రోజూ హైదరాబాద్–విజయవాడ మధ్య ప్రత్యేక విమానాల్లోనే తిరిగాడని, ఒకేఒక్క రాత్రి మాత్రమే విజయవాడలో బసచేశాడని శివశంకర్ వెల్లడించారు. ఈ ఐదు రోజుల్లో 11 సర్వీసులు రానుపోను, మధ్యలో ఒక హెలికాప్టర్ సర్వీస్.. ఉపయోగించుకున్నాడని చెప్పారు. ఇక ప్రతి మంగళవారం అప్పులు చేసి తమ జల్సాలకు రూ.వందల కోట్లు ఖర్చుచేస్తున్న ఈ ముగ్గురు నాయకులకు జెడ్పీటీసీలకు జీతాలు చెల్లించడానికి డబ్బుల్లేవా? అని మండిపడ్డారు.

రాజకీయ కేంద్రాలుగా యూనివర్సిటీలు

- విద్యాలయాల్లో మంత్రి లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం దారుణం
- వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను చంద్రబాబు ప్రభుత్వం రాజకీయ కార్యక్రమాలకు వేదికగా మార్చేసిందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. నాగార్జున యూనివర్సిటీలో మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను టీడీపీ కార్యకర్తలు విద్యార్థులను భయాందోళనలకు గురిచేసేలా ప్రధాన ద్వారం వద్ద కార్లు, బైక్‌లతో హంగామా సృష్టించి కేకులు కట్ చేయడాన్ని తప్పు పట్టారు. నాగార్జున యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో కేకులు కట్ చేసి బోధన, బోధనేతర సిబ్బంది కూడా పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారన్నారు. విద్యార్థులను టీడీపీ కార్యాలయానికి తీసుకెళ్లి రక్తదానం చేయించడం తీవ్ర అభ్యంతరకరమని, వర్సిటీలను రాజకీయాలకు వేదికగా వాడుకోవడం శోచనీయమన్నారు.

ఉన్నత విద్య నిర్వీర్యం

చంద్రబాబు పాలనలో ఉన్నత విద్య పూర్తిగా నిర్వీర్యమైందని, ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థుల ఆకలి కేకలే ఇందుకు నిదర్శనమని రవిచంద్ర మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ, ఒంగోలు ఆంధ్రకేసరి, అనంతపురం ఎస్కే యూనివర్సిటీ వీసీ పోస్టులు నేటికీ ఖాళీగానే ఉన్నాయన్నారు. గతంలో వైఎస్ జగన్ విద్యావేత్తలను వీసీలుగా నియమిస్తే చంద్రబాబు పాలనలో యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోవడంతోపాటు రాజకీయ కేంద్రాలుగా మారిపోయాయన్నారు. ఇప్పటికైనా ఇలాంటి విధానాలను విడనాడి ఉద్యోగాల కల్పనతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని రవిచంద్ర డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

పెద్దలు పెరిగిపోతున్నారు



సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ దేశంలోని సగం రాష్ట్రాలు వృద్ధాప్యం దిశగా పయనిస్తున్నాయి. ఇప్పటికే కేరళ, తమిళనాడు వృద్ధాప్య రాష్ట్రాల కేటగిరీలోకి వెళ్లిపోయాయి. ఆంధ్రప్రదేశ్ 2031 నాటికి వృద్ధాప్య కేటగిరీలోకి వెళ్లనుంది. ఫలితంగా పనిచేసే వారి సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోనుంది. దేశంలో జనాభా పరివర్తన–రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి ఆర్‌బీఐ నివేదిక విడుదల చేసింది. 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న జనాభా వాటా 15 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉంటే ఆ రాష్ట్రాన్ని వృద్ధాప్య రాష్ట్రంగా వర్గీకరిస్తారు. 60 ఏళ్ల వయసు జనాభా 10 శాతం నుంచి 15 శాతం మధ్య ఉంటే ఇంటర్మీడియెట్ రాష్ట్రంగా.. 10 శాతం కంటే తక్కువ ఉంటే యువ రాష్ట్రంగా వర్గీకరిస్తారని ఆర్‌బీఐ నివేదిక స్పష్టం చేసింది. 2026లో ఏపీలో వృద్ధుల జనాభా 14.1 శాతం ఉండగా.. 2031 నాటికి 16.4 శాతానికి, 2036 నాటికి 18.9 శాతానికి పెరుగుతుందని అంచనా. 2016లో దేశంలోని అన్ని రాష్ట్రాలు యువ లేదా ఇంటర్మీడియట్ కేటగిరీలో ఉండగా.. 2026 నాటికి కేరళ, తమిళనాడు 60 ఏళ్లు పైబడిన జనాభాలో 15 శాతం కంటే ఎక్కువ మందితో వృద్ధాప్య వర్గంలోకి ప్రవేశించాయి.

> **2036 నాటికి వృద్ధాప్యవర్గంలోకి మరిన్ని రాష్ట్రాలు..**

2036 నాటికి దేశంలోని సగం కంటే ఎక్కువ రాష్ట్రాలు వృద్ధాప్య వర్గంలోకి వెళ్లిపోతాయని ఆర్‌బీఐ నివేదిక వెల్లడించింది. మిగతా రాష్ట్రాలు ఇంటర్మీడియెట్ కేటగిరీలోకి వెళ్లిపోతాయని, ఏ ఒక్క రాష్ట్రం యువత కేటగిరీలో ఉండదని నివేదిక పేర్కొంది. బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, హర్యానా వంటి రాష్ట్రాలు యువ జనాభాతో నిండి ఉన్నాయని నివేదికలో తెలిపింది. ఈ రాష్ట్రాల్లో పనిచేసే వయసు వారి జనాభా వాటా 2031 నాటికి దాటి పెరుగుతూనే ఉంటుందని పేర్కొంది. ఈ గణాంకాల ప్రకారం తెలంగాణ పదో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రాలు జాతీయ ఆర్థిక వ్యవస్థకు, కార్మిక సరఫరాకు ప్రధాన వనరుగా కూడా పనిచేస్తాయని వివరించింది. జనాభా వయసు ప్రభుత్వ ఆదాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, యువత అధికంగా ఉన్న రాష్ట్రాల్లో, ఎక్కువ మంది ఉద్యోగులు సమర్థవంతంగా పని చేస్తే, ప్రత్యక్ష, పరోక్ష పన్ను వసూళ్లను పెంచే పెద్ద పన్ను ఆధారాన్ని సృష్టించవచ్చని తెలిపింది. పెరిగిన పట్టణీకరణ వల్ల, వ్యవసాయం వంటి పన్ను విధించని రంగాల నుంచి వైదొలగడం ద్వారా ఈ రాష్ట్రాల్లో పన్ను ఆధారాన్ని మరింత పెంచుతుందని నివేదిక పేర్కొంది. అయితే దీనికి విరుద్ధంగా, వృద్ధాప్య రాష్ట్రాల్లో, క్రమంగా తగ్గిపోతున్న శ్రామిక శక్తి దీర్ఘకాలిక వృద్ధి రేటును తగ్గిస్తుందని, తద్వారా పన్ను ఆధారాన్ని, ముఖ్యంగా వ్యక్తిగత ఆదాయ పన్నులను పాక్షికంగా క్షీణింపజేస్తుందని వివరించింది. యువ రాష్ట్రాలు స్థిరంగా బలమైన ఆదాయ సమీకరణను ప్రదర్శిస్తాయని, ఇది అధిక స్థాయి రెవెన్యూ రశీదులు, పన్ను ఆదాయాలు, కేంద్ర బదిలీలలో ప్రతిబింబిస్తాయని, మధ్యస్థ రాష్ట్రాలు సాపేక్షంగా స్థిరమైన ఆదాయ పనితీరును నిర్వహిస్తాయని తెలిపింది. తద్వారా రెవెన్యూ రశీదులు, పన్ను ఆదాయాలు, కేంద్ర బదిలీలలో మిత ఫలితాలు ఉంటాయని పేర్కొంది. వృద్ధాప్య రాష్ట్రాలు బలహీనమైన పనితీరును ప్రదర్శిస్తాయని, అలాగే కేంద్రం నుంచి తక్కువ బదిలీలు ఉంటాయని పేర్కొంది. యువ రాష్ట్రాలు మానవ మూలధన పెట్టుబడులను బలోపేతం చేయడం ద్వారా వారి జనాభా లాభాలను ఉపయోగించుకోవచ్చని, ఇంటర్మీడియెట్ రాష్ట్రాలు వృద్ధాప్యానికి ముందస్తు తయారీతో వృద్ధి ప్రాధాన్యతలను సమతుల్యం చేసుకోవచ్చని తెలిపింది. వృద్ధాప్య రాష్ట్రాలు ఆరోగ్య సంరక్షణ, పెన్షన్, శ్రామికశక్తి విధాన సంస్కరణలతో పాటు ఆదాయ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని ఆర్‌బీఐ నివేదిక సూచించింది.





పీఎస్ హెచ్‌ఎంలను సర్దుబాటు చేయండి

ఏపీ పీఎస్ హెచ్‌ఎం ఫోరం డిమాండ్

సాక్షి, అమరావతి: గతేడాది స్కూల్ అసిస్టెంట్ నుంచి పీఎస్ హెచ్‌ఎంలుగా బదిలీ అయిన ఉపాధ్యాయులను విల్లింగ్ ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ల ఖాళీల్లోకి సర్దుబాటు చేసిన తర్వాతే పదోన్నతులు ఇవ్వాలని విద్యా శాఖను ఏపీపీఎస్ హెచ్‌ఎం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. తద్వారా ఏర్పడే పీఎస్ హెచ్‌ఎం ఖాళీలను ఎస్జీటీల పదోన్నతులతో భర్తీ చేయాలని కోరారు. ఈ ఏడాది చేపట్టే బదిలీల్లో 'సున్నా' సర్వీస్ నిబంధనతో పీఎస్ హెచ్‌ఎంలను విల్లింగ్ ఆధారంగా స్కూల్ అసిస్టెంట్లుగా తిరిగి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఇది పూర్తి చేయకుండా పదోన్నతులిస్తే స్కూల్ అసిస్టెంట్లు నష్టపోతారన్నారు. పీఎస్ హెచ్‌ఎంల సమస్యలను చర్చించేందుకు పీఎస్ హెచ్‌ఎం ఫోరంను రాష్ట్ర విద్యా శాఖ చర్చలకు ఆహ్వానించాలని, లేకపోతే నిరసన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాధనే లక్ష్యం

- వచ్చే నెల 5న ఏపీ జేఏసీ అమరావతి 4వ రాష్ట్ర మహాసభలు
- ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు

మాట్లాడుతున్న ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్)/ఒంగోలు సబర్బన్: న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా ఏపీ జేఏసీ అమరావతి 4వ రాష్ట్ర మహాసభలను ఫిబ్రవరి 5న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భారీగా నిర్వహిస్తున్నామని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శనివారం ఒంగోలులో జిల్లా కార్యవర్గంతో, విజయవాడలో ఏపీ జేఏసీ, అమరావతి ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 5న ఉదయం విజయవాడలో భారీ ర్యాలీ, అనంతరం 10 గంటలకు భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ హాజరవుతారని.. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో మహిళా విభాగం చైర్‌పర్సన్ పారె లక్ష్మి, రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు, ఏపీ జేఏసీ అమరావతి పబ్లిసిటీ సెక్రటరీ నాగేశ్వరరావు, రాష్ట్ర ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ ట్రెజరర్ సంగీతరావు, ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా చైర్మన్ పిన్నిక మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

పది, ఇంటర్ విద్యార్థులకు స్నాక్స్ అందించాలి: ఎస్టీయూ

సాక్షి, అమరావతి: ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రభుత్వం రెండుపూటలా స్నాక్స్ అందించాలని ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్(ఎస్టీయూ) డిమాండ్ చేసింది. విద్యార్థులకు రెండుపూటలా స్నాక్స్ ఇవ్వాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, తమ్మినాన చందనరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ మోడల్ స్కూల్స్‌లోని పది, ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్నాక్స్ అందించేందుకు ప్రతి పాఠశాలకు రూ.3,500, రూ.2,600 చొప్పున నిధులు విడుదల చేశారన్నారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్, మున్సిపల్, ట్రైబల్ తదితర ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని విద్యార్థులను విస్మరించడం తగదన్నారు.

ఆయువు తీసిన ఆన్‌లైన్ బెట్టింగ్

సారంగపూర్: ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసైన ఓ యువ వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో చోటుచేసుకుంది. నిర్మల్ రూరల్ మండలం రాణాపూర్‌కి చెందిన ఎరువుల దుకాణం నిర్వహించే జాదవ్ ప్రేమ్‌కుమార్(39) వ్యాపారంలో రూ.30 లక్షలు నష్టపోయాడు. అప్పులు తీర్చేందుకు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డాడు. క్రమంగా అది వ్యసనంగా మారింది. దీంతో మరో రూ.40 లక్షల వరకు అప్పులు చేయడంతో మొత్తం రూ.70 లక్షల వరకు అప్పు అయింది. అవి తీర్చే మార్గం లేకపోవడంతో ఇంటి నుంచి వెళ్లిపోయి పురుగు మందు తాగాడు. సారంగాపూర్ మండలం చించోలి (బి) మైనారిటీ గురుకుల పాఠశాల సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు శుక్రవారం సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆత్మహత్యగా నిర్ధారించి, కేసు నమోదు చేశారు.

వినేవాడుంటే.. చంద్రబాబు ఏమైనా చెప్పేస్తారు..!

ట్రెండింగ్ # వైరల్

సాక్షి, అమరావతి : వినేవారు అమాయకులనుకుంటారో... లేక తానేం చెప్పినా జనం నమ్మేస్తారనుకుంటారో గానీ చంద్రబాబు ఒక్కోసారి అవునా... నిజమా అని ఆశ్చర్యపోయేలా మాట్లాడుతారు. అలాంటి కొన్ని ఆణిముత్యాలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్‌కు గురవుతున్నాయి.

> దావోస్ పర్యటన నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాతో గొప్పలు చెప్పకోవడానికి ప్రయత్నించిన చంద్రబాబు ఆ క్రమంలో ఏపీకి 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని చెప్పారు. అదో పెద్ద జోక్. పోనీ అది ఆ ఆంగ్ల ఛానల్ విలేకరికి తెలియకపోవచ్చు కాబట్టి సరే అనుకుంటే... ఆ వెంటనే 23 లక్షల కోట్ల ఉద్యోగాలు వస్తాయని చెప్పడంతో న్యూస్ యాంకర్ అవాక్కయి... 'ఏంటి 23 లక్షల కోట్లా?' అని నోరెళ్లబెట్టి ఆశ్చర్యంగా చంద్రబాబుని అడిగారు. అవును, 20 లక్షల కోట్ల నుంచి 23 లక్షల కోట్ల ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు తప్పుడు లెక్కను మళ్లీ చెప్పారు. ప్రస్తుతం ఈ ఇంటర్వ్యూ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

> "సంక్రాంతికి 30 లక్షల మంది వేరే ప్రాంతాల నుంచి ఏపీకి వచ్చారంటే, 3 లక్షల కార్లు హైదరాబాద్ నుంచి ఆంధ్రాకు వచ్చాయంటే.. అది మనం చూపించిన స్ఫూర్తి ఈ రాష్ట్రంలో" అని చంద్రబాబు బహిరంగ సభలో చెప్పడంపై సామాజిక మాధ్యమాల్లో మేధావులు దుమ్మెత్తిపోస్తున్నారు. పండుగకు సొంతూళ్లకు వచ్చే ఆనవాయతీ 40 ఏళ్లకు ముందు నుంచీ ఉందని, అప్పటికి చంద్రబాబు ఎక్కడున్నారని ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రశ్నించారు. అమెరికా నుంచి సెలవులకు డిసెంబర్‌లో ఇండియాకు ఎక్కువ మంది వస్తుంటారని, మేం నింపిన స్ఫూర్తి వల్లే విమానాలు ఫుల్ అయ్యాయని మోదీ అంటే ఎలా ఉంటుందంటూ ఎద్దేవా చేశారు. మూడు రోజుల పండుగకు వచ్చి వెళ్లడం స్ఫూర్తి నింపడం కాదని, వచ్చిన వారు ఇక్కడే ఉండి ఉద్యోగాలు చేసుకునేలా చేస్తే అది స్ఫూర్తి నింపినట్లు అవుతుందని చంద్రబాబును సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లతో ఆడుకుంటున్నారు.

సెస్సు వసూలు చేస్తేనే వేతనాలు!

- ఉద్యోగులను బిచ్చగాళ్లుగా చూస్తున్న చంద్రబాబు ప్రభుత్వం
- రూ.134 కోట్ల ఉద్యోగుల వార్షిక గ్రాంటును రూ.40 కోట్లకు కుదించడం దారుణం
- వెంటనే చెల్లించకుంటే ఆందోళన చేస్తామని ఏపీ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ సంఘం హెచ్చరిక

సాక్షి, అమరావతి: ఏపీ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, పెన్షనర్లకు వేతనాలు, పెన్షన్లు ఇవ్వకుండా చంద్రబాబు ప్రభుత్వం వేధిస్తోందని, వేతనాలు కావాలంటే సెస్సు వసూలు చేసి తీసుకోవాలంటూ తమను అవమానిస్తోందని ఏపీ జిల్లా గ్రంథాలయ సంస్థల రాష్ట్ర పెన్షనర్స్ సంఘం శనివారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక సంస్థల నుంచి గ్రంథాలయ సెస్సు వసూలు చేసుకొస్తే వేతనాలు, పెన్షన్లు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటని సంఘం అధ్యక్షుడు కె.మధుసూదనరాజు, ప్రధాన కార్యదర్శి వి.వెంకటరమణ విమర్శించారు. విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయాలను ప్రభుత్వం సమస్యల వలయంలో పడేసిందని, పాఠకులకు కనీస సదుపాయాలు కల్పించడం లేదని మండిపడ్డారు. ఉద్యోగులు, పెన్షనర్లకు వార్షిక గ్రాంటు రూ.134 కోట్లు ఉండగా, అధికారుల అలసత్వంతో ఆర్థిక శాఖ ఆ మొత్తాన్ని రూ.40 కోట్లకు కుదించిందని, మిగిలిన మొత్తాన్ని సెస్సు నుంచి తీసుకోవాలని చెప్పడం దారుణమన్నారు. ప్రజలు చెల్లించే సెస్సు గ్రంథాలయాల నిర్వహణకే వెచ్చించాలని, దాన్ని సిబ్బంది జీతాలకు కేటాయించడం ఎంతవరకు సబబు అంటూ చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీసం గ్రంథాలయాలకు కరెంటు బిల్లులు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందని, జీతాల్లేక ఇప్పుడు ఉద్యోగులు రోడ్డెక్కే పరిస్థితి దాపురించిందన్నారు. వెంటనే వేతనాలు, పెన్షన్లు విడుదల చేయకుంటే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

మరో మూడు గేదెలను చంపిన పెద్దపులి

- ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలంలో ఘటన
- అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావొద్దన్న పోలీసులు

బుట్టాయగూడెం : ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం గుర్రప్పగూడెం, కోటనాగవరం, మెట్టగూడెం గ్రామాల్లో శనివారం తెల్లవారుజామున పెద్దపులి దాడిచేసి మరో మూడు గేదెలను హతమార్చింది. ఉదయం చనిపోయి ఉన్న గేదెలను చూసి వాటి యజమానులు ఫారెస్ట్ అధికారులకు తెలియజేయగా జంగారెడ్డిగూడెం రేంజ్ అధికారి దుర్గాకుమార్‌బాబు, ములగలపల్లి బీట్ ఆఫీసర్ కుర్సం రాంబాబు, వైల్డ్‌లైఫ్ బృందం మన్యం పులి, కోర్సా రాంబాబు, వి. రాంబాబు, వెంకటేశ్వరరావు, బుచ్చియ్య, తదితరులు సంఘటనా స్థలికి చేరుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, అటవీశాఖ సీసీఎఫ్ వీఎస్ఎన్ మూర్తి, డీఎఫ్ఓ పి. వెంకటసందీప్‌రెడ్డి, తదితరులు కూడా అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు అధైర్యపడొద్దని త్వరలోనే పులిని బంధించి అడవిలోకి పంపిస్తామని చెప్పారు. బుట్టాయగూడెం, జీలుగుమిల్లి పరిధిలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావొద్దని జీలుగుమిల్లి సీఐ వెంకటేశ్వరరావు కోరారు. ఇక పులికి ఆపద చెయ్యాలని ప్రయత్నిస్తే వైల్డ్‌లైఫ్ సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ కంట్రోల్ రూమ్, డయల్ 112, పోలవరం డీఎస్పీ 7382623680, జీలుగుమిల్లి సీఐ 7382608007, బుట్టాయగూడెం ఎస్సై 9440796630 నంబర్లను సంప్రదించాలి.

నేటి నుంచి అంతర్వేదిలో కల్యాణోత్సవాలు

అంతర్వేదిలో కొలువైన స్వామి

సఖినేటిపల్లి : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతర్వేదిలోని లక్ష్మీనరసింహస్వామి వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఇక్కడి స్వయంభూ క్షేత్రంలో స్వామి కల్యాణోత్సవాలను ఆదివారం రథసప్తమి రోజు నుంచి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రథసప్తమి రోజున రథానికి అర్చకులు చేసే పూజలతో తొమ్మిది రోజుల ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. తొలి రోజు సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనంపై స్వామి వారు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. రథసప్తమి రోజున ఆదిదేవుడిని పెళ్లి కొడుకుగా, అమ్మవారిని పెళ్లి కుమార్తెగా అలంకరించి అర్చకులు విశేష పూజలు చేసి, నూతన వస్త్రాలు సమర్పిస్తారు.

ఐఏఎస్, ఐపీఎస్.. ఒక సింపుల్ మ్యారేజ్

తెలంగాణలోని భువనగిరి జిల్లా లింగారెడ్డిగూడేనికి చెందిన సుర్కంటి సుధాకర్‌రెడ్డి–కవిత దంపతుల కుమార్తె శేషాద్రినిరెడ్డి ఐపీఎస్ అధికారిణి. ఏపీలోని కడప జిల్లా చెన్నూరు పట్టణ కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన నేలటూరు రాంసుబ్బారెడ్డి–సావిత్రమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి ఐఏఎస్ అధికారి. ఉన్నతాధికారులైనప్పటికీ వీరు శనివారం చౌటుప్పల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సాదాసీదాగా వివాహం చేసుకున్నారు.

ఎక్కడ ఉంటున్నారు.. ఏం తింటున్నారు

- వాడుతున్న ఫోన్ నుంచి వినియోగిస్తున్న మరుగుదొడ్డి వరకూ వివరాల సేకరణ
- జనాభా గణనలో సేకరించాల్సిన 33 ప్రశ్నలను విడుదల చేసిన కేంద్రం
- 2027 జనగణనకు రూట్ మ్యాప్ సిద్ధం

సాక్షి, అమరావతి: జనగణనకు కేంద్రం సన్నద్ధమవుతోంది. ఈ సారి కుటుంబ వివరాలతో పాటు నివాసం, జీవన స్థితిగతులు, కులం వంటి సమగ్ర వివరాలు సేకరించనున్నారు. 2027లో ప్రారంభం కానున్న జనాభా లెక్కల్లో ఎన్యూమరేటర్ సేకరించాల్సిన 33 అంశాలను కేంద్రం తాజాగా విడుదల చేసింది. 2011లో దేశ జనాభా గణన చేపట్టారు. 2021లో ప్రారంభం కావాల్సిన జనాభా లెక్కలు కరోనా వంటి కారణాలతో వాయిదా పడ్డాయి. ఎట్టకేలకు 2027లో జనగణన చేపట్టడానికి కేంద్రం సిద్ధమైంది. ఈ సారి ప్రతీ ఇంటికి 20 నిమిషాల నుంచి అరగంటకు పైగా సమయం వెచ్చించాల్సి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

సెల్ ఫోన్ టు మరుగుదొడ్డి వరకూ..

ఈ సారి సర్వేలో ప్రతి కుటుంబం పూర్తి వివరాలు సేకరించనున్నారు. వాడుతున్న సెల్ ఫోన్ నుంచి మరుగుదొడ్డి .. నివసిస్తున్న ఇల్లు, ఇంట్లో సౌకర్యాలు, వాహనాలు వంటి సమస్త వివరాలు సేకరిస్తారు. ఆఖరికి ఇంటి గోడ దేనితో నిర్మించారు, పైకప్పు ఏంటి... ఫ్లోరింగ్ ఏ విధంగా ఉంది, ఎన్ని ల్యాప్‌ట్యాప్‌లు.. ఎన్ని స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి.. ఇంటర్నెట్ కనెక్షన్ ఉందా, ఎలాంటి మరుగుదొడ్లు వినియోగిస్తున్నారో కూడా సేకరించనున్నారు. కులం, ఆదాయ మార్గాలు, ఎంతమంది నివసిస్తున్నారు..సొంతిల్లా.. అద్దె ఇల్లా వంటి 33 రకాల వివరాలు సేకరిస్తారు. ఈ వివరాలన్నీ కేవలం జనాభా లెక్కల కోసమేనని కేంద్రం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది.

25వేల చదరపు అడుగుల భారీ జాతీయ పతాకం ప్రదర్శన

వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ వర్సిటీలో శనివారం 25 వేల చదరపు అడుగుల భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. 20 వేల మంది విద్యార్థులు ముక్తకంఠంతో 'వందేమాతరం' గేయాన్ని ఆలపించారు. - రాజానగరం

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

బస్సు కింద పడి వృద్ధుడు మృతి

పాలకొల్లు సెంట్రల్: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు బస్టాండ్‌లో ఓ వృద్ధుడు తన కుమార్తె ఇంటికి వెళ్లేందుకు బస్సు ఎక్కుతూ కాలు జారడంతో అదే బస్సు కింద పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోడూరు మండలంలోని వేడంగి గ్రామం హరిజనపేటకు చెందిన బుడితి పురుషోత్తం (70)కు భార్య భాగ్యవతి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె ఉండి గ్రామంలో, చిన్న కుమార్తె హైదరాబాద్‌లో, కుమారుడు గల్ఫ్‌లో ఉంటున్నారు. పెద్ద కుమార్తె ఉంటున్న ఉండి గ్రామానికి వెళ్లడానికి శనివారం పాలకొల్లు బస్టాండ్‌కు వచ్చిన పురుషోత్తం నరసాపురం నుంచి ఏలూరు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కాలు జారి బస్సు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాణిపాకం అంతరాలయ దర్శనానికి రూ. 500 టికెట్

కాణిపాకం: చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయ స్వామి ఆలయంలో సామాన్య భక్తులకు కూడా అంతరాలయ దర్శనం కల్పించేలా తీర్మానం చేశామని ఈవో పెంచలకిషోర్ వెల్లడించారు. శనివారం జరిగిన పాలక మండలి సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ పాలకమండలి సభ్యులంతా కలిసి సామాన్య భక్తులకు కూడా అంతరాలయ దర్శనం కల్పించేలా తీర్మానించారన్నారు. ఇందుకు రూ.500 టిక్కెట్ ధర నిర్ణయిస్తున్నామన్నారు. ఈ ప్రతిపాదనను ఆమోదం కోసం కమిషనర్‌కు పంపుతున్నామన్నారు.

మామూలిస్తేనే మంజూరు..
బిల్లుల్లో బేరసారాలు!

- ఆప్షన్–3 ఇళ్ల బిల్లుల మంజూరుకు ఫిజికల్ వెరిఫికేషన్
- కింది నుంచి పైదాకా అధికారుల సంతకాలు కావాలని వింత నిబంధన
- గత ప్రభుత్వంలో ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా బిల్లుల చెల్లింపులు
- రూ.50 కోట్ల మేర బిల్లులను నిలిపేసిన చంద్రబాబు ప్రభుత్వం
- కమీషన్ల కోసం అర్రులు చాస్తున్న టీడీపీ నేతలు
- ఎక్కడికక్కడ నిలిచిపోయిన పేదల ఇంటి నిర్మాణాలు

అవినీతిని ప్రోత్సహిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వంలో అవినీతి రోజురోజుకు పెచ్చరిల్లుతోంది. కమీషన్లే లక్ష్యంగా కొత్త విధానాలు తెస్తోంది. రాష్ట్రంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణ బిల్లుల మంజూరులోనూ అక్రమాలకు తెరలేపింది. గృహ నిర్మాణ శాఖలో ఆప్షన్–3 ఇళ్ల నిర్మాణ బిల్లుల మంజూరుకు ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టడంపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా ఆన్‌లైన్‌లోనే బిల్లులు నమోదు చేసి, వివిధ దశల్లో ఆన్‌లైన్ వెరిఫికేషన్ అనంతరం నిర్మాణ ఏజెన్సీలకు నిధులు మంజూరు చేశారు. కానీ నేడు ఆ పరిస్థితికి పూర్తి భిన్నంగా చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

నిమిషాల్లో అయ్యే పనికి రోజులు..

పేదల ఇంటి నిర్మాణం పురోగతి ఆధారంగా వివిధ దశలుగా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయాల్సి ఉంటుంది. బేస్మెంట్, లింటెల్, స్లాబ్ ఇలా ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లు మంజూరు కోసం క్షేత్ర స్థాయిలో పనిచేసే ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ ఉంటారు. గతంలో అయితే ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం డివిజన్, జిల్లా, గృహ నిర్మాణ సంస్థలోని ఇంజినీరింగ్, ఫైనాన్స్ ఇలా వివిధ దశల్లో ఆన్‌లైన్‌లో బిల్లులను పరిశీలించి, ధ్రువీకరించిన అనంతరం చెల్లింపులు ఆటోమేటిక్‌గా అయిపోయేవి. ఇప్పుడున్న చంద్రబాబు ప్రభుత్వం లేఅవుట్‌ల వారీగా బిల్లులను డివిజినల్, జిల్లా, గృహ నిర్మాణ సంస్థలో వివిధ దశల్లో అధికారులు ఫిజికల్‌గా సర్టిఫై చేయాలనే వింత నిబంధన తెచ్చింది. కొత్తగా ప్రవేశపెట్టిన విధానంలో అధికారుల చుట్టూ తిరిగి, వారితో సంతకాలు చేయించుకోవడానికి తీవ్ర అవస్థలు పడుతున్నామని ఏజెన్సీల నిర్వాహకులు గగ్గోలు పెడుతున్నారు. కొందరు అధికారులు బిల్లులు సర్టిఫై చేయడానికి లంచాలు డిమాండ్ చేస్తున్నారని వాపోతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిమిషాలు, గంటల వ్యవధిలో అయిపోయిన బిల్లుల వెరిఫికేషన్ ప్రక్రియ.. ఇప్పుడు ఒక్కో దశకి 10 రోజుల పైనే పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముందుకు సాగని నిర్మాణాలు..

కమీషన్‌లు, లంచాల కోసం వింత విధానాలతో పచ్చనేతలు బిల్లులను పెండింగ్‌లో పెట్టేశారు. ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.50 కోట్ల మేర నిర్మాణ సంస్థలకు బకాయి పడింది. పెద్ద ఎత్తున బిల్లులు నిలిచిపోవడంతో సంస్థలు ఎక్కడికక్కడ నిర్మాణాలు ఆపేశాయి. వైఎస్ జగన్ ప్రభుత్వంలో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం కింద రాష్ట్రంలో 31.19 లక్షల మంది పేద అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇంటి స్థలాలు పంపిణీ చేశారు. జగనన్న కాలనీల్లో 19 లక్షలకు పైగా ఇంటి నిర్మాణాలు చేపట్టారు. ఉచితంగా స్థలం ఇచ్చి, ఆర్థిక సాయం చేసినప్పటికీ ఇంటిని నిర్మించుకోలేని పేదల కోసం ఆప్షన్–3 విధానం ప్రవేశపెట్టారు. ఈ విధానంలో 2.68 లక్షల మందిని ఎంపిక చేసి, ఏజెన్సీల ద్వారా ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆప్షన్–3 విధానం చంద్రబాబు గద్దెనెక్కాక పూర్తిగా పక్కదారి పట్టింది. కమీషన్‌ల కోసం పచ్చ గద్దలు నిర్మాణ సంస్థలను వేధింపులకు గురిచేస్తున్నాయి. ఏజెన్సీల యజమానులతో టీడీపీ నాయకులు కమీషన్‌లు డిమాండ్ చేస్తున్నారు. వీరు డిమాండ్ చేసినంత కమీషన్ ఇవ్వడానికి సిద్ధమైన వారికే బిల్లులు విడుదల చేయాలంటూ అధికారులకు సిఫార్సులు చేస్తున్నారు.

ముందే కూస్తున్న.. కార్పొరేట్ కోయిలలు

- మండపేట పట్టణానికి చెందిన ఓ విద్యార్థి గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేశాడు. రాజమహేంద్రవరంలోని కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ తీసుకున్నాడు. అయితే కళాశాల యాజమాన్యం ఆ ఫీజు.. ఈ ఫీజు అంటూ ఏడాదికి రూ.2.50 లక్షలు వసూలు చేసింది.
- రామచంద్రపురానికి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు విజయవాడలోని ఓ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ కోసం సంప్రదిస్తే ఏసీ హాస్టల్ అయితే రూ. 1.80 లక్షలు, నాన్ ఏసీ అయితే రూ.1.40 లక్షలు ఫీజు కట్టాల్సి ఉంటుందని యాజమాన్యం తెలిపింది. విద్యార్థి కళాశాలలో చేరేవరకూ ఒక తీరు.. చేరిన తర్వాత మరో తీరు అన్నట్లుగా ఉందని తల్లిదండ్రుల ఆవేదన. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఇప్పటి నుంచే అడ్మిషన్ల ప్రక్రియ అనధికారికంగా ప్రారంభించేశారు.

- విద్యార్థులను చేర్పించేందుకు వల
- అనధికారికంగా ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం
- చిరునామాలు సేకరిస్తున్న ప్రతినిధులు
- ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం

రాయవరం: మావి చిగురు తినగానే కోయిల పాడేనా.. కోయిల పాట వినగానే మావి చిగురు తొడిగేనా.. అంటూ ఓ కవి వసంత రుతువు ఆగమనానికి కోయిల పాటకు ఉన్న సంబంధాన్ని తెలిపాడు. అయితే పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచుకోవడానికి మాత్రం అడ్మిషన్ల సమయం రాకుండానే కార్పొరేట్ కోయిలలు ముందుగానే కూస్తున్నాయి. ఆశల కలల సౌధాన్ని తల్లిదండ్రుల వద్ద ఉంచుతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను పెట్టుబడిగా పెట్టి వారికి గాలం వేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు 70 వేల మంది విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్నారు. ఈ ఏడాది మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంకా పరీక్షలు ప్రారంభం కాలేదు.. ఫలితాలు రాలేదు.. అప్పుడే ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం తాయిలాలు ప్రకటిస్తున్నాయి. విద్యార్థులను చేర్పించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అధ్యాపకులు, సిబ్బందికి కమీషన్ల ఆశ చూపి అడ్మిషన్ల ప్రక్రియను మొదలుపెట్టాయి. ఇందుకోసం పీఆర్‌ఓ వ్యవస్థను రూపొందించుకున్నాయి. ఆయా కళాశాలలకు పీఆర్‌ఓలుగా ఉన్న వారు విద్యార్థుల చిరునామాలు, ఫోన్ నంబర్లు సేకరిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారు. ముందుగా అడ్మిషన్లు తీసుకుంటే ఫీజుల్లో రాయితీ అంటూ ఆశ చూపిస్తున్నారు. ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, నీట్ కోచింగ్, హాస్టల్ వసతి, విశాలమైన ప్రయోగశాలంటూ మాయమాటలు చెబుతున్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో చెప్పిస్తున్నారు. ఇప్పుడే అడ్మిషన్లు తీసుకోవాలని... లేదంటే ఫీజు మరింత పెరిగే అవకాశం ఉందంటూ భయపెడుతున్నారు.

డేటా సేకరణ

ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఆయా పాఠశాలల యజమానులకు డబ్బులిచ్చి విద్యార్థుల డేటా సేకరిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల సంఖ్యను బట్టి ఏజెంట్లు, పీఆర్వోలకు కమీషన్లు చెల్లిస్తున్నాయి. దీంతో వారు డబ్బుపై ఆశతో చదువులెలా ఉ న్నా.. బోధ న సరిగ్గా లేకున్నా.. విద్యార్థులను ఇష్టమొచ్చిన కాలేజీల్లో చేర్పిస్తున్నారు. కోరిన కోర్సులో సీటు ఇప్పిస్తామంటూ ఆఫర్లు ఇస్తున్నారు. ముందుగానే సీటు రిజర్వ్ చేసుకోకుంటే కోరిన బ్రాంచిలో సీటు దొరకదని బెదరగొడుతున్నారు.

అప్రమత్తతే ముఖ్యం



తల్లిదండ్రులు తొందరపడి పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక్కసారి కాలేజీల్లో చేరితే తర్వాత ఎవరూ పట్టించుకోరనే విషయం అనుభవమున్న తల్లిదండ్రులు చెబుతున్నారు. గత విద్యా సంవత్సరంలో ఈ విధంగానే ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు, పీఆర్‌ఓల మాటల గారడీలో పడి మోసపోయి చేతులు కాల్చు కున్న తల్లిదండ్రులున్నారు. కార్పొరేట్ కళాశాలలో చేర్పించే ముందు విద్యా ర్థుల అభిప్రాయాలతో పాటు ఆ కళాశాలలో విద్యా నాణ్యత, బోధకుల అనుభవం, ఆ కళాశాలకు చెందిన సీనియర్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులను అడిగి తెలుసుకోవడంతో పాటు హాస్టల్‌లో ఉంచాలనుకుంటే, వసతిపై ఆరా తీసిన తర్వాతే అడ్మిషన్ కోసం మొగ్గు చూపాలి. తమ విద్యా వ్యాపారం కోసం నిత్యం పుస్తకమే ప్రపంచంగా మార్చే కళాశాలలు కోకొల్లలుగా ఉన్నాయి. అలాంటి కళాశాలలో చేర్పిస్తే విద్యార్థి ఒత్తిడికి గురై మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు లేక పోలేదు. తొందర పాటు చర్యలతో కార్పొరేట్ కళాశాల మాయలో పడి ఇబ్బందులు పడకుండా తల్లిదండ్రులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.

అడ్మిషన్ల దందాపై పోరాటం

కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు పీఆర్వోలను నియమించుకుని ఇంటర్ ప్రవేశాల కోసం చేస్తున్న అసత్య ప్రచారాన్ని కట్టడి చేయాలి. పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాకుండానే తాయిలాలు ప్రకటిస్తూ అసత్య ప్రచారం చేసేవారిని అడ్డుకోవాలి. అడ్మిషన్ల దందాపై పోరాట కార్యక్రమాలు రూపొందిస్తాం.

–బి.సిద్ధూ, రాష్ట్ర సహాయ కార్యదర్శి, పీడీఎస్‌యూ, రామచంద్రపురం

విద్య వ్యాపారంగా..

ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల పీఆర్వోలు తల్లిదండ్రుల నంబర్లు సేకరించి మాట్లాడి మభ్యపెడుతున్నారు. ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియను ప్రభుత్వం ప్రకటించే వరకూ చేపట్టరాదు. అయితే విద్యను వ్యాపారంగా మార్చేస్తున్నారు. టాలెంట్ టెస్ట్‌లు, అవగాహన సదస్సుల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల అసత్య ప్రచారాన్ని నియంత్రించాలి.

– సింహాద్రి కిరణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీడీఎస్‌యూ, రాజమహేంద్రవరం

ఊరెళ్లి పోయింది!

సుధాకర్‌నగర్‌లో శిథిలావస్థ గృహాలు



రెడ్డిపాలెంలో గేదెల చావిడిగా మారిన పాఠశాల

'తెల్లావారక ముందే పల్లె లేచింది / తనవారినందరినీ తట్టీ లేపింది' అని అప్పట్లో సినీకవి మల్లెమాల ఓ పాటలో పల్లె సీమల వైభవాన్ని అక్షరబద్ధం చేశారు. అక్కడ పాలావెల్లిలాంటి మనుషులు / పండు వెన్నెల వంటి మనసులు / మల్లెపూల రాశివంటి మమతలు / పల్లెసీమలో కొకొల్లలూ అంటూ ఎంతో గొప్పగా చెప్పారాయన. కానీ ఇవాళ నూజెండ్లలోని కొన్ని గ్రామాల్లో ఆ దృశ్యాలు, ఆ సన్నివేశాలు అదృశ్యమయ్యాయి. పచ్చగా ఉండాల్సిన ఈ సీమలో జనజీవనం దుర్భరమై వలసబాట పడుతున్నారు.

- రికార్డుల్లో గ్రామాలు
- మనుషులు పట్నాల్లో!
- నాడు మాగాణులు
- నేడు సుబాబులు తోటలు
- వలస బాట పట్టిన పల్లెలు

నూజండ్ల: పచ్చని పల్లెలు రానురాను కనుమరుగవుతున్నాయి. పట్టణ సౌకర్యాల కోసం కొందరు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం మరికొందరు గ్రామాలను వీడిపోతున్నారు. పల్నాడు జిల్లా నూజెండ్ల మండల పరిధిలో ఇలా కొన్ని ఊర్లు శిథిలావస్థకు చేరుకోగా మరికొన్ని వలస బాటలో పడుతున్నాయి. మారుమూల గ్రామాల్లో ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉంది. అక్కడ ఉన్న వరి, మిర్చి పండే పంట పొలాల్లో సుబాబులు తోటలు పెంపకం చేపడుతున్నారు.

రికార్డుల్లోనే ఊరు... జనం కానరారు!

ఉదాహరణకు మండల పరిధిలోని సుధాకర్‌నగర్ ఈ కోవకు చేరుతుంది. అటవీ ప్రాంతమైన భూమిని 2005లో డీ ఫారెస్టు చేసి ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. ఖాళీ భూములు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆ విధంగా 30 పైగా కుటుంబాలతో సుధాకర్ నగర్ ఏర్పాటైంది. ప్రభుత్వం సిమెంట్ రోడ్లు, పాఠశాల భవనాలు నిర్మించింది. కనీస సౌకర్యాల పేరుతో అక్కడి వారు కాలక్రమంలో నగరాలకు తరలిపోవటంతో ప్రస్తుతం రెండు మూడు ఇళ్ళు మాత్రమే మిగిలాయి. ప్రస్తుతం ఈ గ్రామ స్థానంలో సుబాబుల్ తోటలు మిగిలాయి. అలాగే కమ్మవారిపాలెంలో నాడు 100 కు పైగా నివాసాలు ఉండగా నేడు ఆ సంఖ్య 25 కి పడిపోయింది. ప్రస్తుతం ముసలివారు తమ పొలాలు చూసుకుంటు స్థానికంగా ఉంటున్నారు. ఇదే వరుసలో రెడ్డిపాలెం ఉంది. గ్రామానికి చెందిన చాలా కుటుంబాలు వ్యాపార రీత్యా ఇక్కడి నుంచి తరలిపోయారు. మిగిలిన కుటుంబాల వారు సమీపంలోని గ్రామం దాట్లవారిపాలెంలో ఉంటున్నారు. ప్రస్తుతం గ్రామం ఆనవాళ్లుగా పాడుపడిన పాఠశాల మాత్రమే ఉంది. ఇదే వరుసలో రవ్వరం సమీపంలోని జె.సి.నగర్, మేకపాడు గ్రామాలు ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎస్సీ కుటుంబాల వారు పనుల కోసం వలస వెళ్లిపోయారు. అక్కడా పదుల సంఖ్యలో మాత్రమే నివాసం ఉంటున్నారు.

సుధాకర్‌నగర్‌లో ప్రభుత్వం నిర్మించిన సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా ఇళ్లు చదును చేసి పెంచిన జామాయిల్ తోటలు

ఆదాయ మార్గాలు పెరగాలి

వ్యవసాయం లాభసాటిగా లేకపోవటం, ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగానే ఉండటంతో వలసలు పెరుగుతున్నాయి. గ్రామాల్లోనూ కనీస సౌకర్యాలు పెంపొందించి పట్టణాలతో సమానంగా ఆదాయ వనరులు పెంచితే కొంత మేర వలసలు నివారించవచ్చని పల్లె ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పల్లె ప్రాంతాలకు సమీపంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు దక్కించుకున్న యువత పల్లెల్లోనే నివాసం ఉండే అవకాశాలు మెరుగవుతాయి.

బొడిచర్లలో అడవిదున్న సంచారం

మార్కాపురం: గుంపు నుంచి తప్పిపోయిన ఓ అడవి దున్న జనావాసంలోకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. మార్కాపురం జిల్లా మార్కాపురం మండలం బొడిచర్ల గ్రామంలో శనివారం ఉదయం అడవి దున్న గ్రామంలో పరిగెత్తుతూ, విచ్చలవిడిగా తిరుగుతూ కనిపించిన వారిపై దూకుతూ పొడిచేందుకు ప్రయత్నిస్తుండటంతో గ్రామస్తులు ఆందోళన చెంది అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ పిచ్చిరెడ్డి సిబ్బందితో కలిసి రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించి అడవి దున్నకోసం గాలింపు చేపట్టారు. అడవిదున్న చెట్లలో, పొలాల్లోకి వెళ్లి ఊరిలోకి వస్తే తమకు సమాచారం అందించాలని, దానిని చంపే ప్రయత్నం, కరెంటు తీగలు పెట్టి షాక్‌పెట్టే ప్రయత్నాలు చేయవద్దని చెప్పారు. తమకు సమాచారం అందిస్తే వెంటనే పట్టుకుంటామని తెలిపారు.

సుమధుర హాస్యం.. రసరమ్య గానం.. భిగువైన కథనం..



ఆ రంగస్థలంపై ఉన్నట్టుండి మంటలు కనిపిస్తాయి. వానలు కురుస్తుంటాయి. మేఘాలు అలా వచ్చి ఇలా పలకరిస్తుంటాయి. వీరబ్రహ్మం కాలజ్ఞానం చెబుతూ కనిపిస్తారు. కృష్ణ పరమాత్ముడు గీతను బోధిస్తూ అభయమిస్తాడు. లవకుశలు వారి అమ్మానాన్నల గొప్పదనాన్ని కీర్తిస్తూ పద్యాలు పాడుతుంటారు. 'సురభి' మాత్రమే చేసే మాయ ఇది. ఏ పాన్ ఇండియా సినిమాకు తీసిపోని రీతిలో వీరి సెట్టింగులు మెప్పిస్తుంటాయి. 140 ఏళ్లుగా వీరు నాటక రంగానికి సేవ చేస్తున్నారు. సకుటుంబ సపరివార సమేతంగా ప్రదర్శనలకు వస్తారు. వారు నాటకాన్ని బతికిస్తున్నారు. నాటకం వారిని బతికిస్తోంది.

ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం

- 140 ఏళ్లుగా నాటక సేవ చేస్తున్న 'సురభి'
- మేకప్పులు, సెట్టింగులు అన్నీ వారివే

శ్రీకాకుళం కల్చరల్: సురభి.. రంగస్థలానికి ఇది మారుపేరు. బుర్రకథలు, హరికథలు వంటివి కాలగర్భంలో కళ్ల ముందే కాలగర్భంలో కలిసిపోతున్నా.. సినిమాలకు, వేరే వైఖరి ప్రదర్శనలకు జనం ఆకర్షితులు అవుతున్నా.. సాధారణ తెలుగును సైతం 'మీమ్స్' భాషలో చంపేస్తున్నా.. వీరు మాత్రం నాటకానికి ఎప్పటికప్పుడు ఆక్సిజన్ అందిస్తున్నారు. నిఖార్సైన నటన అంటే ఏంటో రంగస్థలంపై చేసి చూపిస్తున్నారు. గిన్నిస్ రికార్డులకు ఎక్కిన వీరి ప్రతిభ చూసి తరించాల్సిందే. ఒకానొకప్పుడు ఈ నాటకం చూడడమే అదృష్టం అన్నట్టు వీరి వైభవం సాగింది. సురభి నాటక సంస్థకు 140 ఏళ్ల చరిత్ర ఉంది. కడప జిల్లాలోని సురభి గ్రామంలో స్థాపించారు.

ప్రదర్శనకు వెళ్లాలంటే రూ.3లక్షల ఖర్చు

ఎక్కడికైనా ప్రదర్శనకు వెళ్లాలంటే లారీతో తమ సెట్టింగు సామగ్రిని తీసుకొని వెళ్లాల్సి ఉంటుంది. కేవలం ట్రాన్స్‌పోర్టు ఖర్చే రూ.2 నుంచి రూ.3లక్షలు ఖర్చు అవుతుందని చెపుతున్నారు. అందువల్ల కనీసం నాలుగైదు రోజులపాటు వారికి ఆ ప్రాంతంలో ప్రదర్శనలకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది.

42 మందితో ప్రదర్శనకు

ఎక్కడకు ప్రదర్శనకు వెళ్లాలన్నా 42 మంది కుటుంబాలతోనే వెళతారు. అక్కడ వండుకోవడం కూడా వారే చేస్తూ.. వారి మేకప్ వారే వేసుకుంటారు. టెక్నికల్ వైర్ వర్క్‌లు, రథాలు, గుర్రాలు, బాణాలు వేయడం వంటి ఎన్నో రకాలు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రదర్శనలు చేస్తున్నారు. వీరికి పేరు తెచ్చిన నాటకాలు లవకుశ, మాయాబజార్.

మేకప్ అనంతరం ప్రదర్శనకు సిద్ధమవుతూ..

రంగస్థలాన్ని అదరగొడుతూ..

శ్రీకాకుళంలోని గుడివీధిలో నివాసం ఉండే మల్లాది వెంకటకృష్ణ శర్మ సురభి నాటక సమాజాలతో నెలల తరబడి తిరుగుతూ వారికి ఎన్నో నాటకాలు రాశారు. శ్రీకృష్ణలీలలు, మయాబజార్, లవకుశ, భక్త ప్రహ్లాద, వీరబ్రహ్మంగారి చరిత్ర సుమారుగా 20 కథలు రాశారు.

వెంకటకృష్ణ శర్మ

సురభి ఒక బ్రాండ్‌నేమ్

సురభి అనే మూడు అక్షరాలు ఒక బ్రాండ్‌గా మేము చెప్పుకుంటాం. ఎప్పటికీ శాశ్వతం. దాని పైనే మా బతుకులు సాగుతున్నాయి. చదువుకున్నా మళ్లీ నటించడానికి ఎక్కడ ఉన్నా ఇక్కడికే వస్తాం. – శాంతి, కళాకారిణి

చిన్నతనం నుంచే

నా చిన్నతనం నుంచే నాటక రంగు వేసుకుంటున్నాను. బాల ప్రహ్లాదుడిగా వేషం వేస్తున్నా. ఒక పక్క నాటకాలలో నటిస్తూ చదువుకుంటున్నా. – ధవళిక సాయి, బాల కళాకారిణి

Gold Memories ముత్యాల ముగ్గు

సాక్షి సినిమా

తెలుగుతెర నిగ్గు... బాక్సాఫీస్ రతనాల రగ్గు... ముత్యాల ముగ్గు

పేరున్న హీరో కానీ, పాపులర్ హీరోయిన్ కానీ లేని ఓ చిన్న సినిమా అది. కానీ అప్పట్లో పెద్ద హీరోల భారీ చిత్రాలను సైతం తలదన్ని, బాక్సాఫీస్ బ్లాక్‌బస్టర్‌గా రతనాల రంగవల్లులు తీర్చిదిద్దింది. అది... తెలుగు సినిమా వాకిట చెరగని, చెదరని 'ముత్యాల ముగ్గు'. బాపు - రమణల మార్కు సెల్యులాయిడ్ నిగ్గు. ఓ సినీప్రియుడు అన్నట్టు... ఓ చిన్న టుమ్రీ లాగా మొదలైనా, రిలీజైన కొద్దివారాలకే మంత్ర ముగ్ధం చేసే మహత్తర గజల్‌గా మారిన రసరమ్య సంగీత మాలిక. ఇటీవలే మరణించిన రాజకుమారి ఇందిరా ధన్ రాజ్‌గిర్ వారి 'జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్'లో ఇషాన్ ఆర్య చేసిన ఛాయాగ్రహణ దృశ్యజాలపు అల్లిక. తెరపై నేటికీ వసి వాడిపోని కుటుంబ అనురాగాల నవ మల్లిక.

శ్రీధర్, సంగీత

అది 1975. ఆ ఏడాది ఆరంభమై అప్పటికి ఆరు నెలలు దాటిపోయింది. ఆ సంవత్సరం అప్పటికి తెలుగు చిత్రసీమలో వేళ్ళ మీద లెక్కపెట్టుకోగలిగి నన్ని సినిమాలే విజయం సాధించాయి. ఇంకా చెప్పాలంటే, ఆ ఏడాదే కాదు... అప్పటికి కొంతకా లంగా ఇండస్ట్రీలో అదే పరిస్థితి. ఏటా దాదాపు 70 చలనచిత్రాల నిర్మాణం స్థాయికి తెలుగు సినీ పరి శ్రమ ఎదిగింది కానీ, వాటిలో అతి తక్కువే విజయం అందుకుంటున్న దుఃస్థితి. కష్టాల్లో ఉన్న తెలుగు సినిమా 1976 కల్లా 'స్మాష్' అయిపోవడం ఖాయమని సాక్షాత్తూ అగ్ర హీరో అక్కినేని లాంటి వారు సైతం వ్యాఖ్యానించిన రోజులవి. అదిగో... సరిగ్గా అలాంటి సమయంలో 1975 జూలై 25న చిన్న సినిమాగా వచ్చి, పెద్ద విజయం సాధించి, పరిశ్రమకు కొత్త ఊపిరి పోసిన విచిత్రం... 'ముత్యాల ముగ్గు'.

'లవకుశ'కు... ఆకట్టుకొనే సోషల్ వెర్షన్!

కొత్త హీరో హీరోయిన్లతో, పాత్రధారులెవరికీ మేకప్ లేకుండా, అందులోనూ ఖరీదైన రంగుల్లో సినిమా నిర్మిం చడం ఆ రోజుల్లే ప్రయోగమే కాదు. పరమ మూర్ఖ సాహసం. అయినా, బాపు – రమణ చేశారు. అంతకు ముందు ఎనిమిదిన్నరేళ్ళ క్రితం తెలుగులో తొలిసారిగా పూర్తి ఔట్‌డోర్‌లో నెలరోజుల్లో 'సాక్షి' నిర్మించిన వారిద్దరూ ఈసారి మేకప్ లేకుండా, మొత్తం రంగుల్లో, 40 రోజుల్లో 'ముత్యాల ముగ్గు' తీసి మరోసారి చరిత్ర సృష్టించారు.

అసలు 'ముత్యాల ముగ్గు' మరీ ప్రత్యేకమైన కథేమీ కాదు. సీతను అనుమానించిన శ్రీరామచంద్రుడు, రాజ్యం విడిచి అడవికి వెళ్ళాల్సి వచ్చిన సీత, అక్కడ ఆమెకు కలిగిన కవలపిల్లలు లవకుశులు, పిల్లల వల్ల చివరకు తల్లితండ్రులు తిరిగిచూసుకోవడం... ఇదే ఉత్తర రామాయణంలోని పురాణగాథ. దాన్నే కాస్తంత మార్చి సోషలైజ్ చేసి, పిల్లలే క్రియాశీలంగా వ్యవహరించి తల్లితండ్రుల్ని కలిపితే? అదే 'ముత్యాల ముగ్గు' కథ. కాక పోతే, మొదట అనుకోని కాంట్రాక్టర్ (రావుగోపాలరావు) పాత్రను తర్వాత చేర్చి, కథను మరింత రసవత్తరం చేశారు.

హనుమంతుడి పాత్రను ప్రవేశపెట్టి, దీన్ని సోషియో – ఫ్యాంటసీగా మార్చడం మంచి బాక్సాఫీస్ ఫార్ములా. అంతకు ముందు ఎన్టీఆర్ – యస్వీఆర్ 'దేవాంతకుడు'లో సక్సెసైన ఆ ధోరణిని శోభన్‌బాబును శ్రీకృష్ణుడిగా కనిపిం చేలా చేసి, ఏయన్నార్ 'బుద్ధిమంతుడు'లోనూ బాపు–రమ ణలు వాడారు. అయితే, 'ముత్యాల ముగ్గు'లో అది సంపూ ర్ణతను సంతరించుకొని, పెద్ద పేయింగ్ ఎలిమెంటైంది. తర్వాత పలు చిత్రాలు ఈ సూత్రాన్ని అనుసరించాయి.

ప్రొడ్యూసరైన తెలుగు లెక్చరర్!

విజయవాడ దగ్గర నూజివీడులోని 'ధర్మ అప్పరాయ కళాశాల'లో తెలుగు లెక్చరరైన ఎమ్వీయల్ 'ముత్యాల ముగ్గు'తో నిర్మాత అవతారమెత్తారు. మచిలీపట్నం దగ్గర గూడూరులో జన్మించిన ఆయన పూర్తి పేరు – మద్దాలి వెంకట లక్ష్మీనరసింహారావు. సంక్షిప్తంగా ఎమ్వీయల్. ఆయన స్వతహాగా మంచి కవి, రచయిత, వక్త. వెంకటగిరి సంస్థానం రాజా గారి తమ్ముడి కుమారుడైన ఎం. సుకుమార్ ఆయన శిష్యుడే. ఆ శిష్యుడి కోసం తమకు ఓ సినిమా చేసిపెట్టమని బాపు – రమణల్ని ఎమ్వీయల్ అభ్యర్థించడంతో 'ముత్యాల ముగ్గు' పట్టాలెక్కింది. తీరా మద్రాసు విజయా గార్డెన్స్‌లో పాటల రికార్డింగ్ జరుగుతున్న వేళ... తొంభై వేలిచ్చేసరికే వెంకటగిరి యువరాజా వారు చేతులెత్తేశారు. అయితే, బాపు – రమణల మాట మీద పంపిణీదారులైన 'అన్నపూర్ణ ఫిలిమ్స్' ఆదుకున్నారు. (అప్పట్లో సినీ పంపిణీ రంగంలో ఓ ప్రముఖ సంస్థ అన్నపూర్ణా ఫిలిమ్స్. ఆ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్ వేరెవరో కాదు... ప్రముఖ నిర్మాత 'జగపతి' వి.బి. రాజేంద్ర ప్రసాద్ తమ్ముడు కృష్ణప్రసాద్. నేటి తరానికి అర్థమయ్యేలా చెప్పాలంటే, అగ్రనటుడు జగపతిబాబుకు సొంత బాబాయి. హీరో అక్కినేని సహా పలువురికి ఆ 'అన్నపూర్ణా' పంపిణీ సంస్థలో వాటాలుండేవి). అలా బాపు – రమణ పూనుకొని, ఆ 'అన్నపూర్ణా' వారి సహాయ సహకారాలతో, ఇతర వనరులు కూడా కలుపుకొని పన్నెండున్నర లక్షల్లో 'ముత్యాల ముగ్గు' పూర్తి చేశారు. నిర్మాతగా ఎమ్వీయల్ పేరు, సమర్పకుడిగా సుకుమార్ పేరుతో రిలీజ్ చేశారు. అలా సినీరంగ ప్రవేశం చేసిన ఎమ్వీయల్ ఆ తర్వాత 'గోరంత దీపం', 'స్నేహం', 'మనవూరి పాండవులు', 'తూర్పు వెళ్ళే రైలు', 'ఓ ఇంటి భాగోతం'కు సంభాషణలు రాశారు. అయితే, వేడుక అలవాట్లను వాడుక వ్యసనాలను చేసే రంగుల ప్రపంచం మాయలో పడి, 42 ఏళ్ళ చిన్న వయసులోనే 1986 జనవరి 23న ఎమ్వీయల్ కన్నుమూశారు.



కొత్తవాళ్ళతో కలర్‌ఫుల్ మ్యాజిక్

'ముత్యాల ముగ్గు'లో ప్రధానమైన నాయకుడు, నాయిక... ఇద్దరూ కొత్తవాళ్ళే. మంచి రూపం, కంఠస్వరం ఉన్న నటుడు శ్రీధర్ అంతకు ముందు సహాయక పాత్రల్లో తెరపై కనిపించినా, ఆయనకు హీరోగా ప్రమోషన్ వచ్చింది మాత్రం ఈ చిత్రంతోనే! అలాగే, వరంగల్ నుంచి మద్రాసుకొచ్చి, సంగీతగా పేరు మార్చుకున్న లత (అదే ఆమె అసలు పేరు) హీరోయిన్‌గా ముగ్ధుల్ని చేశారు. తెరపై ప్రేక్షకుల ముందుకు రావడం ఆమెకదే తొలిసారి. నిజానికి, ఎన్టీఆర్ 'తీర్పు' ఆమె నటించిన మొదటి సినిమా. కానీ, రిలీజైన తొలి సినిమా మాత్రం 'ముత్యాల ముగ్గే'! చెంపకు చేర డేసి కళ్ళు, అందం, ముఖంలో అమాయకత్వం, ఆత్మాభిమానాన్ని అలంకారంగా మలుచుకున్న పాత్ర వ్యక్తిత్వం... కలిసి తొలి సినిమాతోనే తారయ్యారు సంగీత.

విలన్ రావుగోపాలరావుతో పాటు ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది అల్లు రామలింగయ్య పోషించిన జోగినాథం పాత్ర. దేవుడి ఆభరణాల దొంగతనం, కోపగించిన కోతి పీకడంతో పిచ్చిపట్టి, అచ్చం కోతి లాగా ప్రవర్తించే సన్నివేశాల్లో అల్లు మార్కు అనుభవం, అపారమైన అభినయ నైపుణ్యం కనిపిస్తాయి. ఆ తరువాత కాలంలో అనేక సినిమాల్లో ఇతర పాత్రల్లో సైతం సందర్భోచితంగా ఈ 'ముత్యాల ముగ్గు' మార్కు అభినయ ఛాయల్ని ఆయన ప్రదర్శించారు. పదే పదే మెప్పించారు.

ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడే అల్లు రామలింగయ్య రెండో కుమారుడు ఆకస్మికంగా మరణించారు. తన వల్ల ఇబ్బంది కలగకూడదని, ఊహించని ఆ పుత్రశోకాన్ని దిగమింగుకుని, వద్దంటున్నా సరే మూడోరోజు నుంచే తిరిగి షూటింగులో పాల్గొన్నారు అల్లు. కష్టాన్ని సైతం పైకి కన పడనివ్వకుండా కెమెరా ముందు కామెడీ పండించారు.

సెల్యులాయిడ్‌పై శిల్ప సౌందర్యం...

కోనసీమ పల్లెపట్టుల్లో, ప్రధానంగా గోదావరి ఒడ్డున పులిదిండి గ్రామంలో తీర్చిదిద్దిన ఈ 'ముత్యాల ముగ్గు'కు బాపు ఏరికోరి ఎంచుకొని, తెలుగు తెరకు పరిచయం చేసిన విలక్షణ ఛాయాగ్రాహకుడు ఇషాన్ ఆర్య. అంతకు ముందే ఎం.ఎస్. సత్యూ దర్శకత్వంలో బలరాజ్ సహానీ నటించగా దేశవిభజన నేపథ్యంలో తీసిన కళాత్మక చిత్రం 'గరమ్ హవా' (1973)తో ఇషాన్ అందరి దృష్టినీ ఆకర్షించారు. అక్కినేని 'అందాల రాముడు' (1973)కే ఆయనను తీసుకుందామని బాపు అనుకున్నా, స్టార్ సినిమా కావడంతో రమణ సలహా మేరకు ఆగారు. అంతా కొత్తవాళ్ళతో తీస్తున్న 'ముత్యాల ముగ్గు'తో ఆ కోరిక తీరింది.

రమణ–బాపు

మేకప్ లేకుండా నటీనటులను సహజంగా చూపిస్తూ... రిఫ్లెక్టర్ల లైటింగ్‌లో వేవేల వేడి ప్రకాశంతో వారిని మాడ్చేయకుండా, శాటిన్ గుడ్డ వాడి కాంతిని బౌన్సింగ్ చేసి, ప్రశాంతంగా... కంటికీ, మనసుకూ ఆహ్లాదం కలిగించేలా చిత్రీకరణ జరపడం ఇషాన్ ఆర్య స్టయిల్. అలా ఆయన సెల్యులాయిడ్‌పై సన్నివేశాలను సౌందర్య శిల్పాలుగా మార్చారు. దానికి తోడు బాపు మార్కు పెయింటింగ్ తరహా కెమెరా ఫ్రేమింగ్, తెర నిండుగా టైట్ క్లోజప్పుల్లో ఆర్టిస్టుల హావభావాలు కలిసేసరికి... ప్రేక్షకులకు మతి పోయింది. సినిమా ఓ విజువల్ పొయిట్రీలా అనిపించింది. ఇషాన్ చూపిన ఆ పంచరంగుల కెమెరా పనితనానికి జాతీయ అవార్డు దక్కింది. తర్వాత 'గోరంతదీపం' (78), 'తూర్పు వెళ్ళే రైలు' (1979)కూ బాపు కెమెరా కన్ను ఇషానే!

కలిసొచ్చిన అనుకోని ఇబ్బంది!

కొన్నిసార్లు అనుకోని ఇబ్బందులు సైతం కలిసొచ్చిన అదృష్టాలుగా మారతాయి. జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్‌లో షెడ్యూల్ పూర్తి చేశాక, విలనైన కాంట్రాక్టర్ రావు గోపాలరావు ఇంటి సీన్లు తీయాలి. అందు కోసం సారథీ స్టూడియోలో సెట్టు బుక్ చేసుకున్నారు. ఎల్లుండి షూటింగ్ అనగా ఇవాళ స్టూడియో వారు పిలిచి, ఆ సెట్ ఎవరో పెద్దవాళ్ళు తీసుకున్నారనీ, వీళ్ళకివ్వడం కుదరదనీ చెప్పారు. ''ఎలాగరా అని బాధపడుతూ రాక్ క్యాజిల్ హోటల్‌లో 'ఉపద్రవాలు' తాగుతూ ఆలోచిస్తున్నాం. ఆ కొండ మీది బండలూ, వాటి చాటున గదులూ, దారులూ, ఆ వెనక చక్కటి లాన్ ఆకర్షించాయి. అంతే... సినిమాలోని కాంట్రాక్టర్ ఇల్లూ, హలం డ్యాన్సూ – మొత్తం అంతా అక్కడ కుదిరిపోయాయి. సినిమా తరహాయే మారిపోయింది'' అని బాపు పేర్కొన్నారు. ఆ హోటల్‌లోనే బస చేస్తూ షూటింగ్ చేశారు.

సాహితీ భావాల త్రివేణి! సంగీత బాణీల అలివేణి!!

మామ కె.వి. మహదేవన్ సంగీతంలో 'ముత్యాల ముగ్గు' పాటలన్నీ అప్పట్లో మహా పాపులర్. అభ్యుదయ కవి ఆరుద్ర, అనుభూతివాద కవి శేషేంద్ర, ఆధునిక గేయ కవి సినారె... ఈ అపురూప త్రయం ఈ సినిమాకు రాసిన సాహిత్యం నేటికీ నిత్యనూతనమే! పలు సంప్రదాయ స్త్రీల పాటల ప్రభావంతో ఆరుద్ర రాయగా, పి. సుశీల ప్రాణం పోసిన 'ముత్యమంతా పసుపు...' పాట ఆల్‌టైమ్ హిట్.

రామకృష్ణ గొంతులో వినిపించే ఆరుద్ర మరో రచన 'ఏదో ఏదో అన్నది...'. ఆ సాహిత్యం, ఆ బాణీ, ఇషాన్ ఆర్య కెమెరా కంటితో కోనసీమ అందాల నడుమ గోదావరిపై ఆ పడవ ప్రయాణం చిత్రీకరణ... అన్నీ కలసి అదో మరపురాని లలిత లావణ్య ప్రణయ గీతం. ఇక, తెలంగాణలో సుప్రసిద్ధమైన మరో జానపద గేయఫణితిని ఎత్తుగడగా చేసుకొని, ప్రేమగీతంగా సినారె మలిచిన 'గోగులు పూచె గోగులు పూచె...' మరో మరపురాని పాట. సినారె రాసిన 'ఎంతటి రసికుడవో తెలిసెరా' అన్న జావళీ... సాహిత్యపు సొంపులు, తెరపై నటి హలం ఒంపులతో గుమ్మెత్తిస్తుంది. నిజానికి, సెకండాఫ్‌లోని 'నిదురించే తోటలోకి...' మినహా మిగతా పాటలన్నీ ఈ సినిమాలో ఫస్టాఫ్‌లోనే వస్తాయి. సెకండాఫ్‌లో వచ్చే ఒక్కటి కూడా నేపథ్యగీతం. కమర్షియల్‌గా అది దుస్సాహసమే! జనం మాత్రం అదేమీ ఆలోచించక హాయిగా చూసేశారు.

సినీతోటలోకి... శేషేన్ పాట ఒకటి వచ్చింది!

ప్రత్యేకంగా చెప్పుకోవాల్సినది... సుప్రసిద్ధ కవి – విమర్శకుడు గుంటూరు శేషేంద్రశర్మ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా రాసిన పాట. 'ఆధునిక మహాభారతం', 'కవిసేన మేనిఫెస్టో' లాంటి రచనలతో సుకవితా వేద్య సుప్రసిద్ధుడైన శేషేంద్ర సినిమాకు పాట రాయడం అదే తొలిసారి. అదే చివరిసారి కూడా! బాపు – రమణల బలవంతం మేరకు ఆయన ఆ పాట రాశారు. అక్షరాక్షరంలో అనుభూతి నింపే శేషేన్ 'నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది...' అన్న ఆ పాటను కూడా అంతే కవితాత్మకంగా రాశారు. సినీగీతాన్ని సైతం నిక్కమైన కవిత్వానికి అచ్చమైన చిరునామాగా మలిచారు. ''శూన్యమైన వేణువులో ఒక స్వరం కలిపి నిలిపింది... ఆకురాలు అడవికి ఒక ఆమని దయ చేసింది'' లాంటి ఆ పాటలోని అనేక పంక్తులే అందుకు ఉదాహరణ. దానికి మామ కట్టిన వరుస, చిత్రీకరణ, కూర్పు... ప్రేక్షకుల స్థాయినీ, అభిరుచినీ పెంచాయి.

సంగీత

ఆల్‌టైమ్ హిట్ డైలాగ్స్‌తో... 'స్టార్' గోపాలరావు!

'ముత్యాల ముగ్గు' సినిమాతో పాటు అందులోని డైలాగులూ అంతే ఫేమస్. నవ్వించే మాటలు, కవ్వించే మాటలు, ఆగి ఆలోచింపజేసే మాటలు... ఒకటా, రెండా... సినిమా అంతా ముళ్ళపూడి వెంకట రమణ రచనా విశ్వరూపం చూడవచ్చు. హీరోయిన్ నోట వినిపించే ''కన్నెపిల్ల మనసు అద్దంలా ఉంటుంది. అందులో తాళి కట్టేవాడి బొమ్మ పడగానే అది పటంగా మారిపోతుంది'', ''సిఫార్సులతో కాపురాలు చక్కబడవు. బతుకులు బాగుపడవు'' లాంటి అర్థవంతమైన డైలాగులు అప్పటికీ ఇప్పటికీ ఆలోచింపజేసేవే. అలాగే, అతిగా పొగిడేవాళ్ళను గమనించి జాగ్రత్తపడాలన్న అంశాన్ని మృదంగ బృందం రూపంలో నవ్విస్తూనే, నషాళానికి అంటేలా చెప్పారు.

అంతకు ముందు అనేక పాత్రలు చేసినా... రావుగోపాలరావును రాత్రికి రాత్రికి సూపర్‌స్టార్‌ను చేసేసిన సినిమా ఇదే. కథలో చెడ్డపనులు చేసే కాంట్రాక్టర్ పాత్రలో రావుగోపాలరావు నటనకూ, తూర్పు గోదావరి జిల్లా మాండలికంలో, చిత్రమైన మాడ్యులేషన్‌తో కూడిన డైలాగులకూ ముచ్చటపడనివారు లేరు. 'వార్ దాన్నిగ తరగ' అనే ఊతపదంతో సహా 'అలోవ లోవ్, డిక్కీలో తొంగోబెట్టేస్తా, కరుసయిపోగలవు, సీరలు సీరలు (ఇంగ్లీష్ 'ఛీర్స్'కు బదులు)...' లాంటి ప్రయోగాలు బాగా పేలాయి. ముఖ్యంగా, సూర్యోదయాన్ని చూస్తూ 'మడిసన్నాక కాసింత కలాపోస నుండాలయ్యా? ఉట్టినే తిని తొంగుంటే మడిసికీ, గొడ్డుకీ తేడా ఏటుంటది?' అంటూ సెక్రటరీ (నటుడు కాకరాల)తో రావుగోపాలరావు జరిపే సంభాషణ సినీచరిత్రలో చిరంజీవి. అలాగే, కనిపించేది కొద్ది క్షణాలే అయినా... కాంట్రాక్టర్ దగ్గరకు వచ్చి 'కాలు కెంతవుద్ది? కాలేజీ సీటు కెంతవుద్ది?' అంటూ చేతితో చిటికెలు వేస్తూ నటుడు మాడా మాట్లాడే సీనూ అంతే!

పబ్లిసిటీ బాగా జరిగి, కలెక్షన్లు పెరగడానికి రావు గోపాలరావు పోషించిన ఆ సాఫ్ట్ విలనీ కాంట్రాక్టర్ పాత్ర, ఆయన డైలాగులు తోడ్పడ్డాయి. అంతే, ఆయన సంభాషణ లున్న సన్నివేశాల్లోని 'ముత్యాల ముగ్గు' డైలాగుల ట్రాక్‌ను గ్రామ్‌ఫోన్ కంపెనీ వారు రెండు ఇ.పి. మోడ్ రికార్డులుగా తీసుకొచ్చారు. అంతకు ముందు అక్కినేని 'సుడిగుండాలు' సినిమా డైలాగులు 78 ఆర్.పి.ఎం. రికార్డులుగా వచ్చినా, ఒక తెలుగు సినిమా డైలాగులు పాపులరై, జనం ఎగబడి ఆ డైలాగ్ రికార్డుల్ని కొనడం అదే మొదటిసారి. అప్పట్లోనే అవి పది వేల జతల రికార్డులు అమ్ముడవడం మరో పెద్ద రికార్డ్. వాటి అమ్మకంపై ఇచ్చే 10 శాతం రాయల్టీతో ఆ రోజుల్లోనే రమణకు ఏకంగా రూ. 40 వేలొచ్చింది. ఆ తర్వాత ఎన్టీఆర్ 'కర్ణ' ('77) సహా వరుసగా అనేక హిట్ చిత్రాల డైలాగ్స్ అప్పటి ఎల్.పి. రికార్డుల పద్ధతిలో రిలీజై, ఆకర్షించాయి.

రావు గోపాలరావు

జనాకర్షక మార్కెటింగ్ వ్యూహాలు

బెజవాడకు చెందిన ప్రసిద్ధ అన్నపూర్ణ ఫిల్మ్స్ పంపిణీ చేసిన 'ముత్యాల ముగ్గు' ప్రచారంలోనూ కొత్త పుంతలు తొక్కింది. రిలీజ్ రోజున మార్నింగ్ షో, మ్యాట్నీలకు ప్రేక్షకులందరికీ 'ముత్యాల ముగ్గు' లాకెట్లు ఉచితంగా ఇచ్చారు. ఆ మార్కెటింగ్ ఎత్తుగడ మంచి మౌత్ పబ్లిసిటీ తెచ్చింది. అంతటితో ఆగలేదు. విజయవాడ లాంటిచోట్ల అప్పట్లో ప్రత్యేకంగా అరచేతి సైజులో పాటల పుస్తకం ప్రచురించి, మహిళలకు థియేటర్ల వద్ద ఉచితంగా ఇచ్చేవారు. అది పాటల పుస్తకమే కాదు. ముగ్గుల పుస్తకం కూడా. ఆ చిన్నసైజు పుస్తకానికి అప్పట్లో భలే క్రేజుండేది.

పోటాపోటీలో... 300 రోజుల బంపర్‌హిట్

1975 జూలై చివరలో 'ముత్యాల ముగ్గు' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఒకపక్కన ఎన్టీఆర్ 'అన్నదమ్ముల అనుబంధం' అప్పటికే రిలీజై, జోరు మీదుంది. మరోపక్కన రంగనాయకమ్మ పాపులర్ నవల ఆధారంగా, వరుస హిట్ల మీదున్న శోభన్‌బాబు 'బలిపీఠం' వచ్చి వారమే అయింది. వేరొకపక్క కృష్ణ – వాణిశ్రీ జంటగా కాశ్మీర్ లాంటి సుందర ప్రదేశాల్లో కె.ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో 'చీకటి వెలుగులు' వచ్చి రెండే వారాలైంది. ఇక, 'ముత్యాల ముగ్గు' వచ్చిన వారం రోజులకల్లా కృష్ణంరాజు 'నాకూ స్వతంత్రం వచ్చింది' రిలీజైంది. 'ముత్యాల ముగ్గు' వచ్చి ఇరవై రోజులైందో లేదో, శోభన్‌బాబు 'జేబుదొంగ' (1975 ఆగస్ట్ 15) సైతం వచ్చి చేరి, హిట్టయింది.

అదిగో... అలాంటి గట్టి పోటాపోటీ సమయంలో, అందరు స్టార్ హీరోల సినిమాల మధ్య ఎలాంటి స్టార్లూ లేకుండా రిలీజైన 'ముత్యాల ముగ్గు' బ్లాక్‌బస్టర్ సూపర్ హిట్టవడం అసాధారణ విషయం. మొదటి వారం కాస్త అటూ ఇటూగా ఉన్నా, రెండోవారం అందుకున్న సినిమా కలెక్షన్లు, మూడోవారానికల్లా బాగా పుంజుకొని, ఆపైన ఆగకుండా దూసుకుపోయింది. మొత్తం 28 కేంద్రాల్లో 29 థియేటర్లలో రిలీజైన 'ముత్యాల ముగ్గు' 12 కేంద్రాల్లో శతదినోత్సవం చేసుకుంది. చిత్రంగా జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లు రెంటిలోనూ వేర్వేరుగా వంద రోజులు ఆడడం విశేషం. ఫస్ట్ సెట్‌లో విడుదలైన విజయవాడ, విశాఖ, రాజమండ్రి, హైదరాబాద్, తిరుపతి... 5 కేంద్రాల్లో రజతోత్సవాలు జరుపుకొంది. సెకండ్ సెట్‌లో రిలీజైన మరో కేంద్రం బెంగుళూరులోనూ 'మినర్వా'లో ఆపైన సిల్వర్ జూబ్లీ చేసుకొంది. అక్కడ ఏకంగా 200 రోజులు నడిచింది. ఇక, తిరుపతి 'మినీ ప్రతాప్'లో 260 రోజులు ఆడింది. హైదరాబాద్‌లో షిఫ్టులతో 300 రోజులు నడిచింది. 'ముత్యాల ముగ్గు' శతదినోత్సవం 1975 నవంబర్ 1 హైదరాబాద్ సుదర్శన్ థియేటర్‌లో జరగగా, త్రిశత దినోత్సవాన్ని 1976 మే 21న మద్రాస్ న్యూవుడ్ ల్యాండ్స్‌లో నిర్వహించారు. తర్వాత వారానికి మే 29న బాపు–రమణల మరోహిట్ 'భక్త కన్నప్ప' వచ్చింది.

రాజ ప్రాసాదంలో...

'ముత్యాల ముగ్గు' అనగానే గుర్తొచ్చేది ఆ సినిమాలో కీలక భాగం షూటింగ్ జరిగిన 1890 నాటి జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్. ఇటీవలే మరణించిన రాజకుమారి ఇందిరా ధన్‌రాజ్‌గిర్ తాత తండ్రులు కట్టించిన ప్రాసాదం ఇది. ఒకప్పుడు యావత్ దక్షిణ భారతదేశంలో నిజామ్ ప్రభువు తర్వాత అత్యంత సంపన్న కుటుంబం వారిదే. మహరాజ్ నర్సింగ్‌గిర్ ధన్‌రాజ్‌గిర్ జ్ఞాన్ బహదూర్ అప్పట్లో నిజామ్ ఆస్థానంలో ప్రముఖ వర్తకుడు, బ్యాంకర్. రాజా నరసింగ్‌గిర్ ఒకానొక సమయంలో రైల్వే సంస్థ ఏర్పాటు కోసం సాక్షాత్తూ ఆరో నిజామ్ నవాబుకు ఋణం ఇచ్చారు. ఆయన మనుమరాలే తొమ్మిది పదులు దాటిన వయసులో ఇటీవల మరణించిన రాజకుమారి ఇందిర. చివరి దాకా ఆమె నివాసమైన జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్‌కే ధన్‌రాజ్ గిర్ ప్యాలెస్ అని కూడా పేరు. మొత్తం యూరోపియన్, ఇండో– శారసెనిక్ సమ్మిళిత శైలిలో సున్నపురాయి, చలువరాయి వాడి నిర్మించిన ప్రాసాదం అది. స్వతహాగా కవయిత్రి – కళాభిమాని అయిన రాజకుమారి ఇందిరా ధన్‌రాజ్‌గిర్ తన భావాలకు సరితూగే కవి గుంటూరు శేషేంద్రశర్మతో ఆ ప్యాలెస్‌లో జీవనం గడిపారు. హైదరాబాద్ నడిబొడ్డున సాంస్కృతిక కేంద్రంగా వెలిగిన ఆ ప్యాలెస్‌లో 'ముత్యాల ముగ్గు' షూటింగ్‌కు రాజకుమారి ఇందిర ఉదారంగా అనుమతించారు. హీరో నివాసానికి సంబంధించిన కీలక ఘట్టాల షూటింగ్ అక్కడే జరిగింది. ఆ ప్యాలెస్ వాకిటనే 'ముత్యమంతా పసుపు...' పాట చిత్రీకరించారు. కీలకమైన నగల సీన్ తీస్తున్నప్పుడు అక్కడే ఉన్న ఇందిర, 'గిల్టు నగలెందుకు?' అంటూ రత్నాలు, వజ్రాలు పొదిగిన అచ్చమైన తమ ఇంటి బంగారు నగలనే షూటింగ్‌కు ఇవ్వడం మరో విశేషం.

స్టార్లకు సైతం దక్కని... సిల్వర్‌జూబ్లీ!

ఆ రోజుల్లో 'ముత్యాల ముగ్గు' ఎంత పెద్ద హిట్టంటే, 1975లో తెలుగు సినిమా టాప్ గ్రాసర్లలో అదొకటి. హైదరాబాద్‌లో అంతకు ముందున్న 'దసరా బుల్లోడు', 'అల్లూరి సీతారామరాజు' లాంటి స్టార్ హీరోల ''25 వారాల సూపర్‌హిట్ చిత్రాల రికార్డుల్ని 50 రోజుల్లోనే అవలీలగా'' దాటేసింది. ఆ సంగతి పంపిణీదారులే ఘనంగా పత్రికల్లో ప్రకటించారు. 1975 వరకు తెలుగు సినీచరిత్రను తరచి చూస్తే– 'జీవితం' (1950) అనంతరం, 1950వ దశకం ప్రారంభంలో ఎన్టీఆర్, ఏయన్నార్‌లు స్టార్ హీరోలైన తర్వాత... ఆ పాతికేళ్ళ కాలంలో ఆ ఇద్దరు హీరోలూ లేకుండా, లేదా ఒక చిన్న సినిమా బ్లాక్ బస్టర్ హిట్టయింది రెండే రెండుసార్లు. ఒకటి – 'లేత మనసులు' (1966). రెండు – 'ముత్యాల ముగ్గు' (1975).

అలాగే, 1970ల ప్రారంభంలో కృష్ణ, శోభన్‌బాబు స్టార్ హీరోలైన తర్వాత కూడా కృష్ణ 'పండంటి కాపురం', 'అల్లూరి సీతారామరాజు', అలాగే శోభన్‌బాబు 'జీవనతరంగాలు', 'శారద', 'జీవనజ్యోతి' లాంటివే బ్లాక్‌బస్టర్ సూపర్‌హిట్లయ్యాయి. ఆ స్టార్ హీరోలందరితో సమంగా నిలిచింది ఒక్క 'ముత్యాల ముగ్గే'. తర్వాత మళ్ళీ 'శంకరాభరణం' (1980)కి ఆ ఘనత దక్కింది. అటుపై అనేక చిత్రాలు ఆ దోవలో సాగాయి.

సిల్వర్ జూబ్లీల్లోనూ 'ముత్యాల ముగ్గు'ది మరో ఘనమైన రికార్డ్. అగ్ర హీరోలు ఎన్టీఆర్, ఏయన్నార్ల సినిమాల తర్వాత ఫస్ట్ బ్యాచ్ రిలీజ్‌లో 5 సెంటర్లలో రెగ్యులర్ షోలతో రజతోత్సవం చేసుకున్న సినిమా కూడా ఇదొక్కటే! తెలుగు బాక్సాఫీస్ చరిత్ర గమనిస్తే... స్టార్లయిన కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజులకు సైతం వారి మొత్తం కెరీర్‌లోనే రెగ్యులర్ షోలతో, ఇన్ని కేంద్రాల్లో పాతికవారాలాడిన సినిమా ఏదీ లేదు. 'ముత్యాల ముగ్గు' తర్వాత మళ్ళీ 5 సెంటర్లలో రెగ్యులర్ షోలతో – మరో 4 కేంద్రాల్లో నూన్‌షోలతో సిల్వర్ జూబ్లీ ఆడింది 'శంకరాభరణం' ఒక్కటే!

అలాగే, 1975 నవంబర్ 1కి వంద రోజులు పూర్తి చేసుకున్న 'ముత్యాల ముగ్గు' తెలుగు బాక్సాఫీస్‌కు అత్యంత అన్ సీజన్‌గా భావించే నవంబర్, డిసెంబర్, అలాగే జనవరి ఆరంభం... ఇలా మొత్తం పదివారాలనూ బలంగా తట్టుకొని నిలబడి, నిలకడగా కలెక్షన్లు రాబడుతూ, రెగ్యులర్ షోలతో రజతోత్సవం వైపు స్థిరంగా అడుగులు వేసింది. అది ఆ సినిమా బాక్సాఫీస్ సత్తాకు నిదర్శనం.

సినిమా నవలా సూపర్‌హిట్టే!

'ముత్యాల ముగ్గు' తొలి రిలీజు నాడే వెండితెర నవల కూడా మార్కెట్‌లోకి వచ్చింది. ఆ సినిమాకు నిర్మాతగా క్రెడిట్ అందుకున్న తెలుగు లెక్చరర్, స్వయంగా రచయిత అయిన ఎమ్వీయలే ఆ వెండితెర నవలీకరణ చేయడం విశేషం. సినిమాతో పాటు ఈ వెండితెర నవల కూడా సూపర్‌హిట్. సినిమా రిలీజైన కొద్ది రోజులకే అన్ని కాపీలూ హాట్‌కేకుల్లా అమ్ముడైపోయాయి. సినిమా 50వ రోజుకు చేరుకొనే సమయానికి నవల రెండో ముద్రణకు వచ్చేసింది. నూటయాభై రోజులు వచ్చేసరికి ఆ ముద్రణ కూడా అయిపోయింది. 1976 మార్చికి ముచ్చటగా మూడో ముద్రణ వచ్చేసింది. ఎన్నో ముద్రణలు పొందిన ఆ వెండితెర నవల ఇటీవల 'అక్షజ్ఞ పబ్లికేషన్స్' ద్వారా కొత్తగా ప్రచురితమైంది.

తెగనమ్మిన నిర్మాత... లాభపడ్డ బయ్యర్...

అనూహ్య విజయం అనంతరం కొన్నేళ్ళకు... కామధేనువు లాంటి 'ముత్యాల ముగ్గు' హక్కుల్ని ప్రముఖ నిర్మాత ఎమ్మెస్ రెడ్డికి రెండున్నర లక్షలకు ఎమ్వీయల్ తెగ నమ్మేశారు. చిత్రమేమంటే, నెల తిరిగే లోపల కేవలం దూరదర్శన్‌లో ప్రసారానికి గాను ఆ సినిమా టెలీరైట్స్ ఒక్కటే ఎమ్మెస్ రెడ్డికి రూ. 5 లక్షలు తెచ్చిపెట్టాయి. మద్రాస్ దూరదర్శన్ నుంచి (నేషనల్ టెలికాస్ట్‌లో) ప్రసారమైన మొదటి తెలుగు సినిమా 'ముత్యాల ముగ్గే'. ఆ ప్రసారానికి ఎస్పీబీ పరిచయ వాక్యాలు పలకడం విశేషం.



ఇషాన్ ఆర్య

అవార్డుల్లోనూ... ఆగని సూపర్ హిట్!

ఆ ఏడాది అనేక సినిమాలు వచ్చి ఉండవచ్చు. కానీ, 'ముత్యాల ముగ్గు' సృష్టించిన సంచలనం అసాధారణం. జనం రివార్డులు, ప్రభుత్వ – ప్రైవేట్ అవార్డులు... అన్నీ ఆ సినిమాకే! ఆ ఏటి ఉత్తమ తెలుగు చిత్రంగా కేంద్రప్రభుత్వ రజత కమలం, అదే నేషనల్ అవార్డుల్లో అఖిల భారత స్థాయిలో ఉత్తమ వర్ణఛాయాగ్రహణానికి (ఇషాన్ ఆర్య) అవార్డు నుంచి రాష్ట్ర ప్రభుత్వ రజత నంది దాకా 'ముత్యాల ముగ్గు'కే వచ్చాయి. ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ అవార్డుల్నీ లెక్కేస్తే... 40 దాకా ఉంటాయి.



శేషేంద్ర, ఇందిర

తెరకెక్కని తారాచంద్ బర్జాత్యా ఆలోచన

'ముత్యాల ముగ్గు' చూసి, ప్రముఖ పంపిణీ సంస్థ 'రాజశ్రీ పిక్చర్స్' అధినేత – చిత్ర నిర్మాత తారాచంద్ బర్జాత్యా సైతం బాపు – రమణలతో సినిమా తీయాలని ముచ్చటపడ్డారు. బాపును తన మద్రాసు ఆఫీసుకు పిలిపించారు. 'ముత్యాల ముగ్గే' హిందీలో చేద్దామని పెద్దాయన ప్రతిపాదించారు. కానీ, అప్పటికే ఏ.వి.ఎం. వారు ఆ సినిమా హక్కులు కొనేసుకున్నారు. అనేక ఇతర ప్రాజెక్ట్స్ ఆలోచించినా, అన్నింటిలో అపరిమితమైన పొదుపు పాటించే బర్జాత్యా దెబ్బకు ఆ ప్రతిపాదనలేవీ పట్టాలెక్కనే లేదు.

హిందీలో ఏ.వి.ఎం! కాపీకొట్టి మరీ మరికొందరు!

'ముత్యాల ముగ్గు' కథను హిందీలో ఏ.వి.ఎం. వారు 'జీవన్ జ్యోతి' (1976 మే 7)గా తీశారు. అదీ సిల్వర్‌జూబ్లీ ఆడింది. ఇక, తమిళంలో 'మహాలక్ష్మి' (1979 అక్టోబర్ 20) పేరిట వచ్చింది. ఇవి అధికారిక రీమేక్‌లైతే, ఎస్వీ కృష్ణారెడ్డి తీసిన కృష్ణ 'నంబర్ వన్' సహా అనధికారిక కాపీలకు హద్దే లేదు. ఓ హిట్ సినిమా చూసి రమణ, రచయితల యూనియన్‌కు ఫిర్యాదు చేశారు. కమిటీ పరిశీలనలో అది కాపీ అని తేలింది. కానీ ఆ కాపీ దర్శక, నిర్మాతలు ఏం చేశారో ఏమో, సదరు తీర్మానం భూస్థాపితమైంది. 'కాపీ రైట్' కాస్తా 'కాపీ కొట్టడమే రైట'యింది. ఏమైనా, మాటలు, పాటలు, కళ్ళను కట్టేసే ఛాయాగ్రహణ సౌందర్యం, చెవులకు పట్టేసే సజ్జాద్ హుస్సేన్ మాండొలిన్ వాద్య నేపథ్య మాధుర్యం, తారల అభినయం– ఇలా అన్నింటి సమపాళ్ళ మేళవింపు 'ముత్యాల ముగ్గు'. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ రోజుల్లో 'ఆంధ్రప్రభ'లో ఈ సినిమాను సమీక్షిస్తూ, ప్రముఖ రచయిత రెంటాల గోపాలకృష్ణ పేర్కొన్నట్టు ''రమణీయ దృశ్యకావ్యంగా రూపొందిన రంగుల చిత్రం ఇది.'' అందుకే, ఇది మామూలు చిత్రాల్లో కనిపించని గొప్ప అనుభూతిని అందిస్తుంది. భావుకత, కళాత్మకత కోరుకునే సినీ ప్రేమికులకు నేటికీ పూర్తి సంతృప్తిని కలిగిస్తుంది.

- రెంటాల జయదేవ



అర్జా జనార్దనరావు, రాధ, మురళి

పిల్లలు మెచ్చిన పవన సుత హనుమాన్...

'ముత్యాల ముగ్గు'లో పిల్లల్ని అమితంగా ఆకర్షించింది హనుమంతుడి పాత్ర. ఆ పాత్రలో నటుడు అర్జా జనార్దనరావు అద్భుతంగా నటించారు. అంతకు ముందే బాపు – రమణలు శోభన్‌బాబుతో తీసిన 'సంపూర్ణ రామాయణం'లోనూ, ఎన్టీఆర్‌తో చేసిన 'శ్రీరామాంజనేయ యుద్ధం'లోనూ ఆయనది అదే పాత్ర. ఆ పౌరాణికాల్లోనే కాదు, ఈ సాంఘికంలోనూ సాక్షాత్తూ ఆంజనేయ స్వామినే తెరపై చూస్తున్నామా అనిపించేలా ఆయన వేషం, భాష, అభినయం అన్నీ అద్భుతంగా అమరాయి. చిన్నపిల్లకు అండగా నిలిచి, తల్లితండ్రులను మళ్ళీ కలిపే బాధ్యతను మోసిన రామ భక్త హనుమాన్‌గా ఆ పాత్ర తీరు కొత్తగా ఉంటుంది. సినిమా చూసిన చిన్నారులకు తెరపై ఆ ఇద్దరు పిల్లలు (బాలనటులు రాధ, మురళి), ఆంజనేయ స్వామి సహజంగానే తెగ నచ్చేశారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లాభం 4% అప్

- క్యూ3లో రూ. 4,924 కోట్లు
- రూ. 7,565 కోట్లుగా నికర వడ్డీ ఆదాయం
- తగ్గిన మొండిబాకీలు

ముంబై: ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో స్టాండెలోన్ ప్రాతిపదికన రూ. 3,446 కోట్ల లాభం ప్రకటించింది. గత క్యూ3లో నమోదైన రూ. 3,305 కోట్లతో పోలిస్తే 4 శాతం వృద్ధి చెందింది. మొత్తం ఆదాయం రూ. 16,050 కోట్ల నుంచి రూ. 16,741 కోట్లకు చేరింది. బ్యాంకు వడ్డీ ఆదాయం రూ. 13,428 కోట్ల నుంచి రూ. 13,903 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) రూ. 7,196 కోట్ల నుంచి రూ. 7,565 కోట్లకు చేరినప్పటికీ నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 4.93 శాతం నుంచి 4.54 శాతానికి నెమ్మదించింది. అసెట్ క్వాలిటీకి సంబంధించి స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి 1.50 శాతం నుంచి 1.30 శాతానికి, నికర ఎన్‌పీఏల నిష్పత్తి 0.41 శాతం నుంచి 0.31 శాతానికి దిగివచ్చాయి. అయితే, మొండిబాకీలకు కేటాయింపులు మాత్రం రూ. 794 కోట్ల నుంచి రూ. 810 కోట్లకు ఎగిశాయి.

కన్సాలిడేటెడ్ ఫలితాలు..
కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన బ్యాంకు లాభం రూ. 4,701 కోట్ల నుంచి 5 శాతం వృద్ధి చెంది రూ. 4,924 కోట్లకు చేరింది. కొత్త లేబర్ కోడ్‌కి సంబంధించి రూ. 98 కోట్ల వ్యయాలను కూడా పరిగణనలోకి తీసుకోవడంతో లాభంపై ప్రభావం పడినట్లు బ్యాంకు తెలిపింది. డిసెంబర్ 31 నాటికి నిర్వహణలోని మొత్తం కస్టమర్ అసెట్స్ పరిమాణం రూ. 6,85,134 కోట్ల నుంచి రూ. 7,87,950 కోట్లకు చేరింది.

క్రెడిట్ కార్డ్ విభాగంలో క్షీణత..

వార్షిక ప్రాతిపదికన క్రెడిట్ కార్డ్ విభాగం క్షీణించినట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ ఎండీ అశోక్ వాస్వాని తెలిపారు. కొత్త ప్రోడక్టులను ప్రవేశపెట్టడం ద్వారా వ్యాపారాన్ని మెరుగుపర్చుకోవడంపై కసరత్తు చేస్తున్నట్లు వివరించారు. అటు నిర్మాణ పరికరాల రంగం కూడా నెమ్మదించినట్లు చెప్పారు. స్టాండర్డ్ చార్టర్డ్ నుంచి కొనుగోలు చేసిన పర్సనల్ లోన్ పోర్ట్‌ఫోలియో ఊహించిన దానికన్నా మెరుగ్గా రాణిస్తున్నట్లు వివరించారు. నాలుగో త్రైమాసికంలో మార్జిన్లు ఒక మోస్తరుగానే వృద్ధి చెందే అవకాశం ఉందని బ్యాంక్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) దేవాంగ్ ఘీవాలా తెలిపారు. క్రెడిట్ కార్డులు, మైక్రోఫైనాన్స్, వ్యక్తిగత రుణాల విభాగాల్లో స్లిపేజీలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. అయితే, స్లిపేజీలు అధికంగా ఉన్న రిటైల్ కమర్షియల్ వెహికల్ విభాగంపై అప్రమత్తంగా ఉన్నట్లు వివరించారు.

క్యూ3 ఫలితాలు

బీపీసీఎల్ లాభం హైజంప్

రూ. 7,545 కోట్లు

షేరుకి రూ. 10 డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఇంధన రంగ ప్రభుత్వ దిగ్గజం భారత్ పెట్రోలియం కార్పొరేషన్(బీపీసీఎల్) పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో స్టాండెలోన్ నికర లాభం 62 శాతం జంప్‌చేసి రూ. 7,545 కోట్లను అధిగమించింది. ముడిచమురు ధరలు నీరసించడంతో బలపడిన రిఫైనింగ్ మార్జిన్లు ఇందుకు సహకరించాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 4,649 కోట్లు ఆర్జించింది. ఈ ఏడాది ఇప్పటివరకూ ప్రతీ బ్యారల్‌పై 9.68 డాలర్ల మార్జిన్లు సాధించగా.. గతేడాది ఇదే కాలంలో 5.95 డాలర్లు ఆర్జించినట్లు వెల్లడించింది. వాటాదారులకు షేరుకి రూ. 10 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం 7 శాతం పుంజుకుని రూ. 1.36 లక్షల కోట్లకు చేరింది. ఈ కాలంలో 10.51 మిలియన్ టన్నుల చమురును శుద్ధి చేసినట్లు కంపెనీ పేర్కొంది. ఇంధన విక్రయాలు 5 శాతం వృద్ధితో 14.07 మిలియన్ టన్నులను తాకాయి.

లారస్ ల్యాబ్స్ లాభం రూ. 252 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో లారస్ ల్యాబ్స్ రూ. 252 కోట్ల లాభం ప్రకటించింది. క్రితం క్యూ3లో నమోదైన రూ. 92 కోట్లతో పోలిస్తే ఇది 174 శాతం అధికం. ఇక సమీక్షాకాలంలో ఆదాయం రూ. 1,415 కోట్ల నుంచి 26 శాతం వృద్ధితో రూ. 1,778 కోట్లకు ఎగిసింది. తొమ్మిది నెలల వ్యవధిలో ఆదాయం రూ. 3,834 కోట్ల నుంచి 30 శాతం వృద్ధితో రూ. 5,001 కోట్లకు, లాభం రూ. 125 కోట్ల నుంచి 388 శాతం వృద్ధితో రూ. 610 కోట్లుకు చేరింది. కీలక సీడీఎంవో ప్రాజెక్టుల్లో పురోగతి సాధిస్తూ, కొత్త ఆవిష్కరణలను వేగవంతం చేస్తూ, యాంటీరెట్రోవైరల్ విభాగంలో కీలక స్థానాన్ని పటిష్టం చేసుకుంటున్నామని సంస్థ వ్యవస్థాపకుడు సత్యనారాయణ చావా తెలిపారు.

గ్రాన్యూల్స్ ఇండియా లాభం రూ. 150 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం క్యూ3లో గ్రాన్యూల్స్ ఇండియా లాభం రూ. 150 కోట్లుగా నమోదైంది. అంతక్రితం క్యూ3లోనమోదైన రూ. 130.6 కోట్లతో పోలిస్తే 28% వృద్ధి చెందింది. ఆదాయం రూ. 1,297 కోట్ల నుంచి రూ. 1,387.9 కోట్లకు చేరింది. వృద్ధి వ్యూహాలను క్రమశిక్షణతో అమలు చేయడం మెరుగైన ఫలితాలను సాధించేందుకు తోడ్పడినట్లు కంపెనీ సీఎండీ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి తెలిపారు.

అల్ట్రాటెక్ లాభం రూ. 1,729 కోట్లు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో అల్ట్రాటెక్ సిమెంట్ రూ. 1,729 కోట్ల నికర లాభం ప్రకటించింది. గత క్యూ3లో లాభం రూ. 1,363 కోట్లు. క్రితం క్యూ3లో ఆదాయం రూ. 17,779 కోట్లు కాగా తాజాగా రూ. 21,830 కోట్లుగా నమోదైంది. సమీక్షా కాలంలో ఇండియా సిమెంట్స్ (ఐసీఎల్), వైట్ వాల్‌కేర్ (గతంలో వండర్ వాల్‌కేర్) మొదలైన వాటిని కొనుగోలు చేసినందున గత కాలంతో తాజా ఫలితాలను పోల్చి చూడటానికి ఉండదని సంస్థ వివరించింది. దేశీయంగా గ్రే సిమెంట్ మార్కెట్లో (ఇండియా సిమెంట్స్, కేశోరామ్‌ని మినహాయించి) 29.4 శాతం వృద్ధి సాధించినట్లు పేర్కొంది. ఉత్పత్తి సామర్థ్యాల వినియోగం 5 శాతం పెరిగి 77 శాతానికి చేరినట్లు వివరించింది. ఇక రెడీ మిక్స్ కాంక్రీట్ (ఆర్ఎంసీ) విక్రయాలు రూ. 1,848 కోట్లకు చేరినట్లు కంపెనీ తెలిపింది. ఇండియా సిమెంట్స్ ప్రస్తుతం రికవరీ బాటలో ఉందని, అమ్మకాలు వార్షికంగా 25 శాతం వృద్ధి చెంది 2.59 మిలియన్ టన్నులుగా నమోదైనట్లు పేర్కొంది. సామర్థ్యాలు .. ఉత్పాదకత మెరుగుపడటం, పెట్టుబడుల ప్రణాళికల అమలు పూర్తి కావడం తదితర అంశాల దన్నుతో హోల్డింగ్ కంపెనీకి అనుగుణంగా కంపెనీ నిర్దేశించుకున్న లాభాల లక్ష్యాలను సాధించగలదని సంస్థ తెలిపింది.

బంధన్ బ్యాంక్ లాభం క్షీణత

రూ. 206 కోట్లు

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ సంస్థ బంధన్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 52 శాతం క్షీణించి రూ. 206 కోట్లకు పరిమితమైంది. ఆదాయం తగ్గడం, వ్యయాలు పెరగడం ప్రభావం చూపాయి. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 426 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 6,591 కోట్ల నుంచి రూ. 6,122 కోట్లకు బలహీనపడింది. మొత్తం వ్యయాలు రూ. 4,677 కోట్లకు పెరిగాయి. గత క్యూ3లో ఇవి రూ. 4,569 కోట్లుగా నమోదయ్యాయి. కాగా.. స్థూల మొండిబకాయిలు 4.68 శాతం నుంచి 3.33 శాతానికి దిగివచ్చాయి.

ఇసుజు మోటర్స్ నెట్‌వర్క్ విస్తరణ

న్యూఢిల్లీ: కీలక ప్రాంతీయ మార్కెట్లలో కస్టమర్ సపోర్ట్, సర్వీసులను మరింతగా అందుబాటులోకి తేవడంపై ఇసుజు మోటర్స్ ఇండియా దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా అనంతపురంలో కొత్త సర్వీస్ సెంటర్‌ని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీకి ఇది ఎనిమిదో టచ్‌పాయింట్ అవుతుందని కంపెనీ డిప్యూటీ ఎండీ టోరు కిషిమోటో తెలిపారు.

జీసీసీలకు లెనొవొ ఉత్పత్తులు, సర్వీసులు

న్యూఢిల్లీ: దేశీయంగా గణనీయంగా వృద్ధి చెందుతున్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉత్పత్తులు, సర్వీసుల ను ఆవిష్కరించినట్లు లెనొవొ వెల్లడించింది. సంక్లిష్టమైన ఏఐ ఆధారిత కార్యకలాపాల నిర్వహణకు ఉపయోగపడేలా ఇవి ఉంటాయని వివరించింది. జీసీసీల ఆధునీకరణకు, ఉద్యోగుల ఉత్పాదకతను పెంచేందుకు, భద్రతను పటిష్టపర్చుకునేందుకు, ప ర్యావరణహితంగా కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ఇవి తోడ్పడతాయని లెనొవొ పేర్కొంది.

క్వాలిటీ కేర్, ఆస్టర్ డీఎం డీల్ ముందడుగు

బెంగళూరు: ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్‌లో క్వాలిటీ కేర్ ఇండియా విలీనం దిశగా మరో అడుగు ముందుకు పడింది. దీనికి సంబంధించి అనుమతులు తీసుకోవడానికి షేర్‌హోల్డర్లు/రుణదాతల సమావేశం ఏర్పాటు చేసేందుకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) అనుమతినిచ్చింది. డీల్‌కి ఇప్పటికే కాంపిటీషన్ కమిషన్ (సీసీఐ), స్టాక్ ఎక్స్చేంజీల అనుమతి లభించింది. విలీనానంతరం ఏర్పడే ఆస్టర్ డీం క్వాలిటీ కేర్ సంస్థ 10,360 పడకలతో దేశంలోనే టాప్ మూడు హాస్పిటల్ చెయిన్స్‌లో ఒకటిగా నిలుస్తుంది. 2026–27 తొలి త్రైమాసికంలో డీల్ పూర్తయ్యేలా ప్రయత్నిస్తున్నామని ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ ఆజాద్ మూపెన్ తెలిపారు.

టెక్నాలజీపై నియంత్రణే అసలైన సార్వభౌమత్వం

- దేశాలకు సాంకేతిక స్వయం ప్రతిపత్తి అత్యవసరం
- టెకీలు భారత్‌కు తిరిగి రావాలి
- జోహో సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు



న్యూఢిల్లీ: టెక్నాలజీపై నియంత్రణ కలిగి ఉండడమే అసలైన సార్వభౌమత్వమని జోహో సంస్థ వ్యవస్థాపకుడు చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ వెంబు అభిప్రాయపడ్డారు. సాంకేతికాభివృద్ధితో ప్రపంచం పరుగులు పెడుతున్న ప్రస్తుత తరుణంలో దేశాలకు సాంకేతిక స్వయం ప్రతిపత్తి అత్యవసరమన్నారు. కేంద్రం 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అజెండాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఈ లక్ష్యాల్లో తాము భాగస్వామం కావడం ఆనందంగా ఉందన్నారు. జోహో పనితీరును కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సీఈవోలు ప్రశంసిస్తున్నారని శ్రీధర్ తెలిపారు.

మాతృభూమి అవకాశాలతో ఎదురుచూస్తోంది ..
అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధాలు, సుంకాలు, వీసా అనిశ్చితుల నేపథ్యంలో భారతీయ వృత్తి నిపుణులు మాతృ దేశానికి రావాలని వెంబు పిలుపునిచ్చారు. ఇక్కడి అపార అవకాశాలను అందిపుచ్చుకోవాలంటూ ఇతర దేశాల్లో పనిచేస్తున్న భారత వృత్తి నిపుణులను కోరారు. ప్రపంచస్థాయి కంపెనీలు సైతం విస్తరణ వ్యూహాల్లో భాగంగా మనదేశంలోనే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఏర్పాటు చేస్తున్నాయని గుర్తుచేశారు. 'దేశ జనాభా, విద్యా వ్యవస్థ, మౌలిక వసతులు, ప్రభుత్వ విధానాల సమ్మేళనం భారత్ టెక్ వ్యవస్థకు పరిపూర్ణ మద్దతు ఇస్తున్నాయ'ని శ్రీధర్ తెలిపారు.

ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ సొల్యూషన్ (ఈఆర్‌పీ) ఆవిష్కరణ..

భారతీయ వ్యాపార కంపెనీల కోసం దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన మేడ్ ఇన్ ఇండియా ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ (ఈఆర్‌పీ) సొల్యూషన్‌ను శ్రీధర్ ఆవిష్కరించారు. ప్రస్తుతానికి ఈఆర్‌పీ సొల్యూషన్ భారత మార్కెట్‌కే పరిమితమవుతుందని, తరువాత దశలవారీగా ప్రపంచ మార్కెట్లోకి విస్తరించనుందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అ య్యేందుకు దాదాపు అయిదేళ్ల సమయం పట్టిందని, భవిష్యత్తులో జోహోకు ప్రధాన వృద్ధి ఇంజిన్ గా ఈఆర్‌పీ నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐపీఓపై ఆసక్తి లేదు..

జోహో సంస్థను ఐపీఓ ద్వారా స్టాక్ మార్కెట్‌లోకి తీసుకెళ్లే ఆసక్తి లేదని శ్రీధర్. సంస్థ ప్రైవేట్‌గా కొనసాగడం వల్ల పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ)లో భారీగా పెట్టుబడులు పెడుతున్నామన్నారు. త్రైమాసిక ఫలితాల ఒత్తిళ్లకు లోనవాల్సిన అవసరం లేదని, అలాంటి తాత్కాలిక లక్ష్యాలు తమకు ఇష్టం లేదని చెప్పారు. జోహో ఉత్పత్తుల ఆవిష్కరణలకు మూలధన నిధుల కంటే దీర్ఘకాలిక సహనం అవసరమన్నారు. దేశానికి దీర్ఘకాలిక దృష్టితో పనిచేసే, సహనంతో కూడిన ఆర్‌అండ్‌డీ ఆధారిత సంస్థలు మరిన్ని అవసరమన్నారు.

బయో ఇంధనాలకు మద్దతు కావాలి

- బడ్జెట్‌లో రూ.2,500 కోట్లు కేటాయించాలి
- పన్నుల భారం తగ్గించాలి
- వ్యవసాయ, అనుబంధ రంగాల సూచనలు



న్యూఢిల్లీ: పన్నులు తగ్గించాలని, బయో ఇంధనాలకు నిధుల మద్దతును వచ్చే బడ్జెట్‌లో (2026–27) ప్రకటించాలంటూ వ్యవసాయం, అనుబంధ రంగాలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కోరాయి. ఆవిష్కరణలు, మౌలిక వసతులు, సంస్కరణల ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో భారత వ్యవసాయ రంగం పోటీపడే విధంగా, వృద్ధికి చోదకంగా తీర్చిదిద్దాలని సూచించారు. బయో ఇంధనాలు, సస్టెయినబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ (పెట్రోలియానికి ప్రత్యామ్నాయ ఇంధనం), గ్రీన్ హైడ్రోజన్‌కు రూ.2,500 కోట్లు కేటాయించాలని ఆల్ ఇండియా షుగర్ ట్రేడ్ అసోసియేషన్ (ఏఐఎస్‌టీఏ) డిమాండ్ చేసింది. ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న చక్కెర మిల్లులు బయో ఇంధన కేంద్రాలుగా (ఇథనాల్ తయారీ ప్లాంట్ల ఏర్పాటు) అవతరించేందుకు మరో రూ.2,500 కోట్లు కేటాయించాలని కోరింది. ఒక కిలో హైడ్రోజన్ కోసం 70 యూనిట్ల విద్యుత్ అవసరమని.. అదే హైడ్రోజన్ తయారీకి ఇథనాల్ వినియోగించినట్టయితే చక్కెర పరిశ్రమకు మేలు జరుగుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు, హైబ్రిడ్ వాహనాలపై జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించాలని, లీటర్ ఇథనాల్ కొనుగోలు ధరను రూ.6–8 పెంచాలని కోరింది. చక్కెర కిలో కనీస విక్రయ ధరను రూ.31 నుంచి పెంచాలని డిమాండ్ చేసింది.

ఆర్గానిక్ సాగును ప్రోత్సహించాలి..
అవశేషాలు లేని, పోషకాలు పుష్కలంగా ఉండే సాగును ప్రోత్సహించాలని సొల్యుబుల్ ఫెర్టిలైజర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు రాజిబ్ చక్రవర్తి కేంద్రాన్ని కోరారు. సబ్సిడీల్లేని సొల్యుబుల్, ఆర్గానిక్, మైక్రో న్యూట్రియంట్, స్టిమ్యులెంట్ ఫెర్టిలైజర్‌ను కీలక పదార్థాలుగా గుర్తించాలని సూచించారు. పెరిగిపోయిన వాతావరణ మార్పులు, అధిక సాగు వ్యయాలు, కార్మికుల వ్యయాలతో కాఫీ రంగం సంక్షోభం ఎదుర్కొంటున్నట్టు కేలచంద్ర కాఫీ ఎండీ రాణా జార్జ్ పేర్కొన్నారు. సాగు బీమాతోపాటు, దీర్ఘకాలానికి రుణ సాయం అందించాలని కోరారు. వాతావరణ మార్పులను తట్టుకోగల రకాలపై పరిశోధనలకు పెట్టుబడుల సాయం అందించాలని డిమాండ్ చేశారు.

మహీంద్రా లిమిటెడ్ ఎడిషన్ ట్రాక్టర్లు

ముంబై: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహీంద్రా గ్రూప్‌లో భాగమైన మహీంద్రా ట్రాక్టర్స్ సంస్థ తమ యువో టెక్‌ప్లస్ 585 డీఐ 4డబ్ల్యూడీ శ్రేణి ట్రాక్టర్లలో లిమిటెడ్ ఎడిషన్‌ను ప్రవేశపెట్టింది. త్రివర్ణ పతాక స్ఫూర్తితో మూడు రంగుల్లో (మెటాలిక్ ఆరెంజ్, ఎవరెస్ట్ వైట్, మెటాలిక్ గ్రీన్), పరిమిత సంఖ్యలో ఈ ట్రాక్టర్లు లభిస్తాయని సంస్థ తెలిపింది. జెరీక్యాన్, మహీంద్రా ఫ్లాగ్‌లాంటి యాక్సెసరీలు వీటిలో ఉంటాయని వివరించింది. జనవరి 26 నుంచి ఇవి తమ డీలర్‌షిప్‌లలో లభిస్తాయని పేర్కొంది. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్తగా తీర్చిదిద్దిన బొలెరో క్యాంపర్, బొలెరో పికప్ శ్రేణిని కూడా ఆవిష్కరించింది. క్యాంపర్‌లో ఐమ్యాక్స్ టెలీమ్యాటిక్స్ సొల్యూషన్, పికప్‌లో ఎయిర్ కండీషనింగ్, హీటింగ్ ఫీచర్లు ఉంటాయని వివరించింది. క్యాంపర్ ధర రూ. 9.85 లక్షల నుంచి, పికప్ ధర రూ. 9.19 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్ / 100కు రూ.లలో) 24-1-2026	
విశాఖ	475–00
చిత్తూరు	523–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	475–00
విజయవాడ	505–00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	475–00
వరంగల్	477–00
రిటైల్ ధర	5.35

హెచ్‌సీఎల్ టెక్ చేతికి ఫినర్జిక్

న్యూఢిల్లీ: దేశీ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్ తాజాగా సింగపూర్‌కి చెందిన ఐటీ సర్వీసెస్, కన్సల్టింగ్ సంస్థ ఫినర్జిక్ సొల్యూషన్స్‌ని కొనుగోలు చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం 19 మిలియన్ సింగపూర్ డాలర్లను (సుమారు రూ. 136 కోట్లు) వెచ్చించనున్నట్లు పేర్కొంది. ఆర్థిక సేవల విభాగంలో, ముఖ్యంగా కోర్ బ్యాంకింగ్, వెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను మరింత పటిష్టం చేసుకునేందుకు ఈ డీల్ ఉపయోగపడుతుందని హెచ్‌సీఎల్ టెక్ తెలిపింది. ఈ ఏడాది ఏప్రిల్ 30 నాటికి ఒప్పందం పూర్తి కాగలదని వివరించింది. 2019లో ప్రారంభమైన ఫినర్జిక్‌కి భారత్, సింగపూర్, లగ్జెంబర్గ్, స్విట్జర్లాండ్‌లో కార్యకలాపాలు ఉన్నాయి. 2024లో కంపెనీ 12.6 మిలియన్ సింగపూర్ డాలర్ల ఆదాయం ఆర్జించింది.

పన్ను వసూళ్లలో 'పవర్'ఫుల్ భారత్!

- 19.6 శాతంగా 'ట్యాక్స్–జీడీపీ' నిష్పత్తి
- హాంకాంగ్, ఇండోనేషియా, మలేషియాల కంటే మెరుగు
- డిజిటల్ విప్లవం, పన్ను సంస్కరణలతో ఖజానాకు కాసుల వర్షం
- అగ్రరాజ్యాల సరసన చేరాలంటే ఇంకా పరుగు తప్పదు
- అమెరికా (25.6%), జర్మనీ (38%) లతో భారత్ పోటీ
- 'బ్యాంక్ ఆఫ్ బరోడా' నివేదికలో ఆసక్తికరమైన అంశాలు వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: ప్రపంచ ఆర్థిక యవనికపై భారత్ తనదైన ముద్ర వేస్తోంది. ఆర్థిక వ్యవస్థ వడివడిగా పరుగులు పెడుతుండటంతో పాటు.. ప్రభుత్వ ఖజానాకు పన్నుల రూపంలో వచ్చే ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతోంది. దీనితో పన్ను వసూళ్ల విషయంలో పలు అభివృద్ధి చెందుతున్న దేశాలను భారత్ వెనక్కి నెట్టిందని 'బ్యాంక్ ఆఫ్ బరోడా' తన తాజా పరిశోధన నివేదికలో స్పష్టం చేసింది. స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి పన్నుల ఆదాయ నిష్పత్తి ప్రస్తుతం 19.6 శాతానికి చేరినట్లు తెలిపింది. డిజిటలైజేషన్, పన్నుల సరళీకరణ విధానాలే ఈ వృద్ధికి ఇంధనంగా మారాయని నివేదిక విశ్లేషించింది.

అగ్రరాజ్యాలకు ఆమడ దూరంలోనే..

నివేదిక ప్రకారం పన్ను వసూళ్లలో పురోగతి సాధించినప్పటికీ .. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మాత్రం భారత్ ఇంకా వెనుకబడే ఉంది. ఆయా దేశాల పన్ను ఆదాయ నిష్పత్తితో పోలిస్తే మనం చేరుకోవాల్సిన గమ్యం చాలా దూరంలో ఉందని గణాంకాలు చెబుతున్నాయి. యూరప్ అగ్రరాజ్యం జర్మనీలో ట్యాక్స్–టు–జీడీపీ రేషియో ఏకంగా 38 శాతంగా ఉంది. అగ్రరాజ్యం అమెరికాలో ఇది 25.6 శాతంగా నమోదైంది. వీటితో పోలిస్తే 19.6 శాతంతో భారత్ ఇంకా వెనుకబడే ఉంది. అయితే మన జనాభా, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భవిష్యత్తులో ఈ అంతరాన్ని తగ్గించే సత్తా భారత్‌కు ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఆసియాలోని ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థలైన హాంకాంగ్, మలేషియా, ఇండోనేషియా వంటి వర్ధమాన దేశాల కంటే భారత్ మెరుగైన పనితీరు కనబరుస్తుండటం విశేషం. ఈ విషయంలో మనం ఇతర వర్ధమాన మార్కెట్లయిన హాంకాంగ్ (13.1%), మలేషియా (13.1%), ఇండోనేషియా (12.0%) కంటే ఎంతో మెరుగ్గా ఉన్నాం. ఆయా దేశాలకంటే మన పన్ను వసూళ్ల నిష్పత్తి ఎక్కువగా ఉండటం భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు నిదర్శనమని బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక పేర్కొంది. కరోనా సమయంలో పన్నుల ఆదాయం తగ్గినప్పటికీ, ఆ తర్వాత భారత్ అద్భుతంగా పుంజుకుంది.

సంస్కరణల ఫలితమే ఈ జోరు...

పన్నుల వసూళ్లు పెరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలేనని నివేదిక తేల్చిచెప్పింది. పన్ను ఎగవేతలకు అడ్డుకట్ట వేయడం, జీఎస్టీని సమర్థవంతంగా అమలు చేయడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం, పన్ను విధానాల్లో పారదర్శకత పెంచడం, కార్పొరేట్ పన్నుల హేతుబద్ధీకరణ, అనధికారిక ఆర్థిక వ్యవస్థను అధికారిక వ్యవస్థలోకి తీసుకురావడం వంటి ఈ చర్యల వల్ల రానున్న రోజుల్లో పన్ను ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని బ్యాంక్ ఆఫ్ బరోడా స్పష్టం చేసింది. ముఖ్యంగా 'వివాద్ సే విశ్వాస్' వంటి పథకాలు, పన్ను ఎగవేతలను అరికట్టేందుకు తీసుకున్న చర్యలు .. పారదర్శకతను పెంచాయి. ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి రానున్న 'నూతన ఆదాయ పన్ను చట్టం–2025' దేశ పన్నుల చరిత్రలో మరో కీలక మలుపు కానుందని నివేదిక అంచనా వేసింది.

వాండర్‌ఆన్ రూ.54 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ: ఎక్స్‌పీరియెన్షియల్ ట్రావెల్ సేవల సంస్థ వాండర్‌ఆన్ తాజాగా సిరీస్ ఏ కింద రూ. 54 కోట్లు సమీకరించింది. డీఎస్‌జీ కన్జూమర్ బ్రాండ్, సీఏఏఎఫ్ సారథ్యంలో ఇన్వెస్టర్లు ఈ మేరకు ఇన్వెస్ట్ చేసినట్లు సంస్థ తెలిపింది. కోవిడ్ తర్వాత నుంచి ఏటా రెట్టింపు అవుతూ, రూ. 100 కోట్ల పైగా స్థాయికి వ్యాపారం చేరుకున్నట్లు వివరించింది. మరిన్ని పెట్టుబడులు రావడంతో తదుపరి దశ విస్తరణను చేపడుతున్నట్లు పేర్కొంది. డెస్టినేషన్ పోర్ట్‌ఫోలియోను విస్తరించడం, అడ్వెంచర్..స్పోర్ట్స్ ఆధారిత కేటగిరీలను పటిష్టం చేసుకోవడం, టెక్నాలజీపై ఇన్వెస్ట్ చేయడం మొదలైన వాటిపై మరింతగా దృష్టి పెట్టనున్నట్లు సంస్థ సీఈవో గోవింద్ గౌర్ తెలిపారు. తమ ద్వారా ఇప్పటివరకు 1 లక్ష మంది పర్యాటకులు దేశ, విదేశాల్లో 40కిపైగా ప్రాంతాలను సందర్శించినట్లు వివరించారు.

జమ్మూకశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం గుల్మార్గ్‌లో శనివారం కురిసిన మంచులో స్లెడ్జ్‌లపై పర్యాటకుల విహారం

సిమ్లాలో రోడ్డుపై భారీగా పేరుకుపోయిన మంచును తొలగిస్తున్న యంత్రాంగం

సిమ్లా నగరంలో శనివారం ఉదయం మంచు మయమైన నిర్మాణాలు, వాహనాలు

బెంగాల్‌లో హడావుడిగా సర్ ప్రక్రియ

ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యానికి విఘాతం ● నోబెల్ గ్రహీత అమర్త్య సేన్ వ్యాఖ్యలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) జరుగుతున్న తీరుపై నోబెల్ గ్రహీత అమర్త్య సేన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ అనవసరపు హడావుడితో సర్‌ను అమలు చేస్తున్నారన్నారు. దీని కారణంగా ప్రజల భాగస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో ఉంటున్న ఆయన ఇటీవల పీటీఐ ప్రతినిధితో మాట్లాడారు. 'ఓటు హక్కును బలోపేతం చేసే ఓటరు జాబితా ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైంది. ఓటరు జాబితా రివిజన్ ప్రక్రియ కూడా అంతే ముఖ్యమైంది. దీన్ని ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలి. అవసరమైన సమయం కేటాయించాలి. అయితే, ఇప్పుడు బెంగాల్‌లో ప్రస్తుతం లోపించింది'అని సేన్ పేర్కొన్నారు. 'ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అత్యంత వేగంగా, హడావుడిగా జరుగుతోంది. ఓటర్లు, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తమ ఓటు హక్కును నిరూపించుకోవడానికి అవసరమైన పత్రాలను సమర్పించేందుకు తగినంత సమయం ఇవ్వడం లేదు. ఇది ఓటర్లకు అన్యాయం, దేశ ప్రజాస్వామ్యానికి ద్రోహం'అని అమర్త్య సేన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

అధికారులపైనా తీవ్ర ఒత్తిడి

ఓటర్లే కాదు, ఎన్నికల అధికారులు కూడా సర్ విషయంలో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తనకు అర్థమవుతోందన్నారు. తన నివాసమున్న శాంతినికేతన్ నియోజకవర్గం నుంచి ఎన్నికల అధికారులు ఫోన్ చేసి, వాకబు చేసిన అంశాలను ఆయన ఉదహరించారు. 'ఎన్నికల అధికారులు చనిపోయిన మా అమ్మ గురించి అడిగారు. నేను పుట్టినప్పుడు మా అమ్మ వయస్సెంత ఉంటుందంటూ ఆరా తీశారు. గత ఎన్నికల సమయంలో అక్కడే ఓటేశా. అప్పట్లో రికార్డులన్నీ అధికారుల వద్ద ఉన్నాయి. అందులో నా చిరునామా, మా కుటుంబ సభ్యుల పుట్టిన తేదీలు సహా అన్ని వివరాలు రికార్డుల్లో భద్రంగా ఉన్నాయి. అయినప్పటికీ ఈ విషయాలను అడగడం బట్టి చూస్తే వారెంత ఒత్తిడికి గురవుతున్నారో అర్థమవుతుంది'అని ఆయన అన్నారు. తన మాదిరిగానే అనేక మంది గ్రామీణ భారతీయులు ఇలాంటి విచారణలను ఇప్పుడు ఎదుర్కొంటున్నారని చెప్పారు. శాంతినికేతన్ ఉన్న ఇంట్లో పుట్టిన తనకు బర్త్ సర్టిఫికెట్ లేకపోవడంతో ఓటరుగా అర్హత సాధించేందుకు స్నేహితులు తన తరఫున అవసరమైన పత్రాలను అందజేశారన్నారు. తన విషయం పరిష్కారమైనప్పటికీ, ఎటువంటి సాయం అందని సామాన్యులు పడే అవస్థలపై అమర్త్య సేన్ ఆందోళన వ్యక్తం చేశారు. సేన్, ఆయన తల్లి వయస్సుల్లో తేడాలపై సర్ అధికారులు ఆయనకు నోటీసు పంపడం తెల్సిందే.



బీజేపీకే లాభమని అంటున్నారు

బెంగాల్‌లో చేపట్టిన సర్‌తో ఎవరికి లాభం చేకూరుతుందనే విషయంలో తనకు సొంతంగా ఎటువంటి అంచనాలు లేవని అమర్త్య సేన్ తెలిపారు. 'నేనేమీ ఎన్నికల విశ్లేషకుడిని కాను. ఈ విషయం కచ్చితంగా చెప్పలేను. నా కంటే ఎక్కువ విషయాలు తెలిసిన వ్యక్తులు చెప్పినదేమంటే.. సర్‌తో తక్కువ మంది ఓటర్లు నమోదవడం వల్ల బీజేపీకే ప్రయోజనమని. ఇది నిజమే కావొచ్చు కానీ నాకు తెలియదు'అని ఆయన అన్నారు. 'అయితే, ఈనాటి ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. ఎవరు లబ్ధి పొందుతారు అనే విషయంతో సంబంధం లేకుండా, ఎన్నికల సంఘం ఈ లోపభూయిష్టమైన ఏర్పాటును కొనసాగిస్తోంది. గర్వించదగ్గ మన ప్రజాస్వామ్యంలో అనవసరమైన తప్పిదాలు జరిగేలా బలవంతం చేయరాదు'అని ఆయన హితవు పలికారు.

నిరుపేదలపైనే ఎక్కువ ప్రభావం

సర్ ప్రక్రియలో ఓటరు జాబితా నుంచి నిరుపేదలే ఎక్కువగా తొలగింపునకు గురయ్యే అవకాశం ఉందని అమర్త్య సేన్ చెప్పారు. అధికారులు అడిగే ధ్రువీకరణ పత్రాలను సామాన్యులు తీసుకురావడం కష్టసాధ్యమైన విషయమని మాకరమే ఇందుకు కారణమని ఆయన పేర్కొన్నారు. కొత్త ఓటర్ల జాబితాలో చేరడానికి అవసరమైన కొన్ని నిర్దిష్ట పత్రాలను సేకరించి, చూపించాలనే నిబంధన నిరుపేదలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు హక్కును వినియోగించుకునే ప్రస్తుత సామాజిక వాతావరణంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ వర్గాలు కూడా తమ ఓటు హక్కుతో సహా ఇతర హక్కులను పరిరక్షించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పెరుగుతున్న హిందుత్వ అతివాదం వల్ల ముస్లింలతోపాటు, కొన్ని వర్గాల హిందువులు కూడా కొన్నిసార్లు వెనుకబాటుకు గురవుతున్నారని సేన్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి భారతీయుడికి ఓటు హక్కు అందేలా ఎన్నికల కమిషన్, సుప్రీంకోర్టు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.

మంచు 'దుప్పట్లో'

● ఐకానిక్ టవర్‌ను అమాంతం కప్పేసిన మంచు
● మాస్కోలో చలి తీవ్రతకు అద్దం పడుతున్న దృశ్యం

మంచు దుప్పటి కప్పుకున్నట్టుగా తెల్లగా మెరిసిపోతూ కన్పిస్తున్న ఈ భవనం ఏమిటో తెలుసా? రష్యా రాజధాని మాస్కోలోకెల్లా ఎత్తైన ప్రఖ్యాత ఒస్టాంకినో టవర్. దీని ఎత్తు అర కిలోమీటరు పైనే. అంటే 540 మీటర్లు! అంతటి టవర్ కూడా విపరీతమైన చలి దెబ్బకు ఇలా నిలువెల్లా 'తెల్లబోయింది'! ఆద్యంతం మంచుమయంగా మారిపోయింది. ప్రస్తుతం రష్యాను అతలాకుతలం చేస్తున్న అతి శీతల వాతావరణ తీవ్రతకు అద్దం పడుతున్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మాస్కో, పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం ఉష్ణోగ్రతలు ఏకంగా మైనస్ 28 డిగ్రీ సెల్సియస్‌కు పడిపోయాయి. ధ్రువ సుడిగుండం (పోలార్ వెర్టెక్స్) కారణంగా ప్రస్తుతం రష్యాను విపరీతమైన చలిగాలులు వణికించేస్తున్నాయి. ఈ ఆర్కిటిక్ అతి శీతల గాలుల దెబ్బకు ఉత్తరార్ధ గోళమంతా అతలాకుతలం అవుతోంది. ఏ దేశంలో చూసినా ఊళ్లూ, పట్టణాలు తెల్లగా పరుచుకున్న మంచులో మునిగి తేలుతున్నాయి.

బతుకు దుర్భరమే

సోషల్ మీడియాలో చూసేందుకు బాగానే కన్పించినా, ఈ అతి శీతల వాతావరణంలో బతుకు అత్యంత దుర్భరంగా మారుతుంది. మైనస్ 40 డిగ్రీలు దాటే చలిని శరీరం తట్టుకోవడం చాలా కష్టం. ఆరుబయట ఉంటే నిమిషాల్లో చర్మం ఫ్రాస్ట్‌బైట్‌కు గురవుతుంది. భవనాలు, ఇతర నిర్మాణాలకు కూడా ఈ వాతావరణం పీడకలే. స్టీల్ పెళుసుబారిపోతుంది. లోపలి తేమ వ్యాకోచించి గోడలు తదితరాలు పగుళ్లిస్తాయి. దాంతో నిర్మాణాలు విపరీతంగా బలహీనపడతాయి.

ఏమిటీ ధ్రువ సుడిగుండం

ఇది ధ్రువ ప్రాంతాల సమీపంలో నిత్యం కొనసాగే స్థిర అల్పపీడన వాతావరణం. దాంతో అక్కడి గాలులు సర్వాన్నీ గడ్డకట్టించేంత చల్లగా వణికిస్తూ ఉంటాయి. అయితే అన్నివైపుల నుంచీ ధ్రువాలకు వీచే బలమైన గాలుల వల్ల ఈ అతి శీతల పరిస్థితి సాధారణంగా అక్కడికే పరిమితమై ఉంటుంది. ఆ గాలులు బలహీనపడటం వంటివి జరిగినప్పుడు ధ్రువ సుడిగుండం భారీ కుదుపుకు లోనై అతి శీతల గాలులు బయటికి తోసుకొచ్చి దక్షిణాన సుదూరాల దాకా విరుచుకుపడతాయి. దాంతో ఉత్తర అమెరికా, యూరప్ మొదలుకుని ఆసియాలోని పలు దేశాలు చలి గుప్పెట్లోకి వెళ్లిపోతాయి. ప్రస్తుతం అదే జరుగుతోందని నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్‌తో పాటు నాసా సేకరించిన డేటా చెబుతోంది. ఇది ప్రస్తుతం చాలా చురుగ్గా ఉన్నట్టు ప్రపంచ వాతావరణ సంస్థ చెబుతోంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

చెంప దెబ్బకు చంపేశాడు!

ఇన్‌స్టా లైవ్‌లో హంతకుడి ఒప్పుకోలు

న్యూఢిల్లీ: శుక్రవారం రాత్రి నార్త్ ఈస్ట్ ఢిల్లీలోని మౌజ్‌పూర్‌లోని ఆ కేఫ్ ఎప్పటిలాగే ప్రశాంతంగా ఉంది. కానీ, ఒక్కసారిగా పేలిన తుపాకీ గుళ్లు అలజడి రేపాయి. వెల్కమ్ ప్రాంతానికి చెందిన ఫైజాన్ అలియాస్ ఫజ్జీ (24) అనే యువకుడు కేఫ్‌లో ఉండగా.. తల, ఛాతీలో తూటాలు దిగి అక్కడికక్కడే కుప్పకూలాడు. తీవ్ర గాయాలైన ఫైజాన్‌ను ఆసుపత్రికి తరలించేలోపే మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఘటన జరిగిన కొద్దిసేపటికే హంతకుడు ఇన్‌స్ట్రాగామ్‌లో ప్రత్యక్షమై నేరాన్ని అంగీకరించడం సంచలనం సృష్టిస్తోంది.

ఔను.. నేనే చంపేశా..

హత్య జరిగిన కొన్ని గంటలకే నిందితుడు తన ఇన్‌స్ట్రాగామ్ ఖాతాలో ఒక వీడియో పోస్ట్ చేశాడు. ఏమాత్రం పశ్చాత్తాపం లేని ఆ గొంతు వింటే వెన్నులో వణుకు పుట్టాల్సిందే. 'నేనే ఫైజాన్‌ను చంపాను. నాలుగు నెలల క్రితం వాడు నన్ను అందరి ముందు చెంపదెబ్బ కొట్టాడు. ఆ అవమానాన్ని భరించలేకపోయాను.. అందుకే ఇప్పుడు వాడి ప్రాణం తీశాను. ఇందులో మా కుటుంబానికి, స్నేహితులకు సంబంధం లేదు. ఇది కేవలం నా వ్యక్తిగత కక్ష!'.. అంటూ నిందితుడు కెమెరా ముందు ఒప్పుకోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

అప్పు తీర్చమన్నందుకే..

హత్యకు కారణం పాత కక్ష అని నిందితుడు బుకాయిస్తున్నా, బాధితుని కుటుంబం మాత్రం మరో భయంకరమైన కోణాన్ని బయటపెట్టింది. నిందితుడు ఫైజాన్ దగ్గర రూ.40,000 అప్పు తీసుకున్నాడని, ఆ డబ్బులు తిరిగి అడిగినందుకే పక్కా ప్లాన్‌తో చంపేశాడని మృతుని సోదరుడు సల్మాన్ ఆరోపిస్తున్నాడు. 'వాడు కేవలం కాల్చడమే కాదు, కత్తితో కూడా పొడిచాడు. నా తమ్ముడు ప్రాణాల కోసం ఎంత పోరాడాడో ఆ గాయాలే చెబుతున్నాయి'.. అంటూ సల్మాన్ ఆవేదన వ్యక్తం చేశాడు.

అక్రమ కేఫ్ సీజ్

ఈ ఘటనతో అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు.. అక్రమంగా నడుస్తున్న ఆ కేఫ్‌ను వెంటనే సీజ్ చేశారు. నిందితుడు పోస్ట్ చేసిన వీడియో నిజమేనా? లేక తప్పుదోవ పట్టించే కుట్రా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుని కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

పంజాబ్‌లో పట్టాలపై పేలుడు
గూడ్స్ రైలింజన్ ధ్వంసం.. పైలట్‌కు గాయాలు

రిపబ్లిక్ డే వేడుకల నేపథ్యంలో ఘటన

చండీగఢ్: పంజాబ్‌లో డెడికేటెడ్ ఫ్రయిట్ కారిడార్‌లో పేలుడు సంభవించడంతో గూడ్స్ రైలింజన్ ధ్వంసం కాగా, లోకో పైలట్ గాయపడ్డారు. ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్ వద్ద శుక్రవారం 9.50 గంటల సమయంలో ఘటన చోటుచేసుకుంది. గణతంత్ర దినోత్సవం సమీపిస్తున్న వేళ జరిగిన ఈ ఘటనను విద్రోహ చర్యగా భావిస్తున్నారు.గాయపడిన లోకోపైలట్ అనిల్ శర్మకు ఎటువంటి ప్రమాదం లేదని రైల్వే అధికారులు తెలిపారు. అధికారులు లోకో ఇంజిన్ గదిలో ఉండి గోవింద్‌పూర్–సిర్హింద్ మధ్య ట్రాక్ తనిఖీ చేస్తుండగా ఘటన జరిగిందన్నారు. పేలుడుతో ఇంజిన్ గ్లాస్ ఫ్రేము పగిలిపోగా, రైలు పట్టాలకు పగుళ్లు వచ్చాయన్నారు. ఆ మార్గంలో తిరిగి రాకపోకలను పూర్తి స్థాయిలో ప్రారంభించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాగా, తామే ఈ పేలుడుకు పాల్పడినట్లు ఖలిస్తాన్ జిందాబాద్ ఫోర్స్ అనే సంస్థ ప్రకటించుకుంది. ఇది ట్రయిలర్ మాత్రమేనని పేర్కొంది. అయితే, దీనిని ఉగ్ర చర్యగా ఇప్పుడే చెప్పలేమని రోపార్ రేంజ్ డీఐజీ నానక్ సి ంగ్ పేర్కొన్నారు. ఘటనకు ఎవరు, ఎందుకు, ఏ లక్ష్యంతో పాల్పడ్డారో తెలుసుకునే పనిలో ఉన్నామన్నారు. ఘటనాస్థలి నుంచి ఫోరెన్సిక్ నిపుణులు తగు ఆధారాలు సేకరించారని చెప్పారు.

సమాజానికి కాపలాదారులు హైకోర్టులు

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పష్టీకరణ

ముంబై:హైకోర్టులపై పెద్ద బాధ్యత ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. చట్టబద్ధ పాలనలో వ్యవస్థ విఫలమైనప్పుడు హైకోర్టులు మరింత అప్రమత్తంగా, సమాజానికి కాపలాదారుగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేకూర్చడంలో ఆలస్యం జరిగితే న్యాయాన్ని నిరాకరించడంతోపాటు న్యాయాన్ని నాశనం చేసినట్లే అవుతుందని తేల్చిచెప్పారు. కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వం, రాజీ ప్రక్రియలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. జస్టిస్ సూర్యకాంత్ శనివారం ముంబైలో రెండు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత ఫాలీ నారిమన్ మెమోరియల్ లెక్చర్‌లో ప్రసంగించారు. అనంతరం బాంబే హైకోర్టు ఆధ్వర్యంలో జరిగిన సన్మాన సభలో మాట్లాడారు. పాలనలో వ్యవస్థ విఫలమైనప్పుడు ప్రజలు తలుపు తట్టే దాకా వేచి చూడొద్దని హైకోర్టులకు సూచించారు. వారికి న్యాయం అందించడానికి స్వయంగా చొరవ తీసుకోవాలని, అందులో చురుకైన పాత్ర పోషించాలని పేర్కొన్నారు. న్యాయం అనేది ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థ అందించే గ్యారంటీగా మారాలని అభిప్రాయపడ్డారు.

హిందుత్వ ఓ జీవన విధానం

ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

రాంచీ: హిందుత్వ అంటే ఒక నిర్దిష్ట పూజా పద్ధతికి సంబంధించిన పేరు కాదు..అందరూ కలిసి జీవించే ఒక జీవన విధానమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్)చీఫ్ మోహన్ భగవత్ చెప్పారు. 'భారత దేశ గుర్తింపు భిన్నత్వంతోనే మమేకమై ఉంది. పూజా విధానాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, మౌలిక నాగరికత విలువలు మాత్రం ఒక్కటే. దశాబ్దాల అనుభవం, ఆలోచన తర్వాత ఒక విషయం స్పష్టమైంది..సమాజం సమష్టిగా పని చేయాలి, ఎందుకంటే ఎన్ని వైవిధ్యాలు ఉన్నప్పటికీ, మనమంతా ప్రాథమికంగా ఒక్కటే' అని భగవత్ అన్నారు. జన్‌జాతీయ సంవాద్ పేరిట ఆదివాసీ సంఘాల నేతలతో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడారు.

త్వరలో మిగతా రాష్ట్రాల్లోనూ సర్: సీఈసీ

న్యూఢిల్లీ: త్వరలో మిగతా రాష్ట్రాల్లోనూ ఓటరు జాబితా సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను ప్రారంభిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని ఆయన పేర్కొన్నారు. అర్హుడైన ప్రతి ఓటరు పేరును జాబితాలో చేర్చడంతోపాటు అనర్హులైన ఏ ఒక్కరినీ జాబితాలో ఉంచబోమన్నారు. ప్రస్తుతం దేశంలోని 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ సజావుగా జరుగుతోందని ఆయన అన్నారు. బిహార్‌లో పూర్తయిన సర్ తుది జాబితాపై ఒక్క అభ్యంతరం కూడా వ్యక్తం కాలేదన్నారు. అసోంలో ప్రత్యేకంగా సర్ చేపట్టినట్లు చెప్పారు.

భారత్‌లో అడుగుపెట్టిన ఉర్సులా

న్యూఢిల్లీ: యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ భారత పర్యటన ప్రారంభించారు. శనివారం భారత్‌కు చేరుకున్న ఆమె నాలుగు రోజుల పాటు ఇక్కడ పర్యటించబోతున్నారు. కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. భారత్–ఈయూ మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా పలువురు ప్రముఖులతో ఉర్సులా సమావేశమవుతారు. ఉర్సులాతోపాటు యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా ఈ నెల 27న ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ కాబోతున్నారు. కోస్టా ఆదివారం ఢిల్లీకి చేరుకుంటారు. సోమవారం జరిగే గణతంత్ర దినోత్సవానికి ఉర్సులా, కోస్టా ముఖ్య అతిథులుగా హాజరు కాబోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు, ఆర్థిక అనిశ్చితి, వివిధ దేశాల మధ్య ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు భారత్‌లో పర్యటిస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అభిప్రాయ భేదాలు నిజమే

చర్చించుకుంటాం: శశి థరూర్

కోజికోడ్: కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ వ్యవహారం ఇప్పుడు పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ అధిష్టానం తీరు పట్ల అసంతృప్తితో ఉన్నారని, అందుకే బీజేపీ వైపు అడుగులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేరళ అసెంబ్లీ ఎన్నికలపై శుక్రవారం ఢిల్లీలో జరిగిన కీలక సమావేశానికి ఆయన గైర్హాజరయ్యారు. దాంతో శశి థరూర్ పార్టీ మారబోతున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. దీనిపై ఆయన శనివారం స్పందించారు. పార్టీ నాయకత్వంతో అభిప్రాయ భేదాలు ఉన్న సంగతి నిజమేనని అంగీకరించారు. అంతర్గత విభేదాలపై పార్టీలోనే చర్చించుకోవాలన్నది తన విధానమని, మీడియాలో చర్చ జరగడం తనకు ఇష్టంలేదని పేర్కొన్నారు. శశి థరూర్ కేరళలోని కోజికోడ్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నియామవళిని తాను ఏనాడూ ఉల్లంఘించలేదని చెప్పారు. అంతర్గత అంశాలపై తన అభిప్రాయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్తానని, పార్టీ పెద్దలను కలిసి చర్చిస్తానని తెలిపారు. 17 ఏళ్లుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నానని గుర్తుచేశారు. ఎక్కడైనా తప్పులు జరిగితే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సరైన వేదికపై చర్చ జరగాలి తప్ప ప్రజా బాహుళ్యంలో కాదన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశానికి హాజరు కాలేనంటూ పార్టీ పెద్దలకు ముందే సమాచారం ఇచ్చానని శశి థరూర్ స్పష్టం చేశారు. తనపై వస్తున్న వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని పేర్కొన్నారు.

వయనాడ్ విపత్తు బాధితుల రుణాలను రద్దు చేయండి

ప్రధాని మోదీకి ప్రియాంకా గాంధీ మరో లేఖ

వయనాడ్: వయనాడ్ జిల్లాలో 2024లో సంభవించిన ప్రకృతి విపత్తు బాధితుల రుణాలను మాఫీ చేయాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా ప్రధాని మోదీని మరోసారి కోరారు. వైపరీత్యం కారణంగా జీవనోపాధి కోల్పోయిన ఆటో, జీపు డ్రైవర్లు, చిరు వ్యాపారులకు రుణాలను కూడా రద్దు చేయాలని ఆమె ఒక లేఖలో కోరారు. కేరళ రాష్ట్రానికి ప్రకృతి విపత్తు సమయంలో ఇచ్చిన రుణాలను గ్రాంట్‌గా మార్చాలని కూడా ఆమె విజ్ఞప్తి చేశారు. అయితే, బాధిత కుటుంబాలకు ఇప్పటి వరకు కేంద్రం నుంచి ఎలాంటి సాయం అందలేదని ప్రియాంక గుర్తు చేశారు. 2024 డిసెంబర్‌లో కేరళ ఎంపీలంతా హోం మంత్రి అమిత్ షాను కలిసి ఈ మేరకు విన్నవించారని కూడా ఆమె పేర్కొన్నారు. వయనాడ్ జిల్లా ముండక్కై–చూరల్మల ప్రాంతంలో కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాదిగా నివాసాలు ధ్వంసమయ్యాయి. విపత్తు సంభవించిన ఆరు నెలల తర్వాత బాధితుల పునరావాసం కోసం రుణ రూపేణా సాయమందించడం అన్యాయం, అమానవీయమని పేర్కొంటూ ప్రధాని మోదీకి 2025 ఫిబ్రవరిలో ప్రియాంక రాసిన లేఖలో తెలిపారు. అనంతరం అక్టోబర్‌లో ప్రధానికి ఇదే విషయమై మరో లేఖ రాసినట్లు శనివారం ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, జాతీయ విపత్తు నిర్వహణ చట్టంలో చేసిన మార్పుల ప్రకారం..వారికిచ్చిన రుణాలను రద్దు చేయడం కుదరదని కేంద్రం కేరళ హైకోర్టుకు తెలిపిందని ప్రియాంక పేర్కొన్నారు. కానీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 73 ప్రకారం రుణాల రద్దుకు కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి అవరోధాలు లేవని హైకోర్టు తెలిపిందని కూడా ఆమె తెలిపారు.

ఎంపీ రషీద్‌కు కస్టడీ పెరోల్

న్యూఢిల్లీ: త్వరలో మొదలయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు వీలుగా జమ్మూకశ్మీర్ లోక్‌సభ ఎంపీ ఇంజినీర్ రషీద్‌కు ఢిల్లీ కోర్టు శనివారం కస్టడీ పెరోల్ మంజూరు చేసింది. దీని ప్రకారం..ఖైదీ వెళ్లే చోట సాయుధ పోలీసులు రక్షణగా ఉంటారు. పార్లమెంట్ జరిగే అన్ని రోజుల్లోనూ ఆయనకు కస్టడీ పెరోల్ వర్తిస్తుందని అదనపు సెషన్స్ జడ్జి ప్రశాంత్ శర్మ తెలిపారు. అయితే, ఆయన ప్రయాణ ఖర్చులు ఇతర అంశాలు నిబంధనలకు లోబడి ఉంటాయని చెప్పారు. ప్రయాణ ఖర్చులను ప్రభుత్వమే భరించాలంటూ ఎంపీ రషీద్ వేసిన పిటిషన్ ఢిల్లీ హైకోర్టులో పెండింగ్‌లో ఉందని ఆయన లాయర్ విఖ్యాత్ ఒబెరాయ్ తెలిపారు. ఎంపీ రషీద్ గతేడాది నవంబర్‌లో జరిగిన శీతాకాల సమావేశాలు, అంతకుముందు జరిగిన వర్షాకాల సమావేశాల్లోనూ కస్టడీ పెరోల్‌తోనే పాల్గొన్నారు. 2017నాటి ఉగ్ర నిధుల కేసులో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం(ఉపా) కింద అరెస్టయిన రషీద్ 2019 నుంచి తిహార్ జైలులో ఉన్నారు. 2024 ఎన్నికల్లో జమ్మూకశ్మీర్‌లో బారాముల్లా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అప్పట్లో ఎన్నికల్లో ప్రచారం చేసుకునేందుకు సైతం కోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

ఉక్రెయిన్‌పై ఆగని రష్యా దాడులు..

ఒకరు మృతి, 31 మందికి గాయాలు

కీవ్: ఉక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపు పలకడమే లక్ష్యంగా యూఏఈ రాజధాని దుబాయ్‌లో ఓ వైపు చర్చలు జరుగుతుండగా.. రష్యాతన డ్రోన్ దాడుల పరంపర కొనసాగిస్తోంది. శనివారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై జరిగిన డ్రోన్ దాడిలో ఒకరు చనిపోగా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆ దేశంలోని రెండో అతిపెద్ద నగరం ఖర్కీవ్‌పై జరిగిన డ్రోన్ దాడుల్లో 27 మంది ప్రజలు క్షతగాత్రులయ్యారు. ఇంధన వనరులే లక్ష్యంగా రష్యా చేస్తున్న దాడుల కారణంగా దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో విద్యుత్, గ్యాస్, హీటింగ్ వ్యవస్థలు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. దేశం ఇప్పుడు ఇంధన సంబంధ మానవీయ విపత్తుకు అతి చేరువలో ఉందని వ్యాఖ్యానించారు.

మరో డ్రగ్స్ బోటుపై అమెరికా దాడి

మదురో నిర్బంధం అనంతరం మొదటి ఘటన

వాషింగ్టన్: తూర్పు పసిఫిక్ జలాల్లో డ్రగ్స్‌ను అక్రమంగా రవాణా చేస్తున్న ఓ పడవపై దాడి చేసినట్లు అమెరికా సైన్యం ప్రకటించింది. డ్రగ్స్ రవాణా ఆరోపణలపై జనవరి 3వ తేదీన వెనెజులా రాజధాని కరకాస్‌పై అమెరికా సైన్యం మెరుపు దాడి చేసి అధ్యక్షుడు మదురో దంపతులను నిర్బంధంలోకి తీసుకున్న తర్వాత జరిగిన మొట్టమొదటి దాడిగా భావిస్తున్నారు. దీంతో కలిపితే అమెరికా మిలటరీ ఆ ప్రాంతంలో గతేడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటి వరకు 37 దాడులు చేసినట్లయింది. ఈ దాడుల్లో కనీసం 117 మంది ప్రాణాలు కోల్పోయారని అధ్యక్షుడు ట్రంప్, సైన్యం ప్రకటించాయి. తాజా దాడిలో పడవలో ఉన్న ఇద్దరు వ్యక్తులు చనిపోగా మరొకరు ప్రాణాలతో బయటపడినట్లు అమెరికా సదరన్ కమాండ్ తెలిపింది. ఆ ఒక్క వ్యక్తి కోసం గాలింపు, సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయంది. దాడికి సంబంధించిన ఓ వీడియోను విడుదల చేసింది.

కుటుంబంలోని 9 మంది సజీవ సమాధి

ఇస్లామాబాద్: పాకిస్తాన్‌లో పలు ప్రాంతాల్లో భారీగా మంచుకురుస్తోంది. ఖైబర్ ప్రావిన్స్‌లో మంచు చరియలు విరిగి ఓ ఇంటిపై పడటంతో అందులోని ఒకే కుటుంబానికి చెందిన 9 మంది సజీవ సమాధి అయ్యారు. ఘటన నుంచి ఒక్క బాలుడు మాత్రమే గాయాలతో తప్పించుకున్నాడని అధికారులు తెలిపారు. చిత్రాల్ జిల్లా దామిల్ ప్రాంతంలోని సెరిగాల్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఘటన చోటుచేసుకుందన్నారు. ఆ ప్రాంతంలో 20 అంగుళాల మేర మంచు పేరుకుపోయిందని అధికారులు తెలిపారు. పెద్ద మంచు పలక దిగువకు జారుతూ వచ్చి పర్వతప్రాంతంలోని వీరున్న నివాసంపై పడిందని చెప్పారు. మృతదేహాలను వెలికి తీశామని, ప్రాణాలతో ఉన్న 9 ఏళ్ల బాలుడిని వెంటనే ఆస్పత్రిలో చేర్చామన్నారు. ఖైబర్‌తోపాటు బలూచిస్తాన్, బల్టిస్తాన్ పీవోకేల్లో దట్టమైన మంచు కారణంగా జనజీవనం స్తంభించింది. ఉష్ణోగ్రతలు కొన్ని చోట్ల మైనస్ 20 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. మంచు కారణంగా రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

లాయర్ దంపతులకు 17 ఏళ్ల జైలు

ఇస్లామాబాద్: పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది ఇమ్రాన్ జైనాబ్ మజారీ–హజీర్, ఆమె భర్త లాయర్ హాదీ అలీ ఛత్తాకు సోషల్ మీడియాలో పోస్టులకు సంబంధించిన కేసులో కోర్టు 17 ఏళ్ల చొప్పున జైలు శిక్ష విధించింది. ఉగ్రవాద ముఠాలు, నిషేధిత సంస్థలకు అనుకూలంగా ప్రచారాన్ని సాగిస్తున్నారని మజారీ–హజీర్‌పై నేషనల్ సైబర్ క్రైం ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్‌సీసీఐఏ)ఆరోపించింది. ఆమె పోస్టులను భర్త హాదీ అలీ రీపోస్టు చేస్తున్నారంటూ గతేడాది ఆగస్టులో కేసు నమోదు చేసింది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో ఉండగా ఈ దంపతులను పోలీసులు అరెస్ట్ చేసి, రావల్పిండిలోని అడియాలా జైలుకు తరలించారు. అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి మహ్మద్ అఫ్జల్ మజోకా వర్చువల్‌గా చేపట్టిన విచారణను మీడియాను అనుమతించని కారణంగా లాయర్ దంపతులు బాయ్‌కాట్ చేశారు. వీరిపై ఆరోపణలకు తగు ఆధారాలున్నందున ఇద్దరికి వేర్వేరు సెక్షన్ల కింద 17 ఏళ్ల చొప్పున జైలు శిక్షలు విధిస్తూ జడ్జి మజోకా తీర్పు ఇచ్చారు.

జుబీన్ మరణంపై విచారణ వేగవంతం చేయండి

ప్రధాని మోదీకి కుటుంబసభ్యుల లేఖ

గౌహతి: గతేడాది సెప్టెంబర్‌లో సింగపూర్‌లో అనుమానాస్పద స్థితిలో చనిపోయిన ప్రముఖ అస్సాం గాయకుడు జుబీన్ గర్గ్ కుటుంబసభ్యులు శనివారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. జుబీన్ మృతిపై విచారణను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కేసులో చట్ట పరమైన ప్రక్రియ ముగిసే వరకు జైలులో ఉన్న నిందితులెవరికీ బెయిలివ్వవద్దని కోరారు. జుబీన్ మరణంపై తమతోపాటు లక్షలాది మంది అభిమానుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. జుబీన్‌కు పూర్తి న్యాయం జరగాలన్నదే తమ అభిమతమని పేర్కొన్నారు. ఈ మేరకు జుబీన్ గర్గ్ భార్య గరిమా, సోదరి పాల్మీ బొర్తాకూర్, మామ మనోజ్ కుమార్ సంతకాలు చేసిన మెయిల్‌ను ప్రధాని మోదీకి పంపారు.

ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త సుప్రీంకోర్టు

వ్యక్తిగత స్వేచ్ఛలు, హక్కులు

ప్రకరణ–28

విద్యాలయాల్లో మత బోధన నిషేధం

ప్రకరణ 28(1): ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రత్యేక మత బోధన నిషేధం. **ప్రకరణ 28(2):** పై నిబంధనకు కొన్ని మినహాయింపులిచ్చారు. ప్రభుత్వం నిర్వహించే దేవాదాయ, ధర్మాదాయ సంస్థల్లో ప్రత్యేక మత బోధన చేయవచ్చు. **ప్రకరణ 28(3):** ప్రభుత్వ గుర్తింపు ఉన్న, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యాసంస్థల్లో ఒక వ్యక్తి ఐచ్ఛికంగా మత ప్రార్థనలు /బోధనల్లో పాల్గొనవచ్చు. అయితే పాల్గొనమని ఒత్తిడి చేయరాదు. ఆ వ్యక్తి మైనర్ అయితే తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి అనుమతి తీసుకోవాలి.

ప్రకరణలు–29, 30

విద్యా, సాంస్కృతిక పరమైన హక్కులు

ప్రకరణ 29(1): భారతదేశంలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక భాష, లిపి, సంస్కృతి ఉంటే.. వాటిని పరిరక్షించుకుని, పెంపొందించుకునే స్వేచ్ఛ వారికి ఉంటుంది.

ప్రకరణ 29(2): ప్రభుత్వం నిర్వహిస్తోన్న లేదా ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందుతున్న సంస్థల్లో ప్రవేశానికి మతం, జాతి, కులం, భాషా ప్రాతిపదికన వివక్ష చూపరాదు.

ప్రకరణ 30(1): మైనారిటీ వర్గాలవారు, ప్రత్యేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని, నిర్వహించుకోవచ్చు.

ప్రకరణ 30(1)(ఎ): మైనారిటీలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలు, వాటి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే, వారికి ప్రత్యేక నష్టపరిహారం చెల్లించాలి. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ క్లాజును చేర్చారు.

ప్రకరణ 30(2): ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే సమయంలో విద్యాసంస్థల పట్ల వివక్ష చూపరాదు. అల్ప సంఖ్యాక వర్గాల వారు నడిపే సంస్థలు, అధిక సంఖ్యాక వర్గాల వారు నడిపే సంస్థలను సమ దృష్టితో చూడాలి.

వివరణ:
- ఆర్టికల్ 29, 30లలో 'మైనారిటీ' పదాన్ని ప్రస్తావించారు. కానీ ఈ పదాన్ని రాజ్యాంగంలో ఎక్కడా నిర్వచించలేదు.
- మైనారిటీల వర్గీకరణకు రాష్ట్రాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దేశంలో రెండు రకాల మైనారిటీ వర్గాలున్నాయి. అవి మతపరమైన, భాషాపరమైన మైనారిటీ వర్గాలు.
- హిందువులు మినహా మిగతా వారంతా మతపరమైన మైనారిటీలే. భాషాపరమైన మైనారిటీలు రాష్ట్రాల వారీగా మారుతుంటారు. ఉదాహరణకు.. తెలంగాణలో కన్నడిగులు, గుజరాతీలు, మరాఠీలు భాషాపరంగా మైనారిటీలు.

సుప్రీంకోర్టు తీర్పులు

కేరళ విద్య పాఠ్యాంశాల సవరణ బిల్లు (1958) కేసు: కేరళ ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవ, కమ్యూనిస్టు భావాలున్న పాఠ్యాంశాలను చేర్చారు. దీంతో ఈ బిల్లును సుప్రీంకోర్టు సలహా పరిధికి నివేదించారు. పాఠ్యాంశాల్లో తీవ్రవాద భావజాలాన్ని చేర్చడం చెల్లదని సుప్రీంకోర్టు తెలిపింది.

డి.ఎ.వి. కాలేజ్ v/s స్టేట్ ఆఫ్ పంజాబ్ (1971) కేసు: విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో పంజాబీ మాత్రమే బోధన భాషగా ఉండాలని నిర్ణయించారు. అయితే ఇది చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది.

ఆల్‌సెయింట్స్ v/s గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (1980) కేసు: మైనారిటీ విద్యాసంస్థల నిర్వహణలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

టి.ఎం.ఎ.పాయ్ v/s స్టేట్ ఆఫ్ కర్ణాటక (2003) కేసు: మైనారిటీ విద్యా సంస్థల విషయంలో ప్రభుత్వం ఏ సందర్భంలో జోక్యం చేసుకోవచ్చో, జోక్యం చేసుకోరాదో వివరణ ఇస్తూ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. అవి..
- మైనారిటీ స్థాయిని నిర్ణయించడానికి రాష్ట్రాన్ని మాత్రమే యూనిట్‌గా తీసుకోవాలి.
- మైనారిటీ అనే పదంలో భాషాపరమైన, మతపరమైన మైనారిటీలు ఉండవచ్చు.
- బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు, వారిపై పాలనా నియంత్రణ సంబంధిత హక్కులు మేనేజ్‌మెంట్‌కే ఉంటాయి. ప్రభుత్వ ధనసహాయం పొందని మైనారిటీ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే అధికారం ప్రభుత్వానికి లేదు. అయితే క్యాపిటేషన్ ఫీజులను ప్రభుత్వం నియంత్రించవచ్చు.

ప్రకరణ – 31

ఆస్తిహక్కు

పార్లమెంటు ఆస్తి హక్కుకు సంబంధించి అనేక సవరణలు, చట్టాలు చేసింది. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ,1964లో 17వ రాజ్యాంగ సవరణ, 1971లో 24వ రాజ్యాంగ సవరణ చేశారు. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. దాన్ని 12వ భాగంలో ప్రకరణ 300–ఎలో రాజ్యాంగ పరమైన హక్కుగా (Constitutional Rights) చేర్చారు. 1979 జూన్ 20 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అలాగే ఆస్తి హక్కుకు సంబంధించి

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ

నూతన నిబంధనలను కూడా చేర్చారు.

ప్రకరణ 31(ఎ): ప్రభుత్వం ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పుడు వర్తించే కొన్ని మినహాయింపులను ఈ ప్రకరణలో పేర్కొన్నారు. భూ సంస్కరణల అమలు కోసం చట్టాలు చేసినప్పుడు.. అవి 14, 19 ప్రకరణలకు వ్యతిరేకమనే కారణంతో న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు.

ప్రకరణ 31(బి): కొన్ని చట్టాల వర్తింపునకు మినహాయింపులు. వీటిని 9వ షెడ్యూల్డ్‌లో ప్రస్తావించారు. ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్నాయన్న కారణంతో ఇలాంటి చట్టాలను న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు. 9వ షెడ్యూల్డ్‌లో పేర్కొన్న అంశాలు సాధారణంగా న్యాయ సమీక్షకు గురికావు. కానీ 'రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో న్యాయ సమీక్ష అంతర్భాగం. దాన్ని పరిమితం చేసే అధికారం పార్లమెంటుకు లేదు' అని కేశవానంద భారతి కేసు(1973)లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

2007లో ఐ.ఆర్. కొహెల్హో v/s తమిళనాడు కేసులో 'న్యాయ సమీక్ష రాజ్యాంగ మౌలిక నిర్మాణంలోకి వస్తుంది. కాబట్టి 1973 తర్వాత 9వ షెడ్యూల్డ్‌లో చేర్చిన అంశాలు న్యాయ సమీక్షకు గురవుతాయి' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

ప్రకరణ 31(సి): ఆదేశిక సూత్రాల అమలు కోసం ప్రాథమిక హక్కులపై, ముఖ్యంగా ఆస్తి హక్కుపై కొన్ని పరిమితులు విధించవచ్చు. ఈ పరిమితులు రాజ్యాంగ విరుద్ధమంటూ న్యాయస్థానాల్లో ప్రశ్నించడానికి వీల్లేదు.

మత స్వేచ్ఛ - సుప్రీంకోర్టు తీర్పులు

బిజో ఇమాన్యువల్ v/s స్టేట్ ఆఫ్ కేరళ (1986) కేసు: జాతీయ గీతాన్ని ఆలపించడం తమ మత విశ్వాసాలకు విరుద్ధమని నిరూపించగలిగితే.. జాతీయ గీతం పాడాలని ఏ వ్యక్తిని ఒత్తిడి చేయరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. కేరళ పాఠశాలల్లో జాతీయ గీతం ఆలపించడం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో ఈ కేసు దాఖలైంది.

సెయింట్ జేవియర్స్ కాలేజీ v/s స్టేట్ ఆఫ్ గుజరాత్ (1974) కేసు: 'లౌకికతత్వం' పదానికి ఈ కేసులో సుప్రీంకోర్టు వివరణ ఇచ్చింది. మతానికి, దేవుడికి అతీతంగా వ్యవహరించడమే లౌకికతత్వం. దేవుడి పట్ల ప్రత్యేక ద్వేషం, వ్యతిరేకత చూపకూడదు. దేవుణ్ని నమ్మేవారిని, నమ్మని వారిని ప్రభుత్వం ఒకే విధంగా చూడాలి.

ఆదేశిక సూత్రాల్లోని ప్రకరణ 39లో ఉన్న క్లాజు బి, సిలో సామ్యవాద తరహా సమాజ స్థాపన గురించి పేర్కొన్నారు. ఈ విషయమై రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు కొన్ని పరిమితులు విధిస్తే, అవి ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమని న్యాయస్థానంలో ప్రశ్నించలేం.

వివరణ: ప్రకరణ 31(ఎ),31(బి),31(సి)లు ఆస్తిహక్కుపై పరిమితికి సంబంధించినవి. ఇవి ఎలాంటి ప్రాథమిక హక్కులను ప్రసాదించవు. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కు ప్రకరణ 31ను తొలగించారు. కానీ వీటిని మాత్రం కొనసాగించారు.

ప్రకరణ – 32

రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies)

ప్రాథమిక హక్కుల్లో ఇది అత్యంత ముఖ్యమైంది. మూడో భాగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగినా/ఆ హక్కులను పరిమితం చేసినా/అమలు చేయకపోయినా, బాధితులు నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తగిన రాజ్యాంగ పరిహారాలను పొందవచ్చు. మొదటి ఆరు ప్రాథమిక హక్కుల అమలు ఈ నిబంధన పైనే ఆధారపడి ఉంటుంది. హక్కులను గుర్తించడంతో పాటు, వాటి అమలుకు హామీ ఉన్నప్పుడే వాటికి విలువ ఉంటుంది. అమలు కాని హక్కులు వ్యర్థం.

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు నిబంధన 32 (4) హామీ ఇస్తోంది. అందుకే అంబేద్కర్ రాజ్యాంగ పరిహార హక్కును రాజ్యాంగ ఆత్మగా, హృదయంగా వర్ణించారు.

ప్రకరణ 32(1): ఒక వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు లేదా అవి అమలు కానప్పుడు ఆ వ్యక్తి నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తగిన పరిహారం పొందవచ్చు.

ప్రకరణ 32(2): హక్కులను కాపాడటానికి ప్రత్యేక ఆదేశాలైన హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కో–వారెంటో, సెర్షియరీ లాంటి రిట్లను సుప్రీంకోర్టు జారీ చేసేందుకు ఈ భాగం వీలు కల్పిస్తుంది.

ప్రకరణ 32(3): సుప్రీంకోర్టు అధికారాలకు విఘాతం కలగకుండా, ఇతర న్యాయస్థానాల(స్థానిక కోర్టులు, జిల్లా కోర్టులు)కు కూడా రిట్లు జారీ చేసే అధికారాన్ని పార్లమెంటు చట్టం ద్వారా కల్పించవచ్చు.

ప్రకరణ 32(4): రాజ్యాంగంలో ఇతరత్రా అనుమతించిన విధంగా తప్ప ఈ ప్రకరణ ద్వారా గుర్తించిన హక్కులు రద్దు కావు.

వివరణ: రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో రాజ్యాంగ పరిహార హక్కు అంతర్భాగమని 1981లో ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

రిట్లు-పరిధి-పరిమితులు

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు జారీచేసే ప్రత్యేక ఆదేశాలను న్యాయశాస్త్ర పరిభాషలో రిట్లు (Writs) అంటారు. రిట్లు జారీ చేసే పద్ధతిని బ్రిటన్ రాజ్యాంగం నుంచి గ్రహించారు. నిబంధన 32 ప్రకారం సుప్రీంకోర్టుకు, నిబంధన 226 ప్రకారం రాష్ట్ర హైకోర్టులకు రిట్లు జారీ చేసే అధికారాన్ని కల్పించారు. పార్లమెంటు ప్రత్యేక చట్టం ద్వారా ఈ అధికారాన్ని జిల్లా న్యాయస్థానాలకు కల్పించవచ్చు. ఇప్పటి దాకా పార్లమెంటు అలాంటి చట్టాలను రూపొందించలేదు. కాబట్టి సుప్రీంకోర్టు, హైకోర్టులకు మాత్రమే రిట్లు జారీ చేసే అధికారం ఉంది. రిట్ల జారీ విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టు మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి. హైకోర్టులు జారీ చేసే రిట్ అత్యవసర పరిస్థితుల్లో రద్దవుతుంది. ప్రకరణ 226 విషయ పరిధి తక్కువ. కానీ సుప్రీంకోర్టు జారీ చేసే రిట్ అత్యవసర పరిస్థితుల్లో రద్దు కాదు. ప్రకరణ 32 విషయ పరిధి విస్తృతమైంది.

ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీం కోర్టుకు ప్రత్యేకమైన, ప్రాథమిక విచారణ పరిధి ఉంటుంది (Primary and Original). అందుకే సుప్రీం కోర్టును ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త అంటారు.

ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీంకోర్టు, హైకోర్టులకు ఉమ్మడి పరిధి ఉంటుంది. అంటే పౌరులు ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ప్రకరణ 32 ప్రకారం నేరుగా సుప్రీంకోర్టును లేదా ప్రకరణ 226 ప్రకారం హైకోర్టును ఆశ్రయించవచ్చు.

సాధారణంగా హైకోర్టు ద్వారా తగిన రక్షణ, ఉపశమనం లభిస్తుందని పౌరులు భావిస్తే, మొదట హైకోర్టును ఆశ్రయించాలని కనుభాయ్ బ్రహ్మ భట్ v/s గుజరాత్ (1972) కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

వివిధ రిట్లు-అర్థం-పరిధి-ప్రాముఖ్యత

హెబియస్ కార్పస్ (Hebeas Corpus)

ఈ పదం లాటిన్ భాష నుంచి వచ్చింది. హెబియస్ అంటే 'Have', కార్పస్ అంటే 'Body' అని అర్థం. ఒక వ్యక్తిని భౌతికంగా కోర్టు ముందు హాజరుపర్చడమని దీనికి అర్థం. ఇది పురాతన రిట్. నిబంధన 19–22 వరకు పొందుపరచిన వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగం కలిగినప్పుడు ఈ రిట్ జారీ చేస్తారు. అరెస్టయిన వ్యక్తిని 24 గంటల్లోగా సమీప న్యాయస్థానంలో హాజరుపరచాలి. లేని పక్షంలో ఈ రిట్ దాఖలు చేస్తే వెంటనే ఆ వ్యక్తిని న్యాయస్థానం ముందు హాజరుపరచాలని కోర్టు ఆదేశిస్తుంది.

వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణతోపాటు చట్టబద్ధత లేకుండా ఏ వ్యక్తిని నిర్బంధించకుండా, శిక్షించకుండా కాపాడటం ఈ రిట్ ప్రధాన ఉద్దేశం. ఈ రిట్‌ను ప్రభుత్వ సంస్థలకు, ప్రైవేట్ వ్యక్తులకు కూడా జారీ చేయవచ్చు. మూడో వ్యక్తికి కూడా ఇందులో జోక్యం చేసుకునే హక్కు(లోకస్ స్టాండై)ఉంటుంది.బాధితుల తరఫున సామాజిక స్పృహ ఉన్న సంస్థ/వ్యక్తి ఈ రిట్ దాఖలు చేయవచ్చు. అందుకే దీన్ని ఉదారమైన రిట్ అని,వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణ సాధనమని అంటారు.

మినహాయింపులు:
పార్లమెంటు స్వాధికారాలకు భంగం కలిగించిన కారణంతో వ్యక్తిని నిర్బంధించినప్పుడు, కోర్టు ద్వారా నేరారోపణ నిరూపితమై జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు ఇది వర్తించదు.

మాండమస్ (Mandamus)

భాషాపరంగా మాండమస్ అంటే ఆదేశం అని అర్థం.సుప్రీం కోర్టు లేదా హైకోర్టు జారీచేసే అత్యున్నత ఆదేశంగా దీన్ని చెప్పవచ్చు. ప్రభుత్వాధికారి/సంస్థ తమ చట్టబద్ధమైన విధులను నిర్వర్తించనప్పుడు వాటిని నిర్వర్తించమని న్యాయస్థానం ఇచ్చే ఆదేశం.

ప్రభుత్వాధికారులు, సంస్థలు తమ విధులను చట్టబద్ధంగా నిర్వర్తించనప్పుడు ప్రజల హక్కులకు భంగం వాటిల్లుతుంది.అలాంటి సందర్భాల్లో వారు సక్రమంగా విధులు నిర్వర్తించడానికి ఈ రిట్ జారీ చేస్తారు. పబ్లిక్ సంస్థలు, క్వాజి పబ్లిక్ (Quasi-Public),జ్యుడీషియల్ సంస్థలు,క్వాజి జ్యుడీషియల్ సంస్థలకు వ్యతిరేకంగా ఈ రిట్ జారీ చేయవచ్చు.

మినహాయింపులు:
రాష్ట్రపతి, గవర్నర్లకు ఈ రిట్ వర్తించదు. వీరు తమ అధికారాలు, విధులను నిర్వర్తించనప్పుడు వాటిని నిర్వర్తించమని ఏ కోర్టు ఆదేశించలేదు.

ప్రైవేట్ వ్యక్తులు, ప్రైవేటు సంస్థలకు వ్యతిరేకంగా ఈ రిట్ జారీచేయడానికి వీల్లేదు. మాండమస్ రిట్‌ను అంతిమ ప్రత్యామ్నాయంగా మాత్రమే జారీ చేస్తారు.అంటే పరిపాలనాపరమైన ప్రత్యామ్నాయాల ద్వారా పౌరులు న్యాయాన్ని పొందలేనప్పుడు ఈ రిట్ ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఈ రిట్ జారీ అనేది కోర్టు విచక్షణపై ఆధారపడి ఉంటుంది. అధికారులు తప్పనిసరిగా నిర్వర్తించాల్సిన విధులకే ఇది వర్తిస్తుంది. విచక్షణా(Discretion) పూర్వకమైన విధులకు వర్తించదు.

కాలుష్య ప్రభావానికి గురయ్యే మాధ్యమం?

వాయు కాలుష్యం

మానవ మనుగడకు గాలి, నీరు, నేల అత్యంత ప్రధానమైనవి. శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో మనకు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ మానవ కార్యకలాపాల వల్ల గాలి, నీరు, నేల వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి. ఈ సహజ వనరులపై మనకెంత అధికారం ఉందో, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత కూడా అంతే ఉంది.

గాలి - వాతావరణం

భూఉపరితలం నుంచి సుమారు 1000 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉన్న వాయు మండలాన్ని వాతావరణం అంటారు. గాలి వివిధ వాయువుల మిశ్రమం. ఇందులో ప్రధాన అనుఘటకం నైట్రోజన్. తర్వాతి స్థానంలో ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్, నీటిఆవిరి ఉన్నాయి. వీటితోపాటు ఆర్గాన్, హీలియం, నియాన్ అనే జడవాయువులు ఉన్నాయి.

గాలి సంఘటనం

గాలిలోని వాయువు	సంఘటనం
నైట్రోజన్	78%
ఆక్సిజన్	21%
ఆర్గాన్	0.9%
నీటిఆవిరి	0.04%
కార్బన్ డై ఆక్సైడ్	0.03%

గాలిలోని ఈ వాయువులు వాటి సహజ ధర్మాన్ని కోల్పోకుండా ఉంటాయి. అయితే ఈ సంఘటనం అన్ని వేళలా, అన్ని ప్రదేశాల్లో స్థిరంగా ఉండకపోవచ్చు. పారిశ్రామిక వాడల్లో శిలాజ ఇంధనాలైన బొగ్గు, పెట్రోలియం తదితర పదార్థాలను ఎక్కువగా మండిస్తారు. అందువల్ల కార్బన్ డై ఆక్సైడ్ పరిమాణం పెరుగుతుంది. శ్వాసక్రియలో భాగంగా మానవులు, ఇతర జంతుజాలం ఆక్సిజన్‌ను గ్రహించి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తాయి. వెంటిలేషన్ సరిగా లేని తరగతి గదిలో శ్వాసించేందుకు సరిపడా ఆక్సిజన్ లభించదు. దీంతో ఆవలింతలు వస్తాయి. మొక్కలు కిరణజన్య సంయోగక్రియ ద్వారా పిండి పదార్థాలను తయారు చేసుకుంటాయి. ఈ ప్రక్రియలో భాగంగా వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను వినియోగించుకుని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. అందుకే వృక్ష సంపద అధికంగా ఉన్న ప్రాంతాల్లోని గాలిలో కార్బన్ డై ఆక్సైడ్ సమతుల్యంగా ఉంటుంది. 'లెగ్యుమినేసి' మొక్కలు ఉన్న ప్రాంతాల్లోని గాలిలో నైట్రోజన్ పరిమాణం సాధారణం కంటే తక్కువగా ఉంటుంది. ఈ మొక్కల వేర్ల బుడిపెల్లో బ్యాక్టీరియా ఉంటుంది. ఇది గాలిలోని నైట్రోజన్‌ను గ్రహించి మొక్కలకు ఉపయోగకరమైన నైట్రేట్ ఎరువుల రూపంలోకి మారుస్తుంది.

జంతు, వృక్ష సంబంధ పదార్థాలు బ్యాక్టీరియా వల్ల కుళ్లిపోయి, వాటి ప్రొటీన్ సంబంధిత సంయోగ పదార్థాలు వియోగం చెంది నైట్రోజన్ విడుదలవుతుంది. ఇలా విడుదలైన నైట్రోజన్ గాలిలోకి చేరుతుంది.

గాలిలోని నీటిఆవిరి కూడా అన్ని ప్రదేశాల్లో ఒకేలా ఉండదు. ఉష్ణోగ్రత పెరిగినప్పుడు, సముద్ర తీర ప్రాంతాల్లో గాలిలో నీటిఆవిరి ఎక్కువగా ఉంటుంది. పీఠభూమి ప్రాంతాల్లో తేమ(నీటిఆవిరి) తక్కువగా ఉంటుంది. శీతాకాలంలో ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిఆవిరి అధికంగా ఉండటం వల్ల నీటిమంచు, పొగమంచు ఏర్పడతాయి.

మనం పీల్చే గాలి సహజ సంఘటనంలో ఉండటం లేదు. వాహనాలు, పరిశ్రమలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు విష వాయువులను వెలువరిస్తున్నాయి. బొగ్గును మండించటం, వంటచెరకు కాల్చడం తదితర చర్యల వల్ల కూడా అనేక విష వాయువులు గాలిలో చేరుతున్నాయి. ఇలా వాతావరణంలో చేరే వాటిలో కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్, ఫ్రియాన్, ఓజోన్, మీథేన్ లాంటి వాయువులు; ఫ్లైయాష్, మెర్క్యూరీ, జింక్, క్రోమియం, కాడ్మియం తదితర లోహాలు ముఖ్యమైనవి.

వాతావరణ కాలుష్యం - పదాల వివరణ

కాలుష్యం: మానవ లేదా ప్రకృతి కార్యకలాపాల వల్ల విడుదలై, పరిసరాల మీద దుష్ప్రభావం చూపే పదార్థాన్ని కాలుష్యం అంటారు.

ఉదాహరణ: సల్ఫర్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు. లెడ్, మెర్క్యూరీ తదితర లోహాలు. పుప్పొడి రేణువులు, దుమ్ము, ధూళి, రేడియోధార్మిక పదార్థాలు, పురుగు మందులు మొదలైనవి.

మలినం: ప్రకృతిలో సహజంగా లభించని, మానవ లేదా ప్రకృతి కార్యకలాపాల ద్వారా పరిసరాల్లోకి విడుదలైన పదార్థాన్నే మలినం అంటారు.

ఉదాహరణ: భోపాల్ దుర్ఘటనకు కారణమైన మిథైల్ ఐసోసయనేట్. ఢిల్లీ దుర్ఘటనకు కారణమైన పైరో సల్ఫ్యూరిక్ ఆమ్లం. హరిత గృహ ప్రభావానికి, ఓజోన్ పొర క్షీణతకు కారణమైన క్లోరో ఫ్లోరో కార్బన్లు (ఫ్రియాన్‌లు). ఈ వాయువులు ప్రకృతిలో సహజసిద్ధంగా లభించవు. మానవ కార్యకలాపాల ద్వారా గాలిలో చేరాయి.

గ్రాహకం: కాలుష్య ప్రభావానికి గురయ్యే మాధ్యమాన్ని గ్రాహకం అంటారు. **ఉదా:** ఆటో మొబైల్ గ్యారేజిలో, రోడ్లపై వాహనాల నుంచి వెలువడే పొగ ద్వారా మన కళ్లు ఎర్రబారి మండుతాయి. ఈ సందర్భంలో కళ్లను గ్రాహకాలు అనవచ్చు.

సింక్: కాలుష్యాలతో చర్య జరిపే మాధ్యమాన్ని సింక్ అంటారు. ఉదాహరణకు అడవులు, సముద్రాలు కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని సింక్‌లుగా పనిచేస్తాయి.

వాతావరణ విభాగాలు

భూమిపై సుమారు 500 కి.మీ. వరకు వ్యాప్తి చెంది ఉన్న వాతావరణాన్ని నాలుగు భాగాలుగా విభజించవచ్చు. భూమి ఉపరితలం నుంచి పైకి పోయే కొద్దీ గాలి సాంద్రత, పీడనం, ఉష్ణోగ్రత తగ్గుతాయి. అందుకే ఎత్తయిన కొండ ప్రాంతాల్లో త్వరగా వంట చేయలేం. పర్వతారోహకులకు ఆక్సిజన్ సరిగా అందదు.

ట్రోపో ఆవరణం (0–11 కి.మీ), స్ట్రాటో ఆవరణం (11–50 కి.మీ.), మీసో ఆవరణం (50–85 కి.మీ.), థర్మో ఆవరణం (85–500 కి.మీ.) అనేవి వాతావరణంలోని పొరలు.

స్ట్రాటోస్ఫియర్‌లో ఓజోన్ పొర ఉంటుంది. ఇది సూర్యరశ్మిలోని చర్మ క్యాన్సర్‌ను కలిగించే అతినీలలోహిత కిరణాలను భూమికి చేరకుండా అడ్డుకుంటుంది. కానీ ఫ్రియాన్లు ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతున్నాయి. స్ట్రాటో స్ఫియర్‌లోనే విమానాలు ప్రయాణిస్తాయి. అంతరిక్షం నుంచి భూమివైపు వేగంగా దూసుకొచ్చే ఉల్కలు మీసో ఆవరణంలో మండిపోతాయి. భూమి నుంచి ఉద్గారమైన రేడియో తరంగాలు థర్మోస్ఫియర్ ద్వారా తిరిగి భూమికి పరావర్తనం చెందుతాయి.

ప్రధాన వాయు కాలుష్యాలు

కార్బన్ మోనాక్సైడ్ (CO): ఇది విషపూరితమైంది. పెట్రోల్ లాంటి శిలాజ ఇంధనాలు తక్కువ గాలి(ఆక్సిజన్) సమక్షంలో అసంపూర్తిగా మండటం వల్ల ఇది వాతావరణంలోకి విడుదలవుతుంది. వాహనాలు, ఐరన్, స్టీల్ పరిశ్రమలు, ఘన వ్యర్థాల నుంచి కూడా ఇది విడుదలవుతుంది. కార్బన్ మోనాక్సైడ్‌ను పీల్చడం ప్రమాదకరం. ఇది హిమోగ్లోబిన్‌తో కార్బాక్సీ హిమోగ్లోబిన్‌ను ఏర్పర్చి రక్తంలో ఆక్సిజన్ సరఫరా కాకుండా చేస్తుంది. హిమోగ్లోబిన్‌తో ఆక్సిజన్ ఏర్పరిచే బంధం కంటే CO బలమైన బంధాన్ని ఏర్పరుస్తుంది. వాతావరణంలో ఆమోదింపదగిన CO స్థాయి 7 పీపీఎం. దీని పరిమాణం ఎక్కువైతే దృష్టి కోల్పోవడం (10 పీపీఎం), తలనొప్పి (100 పీపీఎం), స్పృహ కోల్పోవడం (250 పీపీఎం), కోమాలోకి వెళ్లడం (750 పీపీఎం), తక్షణ మరణం (1000 పీపీఎం) లాంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి. కార్బన్ మోనాక్సైడ్‌కు నేల ప్రధానమైన సింక్. నేలలోని కొన్ని రకాల సూక్ష్మజీవులు వాతావరణంలోని COను తొలగిస్తాయి.

కార్బన్ డై ఆక్సైడ్ (CO_2): ఇది విషపూరితం కాని కాలుష్యకారకం. శ్వాసక్రియ, శిలాజ ఇంధనాల దహనం, సిమెంట్ పరిశ్రమలు (సున్నపురాయిని కాల్చడం ద్వారా), మొక్కలు కుళ్లిపోవడం, అగ్నిపర్వతాల విస్ఫోటనం తదితర కారణాల వల్ల CO_2 వాతావరణంలో కలుస్తుంది. అడవులను ప్రధాన కార్బన్ డై ఆక్సైడ్ సింక్‌లుగా పేర్కొనవచ్చు. సముద్రాలు కూడా కార్బన్ డై ఆక్సైడ్‌ను కరిగించుకొని కార్బొనేట్లు, బైకార్బొనేట్లను ఏర్పరుస్తూ మరో ప్రధాన సింక్‌లుగా పనిచేస్తాయి. సూర్యరశ్మి సమక్షంలో క్లోరోఫిల్ ఉన్న మొక్కలు కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి పిండిపదార్థాలను తయారుచేసుకుంటాయి. ఇవి CO_2 స్థాయిని తగ్గిస్తాయి. హరిత గృహ ప్రభావం (భూగోళ తాపం) కలిగించే వాయువుల్లో కార్బన్ డై ఆక్సైడ్ ప్రధానమైంది.

ఇతరవాయువులు: నీటి ఆవిరి, ఫ్రియాన్లు, ఓజోన్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్.

సల్ఫర్ డై ఆక్సైడ్: ఇది ఘాటైన వాసన ఉన్న, రంగు లేని వాయువు. నేలబొగ్గును మండించటం (ఉదా: థర్మల్ పవర్ ప్లాంట్లు), పెట్రోలియం రిఫైనరీలు, అగ్నిపర్వతాలు, పైరైటిస్ ఖనిజాల (ఐరన్, కాపర్, జింక్ సల్ఫైడ్‌లు) భర్జనం, కుళ్లిన పదార్థాల నుంచి విడుదలైన హైడ్రోజన్ సల్ఫైడ్ ఆక్సీకరణం తదితర కారణాల వల్ల ఇది వాతావరణంలోకి చేరుతుంది. ఇది నైట్రోజన్ ఆక్సైడ్‌తో కలిసి ఆమ్ల వర్షానికి కారణమవుతుంది. ఆమ్ల వర్షాల వల్ల నేల pH తగ్గుతుంది. ఫలితంగా నేల నిస్సారమవుతుంది. పాలరాయి లేదా చలువరాయి/సున్నపురాయితో నిర్మించిన కట్టడాలకు సల్ఫర్ డై ఆక్సైడ్ వల్ల నష్టం వాటిల్లుతుంది.

పాలరాతి కట్టడమైన తాజ్‌మహల్ పసుపు రంగులోకి మారడానికి మదురలోని చమురు శుద్ధి కర్మాగారం విడుదల చేసే సల్ఫర్ డై ఆక్సైడే కారణం. ఈ వాయువు ఊపిరితిత్తుల వ్యాధిని కలిగిస్తుంది. మొక్కల పెరుగుదలను క్షీణింపజేస్తుంది.

నైట్రోజన్ ఆక్సైడ్‌లు: నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్‌లు కాలుష్యాన్ని కలిగించే ప్రధాన నైట్రోజన్ ఆక్సైడ్‌లు. ఇవి గ్రీన్‌హౌస్ వాయువులు. నైట్రోజన్ ఆక్సైడ్ స్ట్రాటోస్ఫియర్‌లో కాంతి రసాయన చర్యల్లో పాల్గొని ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతుంది. ఇది నేలలోని సూక్ష్మజీవుల వల్ల కూడా ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా గాలిలోని నైట్రోజన్, ఆక్సిజన్ ఒకదానితో మరొకటి చర్య జరపవు. కానీ మెరుపులు ఏర్పడినప్పుడు అధిక ఉష్ణోగ్రతల (1483 K కంటే అధికం) వద్ద ఈ రెండు వాయువులు చర్య జరపుతాయి. ఫలితంగా నైట్రోజన్ ఆక్సైడ్‌లు వాతావరణంలోకి విడుదలవుతాయి. నైట్రోజన్ డై ఆక్సైడ్ సూర్యరశ్మి సమక్షంలో విఘటనం చెంది చర్యాశీలత ఉన్న ఆక్సిజన్ పరమాణువును ఏర్పరుస్తుంది. ఇది బాష్పశీల హైడ్రోకార్బన్లు, పెరాక్సీ ఎసిటైల్ నైట్రేట్ లాంటి సమ్మేళనాలతో కలిసి 'కాంతి రసాయన స్మాగ్'కు కారణమవుతుంది.

మాదిరి ప్రశ్నలు

1. వాతావరణంలోకి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేసే ప్రక్రియలేవి?
ఎ. అగ్ని పర్వతాల విస్ఫోటనం
బి. జంతు శ్వాసక్రియ
సి. కిరణజన్య సంయోగక్రియ
డి. మొక్కలు కుళ్లిపోవడం
1) ఎ,బి మాత్రమే
2) ఎ, సి, డి మాత్రమే
3) ఎ, బి, డి మాత్రమే 4) పైవన్నీ

2. స్టీల్ పరిశ్రమ వాతావరణంలోకి విడుదల చేసే కాలుష్య కారక వాయువులేవి?
1) సల్ఫర్ డై ఆక్సైడ్
2) కార్బన్ డై ఆక్సైడ్
3) కార్బన్ మోనాక్సైడ్ 4) పైవన్నీ

3. మెరుపులు ఏర్పడినప్పుడు విడుదలయ్యే వాయువు ఏది?
1) నైట్రస్ ఆక్సైడ్ 2) కార్బన్ డై ఆక్సైడ్
3) సల్ఫర్ డై ఆక్సైడ్
4) నైట్రోజన్ డై ఆక్సైడ్

4. కాంతి రసాయన పొగమంచుకు కారణమైన పదార్థాలేవి?
1) నైట్రస్ ఆక్సైడ్ 2) పొగ
3) పెరాక్సీ ఎసిటైల్ నైట్రేట్
4) పైవన్నీ

5. వాతావరణంలో అనుమతించదగ్గ కార్బన్ మోనాక్సైడ్ స్థాయి?
1) 10 పీపీఎం 2) 7 పీపీఎం
3) 50 పీపీఎం 4) 100 పీపీఎం

6. కింద ఇచ్చిన వాటిలో గాలిని కలుషితం చేయనిది?
1) ఫ్లై యాష్ 2) ఫ్రియాన్
3) హైడ్రోజన్ సల్ఫైడ్ 4) ఫ్లోరైడ్

7. అంటార్కిటికాలో ఓజోన్ క్షీణతకు కారణమైన పదార్థం?
1) ఎక్రోలిన్ 2) PAN
3) CO, CO_2 4) క్లోరిన్ నైట్రేట్

8. కార్బన్ మోనాక్సైడ్ (CO) విడుదలకు ప్రధాన కారణం?
1) పరిశ్రమలు 2) వాహనాలు
3) అడవులు 4) అగ్నిపర్వతాలు

9. రేడియో తరంగాలను పరావర్తనం చేసే వాతావరణ పొర?
1) స్ట్రాటో ఆవరణం
2) మీసో ఆవరణం
3) ట్రోపో ఆవరణం
4) థర్మో ఆవరణం

10. వాతావరణం పై పొరల్లో ఓజోన్ పొర క్షీణతకు కారణమైన వాయువులేవి?
1) పుల్లరీన్లు 2) ఫ్రియాన్లు
3) పాలిహాలోజన్లు
4) ఫెర్రోసీన్

సమాధానాలు

1) 3; 2) 4; 3) 1; 4) 4; 5) 2; 6) 4; 7) 4; 8) 2; 9) 4; 10) 2.

తప్పించుకునే విధానాల నుంచి తప్పనిసరైన తరుణం!

మలిదశ ఉద్యమ నిర్మాణంలో టీఆర్ఎస్ పార్టీకి ఎంత ప్రాముఖ్యం ఉందో.. రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్లమెంట్‌లో నిర్వహించిన పాత్ర దృష్ట్యా బీజేపీకి అంతే ప్రాధాన్యం ఉందని చెప్పవచ్చు. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలిపింది. దీంతో బిల్లు సునాయాసంగా సభ ఆమోదం పొందింది. రాజ్యసభలో ఫిబ్రవరి 20న ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు బీజేపీ పక్షనేత అరుణ్‌జైట్లీ మద్దతు ప్రకటించారు. దీంతో ఈ సభలోనూ బిల్లు ఆమోదం పొంది దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించడానికి మార్గం సుగమమైంది.

గ్రూప్స్,
ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ ఉద్యమం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వివిధ రాజకీయ పార్టీల పాత్ర

భారతీయ జనతా పార్టీ

చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలమని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 90వ దశకంలోనే ప్రకటించింది. పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటును సమర్థించింది. వాజ్‌పేయి నేతృత్వంలో బీజేపీ 1996లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ ఇది కేవలం 13 రోజులే కొనసాగింది. ఆ తర్వాత 1998లో పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ.. ఉత్తరప్రదేశ్‌లో ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్‌లో ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ, మహారాష్ట్రలో విదర్భ రాష్ట్రాల ఏర్పాటుకు సిద్ధమేనని ప్రకటించింది.

- 1998లో కాకినాడలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణకు అనుకూలంగా తీర్మానం చేశారు. 1998 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీజేపీ 'ఒక ఓటు – రెండు రాష్ట్రాలు' అనే అంశాన్ని ప్రచారం చేసింది.
- 1999 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పోటీచేసిన 8 లోక్‌సభ సీట్లలో ఏడింటిని గెలుచుకుంది. ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీ అయిన టీడీపీ (తెలుగు దేశం పార్టీ) 29 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించింది. అసెంబ్లీకి నిర్వహించిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకొని టీడీపీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- ఎన్డీఏ ప్రభుత్వం 2000లో ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాంచల్ రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.
- తెలంగాణ అంశాన్ని బీజేపీ పక్కన పెట్టడంతో ఆగ్రహించిన ఎంపీ ఆలె నరేంద్ర పార్టీ నుంచి బయటకు వచ్చి 'తెలంగాణ సాధన సమితి'ని స్థాపించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. తర్వాత ఈ పార్టీని 2002 ఆగస్టు 11న టీఆర్ఎస్‌లో విలీనం చేశారు.
- 2004లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లాయి. ఈ రెండింటికీ ఎదురుదెబ్బ తగిలింది.
- బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ 2007 ఆగస్టు 5న పార్లమెంటులో 'కాలింగ్ అటెన్షన్ మోషన్ ద్వారా' తెలంగాణ అంశాన్ని చర్చకు తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెడితే తమ పార్టీ తక్షణమే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని చెప్పి కేంద్ర హోంమంత్రిని ఇరకాటంలో పడేశారు.
- బీజేపీ 2008 నవంబర్ 13న సికింద్రాబాద్‌లో 'సంకల్ప యాత్ర' పేరుతో బహిరంగ సభ నిర్వహించింది. ఇందులో బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ తమ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో తెలంగాణ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రోశయ్య 2009 డిసెంబర్ 7న ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బహిరంగంగా మద్దతు ప్రకటించింది.
- టీ–జేఏసీలోనూ బీజేపీ కీలకంగా వ్యవహరించింది. జేఏసీ నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమాల్లో పార్టీ నేతలు చురుగ్గా పాల్గొన్నారు.
- 2010 జనవరి 5న కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ తరఫున తెలంగాణ ప్రాంతం నుంచి దత్తాత్రేయ, ఆంధ్రా ప్రాంతం నుంచి హరిబాబు హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ప్రకటించింది.
- 2010 జనవరి 23న నిజాం కాలేజీలో నిర్వహించిన రణభేరి సభకు బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ యువకులు బలిదానం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.
- తెలంగాణ ఏర్పాటుపై జాప్యాన్ని నిరసిస్తూ 10 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు బీజేపీకి చెందిన యెండల లక్ష్మీనారాయణ పదవులకు రాజీనామా చేశారు. 2010 జూలై 31న ప్రకటించిన ఉప ఎన్నికల ఫలితాల్లో వీరందరూ ఘన విజయం సాధించారు.
- 2011 మే 31న కరీంనగర్‌లో బీజేపీ పోరుసభ నిర్వహించింది. ఈ సభలో సుష్మాస్వరాజ్ 'తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వకపోతే మా పార్టీ ఇస్తుంది' అని ప్రకటించారు.
- నాగం జనార్దన్ రెడ్డి 'తెలంగాణ నగారా సమితిని' 2013 జూన్ 3న బీజేపీ అగ్రనేత రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు.
- 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం ద్వారా తెలంగాణ.. దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించింది.

తెలుగుదేశం పార్టీ (టీడీపీ)

1983లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) హయాంలో కోస్తాంధ్ర నుంచి హైదరాబాద్‌కు వలసల పర్వం ఊపందుకుంది. 1975లో వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ఎన్జీవో సంఘం ఎన్టీఆర్‌ను కోరింది. దీంతో ఆయన 'జయభారత్ రెడ్డి' నేతృత్వంలో ఈ అంశంపై ఒక కమిటీ వేశారు. ఈ కమిటీ 1975–1980 వరకు జరిగిన నియామకాల్లో అక్రమాలు జరిగాయని నివేదిక ఇచ్చింది. దీన్ని పరిశీలించడానికి సుందరేశన్ ఆధ్వర్యంలో మరో కమిటీ వేశారు. ఇది కూడా జయభారత్ రెడ్డి కమిటీ మాదిరిగానే సిఫారసు చేసింది. దీంతో 1985 డిసెంబర్ 30న 610 జీవోను విడుదల చేశారు. 1986 మార్చి 31 నాటికి ఈ జీవో అమల్లోకి రావాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అమల్లోకి రాలేదు. రామారావు హయాంలో అన్ని రంగాల్లో కోస్తాంధ్రుల ఆధిపత్యం ప్రారంభమైంది. సచివాలయం ముఖ్య శాఖాధిపతుల కార్యాలయాల్లో ఆంధ్రా ప్రాంతంవారి సంఖ్య బాగా పెరిగింది. స్థానికులకు తీవ్ర అన్యాయం జరిగింది.

- 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఎన్డీఏ హయాంలోని కేంద్ర ప్రభుత్వం 2000లో మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చంద్రబాబే అడ్డుకున్నారనే విషయం ప్రజల్లోకి బలంగా వెళ్లింది.
- చంద్రబాబు ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేస్తున్న కె.చంద్రశేఖర్‌రావు తన పదవికి రాజీనామా చేసి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీని స్థాపించారు. ఇదే సమయంలో 610 జీవో అమలు ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి రగిలింది.
- 2008లో సాధారణ ఎన్నికలకు ముందు టీడీపీ సీనియర్ నేత దేవేందర్ గౌడ్ ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి 'నవ తెలంగాణ పార్టీ' స్థాపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రక్రియను వేగవంతం చేయాలంటూ ఆందోళనకు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాహనాలకు తెలంగాణ స్టిక్కర్లు అంటించడం లాంటి కార్యక్రమాలు చేపట్టారు.
- తెలుగుదేశం పార్టీ అధ్యక్ష హోదాలో చంద్రబాబు నాయుడు 2008 అక్టోబర్ 10న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చారు.
- హైదరాబాద్‌లో 2009 డిసెంబర్ 7న తెలంగాణ అంశానికి సంబంధించి నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో 'తెలంగాణపై మీరు బిల్లు పెట్టండి, మేం మద్దతు ఇస్తాం' అని టీడీపీ ప్రకటించింది.
- 2009 డిసెంబర్ 8న రాష్ట్ర అసెంబ్లీలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'తెలంగాణకు అనుకూలంగా మీరు అసెంబ్లీలో తీర్మానం చేస్తే మద్దతిస్తాం' అంటూ ప్రభుత్వానికి సవాలు విసిరారు.
- 2009 మార్చిలో దేవేందర్ గౌడ్ తన పార్టీని ప్రజారాజ్యం పార్టీలో విలీనం చేశారు. 2009 ఆగస్టు 6న ప్రజారాజ్యం నుంచి బయటకు వచ్చి మళ్లీ టీడీపీలో చేరారు.
- 2009 డిసెంబర్ 24 ఉస్మానియా వర్సిటీ విద్యార్థుల దీక్షకు మద్దతు తెలపడానికి వెళ్లిన టీడీపీ నేత నాగం జనార్దన్ రెడ్డిపై దాడి చేశారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి టీడీపీ తరఫున తెలంగాణ నుంచి రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఆంధ్రా ప్రాంతం నుంచి యనమల రామకృష్ణుడు హాజరయ్యారు. తెలంగాణపై కాంగ్రెస్ తన అభిప్రాయం చెప్పకుండా టీడీపీని ఇరకాటంలో పెట్టడానికే ఈ ఎత్తుగడ వేసిందని రేవూరి అఖిల పక్షంలో ఆరోపణలు గుప్పించారు.
- నాగం జనార్దన్ రెడ్డి టీడీపీకి రాజీనామా చేసి 2011 సెప్టెంబర్ 10న 'తెలంగాణ నగారా సమితి' ఏర్పాటు చేశారు.
- తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం ఊపందుకోవడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై చంద్రబాబు రెండు కళ్ల వ్యూహాన్ని అమలు చేశారు.
- 2008 అక్టోబర్‌లో రాసిన లేఖను ప్రస్తావిస్తూ 2012 సెప్టెంబర్ 26న ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చంద్రబాబు మరోసారి ఉత్తరం రాశారు.
- '2008లో ఇచ్చిన లేఖకు కట్టుబడి ఉన్నాం. మీరు నిర్ణయం తీసుకొని అస్థిరతను దూరం చేయండి' అంటూ 2012 డిసెంబర్ 27న నాటి హోంమంత్రి సుశీల్ కుమార్ షిండేకు చంద్రబాబు నాయుడు లేఖ రాశారు.
- 2014 జనవరి 25న చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ విభజన బిల్లు తప్పుల తడక అని, దాన్ని తిప్పి పంపాలని కోరారు. డ్రాఫ్ట్ బిల్లు కాకుండా ఒరిజినల్ బిల్లు పంపాలని కోరారు.
- కేంద్రం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే విధానం సరిగా లేదంటూ 2014లో ఢిల్లీలో చంద్రబాబు నాయుడు దీక్ష చేశారు.

వామపక్షాలు

సీపీఐ

తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యం ఉండటం వల్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)కి ఇక్కడి పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సీపీఐ బహిరంగంగా మద్దతు ప్రకటించింది.

- 2007 ఆగస్టు 5న సీపీఐ అగ్రనేత గురుదాస్ గుప్తా లోక్‌సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి మద్దతు ప్రకటించారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో సీపీఐ తరఫున తెలంగాణ ప్రాంతం నుంచి గుండా మల్లేష్, ఆంధ్రా ప్రాంతం నుంచి నారాయణ హాజరయ్యారు. వీరిద్దరూ తెలంగాణ ఏర్పాటుకు తమ పార్టీ అనుకూలమేనని స్పష్టం చేశారు.
- టీ–జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సకల జనుల సమ్మె, సడక్ బంద్, మిలియన్ మార్చ్ తదితర కార్యక్రమాల్లో సీపీఐ చురుగ్గా పాల్గొంది. ఈ పార్టీ విద్యార్థి సంఘాలు, కార్మిక అనుబంధ సంఘాలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాయి.

సీపీఎం

ఈ పార్టీ తాము చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకమని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ విభజన తమకు సమ్మతం కాదని పేర్కొంది.

- ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడి ఉన్న, అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలైన తెలంగాణ, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలని, 610 జీవోను కచ్చితంగా అమలు చేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ రాశారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి సీపీఎం తరఫున తెలంగాణ నుంచి జూలకంటి రంగారెడ్డి, ఆంధ్రా ప్రాంతం నుంచి రాఘవులు వెళ్లారు. వీరు తెలంగాణకు తాము వ్యతిరేకమని, ఇది పార్టీ నిర్ణయమని చెప్పారు.

What is core inflation?

BANK EXAMS

BANKING AWARENESS

Model Questions

1. Insurance Repository is formed and registered under:
   a) Companies Act 1956
   b) IRDA Act 1999
   c) Partnership Act 1932
   d) Shops and Establishments Act of respective States
   e) None of these
2. Which type of banking that shuns the very idea of interest rates and is founded on the principles of profit sharing:
   a) Islamic Banking
   b) Land Development Banking
   c) Consumer Banking
   d) Exchange Banking
   e) Personal Banking
3. Which of the following banks has issued Multi Currency World Travel Card?
   a) Karur Vysya Bank
   b) Union Bank of India
   c) Kotak Mahindra Bank
   d) Bank of Baroda
   e) State Bank of India
4. The Gold Monetisation Scheme, 2015 will replace the existing ________. However, the deposits outstanding under the Gold Deposit Scheme will be allowed to run till maturity unless the depositors prematurely withdraw them.
   a) Gold Deposit Scheme, 1995
   b) Gold Deposit Scheme, 1999
   c) Sovereign Gold Bond Scheme.
   d) Gold Deposit Scheme, 1991
   e) None of the above
5. Which of the following is not correct regarding the Rajiv Gandhi Equity Savings Scheme.
   a) Those investors whose annual taxable income is below Rs. 10 lacs are eligible under the scheme.
   b) The maximum investment permissible under the scheme is Rs.50,000.
   c) It is a tax savings scheme which gives tax benefit for new investors.
   d) The scheme aims to promote debt culture in India.
   e) None of the above
6. Which of the following banking system is generally referred to involvement of financial intermediaries in aiding credit creation without regulatory oversight.
   a) Tiered Banking
   b) Shadow Banking
   c) Multiple Banking
   d) Universal Banking
   e) Night Banking
7. Which one of the following entity is not authorised to open insurance accounts?
   a) Central Insurance Repository Limited
   b) SHCIL Projects Limited
   c) NSDL Database Management Limited
   d) Kotak Insurance Repository Limited e) None of the above
8. The scheme "Aapka paisa aapke haath", refers to the
   a) Direct Transfer Scheme
   b) Direct Benefit Transfer Scheme
   c) Direct Bank Transfer Scheme
   d) Direct Bank Transfer Mode
   e) Direct handing over of cash benefit by hand through postal services
9. Interest rate payable on saving bank account is:
   a) Regulated by RBI
   b) Regulated by State Govt
   c)Regulated by Finance Ministry
   d) Deregulated e) None
10. Which of the following are eligible to make deposits under Gold Monetisation Scheme?
    a) Resident Indians & HUF
    b) Trusts including Mutual Funds / Exchange Traded Funds
    c) Registered under SEBI (Mutual Fund) Regulations
    d) Companies
    e) All of these
11. The Union Finance Minister has launched the IRDA's Insurance Repository System (IRS). Which of the following is not correct about IRS service record of all insurance policies?
    a) Insurance Repository is authorised only to maintain the policies in physical form
    b) Insurance Repository provide a Insurance
    c) The Repository acts as a single stop for several policy service requirements.
    d) The Repository will issue a unique code number to all policy holders
    e) None of the above
12. The drawee of a cheque can be:
    a) One person b) Two person
    c) Any legal or juristic person
    d) A Bank e) None of these
13. Which of the following organization was established as a subsidiary of the Reserve Bank of India with the purpose of providing long term industrial finance and later took over business of Refinance Corporation of India in September, 1964?
    a) ICICI Ltd b) IDBI Ltd
    c) IFCI Ltd
    d) Development Credit Bank of India(DCB)
    e) None of the above
14. Which of the following is/are called Bretton Woods institution?
    a) International Monetary Fund
    b) World Trade Organization
    c) United Nations
    d) Asian Development Bank
    e) Multilateral Development Bank
15. The minimum deposit at any one time shall be raw gold (bars, coins, jewellery excluding stones and other metals) equivalent to ____ grams of gold of 995 fineness.
    a) 10 gm b) 20 gm
    c) 30 gm d) 40 gm e) 50 gm
16. The new RTGS System operationalised is based on which standard messaging formats?
    a) ISO 2002 b) ISO 20022
    c) ISO 2022 d) ISO 22200
    e) ISO 22220
17. The forensic audit of which bank ordered by the Reserve Bank of India is a first in the country's banking history?
    a) United Bank of India
    b) Allahabad Bank
    c) State Bank of India
    d) Union Bank of India
    e) Dena Bank
18. RBI has mandated that the banks intending to enter insurance broking:
    a) NPAs should not exceed 3% of their loans.
    b) Should have a minimum net worth of Rs. 500 crore
    c) Should have capital adequacy ratio of 10%
    d) Only a & b e) All a, b, and c
19. Which State Govt. in India will introduce a cash compensation policy for housewives with less than Rs. 3 laks annual income:
    a) Karnataka b) Goa
    c) Maharashtra d) Delhi
    e) Andhra Pradesh
20. The maximum limit for deposit under the Gold Monetisation Scheme is ________:
    a) Rs. 1 lak b) Rs. 5 lak
    c) Rs. 10 lak d) Rs 20 lak
    e) No limit
21. No margin is required to bought in by the borrower for the education loans to special courses up to _________:
    a) Rs. 2 lak b) Rs. 4 lak
    c) Rs. 3 lak d) Rs. 5 lak
    e) None of the above
22. What is core inflation?
    a) It is the inflation rate of a particular basket of commodities
    b) It is the sudden increase in prices of certain amount of food grains
    c) It is caused by supply shocks in certain essential commodities.
    d) It is the sudden decrease in supply of all goods and services.
    e) Only a & b
23. Which of the following regulatory authority has been introduced by the Central Govt. with wide powers to recommend, enforce and monitor the compliance of accounting and auditing standards?
    a) Financial Reporting Authority of India
    b) National Financial Reporting Authority
    c) National Financial Stabilization Authority
    d) Audit Departments of Respective States
    e) None of the above
24. Japan will promote ________, a theory which asserts that the advancement of women in the society is directly correlated with its growth rate.
    a) womenomics
    b) womenpowerment
    c) women Empowerment
    d) women Employment
    e) None of the above.
25. The Reserve Bank is issuing Banknotes in Mahatma Gandhi Series 2005 with a new numbering pattern and special features for the visually impaired in ____, ____ and _____ denominations.
    a) Rs.10, Rs. 50, Rs.100
    b) Rs.100, Rs.500 and Rs.1000
    c) Rs.50, Rs.100 and Rs.500
    d) Rs.10, Rs.500 and Rs.1000
    e) Rs.5, Rs.10, and Rs.20
26. To provide better security for debit card holders, payment services provider, National Payment Corporation of India has introduced a chip based card that provide protection to banks and their customers against card skimming and counterfeiting frauds. Such cards falls under which brand?
    a) Rupay Brand
    b) Rupaiya Brand
    c) Rupee Brand
    d) Rupiah Brand
    e) Rupai Branch
27. As per Govt. guidelines, banks having total business of Rs. 300000 cr are to have how many EDs?
    a) Minimum 2 b) 2
    c) 3 d) Maximum 3
    e) Only one irrespective of total business
28. According to Pension Fund Regulatory and Development Authority which Bank has been appointed as the new National Pension System Trustee Bank ?
    a) State Bank of India
    b) Axis Bank c) ICICI Bank
    d) Punjab National Bank
    e) Bank of India
29. Which of the following banks is the first Indian bank to introduce Display Debit cards?
    a) HDFC Bank b) Axis Bank
    c) ICICI Bank
    d) State Bank of India
    e) HSBC Bank
30. The Reserve Bank has reviewed and enhanced the limit or cash withdrawal at Point of Sale (POS - for debit cards and open system prepaid cards issued by banks in India) from Rs.1000 to ________ per day in Tier III to VI centres.
    a) Rs. 1500 b) Rs. 2000
    c) Rs. 2,500 d) Rs.3000
    e) Rs. 3,500

KEY

1) a	2) a	3) c	4) b	5) d
6) b	7) d	8) b	9) d	10) e
11) a	12) d	13) b	14) a	15) c
16) b	17) a	18) e	19) b	20) e
21) b	22) a	23) b	24) a	25) b
26) a	27) c	28) b	29) b	30) b

ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త సుప్రీంకోర్టు

వ్యక్తిగత స్వేచ్ఛలు, హక్కులు

ప్రకరణ-28

విద్యాలయాల్లో మత బోధన నిషేధం

ప్రకరణ 28(1): ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడిచే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రత్యేక మత బోధన నిషేధం. **ప్రకరణ 28(2):** పై నిబంధనకు కొన్ని మినహాయింపులిచ్చారు. ప్రభుత్వం నిర్వహించే దేవాదాయ, ధర్మాదాయ సంస్థల్లో ప్రత్యేక మత బోధన చేయవచ్చు. **ప్రకరణ 28(3):** ప్రభుత్వ గుర్తింపు ఉన్న, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యాసంస్థల్లో ఒక వ్యక్తి ఐచ్ఛికంగా మత ప్రార్థనలు /బోధనల్లో పాల్గొనవచ్చు. అయితే పాల్గొనమని ఒత్తిడి చేయరాదు. ఆ వ్యక్తి మైనర్ అయితే తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి అనుమతి తీసుకోవాలి.

ప్రకరణలు-29, 30

విద్యా, సాంస్కృతిక పరమైన హక్కులు

ప్రకరణ 29(1): భారతదేశంలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక భాష, లిపి, సంస్కృతి ఉంటే.. వాటిని పరిరక్షించుకుని, పెంపొందించుకునే స్వేచ్ఛ వారికి ఉంటుంది.

ప్రకరణ 29(2): ప్రభుత్వం నిర్వహిస్తోన్న లేదా ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందుతున్న సంస్థల్లో ప్రవేశానికి మతం, జాతి, కులం, భాషా ప్రాతిపదికన వివక్ష చూపరాదు.

ప్రకరణ 30(1): మైనారిటీ వర్గాలవారు, ప్రత్యేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని, నిర్వహించుకోవచ్చు.

ప్రకరణ 30(1)(ఎ): మైనారిటీలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలు, వాటి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే, వారికి ప్రత్యేక నష్టపరిహారం చెల్లించాలి. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ క్లాజును చేర్చారు.

ప్రకరణ 30(2): ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే సమయంలో విద్యాసంస్థల పట్ల వివక్ష చూపరాదు. అల్ప సంఖ్యాక వర్గాల వారు నడిపే సంస్థలు, అధిక సంఖ్యాక వర్గాల వారు నడిపే సంస్థలను సమ దృష్టితో చూడాలి.

వివరణ:

- ఆర్టికల్ 29, 30లలో 'మైనారిటీ' పదాన్ని ప్రస్తావించారు. కానీ ఈ పదాన్ని రాజ్యాంగంలో ఎక్కడా నిర్వచించలేదు.
- మైనారిటీల వర్గీకరణకు రాష్ట్రాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దేశంలో రెండు రకాల మైనారిటీ వర్గాలున్నాయి. అవి మతపరమైన, భాషాపరమైన మైనారిటీ వర్గాలు.
- హిందువులు మినహా మిగతా వారంతా మతపరమైన మైనారిటీలే. భాషాపరమైన మైనారిటీలు రాష్ట్రాల వారీగా మారుతుంటారు. ఉదాహరణకు.. తెలంగాణలో కన్నడిగులు, గుజరాతీలు, మరాఠీలు భాషాపరంగా మైనారిటీలు.

సుప్రీంకోర్టు తీర్పులు

కేరళ విద్య పాఠ్యాంశాల సవరణ బిల్లు (1958) కేసు: కేరళ ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవ, కమ్యూనిస్టు భావాలున్న పాఠ్యాంశాలను చేర్చారు. దీంతో ఈ బిల్లును సుప్రీంకోర్టు సలహా పరిధికి నివేదించారు. పాఠ్యాంశాల్లో తీవ్రవాద భావజాలాన్ని చేర్చడం చెల్లదని సుప్రీంకోర్టు తెలిపింది.

డి.ఎ.వి. కాలేజ్ v/s స్టేట్ ఆఫ్ పంజాబ్ (1971) కేసు: విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో పంజాబీ మాత్రమే బోధన భాషగా ఉండాలని నిర్ణయించారు. అయితే ఇది చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది.

ఆల్‌సెయింట్స్ v/s గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (1980) కేసు: మైనారిటీ విద్యాసంస్థల నిర్వహణలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

టి.ఎం.ఎ.పాయ్ v/s స్టేట్ ఆఫ్ కర్ణాటక (2003) కేసు: మైనారిటీ విద్యా సంస్థల విషయంలో ప్రభుత్వం ఏ సందర్భంలో జోక్యం చేసుకోవచ్చో, జోక్యం చేసుకోరాదో వివరణ ఇస్తూ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. అవి..

- మైనారిటీ స్థాయిని నిర్ణయించడానికి రాష్ట్రాన్ని మాత్రమే యూనిట్‌గా తీసుకోవాలి.
- మైనారిటీ అనే పదంలో భాషాపరమైన, మతపరమైన మైనారిటీలు ఉండవచ్చు.
- బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు, వారిపై పాలనా నియంత్రణ సంబంధిత హక్కులు మేనేజ్‌మేంట్‌కే ఉంటాయి. ప్రభుత్వ ధనసహాయం పొందని మైనారిటీ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే అధికారం ప్రభుత్వానికి లేదు. అయితే క్యాపిటేషన్ ఫీజులను ప్రభుత్వం నియంత్రించవచ్చు.

ప్రకరణ – 31

ఆస్తిహక్కు

పార్లమెంటు ఆస్తి హక్కుకు సంబంధించి అనేక సవరణలు, చట్టాలు చేసింది. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ,1964లో 17వ రాజ్యాంగ సవరణ, 1971లో 24వ రాజ్యాంగ సవరణ చేశారు. 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. దాన్ని 12వ భాగంలో ప్రకరణ 300–ఎలో రాజ్యాంగ పరమైన హక్కుగా (Constitutional Rights) చేర్చారు. 1979 జూన్ 20 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అలాగే ఆస్తి హక్కుకు సంబంధించి నూతన నిబంధనలను కూడా చేర్చారు.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ

ప్రకరణ 31(ఎ): ప్రభుత్వం ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పుడు వర్తించే కొన్ని మినహాయింపులను ఈ ప్రకరణలో పేర్కొన్నారు. భూ సంస్కరణల అమలు కోసం చట్టాలు చేసినప్పుడు.. అవి 14, 19 ప్రకరణలకు వ్యతిరేకమనే కారణంతో న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు.

ప్రకరణ 31(బి): కొన్ని చట్టాల వర్తింపునకు మినహాయింపులు. వీటిని 9వ షెడ్యూల్డ్‌లో ప్రస్తావించారు. ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్నాయన్న కారణంతో ఇలాంటి చట్టాలను న్యాయస్థానాల్లో ప్రశ్నించరాదు. 9వ షెడ్యూల్డ్‌లో పేర్కొన్న అంశాలు సాధారణంగా న్యాయ సమీక్షకు గురికావు. కానీ 'రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో న్యాయ సమీక్ష అంతర్భాగం. దాన్ని పరిమితం చేసే అధికారం పార్లమెంటుకు లేదు' అని కేశవానంద భారతి కేసు(1973)లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

2007లో ఐ.ఆర్. కొహెల్హో v/s తమిళనాడు కేసులో 'న్యాయ సమీక్ష రాజ్యాంగ మౌలిక నిర్మాణంలోకి వస్తుంది. కాబట్టి 1973 తర్వాత 9వ షెడ్యూల్డ్‌లో చేర్చిన అంశాలు న్యాయ సమీక్షకు గురవుతాయి' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

ప్రకరణ 31(సి): ఆదేశిక సూత్రాల అమలు కోసం ప్రాథమిక హక్కులపై, ముఖ్యంగా ఆస్తి హక్కుపై కొన్ని పరిమితులు విధించవచ్చు. ఈ పరిమితులు రాజ్యాంగ విరుద్ధమంటూ న్యాయస్థానాల్లో ప్రశ్నించడానికి వీల్లేదు.

ఆదేశిక సూత్రాల్లోని ప్రకరణ 39లో ఉన్న క్లాజు బి, సిలో సామ్యవాద తరహా సమాజ స్థాపన గురించి పేర్కొన్నారు. ఈ విషయమై రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటు కొన్ని పరిమితులు విధిస్తే, అవి ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమని న్యాయస్థానంలో ప్రశ్నించలేం.

వివరణ: ప్రకరణ 31(ఎ),31(బి),31(సి)లు ఆస్తిహక్కుపై పరిమితికి సంబంధించినవి. ఇవి ఎలాంటి ప్రాథమిక హక్కులను ప్రసాదించవు. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కు ప్రకరణ 31ను తొలగించారు. కానీ వీటిని మాత్రం కొనసాగించారు.

ప్రకరణ – 32

రాజ్యాంగ పరిహార హక్కు
(Right to Constitutional Remedies)

ప్రాథమిక హక్కుల్లో ఇది అత్యంత ముఖ్యమైంది. మూడో భాగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగినా/ఆ హక్కులను పరిమితం చేసినా/అమలు చేయకపోయినా, బాధితులు నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తగిన రాజ్యాంగ పరిహారాలను పొందవచ్చు. మొదటి ఆరు ప్రాథమిక హక్కుల అమలు ఈ నిబంధన పైనే ఆధారపడి ఉంటుంది. హక్కులను గుర్తించడంతో పాటు, వాటి అమలుకు హామీ ఉన్నప్పుడే వాటికి విలువ ఉంటుంది. అమలు కాని హక్కులు వ్యర్థం.

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు నిబంధన 32 (4) హామీ ఇస్తోంది. అందుకే అంబేద్కర్ రాజ్యాంగ పరిహార హక్కును రాజ్యాంగ ఆత్మగా, హృదయంగా వర్ణించారు.

ప్రకరణ 32(1): ఒక వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు లేదా అవి అమలు కానప్పుడు ఆ వ్యక్తి నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తగిన పరిహారం పొందవచ్చు.

ప్రకరణ 32(2): హక్కులను కాపాడటానికి ప్రత్యేక ఆదేశాలైన హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కో–వారెంటో, సెర్షియరీ లాంటి రిట్లను సుప్రీంకోర్టు జారీ చేసేందుకు ఈ భాగం వీలు కల్పిస్తుంది.

ప్రకరణ 32(3): సుప్రీంకోర్టు అధికారాలకు విఘాతం కలగకుండా, ఇతర న్యాయస్థానాల(స్థానిక కోర్టులు, జిల్లా కోర్టులు)కు కూడా రిట్లు జారీ చేసే అధికారాన్ని పార్లమెంటు చట్టం ద్వారా కల్పించవచ్చు.

ప్రకరణ 32(4): రాజ్యాంగంలో ఇతరత్రా అనుమతించిన విధంగా తప్ప ఈ ప్రకరణ ద్వారా గుర్తించిన హక్కులు రద్దు కావు.

వివరణ: రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో రాజ్యాంగ పరిహార హక్కు అంతర్భాగమని 1981లో ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

మత స్వేచ్ఛ - సుప్రీంకోర్టు తీర్పులు

బిజో ఇమాన్యువల్ v/s స్టేట్ ఆఫ్ కేరళ (1986) కేసు:
జాతీయ గీతాన్ని ఆలపించడం తమ మత విశ్వాసాలకు విరుద్ధమని నిరూపించగలిగితే.. జాతీయ గీతం పాడాలని ఏ వ్యక్తిని ఒత్తిడి చేయరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. కేరళ పాఠశాలల్లో జాతీయ గీతం ఆలపించడం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో ఈ కేసు దాఖలైంది.

సెయింట్ జేవియర్స్ కాలేజీ v/s స్టేట్ ఆఫ్ గుజరాత్ (1974) కేసు:
'లౌకికతత్వం' పదానికి ఈ కేసులో సుప్రీంకోర్టు వివరణ ఇచ్చింది. మతానికి, దేవుడికి అతీతంగా వ్యవహరించడమే లౌకికతత్వం. దేవుడి పట్ల ప్రత్యేక ద్వేషం, వ్యతిరేకత చూపకూడదు. దేవుణ్ని నమ్మేవారిని, నమ్మని వారిని ప్రభుత్వం ఒకే విధంగా చూడాలి.

రిట్లు-పరిధి-పరిమితులు

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు జారీచేసే ప్రత్యేక ఆదేశాలను న్యాయశాస్త్ర పరిభాషలో రిట్లు (Writs) అంటారు. రిట్లు జారీ చేసే పద్ధతిని బ్రిటన్ రాజ్యాంగం నుంచి గ్రహించారు. నిబంధన 32 ప్రకారం సుప్రీంకోర్టుకు, నిబంధన 226 ప్రకారం రాష్ట్ర హైకోర్టులకు రిట్లు జారీ చేసే అధికారాన్ని కల్పించారు. పార్లమెంటు ప్రత్యేక చట్టం ద్వారా ఈ అధికారాన్ని జిల్లా న్యాయస్థానాలకు కల్పించవచ్చు. ఇప్పటి దాకా పార్లమెంటు అలాంటి చట్టాలను రూపొందించలేదు. కాబట్టి సుప్రీంకోర్టు, హైకోర్టులకు మాత్రమే రిట్లు జారీ చేసే అధికారం ఉంది. రిట్ల జారీ విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టు మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి. హైకోర్టులు జారీ చేసే రిట్ అత్యవసర పరిస్థితుల్లో రద్దవుతుంది. ప్రకరణ 226 విషయ పరిధి తక్కువ. కానీ సుప్రీంకోర్టు జారీ చేసే రిట్ అత్యవసర పరిస్థితుల్లో రద్దు కాదు. ప్రకరణ 32 విషయ పరిధి విస్తృతమైంది.

ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీం కోర్టుకు ప్రత్యేకమైన, ప్రాథమిక విచారణ పరిధి ఉంటుంది (Primary and Original). అందుకే సుప్రీం కోర్టును ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త అంటారు.

ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీంకోర్టు, హైకోర్టులకు ఉమ్మడి పరిధి ఉంటుంది. అంటే పౌరులు ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ప్రకరణ 32 ప్రకారం నేరుగా సుప్రీంకోర్టును లేదా ప్రకరణ 226 ప్రకారం హైకోర్టును ఆశ్రయించవచ్చు.

సాధారణంగా హైకోర్టు ద్వారా తగిన రక్షణ, ఉపశమనం లభిస్తుందని పౌరులు భావిస్తే, మొదట హైకోర్టును ఆశ్రయించాలని కనుభాయ్ బ్రహ్మ భట్ v/s గుజరాత్ (1972) కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

వివిధ రిట్లు-అర్థం-పరిధి-ప్రాముఖ్యత

హెబియస్ కార్పస్ (Hebeas Corpus)

ఈ పదం లాటిన్ భాష నుంచి వచ్చింది. హెబియస్ అంటే 'Have', కార్పస్ అంటే 'Body' అని అర్థం. ఒక వ్యక్తిని భౌతికంగా కోర్టు ముందు హాజరుపర్చడమని దీనికి అర్థం. ఇది పురాతన రిట్. నిబంధన 19–22 వరకు పొందుపరచిన వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగం కలిగినప్పుడు ఈ రిట్ జారీ చేస్తారు. అరెస్టయిన వ్యక్తిని 24 గంటల్లోగా సమీప న్యాయస్థానంలో హాజరుపరచాలి. లేని పక్షంలో ఈ రిట్ దాఖలు చేస్తే వెంటనే ఆ వ్యక్తిని న్యాయస్థానం ముందు హాజరుపరచాలని కోర్టు ఆదేశిస్తుంది.

వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణతోపాటు చట్టబద్ధత లేకుండా ఏ వ్యక్తిని నిర్బంధించకుండా, శిక్షించకుండా కాపాడటం ఈ రిట్ ప్రధాన ఉద్దేశం. ఈ రిట్‌ను ప్రభుత్వ సంస్థలకు, ప్రైవేట్ వ్యక్తులకు కూడా జారీ చేయవచ్చు. మూడో వ్యక్తికి కూడా ఇందులో జోక్యం చేసుకునే హక్కు(లోకస్ స్టాండై)ఉంటుంది.బాధితుల తరఫున సామాజిక స్పృహ ఉన్న సంస్థ/వ్యక్తి ఈ రిట్ దాఖలు చేయవచ్చు. అందుకే దీన్ని ఉదారమైన రిట్ అని,వ్యక్తిగత స్వేచ్ఛల పరిరక్షణ సాధనమని అంటారు.

మినహాయింపులు:

పార్లమెంటు స్వాధికారాలకు భంగం కలిగించిన కారణంతో వ్యక్తిని నిర్బంధించినప్పుడు, కోర్టు ద్వారా నేరారోపణ నిరూపితమై జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు ఇది వర్తించదు.

మాండమస్ (Mandamus)

భాషాపరంగా మాండమస్ అంటే ఆదేశం అని అర్థం.సుప్రీం కోర్టు లేదా హైకోర్టు జారీచేసే అత్యున్నత ఆదేశంగా దీన్ని చెప్పవచ్చు. ప్రభుత్వాధికారి/సంస్థ తమ చట్టబద్ధమైన విధులను నిర్వర్తించనప్పుడు వాటిని నిర్వర్తించమని న్యాయస్థానం ఇచ్చే ఆదేశం.

ప్రభుత్వాధికారులు, సంస్థలు తమ విధులను చట్టబద్ధంగా నిర్వర్తించనప్పుడు ప్రజల హక్కులకు భంగం వాటిల్లుతుంది.అలాంటి సందర్భాల్లో వారు సక్రమంగా విధులు నిర్వర్తించడానికి ఈ రిట్ జారీ చేస్తారు. పబ్లిక్ సంస్థలు, క్వాజి పబ్లిక్ (Quasi-Public),జ్యుడీషియల్ సంస్థలు,క్వాజి జ్యుడీషియల్ సంస్థలకు వ్యతిరేకంగా ఈ రిట్ జారీ చేయవచ్చు.

మినహాయింపులు:

రాష్ట్రపతి, గవర్నర్లకు ఈ రిట్ వర్తించదు. వీరు తమ అధికారాలు, విధులను నిర్వర్తించనప్పుడు వాటిని నిర్వర్తించమని ఏ కోర్టు ఆదేశించలేదు.

ప్రైవేట్ వ్యక్తులు, ప్రైవేటు సంస్థలకు వ్యతిరేకంగా ఈ రిట్ జారీచేయడానికి వీల్లేదు. మాండమస్ రిట్‌ను అంతిమ ప్రత్యామ్నాయంగా మాత్రమే జారీ చేస్తారు.అంటే పరిపాలనాపరమైన ప్రత్యామ్నాయాల ద్వారా పౌరులు న్యాయాన్ని పొందలేనప్పుడు ఈ రిట్ ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఈ రిట్ జారీ అనేది కోర్టు విచక్షణపై ఆధారపడి ఉంటుంది. అధికారులు తప్పనిసరిగా నిర్వర్తించాల్సిన విధులకే ఇది వర్తిస్తుంది. విచక్షణా(Discretion) పూర్వకమైన విధులకు వర్తించదు.

కాలుష్య ప్రభావానికి గురయ్యే మాధ్యమం?

వాయు కాలుష్యం

మానవ మనుగడకు గాలి, నీరు, నేల అత్యంత ప్రధానమైనవి. శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో మనకు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ మానవ కార్యకలాపాల వల్ల గాలి, నీరు, నేల వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి. ఈ సహజ వనరులపై మనకెంత అధికారం ఉందో, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత కూడా అంతే ఉంది.

గాలి - వాతావరణం

భూఉపరితలం నుంచి సుమారు 1000 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉన్న వాయు మండలాన్ని వాతావరణం అంటారు. గాలి వివిధ వాయువుల మిశ్రమం. ఇందులో ప్రధాన అనుఘటకం నైట్రోజన్. తర్వాతి స్థానంలో ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్, నీటిఆవిరి ఉన్నాయి. వీటితోపాటు ఆర్గాన్, హీలియం, నియాన్ అనే జడవాయువులు ఉన్నాయి.

గాలి సంఘటనం

గాలిలోని వాయువు	సంఘటనం
నైట్రోజన్	78%
ఆక్సిజన్	21%
ఆర్గాన్	0.9%
నీటిఆవిరి	0.04%
కార్బన్ డై ఆక్సైడ్	0.03%

గాలిలోని ఈ వాయువులు వాటి సహజ ధర్మాన్ని కోల్పోకుండా ఉంటాయి. అయితే ఈ సంఘటనం అన్ని వేళలా, అన్ని ప్రదేశాల్లో స్థిరంగా ఉండకపోవచ్చు. పారిశ్రామిక వాడల్లో శిలాజ ఇంధనాలైన బొగ్గు, పెట్రోలియం తదితర పదార్థాలను ఎక్కువగా మండిస్తారు. అందువల్ల కార్బన్ డై ఆక్సైడ్ పరిమాణం పెరుగుతుంది. శ్వాసక్రియలో భాగంగా మానవులు, ఇతర జంతుజాలం ఆక్సిజన్‌ను గ్రహించి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తాయి. వెంటిలేషన్ సరిగా లేని తరగతి గదిలో శ్వాసించేందుకు సరిపడా ఆక్సిజన్ లభించదు. దీంతో ఆవలింతలు వస్తాయి. మొక్కలు కిరణజన్య సంయోగక్రియ ద్వారా పిండి పదార్థాలను తయారు చేసుకుంటాయి. ఈ ప్రక్రియలో భాగంగా వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను వినియోగించుకుని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. అందుకే వృక్ష సంపద అధికంగా ఉన్న ప్రాంతాల్లోని గాలిలో కార్బన్ డై ఆక్సైడ్ సమతుల్యంగా ఉంటుంది. 'లెగ్యుమినేసి' మొక్కలు ఉన్న ప్రాంతాల్లోని గాలిలో నైట్రోజన్ పరిమాణం సాధారణం కంటే తక్కువగా ఉంటుంది. ఈ మొక్కల వేర్ల బుడిపెల్లో బ్యాక్టీరియా ఉంటుంది. ఇది గాలిలోని నైట్రోజన్‌ను గ్రహించి మొక్కలకు ఉపయోగకరమైన నైట్రేట్ ఎరువుల రూపంలోకి మారుస్తుంది.

జంతు, వృక్ష సంబంధ పదార్థాలు బ్యాక్టీరియా వల్ల కుళ్లిపోయి, వాటి ప్రొటీన్ సంబంధిత సంయోగ పదార్థాలు వియోగం చెంది నైట్రోజన్ విడుదలవుతుంది. ఇలా విడుదలైన నైట్రోజన్ గాలిలోకి చేరుతుంది.

గాలిలోని నీటిఆవిరి కూడా అన్ని ప్రదేశాల్లో ఒకేలా ఉండదు. ఉష్ణోగ్రత పెరిగినప్పుడు, సముద్ర తీర ప్రాంతాల్లో గాలిలో నీటిఆవిరి ఎక్కువగా ఉంటుంది. పీఠభూమి ప్రాంతాల్లో తేమ(నీటిఆవిరి) తక్కువగా ఉంటుంది. శీతాకాలంలో ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిఆవిరి అధికంగా ఉండటం వల్ల నీటిమంచు, పొగమంచు ఏర్పడతాయి.

మనం పీల్చే గాలి సహజ సంఘటనంలో ఉండటం లేదు. వాహనాలు, పరిశ్రమలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు విష వాయువులను వెలువరిస్తున్నాయి. బొగ్గును మండించటం, వంటచెరకు కాల్చడం తదితర చర్యల వల్ల కూడా అనేక విష వాయువులు గాలిలో చేరుతున్నాయి. ఇలా వాతావరణంలో చేరే వాటిలో కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్, ఫ్రియాన్, ఓజోన్, మీథేన్ లాంటి వాయువులు; ఫ్లైయాష్, మెర్క్యురీ, జింక్, క్రోమియం, కాడ్మియం తదితర లోహాలు ముఖ్యమైనవి.

వాతావరణ కాలుష్యం - పదాల వివరణ

కాలుష్యం: మానవ లేదా ప్రకృతి కార్యకలాపాల వల్ల విడుదలై, పరిసరాల మీద దుష్ప్రభావం చూపే పదార్థాన్ని కాలుష్యం అంటారు.

ఉదాహరణ: సల్ఫర్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు. లెడ్, మెర్క్యురీ తదితర లోహాలు. పుప్పొడి రేణువులు, దుమ్ము, ధూళి, రేడియోధార్మిక పదార్థాలు, పురుగు మందులు మొదలైనవి.

మలినం: ప్రకృతిలో సహజంగా లభించని, మానవ లేదా ప్రకృతి కార్యకలాపాల ద్వారా పరిసరాల్లోకి విడుదలైన పదార్థాన్నే మలినం అంటారు.

ఉదాహరణ: భోపాల్ దుర్ఘటనకు కారణమైన మిథైల్ ఐసోసయనేట్. ఢిల్లీ దుర్ఘటనకు కారణమైన పైరో సల్ఫ్యూరిక్ ఆమ్లం. హరిత గృహ ప్రభావానికి, ఓజోన్ పొర క్షీణతకు కారణమైన క్లోరో ఫ్లోరో కార్బన్లు (ఫ్రియాన్‌లు). ఈ వాయువులు ప్రకృతిలో సహజసిద్ధంగా లభించవు. మానవ కార్యకలాపాల ద్వారా గాలిలో చేరాయి.

గ్రాహకం: కాలుష్య ప్రభావానికి గురయ్యే మాధ్యమాన్ని గ్రాహకం అంటారు. **ఉదా:** ఆటో మొబైల్ గ్యారేజిలో, రోడ్లపై వాహనాల నుంచి వెలువడే పొగ ద్వారా మన కళ్లు ఎర్రబారి మండుతాయి. ఈ సందర్భంలో కళ్లను గ్రాహకాలు అనవచ్చు.

సింక్: కాలుష్యాలతో చర్య జరిపే మాధ్యమాన్ని సింక్ అంటారు. ఉదాహరణకు అడవులు, సముద్రాలు కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని సింక్‌లుగా పనిచేస్తాయి.

వాతావరణ విభాగాలు

భూమిపై సుమారు 500 కి.మీ. వరకు వ్యాప్తి చెంది ఉన్న వాతావరణాన్ని నాలుగు భాగాలుగా విభజించవచ్చు. భూమి ఉపరితలం నుంచి పైకి పోయే కొద్దీ గాలి సాంద్రత, పీడనం, ఉష్ణోగ్రత తగ్గుతాయి. అందుకే ఎత్తయిన కొండ ప్రాంతాల్లో త్వరగా వంట చేయలేం. పర్వతారోహకులకు ఆక్సిజన్ సరిగా అందదు.

ట్రోపో ఆవరణం (0–11 కి.మీ), స్ట్రాటో ఆవరణం (11–50 కి.మీ.), మీసో ఆవరణం (50–85 కి.మీ.), థర్మో ఆవరణం (85–500 కి.మీ.) అనేవి వాతావరణంలోని పొరలు.

స్ట్రాటోస్ఫియర్‌లో ఓజోన్ పొర ఉంటుంది. ఇది సూర్యరశ్మిలోని చర్మ క్యాన్సర్‌ను కలిగించే అతినీలలోహిత కిరణాలను భూమికి చేరకుండా అడ్డుకుంటుంది. కానీ ఫ్రియాన్లు ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతున్నాయి. స్ట్రాటో స్పియర్‌లోనే విమానాలు ప్రయాణిస్తాయి. అంతరిక్షం నుంచి భూమివైపు వేగంగా దూసుకొచ్చే ఉల్కలు మీసో ఆవరణంలో మండిపోతాయి. భూమి నుంచి ఉద్గారమైన రేడియో తరంగాలు థర్మోస్పియర్ ద్వారా తిరిగి భూమికి పరావర్తనం చెందుతాయి.

ప్రధాన వాయు కాలుష్యాలు

కార్బన్ మోనాక్సైడ్ (CO): ఇది విషపూరితమైంది. పెట్రోల్ లాంటి శిలాజ ఇంధనాలు తక్కువ గాలి(ఆక్సిజన్) సమక్షంలో అసంపూర్తిగా మండటం వల్ల ఇది వాతావరణంలోకి విడుదలవుతుంది. వాహనాలు, ఐరన్, స్టీల్ పరిశ్రమలు, ఘన వ్యర్థాల నుంచి కూడా ఇది విడుదలవుతుంది. కార్బన్ మోనాక్సైడ్‌ను పీల్చడం ప్రమాదకరం. ఇది హిమోగ్లోబిన్‌తో కార్బాక్సీ హిమోగ్లోబిన్‌ను ఏర్పర్చి రక్తంలో ఆక్సిజన్ సరఫరా కాకుండా చేస్తుంది. హిమోగ్లోబిన్‌తో ఆక్సిజన్ ఏర్పరిచే బంధం కంటే CO బలమైన బంధాన్ని ఏర్పరుస్తుంది. వాతావరణంలో ఆమోదింపదగిన CO స్థాయి 7 పీపీఎం. దీని పరిమాణం ఎక్కువైతే దృష్టి కోల్పోవడం (10 పీపీఎం), తలనొప్పి (100 పీపీఎం), స్పృహ కోల్పోవడం (250 పీపీఎం), కోమాలోకి వెళ్లడం (750 పీపీఎం), తక్షణ మరణం (1000 పీపీఎం) లాంటి దుష్ప్రభావాలు తలెత్తుతాయి. కార్బన్ మోనాక్సైడ్‌కు నేల ప్రధానమైన సింక్. నేలలోని కొన్ని రకాల సూక్ష్మజీవులు వాతావరణంలోని COను తొలగిస్తాయి.

కార్బన్ డై ఆక్సైడ్ (CO_2): ఇది విషపూరితం కాని కాలుష్యకారకం. శ్వాసక్రియ, శిలాజ ఇంధనాల దహనం, సిమెంట్ పరిశ్రమలు (సున్నపురాయిని కాల్చడం ద్వారా), మొక్కలు కుళ్లిపోవడం, అగ్నిపర్వతాల విస్ఫోటనం తదితర కారణాల వల్ల CO_2 వాతావరణంలో కలుస్తుంది. అడవులను ప్రధాన కార్బన్ డై ఆక్సైడ్ సింక్‌లుగా పేర్కొనవచ్చు. సముద్రాలు కూడా కార్బన్ డై ఆక్సైడ్‌ను కరిగించుకొని కార్బొనేట్లు, బైకార్బొనేట్లను ఏర్పరుస్తూ మరో ప్రధాన సింక్‌లుగా పనిచేస్తాయి. సూర్యరశ్మి సమక్షంలో క్లోరోఫిల్ ఉన్న మొక్కలు కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి పిండిపదార్థాలను తయారుచేసుకుంటాయి. ఇవి CO_2 స్థాయిని తగ్గిస్తాయి. హరిత గృహ ప్రభావం (భూగోళ తాపం) కలిగించే వాయువుల్లో కార్బన్ డై ఆక్సైడ్ ప్రధానమైంది.

ఇతరవాయువులు: నీటి ఆవిరి, ఫ్రియాన్లు, ఓజోన్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్.

సల్ఫర్ డై ఆక్సైడ్: ఇది ఘాటైన వాసన ఉన్న, రంగు లేని వాయువు. నేలబొగ్గును మండించటం (ఉదా: థర్మల్ పవర్ ప్లాంట్లు), పెట్రోలియం రిఫైనరీలు, అగ్నిపర్వతాలు, పైరైటిస్ ఖనిజాల (ఐరన్, కాపర్, జింక్ సల్ఫైడ్‌లు) భర్జనం, కుళ్లిన పదార్థాల నుంచి విడుదలైన హైడ్రోజన్ సల్ఫైడ్ ఆక్సీకరణం తదితర కారణాల వల్ల ఇది వాతావరణంలోకి చేరుతుంది. ఇది నైట్రోజన్ ఆక్సైడ్‌తో కలిసి ఆమ్ల వర్షానికి కారణమవుతుంది. ఆమ్ల వర్షాల వల్ల నేల pH తగ్గుతుంది. ఫలితంగా నేల నిస్సారమవుతుంది. పాలరాయి లేదా చలువరాయి/సున్నపురాయితో నిర్మించిన కట్టడాలకు సల్ఫర్ డై ఆక్సైడ్ వల్ల నష్టం వాటిల్లుతుంది.

పాలరాతి కట్టడమైన తాజ్‌మహల్ పసుపు రంగులోకి మారడానికి మదురలోని చమురు శుద్ధి కర్మాగారం విడుదల చేసే సల్ఫర్ డై ఆక్సైడే కారణం. ఈ వాయువు ఊపిరితిత్తుల వ్యాధిని కలిగిస్తుంది.

నైట్రోజన్ ఆక్సైడ్‌లు: నైట్రస్ ఆక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్‌లు కాలుష్యాన్ని కలిగించే ప్రధాన నైట్రోజన్ ఆక్సైడ్‌లు. ఇవి గ్రీన్‌హౌస్ వాయువులు. నైట్రోజన్ ఆక్సైడ్ స్ట్రాటోస్పియర్‌లో కాంతి రసాయన చర్యల్లో పాల్గొని ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతుంది. ఇది నేలలోని సూక్ష్మజీవుల వల్ల కూడా ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా గాలిలోని నైట్రోజన్, ఆక్సిజన్ ఒకదానితో మరొకటి చర్య జరపవు. కానీ మెరుపులు ఏర్పడినప్పుడు అధిక ఉష్ణోగ్రతల (1483 K కంటే అధికం) వద్ద ఈ రెండు వాయువులు చర్య జరపుతాయి. ఫలితంగా నైట్రోజన్ ఆక్సైడ్‌లు వాతావరణంలోకి విడుదలవుతాయి. నైట్రోజన్ డై ఆక్సైడ్ సూర్యరశ్మి సమక్షంలో విఘటనం చెంది చర్యాశీలత ఉన్న ఆక్సిజన్ పరమాణువును ఏర్పరుస్తుంది. ఇది బాష్పశీల హైడ్రోకార్బన్లు, పెరాక్సీ ఎసిటైల్ నైట్రేట్ లాంటి సమ్మేళనాలతో కలిసి 'కాంతి రసాయన స్మాగ్'కు కారణమవుతుంది. మొక్కల పెరుగుదలను క్షీణింపజేస్తుంది.

మాదిరి ప్రశ్నలు

1. వాతావరణంలోకి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేసే ప్రక్రియలేవి?
   ఎ. అగ్ని పర్వతాల విస్ఫోటనం
   బి. జంతు శ్వాసక్రియ
   సి. కిరణజన్య సంయోగక్రియ
   డి. మొక్కలు కుళ్లిపోవడం
   1) ఎ,బి మాత్రమే
   2) ఎ, సి, డి మాత్రమే
   3) ఎ, బి, డి మాత్రమే 4) పైవన్నీ
2. స్టీల్ పరిశ్రమ వాతావరణంలోకి విడుదల చేసే కాలుష్య కారక వాయువులేవి?
   1) సల్ఫర్ డై ఆక్సైడ్
   2) కార్బన్ డై ఆక్సైడ్
   3) కార్బన్ మోనాక్సైడ్ 4) పైవన్నీ
3. మెరుపులు ఏర్పడినప్పుడు విడుదలయ్యే వాయువు ఏది?
   1) నైట్రస్ ఆక్సైడ్ 2) కార్బన్ డై ఆక్సైడ్
   3) సల్ఫర్ డై ఆక్సైడ్
   4) నైట్రోజన్ డై ఆక్సైడ్
4. కాంతి రసాయన పొగమంచుకు కారణమైన పదార్థాలేవి?
   1) నైట్రస్ ఆక్సైడ్ 2) పొగ
   3) పెరాక్సీ ఎసిటైల్ నైట్రేట్
   4) పైవన్నీ
5. వాతావరణంలో అనుమతించదగ్గ కార్బన్ మోనాక్సైడ్ స్థాయి?
   1) 10 పీపీఎం 2) 7 పీపీఎం
   3) 50 పీపీఎం 4) 100 పీపీఎం
6. కింద ఇచ్చిన వాటిలో గాలిని కలుషితం చేయనిది?
   1) ఫ్లై యాష్ 2) ఫ్రియాన్
   3) హైడ్రోజన్ సల్ఫైడ్ 4) ఫ్లోరైడ్
7. అంటార్కిటికాలో ఓజోన్ క్షీణతకు కారణమైన పదార్థం?
   1) ఎక్రోలిన్ 2) PAN
   3) CO, CO_2 4) క్లోరిన్ నైట్రేట్
8. కార్బన్ మోనాక్సైడ్ (CO) విడుదలకు ప్రధాన కారణం?
   1) పరిశ్రమలు 2) వాహనాలు
   3) అడవులు 4) అగ్నిపర్వతాలు
9. రేడియో తరంగాలను పరావర్తనం చేసే వాతావరణ పొర?
   1) స్ట్రాటో ఆవరణం
   2) మీసో ఆవరణం
   3) ట్రోపో ఆవరణం
   4) థర్మో ఆవరణం
10. వాతావరణం పై పొరల్లో ఓజోన్ పొర క్షీణతకు కారణమైన వాయువులేవి?
    1) ఫుల్లరీన్లు 2) ఫ్రియాన్లు
    3) పాలిహాలోజన్లు
    4) ఫెర్రోసీన్

సమాధానాలు

1) 3; 2) 4; 3) 1; 4) 4; 5) 2;
6) 4; 7) 4; 8) 2; 9) 4; 10) 2.

తప్పించుకునే విధానాల నుంచి తప్పనిసరైన తరుణం!

మలిదశ ఉద్యమ నిర్మాణంలో టీఆర్ఎస్ పార్టీకి ఎంత ప్రాముఖ్యం ఉందో.. రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్లమెంట్‌లో నిర్వహించిన పాత్ర దృష్ట్యా బీజేపీకి అంతే ప్రాధాన్యం ఉందని చెప్పవచ్చు. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలిపింది. దీంతో బిల్లు సునాయాసంగా సభ ఆమోదం పొందింది. రాజ్యసభలో ఫిబ్రవరి 20న ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు బీజేపీ పక్షనేత అరుణ్‌జైట్లీ మద్దతు ప్రకటించారు. దీంతో ఈ సభలోనూ బిల్లు ఆమోదం పొంది దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించడానికి మార్గం సుగమమైంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఉద్యమం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వివిధ రాజకీయ పార్టీల పాత్ర

భారతీయ జనతా పార్టీ

చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలమని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 90వ దశకంలోనే ప్రకటించింది. పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటును సమర్థించింది. వాజ్‌పేయి నేతృత్వంలో బీజేపీ 1996లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ ఇది కేవలం 13 రోజులే కొనసాగింది. ఆ తర్వాత 1998లో పార్లమెంటు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ.. ఉత్తరప్రదేశ్‌లో ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్‌లో ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ, మహారాష్ట్రలో విదర్భ రాష్ట్రాల ఏర్పాటుకు సిద్ధమేనని ప్రకటించింది.

- 1998లో కాకినాడలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణకు అనుకూలంగా తీర్మానం చేశారు. 1998 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీజేపీ 'ఒక ఓటు – రెండు రాష్ట్రాలు' అనే అంశాన్ని ప్రచారం చేసింది.
- 1999 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పోటీచేసిన 8 లోక్‌సభ సీట్లలో ఏడింటిని గెలుచుకుంది. ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీ అయిన టీడీపీ (తెలుగు దేశం పార్టీ) 29 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించింది. అసెంబ్లీకి నిర్వహించిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకొని టీడీపీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- ఎన్డీఏ ప్రభుత్వం 2000లో ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాంచల్ రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.
- తెలంగాణ అంశాన్ని బీజేపీ పక్కన పెట్టడంతో ఆగ్రహించిన ఎంపీ ఆలె నరేంద్ర పార్టీ నుంచి బయటకు వచ్చి 'తెలంగాణ సాధన సమితి'ని స్థాపించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. తర్వాత ఈ పార్టీని 2002 ఆగస్టు 11న టీఆర్ఎస్‌లో విలీనం చేశారు.
- 2004లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లాయి. ఈ రెండింటికీ ఎదురుదెబ్బ తగిలింది.
- బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ 2007 ఆగస్టు 5న పార్లమెంటులో 'కాలింగ్ అటెన్షన్ మోషన్ ద్వారా' తెలంగాణ అంశాన్ని చర్చకు తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లు ప్రవేశపెడితే తమ పార్టీ తక్షణమే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని చెప్పి కేంద్ర హోంమంత్రిని ఇరకాటంలో పడేశారు.
- బీజేపీ 2008 నవంబర్ 13న సికింద్రాబాద్‌లో 'సంకల్ప యాత్ర' పేరుతో బహిరంగ సభ నిర్వహించింది. ఇందులో బీజేపీ అగ్రనేత ఎల్.కె.అద్వానీ తమ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో తెలంగాణ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రోశయ్య 2009 డిసెంబర్ 7న ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బహిరంగంగా మద్దతు ప్రకటించింది.
- టీ–జేఏసీలోనూ బీజేపీ కీలకంగా వ్యవహరించింది. జేఏసీ నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమాల్లో పార్టీ నేతలు చురుగ్గా పాల్గొన్నారు.
- 2010 జనవరి 5న కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ తరఫున తెలంగాణ ప్రాంతం నుంచి దత్తాత్రేయ, ఆంధ్రా ప్రాంతం నుంచి హరిబాబు హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ప్రకటించింది.
- 2010 జనవరి 23న నిజాం కాలేజీలో నిర్వహించిన రణభేరి సభకు బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ యువకులు బలిదానం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.
- తెలంగాణ ఏర్పాటుపై జాప్యాన్ని నిరసిస్తూ 10 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు బీజేపీకి చెందిన యెండల లక్ష్మీనారాయణ పదవులకు రాజీనామా చేశారు. 2010 జూలై 31న ప్రకటించిన ఉప ఎన్నికల ఫలితాల్లో వీరందరూ ఘన విజయం సాధించారు.
- 2011 మే 31న కరీంనగర్‌లో బీజేపీ పోరుసభ నిర్వహించింది. ఈ సభలో సుష్మాస్వరాజ్ 'తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వకపోతే మా పార్టీ ఇస్తుంది' అని ప్రకటించారు.
- నాగం జనార్దన్ రెడ్డి 'తెలంగాణ నగారా సమితిని' 2013 జూన్ 3న బీజేపీ అగ్రనేత రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు.
- 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం ద్వారా తెలంగాణ.. దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించింది.

తెలుగుదేశం పార్టీ (టీడీపీ)

1983లో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) హయాంలో కోస్తాంధ్ర నుంచి హైదరాబాద్‌కు వలసల పర్వం ఊపందుకుంది. 1975లో వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ఎన్జీవో సంఘం ఎన్టీఆర్‌ను కోరింది. దీంతో ఆయన 'జయభారత్ రెడ్డి' నేతృత్వంలో ఈ అంశంపై ఒక కమిటీ వేశారు. ఈ కమిటీ 1975–1980 వరకు జరిగిన నియామకాల్లో అక్రమాలు జరిగాయని నివేదిక ఇచ్చింది. దీన్ని పరిశీలించడానికి సుందరేశన్ ఆధ్వర్యంలో మరో కమిటీ వేశారు. ఇది కూడా జయభారత్ రెడ్డి కమిటీ మాదిరిగానే సిఫారసు చేసింది. దీంతో 1985 డిసెంబర్ 30న 610 జీవోను విడుదల చేశారు. 1986 మార్చి 31 నాటికి ఈ జీవో అమల్లోకి రావాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అమల్లోకి రాలేదు. రామారావు హయాంలో అన్ని రంగాల్లో కోస్తాంధ్రుల ఆధిపత్యం ప్రారంభమైంది. సచివాలయం ముఖ్య శాఖాధిపతుల కార్యాలయాల్లో ఆంధ్రా ప్రాంతంవారి సంఖ్య బాగా పెరిగింది. స్థానికులకు తీవ్ర అన్యాయం జరిగింది.

- 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఎన్డీఏ హయాంలోని కేంద్ర ప్రభుత్వం 2000లో మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చంద్రబాబే అడ్డుకున్నారనే విషయం ప్రజల్లోకి బలంగా వెళ్లింది.
- చంద్రబాబు ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేస్తున్న కె.చంద్రశేఖర్‌రావు తన పదవికి రాజీనామా చేసి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పార్టీని స్థాపించారు. ఇదే సమయంలో 610 జీవో అమలు ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి రగిలింది.
- 2008లో సాధారణ ఎన్నికలకు ముందు టీడీపీ సీనియర్ నేత దేవేందర్ గౌడ్ ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి 'నవ తెలంగాణ పార్టీ' స్థాపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రక్రియను వేగవంతం చేయాలంటూ ఆందోళనకు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాహనాలకు తెలంగాణ స్టిక్కర్లు అంటించడం లాంటి కార్యక్రమాలు చేపట్టారు.
- తెలుగుదేశం పార్టీ అధ్యక్ష హోదాలో చంద్రబాబు నాయుడు 2008 అక్టోబర్ 10న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చారు.
- హైదరాబాద్‌లో 2009 డిసెంబర్ 7న తెలంగాణ అంశానికి సంబంధించి నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో 'తెలంగాణపై మీరు బిల్లు పెట్టండి, మేం మద్దతు ఇస్తాం' అని టీడీపీ ప్రకటించింది.
- 2009 డిసెంబర్ 8న రాష్ట్ర అసెంబ్లీలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'తెలంగాణకు అనుకూలంగా మీరు అసెంబ్లీలో తీర్మానం చేస్తే మద్దతిస్తాం' అంటూ ప్రభుత్వానికి సవాలు విసిరారు.
- 2009 మార్చిలో దేవేందర్ గౌడ్ తన పార్టీని ప్రజారాజ్యం పార్టీలో విలీనం చేశారు. 2009 ఆగస్టు 6న ప్రజారాజ్యం నుంచి బయటకు వచ్చి మళ్లీ టీడీపీలో చేరారు.
- 2009 డిసెంబర్ 24 ఉస్మానియా వర్సిటీ విద్యార్థుల దీక్షకు మద్దతు తెలపడానికి వెళ్లిన టీడీపీ నేత నాగం జనార్దన్ రెడ్డిపై దాడి చేశారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి టీడీపీ తరఫున తెలంగాణ నుంచి రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఆంధ్రా ప్రాంతం నుంచి యనమల రామకృష్ణుడు హాజరయ్యారు. తెలంగాణపై కాంగ్రెస్ తన అభిప్రాయం చెప్పకుండా టీడీపీని ఇరకాటంలో పెట్టడానికే ఈ ఎత్తుగడ వేసిందని రేవూరి అఖిల పక్షంలో ఆరోపణలు గుప్పించారు.
- నాగం జనార్దన్ రెడ్డి టీడీపీకి రాజీనామా చేసి 2011 సెప్టెంబర్ 10న 'తెలంగాణ నగారా సమితి' ఏర్పాటు చేశారు.
- తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం ఊపందుకోవడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై చంద్రబాబు రెండు కళ్ల వ్యూహాన్ని అమలు చేశారు.
- 2008 అక్టోబర్‌లో రాసిన లేఖను ప్రస్తావిస్తూ 2012 సెప్టెంబర్ 26న ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చంద్రబాబు మరోసారి ఉత్తరం రాశారు.
- '2008లో ఇచ్చిన లేఖకు కట్టుబడి ఉన్నాం. మీరు నిర్ణయం తీసుకొని అస్థిరతను దూరం చేయండి' అంటూ 2012 డిసెంబర్ 27న నాటి హోంమంత్రి సుశీల్ కుమార్ షిండేకు చంద్రబాబు నాయుడు లేఖ రాశారు.
- 2014 జనవరి 25న చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ విభజన బిల్లు తప్పుల తడక అని, దాన్ని తిప్పి పంపాలని కోరారు. డ్రాఫ్ట్ బిల్లు కాకుండా ఒరిజినల్ బిల్లు పంపాలని కోరారు.
- కేంద్రం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే విధానం సరిగా లేదంటూ 2014లో ఢిల్లీలో చంద్రబాబు నాయుడు దీక్ష చేశారు.

వామపక్షాలు

సీపీఐ

తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యం ఉండటం వల్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)కి ఇక్కడి పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సీపీఐ బహిరంగంగా మద్దతు ప్రకటించింది.

- 2007 ఆగస్టు 5న సీపీఐ అగ్రనేత గురుదాస్ గుప్తా లోక్‌సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి మద్దతు ప్రకటించారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో సీపీఐ తరఫున తెలంగాణ ప్రాంతం నుంచి గుండా మల్లేష్, ఆంధ్రా ప్రాంతం నుంచి నారాయణ హాజరయ్యారు. వీరిద్దరూ తెలంగాణ ఏర్పాటుకు తమ పార్టీ అనుకూలమేనని స్పష్టం చేశారు.
- టీ–జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సకల జనుల సమ్మె, సడక్ బంద్, మిలియన్ మార్చ్ తదితర కార్యక్రమాల్లో సీపీఐ చురుగ్గా పాల్గొంది. ఈ పార్టీ విద్యార్థి సంఘాలు, కార్మిక అనుబంధ సంఘాలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాయి.

సీపీఎం

ఈ పార్టీ తాము చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకమని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ విభజన తమకు సమ్మతం కాదని పేర్కొంది.

- ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడి ఉన్న, అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలైన తెలంగాణ, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించాలని, 610 జీవోను కచ్చితంగా అమలు చేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ రాశారు.
- 2010 జనవరి 5న ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి సీపీఎం తరఫున తెలంగాణ నుంచి జూలకంటి రంగారెడ్డి, ఆంధ్రా ప్రాంతం నుంచి రాఘవులు వెళ్లారు. వీరు తెలంగాణకు తాము వ్యతిరేకమని, ఇది పార్టీ నిర్ణయమని చెప్పారు.

What is core inflation?

BANK EXAMS

BANKING AWARENESS

Model Questions

1. Insurance Repository is formed and registered under:
   a) Companies Act 1956
   b) IRDA Act 1999
   c) Partnership Act 1932
   d) Shops and Establishments Act of respective States
   e) None of these
2. Which type of banking that shuns the very idea of interest rates and is founded on the principles of profit sharing:
   a) Islamic Banking
   b) Land Development Banking
   c) Consumer Banking
   d) Exchange Banking
   e) Personal Banking
3. Which of the following banks has issued Multi Currency World Travel Card?
   a) Karur Vysya Bank
   b) Union Bank of India
   c) Kotak Mahindra Bank
   d) Bank of Baroda
   e) State Bank of India
4. The Gold Monetisation Scheme, 2015 will replace the existing ________. However, the deposits outstanding under the Gold Deposit Scheme will be allowed to run till maturity unless the depositors prematurely withdraw them.
   a) Gold Deposit Scheme, 1995
   b) Gold Deposit Scheme, 1999
   c) Sovereign Gold Bond Scheme.
   d) Gold Deposit Scheme, 1991
   e) None of the above
5. Which of the following is not correct regarding the Rajiv Gandhi Equity Savings Scheme.
   a) Those investors whose annual taxable income is below Rs. 10 lacs are eligible under the scheme.
   b) The maximum investment permissible under the scheme is Rs.50,000.
   c) It is a tax savings scheme which gives tax benefit for new investors.
   d) The scheme aims to promote debt culture in India.
   e) None of the above
6. Which of the following banking system is generally referred to involvement of financial intermediaries in aiding credit creation without regulatory oversight.
   a) Tiered Banking
   b) Shadow Banking
   c) Multiple Banking
   d) Universal Banking
   e) Night Banking
7. Which one of the following entity is not authorised to open insurance accounts?
   a) Central Insurance Repository Limited
   b) SHCIL Projects Limited
   c) NSDL Database Management Limited
   d) Kotak Insurance Repository Limited e) None of the above
8. The scheme "Aapka paisa aapke haath", refers to the
   a) Direct Transfer Scheme
   b) Direct Benefit Transfer Scheme
   c) Direct Bank Transfer Scheme
   d) Direct Bank Transfer Mode
   e) Direct handing over of cash benefit by hand through postal services
9. Interest rate payable on saving bank account is:
   a) Regulated by RBI
   b) Regulated by State Govt
   c)Regulated by Finance Ministry
   d) Deregulated e) None
10. Which of the following are eligible to make deposits under Gold Monetisation Scheme?
    a) Resident Indians & HUF
    b) Trusts including Mutual Funds / Exchange Traded Funds
    c) Registered under SEBI (Mutual Fund) Regulations
    d) Companies
    e) All of these
11. The Union Finance Minister has launched the IRDA's Insurance Repository System (IRS). Which of the following is not correct about IRS service record of all insurance policies?
    a) Insurance Repository is authorised only to maintain the policies in physical form
    b) Insurance Repository provide a Insurance
    c) The Repository acts as a single stop for several policy service requirements.
    d) The Repository will issue a unique code number to all policy holders
    e) None of the above
12. The drawee of a cheque can be:
    a) One person b) Two person
    c) Any legal or juristic person
    d) A Bank e) None of these
13. Which of the following organization was established as a subsidiary of the Reserve Bank of India with the purpose of providing long term industrial finance and later took over business of Refinance Corporation of India in September, 1964?
    a) ICICI Ltd b) IDBI Ltd
    c) IFCI Ltd
    d) Development Credit Bank of India(DCB)
    e) None of the above
14. Which of the following is/are called Bretton Woods institution?
    a) International Monetary Fund
    b) World Trade Organization
    c) United Nations
    d) Asian Development Bank
    e) Multilateral Development Bank
15. The minimum deposit at any one time shall be raw gold (bars, coins, jewellery excluding stones and other metals) equivalent to ____ grams of gold of 995 fineness.
    a) 10 gm b) 20 gm
    c) 30 gm d) 40 gm e) 50 gm
16. The new RTGS System operationalised is based on which standard messaging formats?
    a) ISO 2002 b) ISO 20022
    c) ISO 2022 d) ISO 22200
    e) ISO 22220
17. The forensic audit of which bank ordered by the Reserve Bank of India is a first in the country's banking history?
    a) United Bank of India
    b) Allahabad Bank
    c) State Bank of India
    d) Union Bank of India
    e) Dena Bank
18. RBI has mandated that the banks intending to enter insurance broking:
    a) NPAs should not exceed 3% of their loans.
    b) Should have a minimum net worth of Rs. 500 crore
    c) Should have capital adequacy ratio of 10%
    d) Only a & b e) All a, b, and c
19. Which State Govt. in India will introduce a cash compensation policy for housewives with less than Rs. 3 laks annual income:
    a) Karnataka b) Goa
    c) Maharashtra d) Delhi
    e) Andhra Pradesh
20. The maximum limit for deposit under the Gold Monetisation Scheme is ________:
    a) Rs. 1 lak b) Rs. 5 lak
    c) Rs. 10 lak d) Rs 20 lak
    e) No limit
21. No margin is required to bought in by the borrower for the education loans to special courses up to _________:
    a) Rs. 2 lak b) Rs. 4 lak
    c) Rs. 3 lak d) Rs. 5 lak
    e) None of the above
22. What is core inflation?
    a) It is the inflation rate of a particular basket of commodities
    b) It is the sudden increase in prices of certain amount of food grains
    c) It is caused by supply shocks in certain essential commodities.
    d) It is the sudden decrease in supply of all goods and services.
    e) Only a & b
23. Which of the following regulatory authority has been introduced by the Central Govt. with wide powers to recommend, enforce and monitor the compliance of accounting and auditing standards?
    a) Financial Reporting Authority of India
    b) National Financial Reporting Authority
    c) National Financial Stabilization Authority
    d) Audit Departments of Respective States
    e) None of the above
24. Japan will promote ________, a theory which asserts that the advancement of women in the society is directly correlated with its growth rate.
    a) womenomics
    b) womenpowerment
    c) women Empowerment
    d) women Employment
    e) None of the above.
25. The Reserve Bank is issuing Banknotes in Mahatma Gandhi Series 2005 with a new numbering pattern and special features for the visually impaired in ____, ____ and _____ denominations.
    a) Rs.10, Rs. 50, Rs.100
    b) Rs.100, Rs.500 and Rs.1000
    c) Rs.50, Rs.100 and Rs.500
    d) Rs.10, Rs.500 and Rs.1000
    e) Rs.5, Rs.10, and Rs.20
26. To provide better security for debit card holders, payment services provider, National Payment Corporation of India has introduced a chip based card that provide protection to banks and their customers against card skimming and counterfeiting frauds. Such cards falls under which brand?
    a) Rupay Brand
    b) Rupaiya Brand
    c) Rupee Brand
    d) Rupiah Brand
    e) Rupai Branch
27. As per Govt. guidelines, banks having total business of Rs. 300000 cr are to have how many EDs?
    a) Minimum 2 b) 2
    c) 3 d) Maximum 3
    e) Only one irrespective of total business
28. According to Pension Fund Regulatory and Development Authority which Bank has been appointed as the new National Pension System Trustee Bank ?
    a) State Bank of India
    b) Axis Bank c) ICICI Bank
    d) Punjab National Bank
    e) Bank of India
29. Which of the following banks is the first Indian bank to introduce Display Debit cards?
    a) HDFC Bank b) Axis Bank
    c) ICICI Bank
    d) State Bank of India
    e) HSBC Bank
30. The Reserve Bank has reviewed and enhanced the limit or cash withdrawal at Point of Sale (POS - for debit cards and open system prepaid cards issued by banks in India) from Rs.1000 to ________ per day in Tier III to VI centres.
    a) Rs. 1500 b) Rs. 2000
    c) Rs. 2,500 d) Rs.3000
    e) Rs. 3,500

KEY

1) a	2) a	3) c	4) b	5) d
6) b	7) d	8) b	9) d	10) e
11) a	12) d	13) b	14) a	15) c
16) b	17) a	18) e	19) b	20) e
21) b	22) a	23) b	24) a	25) b
26) a	27) c	28) b	29) b	30) b